సపరివారపత్రిక స్వాతి


* ఒక ఒరలో రెండు కత్తులు *

ఒక ఒరలో రెండు కత్తులిమడడం అసాధ్యం. కానీ అసాధ్యాన్ని సాధ్యంచేసి పాఠకులకు నైవేద్యంగా అందించటమే 'స్వాతి' ఆదర్శం! అందుకే స్వాతి సపరివార పత్రికలో ఏక కాలంలో రెండు మహత్తరమైన సీరియల్స్ ప్రచురింపబడుతున్నాయ్. నవలాకళామతల్లి అరిచేతి 'గోరింటాకై' భాసిస్తున్న కొమ్మూరి వేణుగోపాలరావు సీరియల్ 'కళ్ళు', నేటి మేటి సూపర్‌రైటర్ రసికజన మానసోల్లాది మల్లాది వెంకట కృష్ణమూర్తి సీరియల్ 'యమపాశం' ఒకే గడియారంలోని రెండు ముళ్ళలాంటివి. ఒకే ప్రమిదలోని రెండు వత్తుల్లాంటివి. అసలామాటకొస్తే ఒకే ఒరలోని రెండు కత్తుల్లాంటివి. ఇంకెందుకాలస్యం - చదవండి - చదివించండి - చదివి వినిపించండి.

కొమ్మూరి వేణుగోపాలరావు



కళ్ళు



మల్లాది వెంకట కృష్ణమూర్తి



యమపాశం

ఉత్తరాలు

ఆనందం

అనూరాధ ముఖచిత్రంతో వెలువడిన పత్రిక కొత్త అందాలను సంతరించుకొంది శీర్షికలు, కథలు పెంచడంతో పాఠకుడిగా నేనెంతో ఆనందిస్తున్నాను.

-బందిగి బాలరాజు, నారాయణపేట

ముఖచిత్రం

నేను ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న నా అభిమాన నృత్య కళాకారిణి కుమారి అనూరాధ చిత్రం 10-16 జూలై, '87 ముఖచిత్రంగా ప్రచురించినందుకు నా అభినందనలు

-షరీం, ఖమ్మం

న్యూఢిల్లీ లేఖ

10-16 జులై సంచికలోని 'వెయ్యి రోజుల వైఫల్యం' వ్యాసం ద్వారా డా జయిదుబాషీగారు ప్రభుత్వ పని తీరు గురించి కళ్ళకు కట్టినట్టుగా వివరించారు ఈ వ్యాసం మమ్మల్నెంతో ఆకర్షించింది

-వి నాగేశ్వరరావు, సత్తుపల్లి

వ్యాసాలు

"హిందూ ముస్లిం ఐక్యత సాధించిన మైసూర్ పులి టిప్పు సుల్తాన్", "సుశ్రుతుడు చెప్పిన ప్లాస్టిక్ సర్జరీ" వ్యాసాలు అద్భుతంగా వున్నాయి

-మోదేకుర్తి సత్యనారాయణ, అన్నవరం

వేయిపడగలు

శ్రీ విశ్వనాథ వారు సెలవిచ్చినట్లు జిహ్వకు రుచి వేయిరీతులు మఱగ కాచిన పాల రుచి వేరు, పంచదార కలిపిన పాల రుచి వేరు తేనె రుచి వేరు, చెఱకు పానకము రుచి వేరు కాని స్వచ్ఛమైన క్షీరము, మధువు, చెఱకు పానకము తక్కిన వాని కన్న మిక్కిలి శ్రేష్ఠములు అట్లే నవలలు ఎన్ని వెలువడుచున్నను 'వేయిపడగలు' రుచి వేరు ఈ నవల చదువుచున్నకొలదీ మిక్కిలి రమ్యముగానున్నది దీని రుచిని స్వచ్ఛమైన క్షీరముతోను, మధువుతోను, చెఱకు పానకముతోను పోల్చ వచ్చును ఇట్టి మహత్తరమైన నవలను మనకు అందించిన శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి కీర్తి ఆ చంద్ర తారార్కము నిలచియుండును

-ఎక్కలంక రామారావు, మానేపల్లి

సీరియల్స్

కవి సామ్రాట్ విశ్వనాథగారి 'వేయిపడగలు' డాక్టర్ కొత్త రవీంద్రబాబుగారి 'ప్రేమసాగర మథనం' సీరియల్స్ వారం వారం ఎంతో చక్కగా నడుస్తున్నాయి

-పోలోజు వెంకటాచారి, హైదరాబాదు

* * *

ప్రేమసాగర మథనం' సీరియల్ మమ్మల్ని ప్రేమతో ప్రతి వారం ముగ్ధుల్ని చేస్తుంది కవి సామ్రాట్ విశ్వనాథవారి 'వేయిపడగలు' గత స్మృతులను తవ్వి తీస్తుంది

-ఎం ఎ బేగ్, శ్రీకాకుళం

* * *

'ప్రత్యూష పవనాలు'' సీరియల్ చాలా బావుంది పిల్లలు గూడ చదువుకునే విధంగా సభ్యతను కోల్పోకుండా వాస్తవానికి దగ్గరగాను విశిష్టంగా గూడ వుండటం ఈ సీరియల్ ప్రత్యేకత ముఖ్యముగ మాలతీదేవిగారి గత చరిత్రను చదువుతున్నప్పుడు ఎంతో బాధనిపించింది. సీరియల్‌కు సంబంధించిన బొమ్మలు గూడ సంస్కారవంతంగా వుంటున్నవి ఇలాంటి సీరియల్ అందజేస్తున్న భవానీ కృష్ణ మూర్తిగారికి నా సంతోషపూర్వక అభినందనలు

-శ్రీ కంతం కామాక్షమ్మ, నెల్లూరు

కథలు

"ఆత్మహత్య" కథ చాల బాగుంది రచయితకు మా అభినందనలు

-గొల్లపల్లి సత్యనారాయణ లలిత, ఇతరులు (బొంబాయి)

* * *

"ఆత్మహత్య, నిర్ణయం" కథలు చాలా బాగున్నాయి ప్రారంభం నుండి పూర్తి వరకు చదివించి మాకు చాలా సంతోషం కల్గించినవి

-పి సుమతి, సౌమ్యలక్ష్మి, గూడూరు

* * *

'ప్రయోజకుడు' కథ వాస్తవానికి దగ్గరలో ఉంది 'గోవిందు, నిర్ణయం' కథలు కూడా బాగున్నాయి

-కె ఎన్ వి రవికుమార్, మైలవరం

శీర్షికలు

చిన్నారి బాలల దీన గాథలు ఆలోచింపజేసేవిగా వుంటున్నాయి

-పి రాము, గుంటూరు

* * *

10-16 జులై సంచిక చాల బాగుంది ప్రశ్నావళి, చిన్నారి బాలల దీనగాథలు, ధర్మపథం నాకు నచ్చిన శీర్షికలు

-కలవకోట మురళీధరస్వామి, జగిత్యాల

వేముగంటి సాహితీ పురస్కారం

సాహితీ వికాస మండలి, 7-4-75, పాతగంజ, సిద్ధిపేట వారు 1987వ సంవత్సరానికి వేముగంటి సాహితీ పురస్కారం కోసం పద్య- గేయ- వచన కవితా సంపుటాలు, కావ్యాలు పంపగోరుచున్నారు వివిధ కవుల సంకలనాలు మరియు 1984కి పూర్వం ప్రచురింపబడినవి పంపరాదు ముగింపు తేదీ 30-8-87 గెలిచిన వారికి రు 216/- నగదు బహుమతి, సన్మానం, రానుపోను ఖర్చులు ఇవ్వబడతాయని సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ ముదిగొండ ఈశ్వర చరణ్ తెలియ చేస్తున్నారు □

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)

7-13 ఆగస్టు, '87

శ్రీ ప్రభవ నామ సం శ్రావణ శు త్రయోదశి

సంపుటము 79 : సంచిక 49

ముఖ్య సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు :
మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు 2 75
పోస్టులో 6నెలల చందా	రు 80 60
పోస్టులో 12నెలల చందా	రు 161 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం ·
నటి సుమలత

అమెరికన్‌ల దృష్టిలో భారతదేశం

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

టెలిఫోన్ మోగేసరికి లాస్ ఏంజిల్స్ నగరం పసిఫిక్ మహాసముద్రానికి సరాసరి దారి తీసే వీధిలోని ఓ భవనంలో నేను కునికి పాట్లు పడుతున్నాను న్యూయార్క్ నుంచి టెలిఫోన్ కాల్ వచ్చింది

రాజీవ్ పార్టీ హర్యానాలో తుడిచి పెట్టుకు పోయింది అని అవతలి నుంచి వినిపించింది ఆయన నాకు కచ్చితమైన అంకెలు చెప్పలేక పోయాడు

ఫర్వాలేదు రేపటి పత్రికల్లో అంకెలు వస్తాయి గదా అన్నాను నేను

కాని మర్నాటి పత్రికల్లో ఆ మాటకొస్తే తర్వాతి రోజు పత్రికల్లో కూడా ఏమీ రాలేదు లాస్ ఏంజిల్స్ నుంచి ప్రపంచంలో కెల్లా మంచి పత్రికల్లో ఒకటయిన లాస్ ఏంజిల్స్ టైమ్స్ వస్తుంది కాని ఆ పత్రికలో పతాక శీర్షిక కొత్త వలస చట్టాల మూలంగా మెక్సికన్ వలస కార్మికులు వెళ్ళిపోయినందువల్ల కాలిఫోర్నియా రైతులు అనుభవిస్తున్న కష్టాల గురించి ఉంది మధ్యయుగాలలో ప్లేగు ఎంత భయంకరంగా చూడబడిందో ఆధునిక ప్రపంచానికి అంత భయంకరంగా కనబడుతున్న ఎయిడ్స్ గురించి ఉంది ఆ పత్రిక హర్యానా పట్ల ఏ ఆసక్తినీ ప్రదర్శించలేదు

న్యూయార్క్ టైమ్స్‌లో ఒక వార్త వచ్చింది గాని అది నాయకుల గురించి ఎక్కువగా ఉంది రాజీవ్ గాంధీ కన్న ఎక్కువగా ఉత్తర భారతదేశంలోని కొత్త నాయకుడు దేవీలాల్ గురించే ఉంది నేను కనుక్కున్నంత వరకు అమెరికాలో మరే పత్రికా హర్యానా ఎన్నికల వార్తకు కనీసం ఒక పేరాగ్రాఫు కూడా కేటాయించలేదు అయితే అమెరికన్ పత్రికల గురించి నేను ఒక విషయం చెప్పాలి అమెరికాలో జాతీయ వార్తా పత్రికలు చాలా తక్కువ న్యూయార్క్ టైమ్స్, అలాగే వాషింగ్టన్ పోస్ట్ చాలా ప్రభావాన్ని చూపే పత్రికలే గాని వాటి సర్క్యులేషన్ తక్కువ సగటు అమెరికన్ పౌరుడు వాటిని చదవడు స్థానిక హత్య సంచలన వార్తలను ప్రచురించే స్థానిక పత్రికలను చదువుతాడు ఆపత్రికలకు హర్యానా అన్నా దేవీలాల్ అన్నా చివరికి రాజీవ్ గాంధీ అన్నా అర్థం లేని పేర్లు మాత్రమే

నేను వాళ్ళను తప్పు పట్టడం లేదు అమెరికాలో భారతదేశానికి రాజకీయంగా గాని ఇతరత్రా గాని స్థానం లేదు మనం అతి ఎక్కువ ఉత్పత్తులను ఎగుమతి చేసేది అమెరికాకే కావచ్చు కాని మన ఎగుమతులు అమెరికన్ ఆర్థిక వ్యవస్థ అనే సముద్రంలో కాకిరెట్ట వంటివి ఆదేశంలో 35 రోజులు గడిపిన నేను న్యూయార్క్ వాషింగ్టన్‌ల నుంచి దక్షిణాన న్యూ ఆర్లీన్స్, డల్లాస్‌లదాకా డజను కంటే ఎక్కువ నగరాలలో పర్యటించాను కాని శాన్ ఫ్రాన్సిస్కోలో కొన్ని నేత చీరలు డెన్వర్ కొలరాడో లో కొన్ని తోలు చెప్పులు తప్ప మరెక్కడా ఒక్క భారతీయ ఉత్పత్తిని కూడా నేను చూడలేదు తమ కెమెరాలతో వి సి ఆర్ లతో ఎలక్ట్రానిక్ పరికరాలతో కార్లతో జపాన్ ఎక్కడ బడితే అక్కడ కనిపించింది అమెరికన్ రోడ్ల మీద ప్రతి రెండో కారు జపాన్ కారే ఇది కేవలం న్యూయార్క్ వాషింగ్టన్ నగరాలలో మాత్రమే కాదు దాదాపు ప్రతి నగరం లోనూ అదేస్థితి అట్లాగే అన్ని వి సి ఆర్ లు జపాన్‌వే దాదాపు అన్ని టి వి సెట్లు కొరియావే దాదాపు ప్రతి ప్రాంతంలోనూ చైనీస్ రెస్టారెంట్లున్నాయి కాని భారతీయ భోజన శాలలు అతి తక్కువ చోట్ల ఉన్నాయి అవి కూడా భారతీయుల చేత మాత్రమే పోషింప బడుతున్నాయి అయితే అక్కడ భారతీయ డాక్టర్లు భారతీయ మేనేజర్లు ఉన్నారనే మాట నిజమే గాని వాళ్ళు కూడా మన పత్రికలు మన ప్రభుత్వం మనను నమ్మింప చూస్తున్నంత ఎక్కువ మంది లేరు

అమెరికన్ సంప్రదాయంలో వైఫల్యానికి స్థానం లేదు అందువల్లనే వాళ్ళు భారత దేశాన్ని ఎందుకైనా మంచిదని కొట్టి పారేస్తున్నారు ప్రపంచబ్యాంకు మౌలికంగా అమెరికన్ సంస్థలయినటువంటి ఇతర సంస్థలు ఏం చెప్పినప్పటికీ అమెరికన్ల దృష్టిలో భారతదేశం ఒక ఘోరమైన వైఫల్యం ఈ దేశం తన రాజకీయ వ్యవస్థనూ ఆర్థిక వ్యవస్థనూ కూడా గందరగోళం చేసుకుతున్నది కనుక ఇటువంటి దేశంతో వాళ్ళకేమి ప్రయోజనం లేదు మన పరిస్థితి అంత ఘోరమేమీ కాదని ఆహార నిలువల్లో మనం స్వయం సమృద్ధిని సాధించామని మన ప్రజలు ఆకలికి చచ్చిపోవడం లేదని మనం చెప్పవచ్చును కాని అటువంటి సమాధానాలు ఎక్కువగా పనిచేయవు ప్రతి సమర్థమైనటువంటి దేశం ప్రవర్తించే పద్ధతిలోనే అమెరికా కూడా ప్రపంచాన్ని తన స్వంత ప్రమాణాల ఆధారంగా అంచనా కడుతుంది ఆ ప్రమాణాలతో చూస్తే భారతదేశం వంటి దేశానికి ఏ స్థానమూ ఉండదు అమెరికన్లు తమ కోసం తాము చాలా చేసుకున్నారు ఇతర దేశాలు కూడా అటువంటి

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న కారణంగా కాంగ్రెసు (ఐ) నుంచి బహిష్కరింపబడిన మాజీ మంత్రులు
అరుణ్ నెహ్రూ ఆరీఫ్ మహమ్మద్ ఖాన్ వి సి శుక్లా వి పి సింగ్










పద్ధతిలో నే ఎందుకు సాగవో వాళ్ళకు అర్థం కాదు

మీరొక అమెరికన్ దుకాణంలోకి వెళ్ళి చూస్తే అది కార్మిక వర్గం వారి అవసరాలు తీర్చే వూల్ వర్త్స్ వంటి దుకాణ మైనా సరే దానిలో ప్రతి వస్తువూ ఎంత పుష్కలంగా ఉన్నదో చూసి మీ నోట మాట రాదు అక్కడ డజన్ల కొద్దీ రకాల పాలు ఉన్నాయి అన్ని రకాల బ్రెడ్‌లు ఉన్నాయి అంతకు రెట్టింపు రకాల జున్నుంది ఆ వస్తువులు కూడా అమెరికన్ ఉత్పత్తులు మాత్రమే కాదు, ప్రపంచం నలుమూలల నుంచీ వచ్చినవి మీరక్కడ చైనాలో తయారయిన చొక్కా, ఫ్రాన్స్ నుంచో, ఇంగ్లండ్ నుంచో వచ్చిన జున్ను డబ్బా, స్కాట్లండ్ నుంచి వచ్చిన విస్కీ, ఐర్లాండ్ నుంచి వచ్చిన బట్ట, స్విట్సర్లాండ్ నుంచి వచ్చిన చాక్లెట్లు, జపాన్ నుంచి వచ్చిన కెమెరాలు తైవాన్ నుంచి వచ్చిన టెలిఫోన్లు, జర్మనీ నుంచి వచ్చిన కార్లు, షెఫీల్డ్ నుంచి వచ్చిన గాజు సామాన్లు, ఇటలీ నుంచి వచ్చిన లేసులు- అన్నీ ఒకే ఒక్క డిపార్ట్ మెంటల్ స్టోర్‌లో కొనుక్కోవచ్చు అది కూడా కార్మిక వర్గ కుటుంబానికి అందుబాటులో ఉండేటటువంటి ధరల్లోనే కొనుక్కోవచ్చు దాదాపు ప్రతి ఒక్క అమెరికన్ కుటుంబానికీ ఒక కారు ఉంది లేదా, కారు కొనుక్కునే స్థితి ఉంది ఎందుకంటే పెట్రోల్ లీటరు ధర 30 పైసలకు - ఔను కొనుగోలు శక్తి రీత్యా అక్షరాలా ముప్పై పైసలకు- మించనప్పుడు కారు ఉండక పోవడం మూర్ఖత్వం అట్లాగే దేనికీ ఎదురు చూడవలసిన అవసరం లేదు 24 గంటల లోపుగానే టెలిఫోన్ కనెక్షన్ పొందవచ్చు - మీకు ఎట్లాంటి టెలిఫోన్ కావాలనే దానిపై మీకు గొంతెమ్మ కోర్కెలు లేకుంటే చాలు మీరు ఒక షోరూమ్ లోకి వెళ్ళి సరికొత్త కారులో వచ్చేయవచ్చు మీ జేబులో ఐదు వందల రూపాయలకు సమానమైన డబ్బుంటే చాలు ఇన్నాళ్ళూ మనకు దొరకకుండా ఉన్నటువంటి వస్తువును, దన యంత్రాన్ని అమెరికన్లు కనిపెట్టారు ఈ యంత్రం ఎంత కష్టపడి పని చేస్తుందంటే ప్రతి రంగంలో నూఅత్యున్నత స్థాయి వ్యక్తుల ఆదాయాన్ని కోట్లాది డాలర్ల లెక్కలలోనే చెప్పవలసి ఉంటుంది సాలీనా ఇంత సంపాదన ఉండేవాళ్ళు కనీసం పదిమంది జర్నలిస్టులున్నారు , బహుశా 10 వేల మంది వ్యాపారస్తులున్నారు

ఈ స్థితికి చేరడానికి అమెరికన్లకు ఎన్నాళ్ళు పట్టింది? వంద సంవత్సరాల కన్న తక్కువే ఈ శతాబ్దం ప్రారంభంలో అమెరికన్ ఆర్థిక వ్యవస్థ సరిగ్గా రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మన ఆర్థిక వ్యవస్థకన్న ఏమంత గొప్పగా ఉండేది కాదు 40 ఏళ్ళుగా మనం స్వతంత్రంగా ఉన్నాం అంటే, అమెరికన్లు అదిరోహించిన ఉన్నత శిఖరాలు చేరడానికి తీసుకున్నటువంటి వ్యవధిలో దాదాపు సగం గడిచి పోయింది మనం సాధించిన దేమిటి? మనం ఇంకా ప్రపంచంలో కెల్లా పేదదేశం గానే ఉన్నాము బంగ్లాదేశ్ వంటి దేశాలుగా గుర్తించడానికి వీల్లేని – చిన్నదేశాల సంగతి వది లెయ్యండి అంతేగాక రోజు రోజుకూ మనం మరింత పేదరికం లోకి కూరుకు పోతున్నాము మన మేధావులు ఏమైనా చెప్పవచ్చు గాక పాలం విమానాశ్రయంలో దిగగానే మీకు తేడా తెలిసి పోతుంది హర్యానా చెత్త మధ్య ఉన్న ఎయిర్ కండిషన్డ్ బవనం అది ఎంత మంది బన్సీలాల్‌లూ బజన్ లాల్‌లు వచ్చినా పోయినా ఆ చెత్త మాత్రం అట్లాగే ఉంటుంది ఎందుకంటే ఈ వ్యక్తులు ప్రాతినిధ్యం వహించే నెహ్రూల సాంప్రదాయానికి చెందినటువంటిది ఆ చెత్త

దారుణమైన నెహ్రూ వారసత్వాన్ని శాశ్వతంగా బద్దలు కొట్టే వరకూ బారత దేశానికి భవిష్యత్తు లేదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను ఎందుకంటే మనం ఒక తప్పు దారి ఎన్నుకున్నాము ఇప్పుడే, ఇక్కడే ఈ దిశను మార్చక పోతే మనకి బవిష్యత్తు ఉండదు మనలో కొందరు మేధావులు క్రమబద్ధతే సమస్తం అన్నట్టు దాని గురించి మాట్లాడతారు మనం గత నలభై సంవత్సరాలుగా క్రమబద్ధతను అనుబవిస్తున్నాం ఎవరో ఒక నెహ్రూ మన వీపుల మీద కూచుని ఈ కాలమంతా సాగింది కాని మనం సాదించినదేమిటి? కనుక మన నెహ్రూ గతం నుంచి దేశం పూర్తిగా విముఖతని ప్రకటించాలి మనదేశం ఒక దేశంగా నిలిచి ఉండాలంటే, బారతీయులు ఒక ప్రజా సమూహంగా నిలిచి ఉండాలంటే ఇటువంటి చీలిక తప్పదు □





రావినూతల సువర్ణకన్నన్

(గతసంచిక తరువాయి)

"మిస్టర్ .. ఏదోఅనబోయాడుసింగ్ అరవింద్‌కేసి చూస్తూ

"నాపేరు అరవింద్ అందించాడు అరవింద్'

ఓ! కే! మిస్టర్ అరవింద్' ప్రతి విషయానికీ మీరు అడ్డురాకండి' మీకు ఇష్టమైతే అతను చెప్పింది వినండి లేకపోతే హాయిగా ఇంతకు ముందులా ఏదో ఓ నావెల్ చదువుకోండి' గంభీరంగా అన్నాడు సింగ్

అయామ్‌సారీ' అనేసి పుస్తకం చేతిలోకి తీసుకున్నాడు అరవింద్

మళ్ళీ కథ మొదలుపెట్టాడు కథకుడు

భానూర్ అందగాడేకాదు బలవంతుడుకూడా అతని పేరు చెప్తేనే శతృవుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తేవి అతను పేదవాళ్ళ పాలిట దేవుడైతే శత్రువులపాలిట యముడు' అతని భార్యలంతా అప్సరసల్ని తలదన్నేలా వుండేవారు అందరికన్నా మరింత అందంగావుండేది అతని చిన్న భార్య

ఈ అడవంతా అప్పుడు ఓ నగరంలా వుండేది నగరంలో రాజభవనాల్లాంటి భవనాలు వందలకొద్దీ వుండేవి ఇవిగాక ప్రతి బార్యకీ చెరో మహలుండేది ఆ మహల్ళు "

" త్వరగా విషయం చెప్పండి' కాస్త విసుగ్గా అన్నాడు ఒకతను తనకీ బోరనిపించిందేమో సింగ్‌కూడా

అవును ఈ గుహ గురించి చెప్పండి అన్నాడు

అదే చెప్తున్నాను' అతను ప్రతిరోజూ ఒకో భార్య దగ్గరికెళ్ళేవాడు ఆ రోజంతా ఆ భార్య మహల్లోనే భోజనం, నిద్రా జరిగిపోయేవి

అలాంటిరోజు మళ్ళీ ఎన్నాళ్ళకోగానీ వచ్చేదికాదట ఆ రోజుకోసం ఆ సతులు కళ్ళల్లో ఒత్తులేసుకున్నట్టు ఎదురుచూసేవారట

అలా జరుగుతుండగానే అతను ఏదో దేశం వెళ్ళి ఆరునెలల తర్వాత నలుగురు అమ్మాయిలతో తిరిగొచ్చాడు

వాళ్ళనిచూసి మిగతా భార్యల గుండెల్లో అగ్ని రగిలింది

ఏడ్చారు తిట్టుకున్నారు

మంతనాలు సాగించారు

కాలం గడుస్తున్నకొద్దీ బానూర్ మిగతా బార్యల దగ్గరికి వెళ్ళడం తగ్గించేశాట్ట

ఆ నలుగురితో డిదేలోకంలా ప్రవర్తించేవాడట

ఎన్నో దన రాసులు వాళ్ళముందు కుమ్మరించేవాడట

మిగతావాళ్ళలావున్నా వాళ్ళు నలుగరూ మాత్రం సఖ్యతగా వుండేవారట

అందరితోనూ ప్రేమగానే వున్నట్టున్నా అందరికన్నా అతనికి సందూర్ అన్న ఆమెపై మక్కువ ఎక్కువట ఆమె అంటే ప్రాణాలుపెట్టేవాట్ట అది మామూలుగా మిగతా వాళ్ళకి అసూయక్కారణమయింది ఎలాగైనా సందూర్‌ని అంతం చెయ్యాలని సమయం కోసం కాసుక్కూర్చున్నారు వాళ్ళు ముగ్గురూ మిగతా వాళ్ళతో చేతులుకలిపేసారట

అలాంటి సమయంలో బత్రూ వచ్చాడక్కడికి

భత్రూ బలవంతుడూ, క్రూరుడు ముఖ్యంగా సందూర్‌మీద మక్కువకలిగినవాడు మంచితనాన్ని చక్కగా నటించగల నటుడు

అతని మక్కువ ఆదారంగా తీసుకుని భర్తకి తెలియకుండా అతనితో మంతనాలాడి దైవదర్శనానికెళుతున్న సందూర్‌ని అతనికప్పజెప్పారు సవతులు

వారి వుద్దేశం తరువాత విషయం బర్తకి చెప్పి ఆమెని శిక్షింపచెయ్యాలని అయితే వారనుకున్నట్టు జరగలేదు మర్నాడు సందూర్ శవం ఓ చెట్టుకి వేలాడుతూ కనిపించింది

సవతులు హడలిపోయారు

భానూర్ పిచ్చివాడైపోయాడు

ఆ పిచ్చిలోనే కనిపించిన రాతినల్లా సందూర్ ప్రతిమలా తీర్చిదిద్దేవాడు తిండితిప్పలులేకుండా క్షీణించిపోయాడు మనం చూసిన గుహకూడా అతను మలిచినదే' ఇది శిథిలమైపోతూంటే మనవాళ్ళు కాస్త బాగుచేయించారు చెప్పుకుపోతున్నాడతను

"అంతకీ ఆ భానూర్ ఏమయ్యాడు? ఎవరో అడిగారు

అంతా కుతూహలంగా చూశారు

అరవింద్ కూడా ఓ చెవి యిటువడేశాడు

"సవతులు చేసినపనికి పశ్చాత్తాపంతో కుమిలిపోయారు ఇంతలో భత్రూ తమ భర్తనికూడా చంపి తమని చెరపట్టాలని చూస్తున్నట్టు పసిగట్టారు.

జరిగిన కథ – 1 పురావస్తు పరిశోధనా కేంద్రం ఆఫీసర్ అరవింద్ తన పైఅధికారి జయదేవ్ దగ్గరికి వచ్చినప్పుడు, అతనికి జయదేవ్ తన ఇంట్లోనే ఆశ్రయం ఇస్తాడు. తన కూతురు కాంతిని పెళ్ళి చేసుకొమ్మని కోరుతాడు ఒక సమాచారం కోసం అరవింద్ ఖనిజాలున్న ప్రదేశానికి బయలుదేరుతాడు



తన్ని హతమార్చాలని నిర్ణయించుకున్నారు

అయితే దురదృష్టవశాత్తు భానూర్‌ని ఆ రాత్రే బల్లెంతో పొడిచి చంపేశాడు శత్రూ, అతని ధనాన్ని పొందాలని

తల్లడిల్లిపోయారు ఆడవాళ్ళు

వారిలోని ఆదిశక్తి మేల్కొంది!

అంతాకలిసి ఆవేశంగా అతన్ని జంతువుని వేటాడినట్టు వేటాడి పట్టుకుని ముక్కలుముక్కలుగా నరికి తెచ్చి భర్త కాళ్ళదగ్గర పడేశారు

వారి పగ తీరింది

అయితే వారికి జీవితంమీది ఆశ పూర్తిగా నశించిపోయింది అందుకే అందరూ కలిసి తన భర్త సంపాదించిన ధనరాశుల్ని, రత్న రాశుల్ని, వజ్రవైఢూర్యాలనీ పెద్దపెద్ద పెట్టెల్లో పెట్టి భూస్థాపితం చేశారు ఆపై అదిగో ఆ కొండమీంచి లోయలోకి దూకి ప్రాణత్యాగం చేశారు

ఆ తరవాత క్రమేపీ ఇది అడవిలా మారిపోయింది! ముగించాడతను

“మరి అక్కడ నివసించేవారంతా ఏమయినట్టు?” కుతూహలంగా

మంజీరనాదం

అడిగాడు అరవింద్

భానూర్, భార్యలూ పోయాక విరక్తి చెంది దూర ప్రాంతాలకెక్కడికో వెళ్ళిపోయారు!"

అంతా చూసినట్టే చెప్పారు! చిన్నగా నవ్వుతూ అన్నాడు అరవింద్

"బాగుంది! విన్నది చెప్పాను! అన్నాడతను కాస్త కోపంగా

అబ్బే! కోప్పడకండి! తెలియక అడిగాను అవును ఇప్పుడా ధనరాశులన్నీ అక్కడే వుంటాయా?" అన్నాడు అరవింద్

"ఏం వెళ్ళి తవ్వి తెచ్చుకుంటారా? వ్యంగ్యంగా అన్నాడు సింగ్

ఇందాకట్నించి అరవింద్ ప్రవర్తన, అతని వ్యంగ్యపు చూపులు అతనికేం నచ్చడం లేదు

"మీరూ తోడొస్తానంటే నాకేం అభ్యంతరం లేదు! చిలిపిగా అన్నాడు అరవింద్

నాకంత ఆశలేదు!" రుసరుస లాడాడు సింగ్

కానీ నాకుంది! ఎలాగో కష్టపడి ఒళ్ళుపెట్టి గనక సంపాదిస్తే కొన్ని తరాలపాటు కాలుమీద కాలేసుకు బతకచ్చు! అన్నాడు అరవింద్

ఆలోచన బానేవుంది కానీ అదంత తేలిక్కాదు ఒకవేళ మీర్షు కష్టపడి ఆ నిధిని సంపాదించినా గవర్నమెంట్ చూస్తూ ఊరుకోదు! అదికాస్తా లాక్కుని తమర్ని కటకటాల వెనక తోస్తారు!" అన్నాడు సింగ్ కోరగా చూస్తూ

పోన్లెండి! నిధంటూ దొరకాలేగానీ దాన్ని స్వంతం చేసుకోవడం ఏవంత కష్టం కాదు

కానీ మీరు అక్కడికి వెళ్ళనుకూడా వెళ్ళలేరు" అన్నాడు కథ చెప్పిన తను

ఏం?"

అక్కడ క్రూర జంతువులతో పాటు విషప్పురుగులు కూడా కొల్లలుగా ఉన్నాయి ఆ అడవి మధ్యగా అటవిక కుటుంబాలు వున్నాయని కూడా అంటారు వాళ్ళు వచ్చి నెత్తురు తాగడానిక్కూడా వెనకాడరు! వీటికితోడు భానూర్ భార్యలంతా దెయ్యాలై ఆ ప్రాంతాల్ని, ఆ ధనరాసుల్ని కాపలా కాస్తున్నాయట!.. , ఎంతో మంది ఆ ధనానికి ఆశపడివెళ్ళి ప్రాణాలు పోగొట్టుకున్నారు అన్నాడతను

సముద్రపు అడుగుకి, ఆఫ్రికన్ అడవులకి ధైర్యంగా వెళ్ళే మనుష్యులు ఈ కట్టు కథల్ని నమ్మి అంతధనాన్ని అంత తేలిగ్గా వదిలేస్తారంటారా?' అన్నాడు అరవింద్

మీరు నమ్మినా నమ్మకపోయినా అదిమాత్రం నిజం!" కాస్త గంభీరంగా అన్నాడ తను



ఏమిటంత నమ్మకంగా చెప్తున్నారు? మీరు చూశా ంతాల్ని?

"అంటే? చూస్తేనేగాని చెప్పలేరా?"

"అహ! అదికాదు! స్వయంగా చూసినంత చక్కగా చెప్తుంటేను "

"చావును గురించి చెప్పాలంటే చావనే అక్కర్లేదు బతికుండే చెప్పచ్చు" వ్యంగ్యంగా అన్నాడతను

అందరూ పక్కుమన్నారు

అరవింద్ కూడా చిన్నగా నవ్వేశాడు

మరికాసేపు ఆ అడవి చరిత్రని చెప్పుకుని మామూలు ధోరణికొచ్చేశారంతా

అరవింద్ మౌనంగా వారి మాటలు వింటున్నాడు ట్రైన్ మరోసారి బిగ్గరగా అరిచింది అయితే ఈ సారి ఎవరూ ఉలిక్కిపడలేదు ఎవరి ధ్యాసలో వాళ్ళుండిపోయారు

హటాత్తుగా ట్రైన్ వేగం తగ్గింది కాస్సేపటికి పూర్తిగా తగ్గిపోయి భారంగా కొన్ని క్షణాలు సాగి చివరికి పెద్దగా చప్పుడు చేస్తూ ఆగిపోయింది

ఓసారి సంభాషణల్నాపి బైటికి చూశారంతా అక్కడేం స్టేషన్లేదు. మరెందుకాగినట్టు?

ఇంతలో గార్డ్ దిగి ఇంజన్‌కేసి ఆతృతగా నడవడం కనిపించింది వారికి. వెంటనే అందరూ దిగేశారు

"ఏం జరిగింది?" అడిగాడు అరవింద్ గార్డ్‌ని

"చూడాలి!" ముభావంగా అనేసి ఇంజన్ దగ్గరికెళ్ళాడు గార్డ్ అప్పుడే ఇంజన్ డ్రైవర్ కూడా దిగాడు .

"ఏమయింది?" అన్నాడు గార్డ్

"ఇంజన్ ట్రబుల్! " గొణిగాడు డ్రైవర్

ఇద్దరూ ఇంజన్‌లో కెళ్ళారు

ఇద్దరూ దాంతో కాస్సేపు కుస్తీ పట్టారు అయితే ఫలితం కనిపించలేదు

ఇంతలో ట్రైన్‌లోని జనమంతా దాదాపు దిగేశారు

"ఇంజన్ ట్రబులిచ్చింది! బాగవడానికి టైమ్ పట్టచ్చు!" ప్రయాణీకుల్ని ఉద్దేశించి అన్నాడు గార్డ్

అందరి ముఖాలూ అదోలా వాడిపోయాయి ఓసారి భయంగా చుట్టూ చూశారు

"సుమారెంతసేపు పట్టచ్చు?" అన్నాడు అరవింద్

"చెప్పలేం! మేజర్ రిపేరైతే వైర్లెస్ ద్వారా మెసేజ్ పంపాలి! మైనర్‌దయితే మేమే చేసేస్తాం! కానీ ఈ లైన్‌లో మాత్రం కొన్ని ప్రత్యేకమైన రూల్సున్నాయి అవసరం అయితే చాలా వరకు మేమే చెయ్యచ్చు అది గంట పట్టచ్చు నాలుగ్గంటలు పట్టచ్చు!" అన్నాడు డ్రైవర్

ప్రయాణీకులు ఉసూరుమన్నారు

అరవింద్ వాచ్ చూసుకున్నాడు సాయంకాలం మూడు దాటింది

ఓసారి పరిసరాలు పరికించి చూశాడు దట్టమైన అడవి!

చాలామంది ప్రయాణీకుల మొహాల్లో భయం కనిపిస్తోంది సింగ్ ఏదో దీర్ఘాలోచనలో పడ్డట్టు గంభీరంగా అడవికేసి చూస్తూ నిల్చున్నాడు

మరి కాస్సేపు ఇంజన్‌తో కుస్తీ పట్టారు డ్రైవర్ వాళ్ళు అది దారికి రాలేదు

డ్రైవర్ ఏదో చెప్పడంతో మెల్లగా కిందికి దిగాడు గార్డ్

అంతా బిల బిల్లాడుతూ అతన్ని చుట్టుముట్టారు

"ఇంజన్ ఇంతలో బాగయేలా లేదు. కనీసం నాలుగైదు గంటలుపట్టచ్చు!" అన్నాడు వాళ్ళని ఉద్దేశించి

"అంటే రాత్రి చాలా పొద్దు పోతుందన్నమాట!" అన్నాడు సింగ్ వాచ్ చూసుకుంటూ

"కావచ్చు!"

సింగ్ మొహంలో చిరాకులాంటి భావం కనిపించింది అరవింద్‌కి

"ఏం? భయంగా ఉందా సర్?" అన్నాడు అమాయకంగా

అతనికి సింగ్‌ని చూస్తే ఎందుకో కాస్సేపు ఏడిపించాలనిపించింది! స్వభావానికి విరుద్ధంగా

"భయమా? ఎందుకు?" చురుగ్గాచూశాడు సింగ్

"అదే. ఈ అడవి క్రూర జంతువులు , "

షటప్ నాకేం బయం లేదు! నీకు మీకు బయంగా ఉంటే లోపలికెళ్ళి కూర్చోండి'' కాస్త ఆవేశంగా అన్నాడు సింగ్ అతనిక్కూడా అకారణంగా అరవింద్ మీద కోపంగా ఉంది

అరవింద్ సన్నగా నవ్వాడు

దూరంగా ఏదో పక్షి బయంకరంగా అరిచింది

తృళ్ళిపడి చూశారంతా

సింగ్ దూరంగా ఉన్న లోయకేసి చూస్తూ ఆ లోయ దగ్గర చాలా క్రూర మృగాలుంటాయి కదూ?' మాట మార్చాలన్నట్టు గార్డ్‌తో అన్నాడు

'అవును' అన్నాడు గార్డ్

మొహం చిట్లించాడు సింగ్

మీరేం బయపడకండి! అడవి జంతువులేవీ ఇంత పొద్దుండగా సాదారణంగా ఇక్కడికి రావు పైగా మనం ఇంతమందుండగా' అతని మొహంలోని బయాన్ని గమనించిన గార్డ్ మెల్లగా అన్నాడు

చ! చ! బయం కాదు! ఊరికే అడిగాను! సింగ్ మొహం కందింది

ఆ లోయ ' ఎవరో అన్నారు

ఊఁ! ఆ లోయ?

పొద్దు గూకితే ఆ లోయంతా దెయ్యాల మయంగా వుంటుందంటారు నిజమేనా? బయంగా అన్నాడు మరొకతను

వాళ్ళ బయానికి మళ్ళీ నవ్వాడు గార్డ్

ఎందుకు నవ్వారు? తీక్షణంగా చూశాడు సింగ్

వాళ్ళ బయానికి? మళ్ళీ నవ్వాడతను

ఈ ప్రాంతాల్లో దెయ్యాలుంటాయన్నది నిజమేగా? అన్నాడు సింగ్

అది కేవలం కథ మాత్రమే!

అంత గట్టిగా ఎలా చెప్పగలరు?

నాకు దెయ్యాల మీదా భూతాల మీదా నమ్మకం లేదు కాబట్టి! అయినా ఎవరైనా కీడు చేస్తే బ్రతికున్న మనుష్యులు చెయ్యాలిగానీ చచ్చి మట్టయిపోయిన దెయ్యాలేం చేస్తాయి సార్? అయినా దెయ్యాలనేవి కేవలం మనలోని బయం తప్ప వేరే ఏం వుండవు! పెద్ద లెక్చరిచ్చాడు గార్డ్

సింగ్ మొహం మరీ కందిపోయింది చటుక్కున అరవింద్‌కేసి చూశాడు

అతను ముసి ముసిగా నవ్వుతున్నాడనిపించింది- కళ్ళు కోపంతో ఎర్రబడ్డాయి

ఆవేశంగా ఏదో అనబోయేంతలో -

'సర్' ఏదో నాకు తోచింది చెప్పాను! మీకు నిజంగా దెయ్యాలుంటాయని నమ్మకం వున్నా, బయంగా ఉన్నా హాయిగా ట్రైన్‌లో కూర్చోండి! అన్నాడు గార్డ్

' దెయ్యాలు ట్రైన్‌లోకి రావా? మరీ అమాయకంగా అన్నాడు అరవింద్

చుర చురా చూశాడు సింగ్ అతనికేసి చూసి

గార్డ్ ఇంజన్‌కేసి నడిచాడు

''సర్! ' మెల్లగా పిల్చాడు అరవింద్ సింగ్‌ని -

ఏమిటి?' అన్నట్టు ముఖం చిట్లించాడు సింగ్

చిన్న రిక్వెస్ట్!

చెప్పండి!''

ఇంజన్ బాగవడానికి చాలా టైమ్ పడుతుందట!'

' అవును! విన్నాను!'

''అందుకే ఈలోగా మనం సరదాగా అలా వెళ్ళొద్దామా? ' మెల్లగా అన్నాడు అరవింద్

తృళ్ళిపడ్డాడు సింగ్

''ఎందుకు? అన్నాడు ఆశ్చర్యంగా

'ఏం లేదు కాస్త అడవిలో కెళ్ళి సరదాగా గడిపొద్దాం! నా దగ్గర రివాల్వర్ కూడా వుంది! ' అన్నాడు అరవింద్

''అయామ్ సారీ! ' నిర్మొహమాటంగా అన్నాడు సింగ్

''ప్లీజ్!''

' చెప్పున్నానుగా నాకు హెల్త్ అంత బాగాలేదు వెళ్ళి పడుకోవాలి!' అనేసి అతని జవాబు కోసం చూడకుండానే చర చరా వెళ్ళి ట్రైన్ ఎక్కేశాడు సింగ్

అరవింద్ మిగతా వాళ్ళకేసి చూశాడు

' సారీ!' అనేశారు వాళ్ళు కూడా

ఇంకాస్సేపు అక్కడే వుంటే బలవంతంగా లాక్కుపోతాడేమో అన్నట్టు అంతా కంగారుగా ట్రైన్ ఎక్కేశారు

అరవింద్ కూడా ట్రైన్ ఎక్కి మెటల్ డిటెక్టర్ కెమెరా టార్చ్ రివాల్వర్ అన్నీ బేగ్‌లో సర్దుకుని-

'ఇంతసేపేం చేస్తారు సర్? నా మాట విని అలా వెళ్ళొద్దాం రండి!' అన్నాడు మళ్ళీ సింగ్‌తో


అరె! మీక్కాదా చెప్పేది? నేను రాను! రాను! రాను! చిరాగ్గా అన్నాడు సింగ్

ఎందుకు సార్ రిస్క్? అసలే ఈ ప్రదేశం మంచిది కాదు! మీకు తోచకపోతే చెప్పండి! హాయిగా కూర్చుని కాసేపు పేకాడుకుందాం!' అన్నాడొకతను

సారీ! నాకు మాత్రం అడవి చూడాలనే ఉంది! అన్నాడు అరవింద్ వెళ్ళడానికి సిద్ధం అవుతూ

అవును! రివాల్వర్ కూడా వున్నట్టుంది! అదోలా వ్యంగ్యంగా అన్నాడు సింగ్

వెడుతున్న వాడల్లా క్షణం ఆగి వెనక్కి తిరిగి 'రివాల్వరే కాదు దానికి లైసెన్స్ కూడా వుంది! అనేసి చిన్నగా నవ్వుతూ బైటికొచ్చేశాడు అరవింద్



తన మన ఎలోని బావాన్ని ఎలా కనిపెట్టాడా అన్నట్టు తెల్లబోయాడు సింగ్

అరవింద్ మెల్లగా ఇంజన్ దగ్గరికొచ్చాడు

డ్రైవర్ ఫైర్‌మన్ ఇంజన్ పార్ట్స్‌తో ఏదో కుస్తీ పడుతున్నారు గార్డ్ కిందే నిల్చుని ఉన్నాడు

''సర్! మెల్లగా పిల్చాడు అరవింద్

ఏమిటి?' అన్నట్టు చూశాడు గార్డ్

'నేను అలా వెళ్ళచ్చా?

అది మీ ధైర్యాన్ని బట్టి వుంటుంది!' నవ్వాడు గార్డ్ అరవింద్ కూడా నవ్వాడు

' అయితే నేనలా వెళ్ళొస్తాను! అన్నాడు వెను తిరుగుతూ

' అలాగే ఎందుకైనా మంచిది మరీ అడవిలోపలికెళ్ళకండి!

అలాగే! ''

' టార్చ్ వుందా?

''ఆ! రివాల్వర్ కూడా వుంది!'

''అయితే మంచిదే! వెళ్ళి రండి! జాగ్రత్త! మాకు కాస్త అందుబాట్లో వుండండి! విజిల్ వేస్తే వినిపించేలా' అన్నాడు గార్డ్

ఎందుకు ఈలోగానే వచ్చేస్తాను! అన్నాడు అరవింద్

'సరే! వెళ్ళి రండి! అన్నాడు గార్డ్

మంజీరనాదం

అతనికి బాంక్స్ చెప్పి గట్టిగా తనతో తీసుకొని అడుగులు వేశాడు అరవింద్

* * * * *

అరవింద్‌కి చిన్నతనం నుంచీ కొత్త విషయాలు తెలుసుకోవడమన్నా కొత్త స్థలాలు కనుక్కోవడమన్నా చాలా ఇష్టం కొత్త సంస్కృతులం అందీ మరుగు పడిన పురాతన సంస్కృతుల్ని కొత్తగా వెలుగులోకి తీసుకు రావాలన్నది అతని ఆశ

సాహస కృత్యాలు అతని ఆహారం! ధైర్యం అతని ఊపిరి! పలు భాషలు నేర్చుకోవడం అతని హాబీ! అతనికి ఫ్రెంచ్ రష్యన్ భాషలు సంస్కృతం హిందీ బెంగాలీ లాంటి భాషలతో పాటు పాలి భాష కూడా వచ్చు ఇంగ్లీషులో మంచి కవిత్వాలు రాశాడు కూడా

ఇటీవలే అతను ఈజిప్టు వెళ్ళి అక్కడి పిరమిడ్స్ అవీ స్వయంగా చూసి వాటి చరిత్రల్ని క్షుణ్ణంగా తెలుసుకొచ్చాడు అపై వాటి మీద కొన్ని బుక్స్ కూడా రాస్తున్నాడు

ఈ బాను గుహ గురించి కూడా అతనువిని వున్నాడు అంతే కాదు ఈ ప్రాంతాల్లో ఎక్కడ తవ్వినా ధనరాశులు దొరుకుతాయనీ అయితే ఎవరూ ఆ దనరాశుల్ని పొందలేరనీ దానిక్కారణం ఆ దన రాశుల చుట్టూ వేల పిశాచాలు తిరుగుతూ వాటిక్కాపలా కాస్తాయనీ కొంత మంది దనాశ చేత అక్కడికెళ్ళి ఆ పిశాచాల పాలపడి మరి తిరిగి రాలేదనీ పైగా వారి ఎముకలు బాను గుహ దగ్గర పడుంటాయనీ ఇంకా చాలా రకాల కథలు విన్నాడు

అయితే అందులో కొన్నింటి మీద అతనికి నమ్మకం లేదు

కొండ ప్రాంతంలో వున్న ఆ ప్రదేశంలో లైన్ వెయ్యడానికి రైల్వేవారు ఎన్ని అవస్థలు పడ్డారో మార్గ మధ్యంలో వున్న కొండల్ని తొల్చి మార్గం ఏర్పరచడానికి ఎంత కష్టపడ్డారో అతనికి బాగా తెలుసు అందుకే ఇలా బాను గుహని గురించిన గాథలు ఎవరైనా చెప్తే అల్లరిగా ప్రశ్నించడం ముసి ముసిగా నవ్వుకోవడం చేస్తూంటాడు

అయితే మరి కొన్ని నిజాలు కూడా తెలుసతనికి

చాలా కాలం కిందట అక్కడ ఓ చక్కని పట్నం లాంటిది వుండేదని అక్కడి వాళ్ళు అష్టయిశ్వర్యాలతో తుల తూగేవారనీ ఎందుకో హఠాత్తుగా అక్కడుండే జాతి అంతరించిపోయిందనీ కానీ ఎన్నో దనరాసులూ మరి కొన్ని కట్టడాలూ గుర్తుగా మిగిలిపోయాయనీ కూడా తెలుసు

అంతే కాదు అక్కడి బానూర్ కథలు లాంటి కథలు ప్రచారంలో కొచ్చి ఆ దనరాశుల్ని పిశాచాలు కాపలా కాస్తాయనీ ఎవరైనా వాటి కాశించి వెళ్తే నామ రూపాల్లేకుండా నాశనం చేస్తాయనీ చెప్పుకునే వారు జనం అందుకే అక్కడి నగరం అంతరించి జన సంచారం లేక అడవులుగానూ లోయలుగానూ తయారయ్యాయనీ తెలుసు

అయితే ఆ లోయకవతల బాక్సైట్ గనులు పుష్కలంగా దొరకడంతో ఓ టాప్ లైను వెయ్యడం ఆపై అక్కడ టౌన్‌షిప్ కూడా వెలవడం వల్ల ప్రజల్లో కాస్త ఆ అడవి మీద భయం తగ్గింది అయినా ఆ అడవుల్లో వేలాది క్రూర మృగాలూ విష సర్పాలూ వుంటాయని విని అటుకేసి వెళ్ళడానికెవరూ సాహసించడం లేదు గనుల్లో పన్చేస్తున్న వాళ్ళు తప్ప

అరవింద్ ఏదో పని మీద ఆ లోయ అవతలికే వెళ్తున్నాడు అయితే మధ్యలో ట్రైన్ ఆగిపోయింది

అరవింద్ ఈ అడవిని గురించి ఇక్కడి లోయల గురించి చాలా విషయాలు విన్నాడు ఎన్నాళ్ళ నించో ఈ ప్రాంతాలకోసారి వచ్చి చూడాలని కూడా అనుకున్నాడు అయినా పడలేదు

అనుకోకుండా కలిసి వచ్చిన ఈ అవకాశాన్ని అతను జార విడుచుకోదల్చుకో లేదు ఎలాగైనా అడవిలోకెళ్ళి అలా సరదాగా తిరగాలని నిర్ణయించుకున్నాడు

అందుకే గార్డ్‌కి చెప్పి అడవి వైపు వున్న మరో లోయకేసి నడవసాగాడు ఉత్సాహంగా

(ఇంకా ఉంది)

వ్యక్తిగతం

"కుక్క-కాదు రాబందు"



"మానవుడికి కుక్కని మించిన స్నేహితుడు ఉండడు. జఠమలానీని ప్రధానమంత్రి ఒకశ్వానంగా వర్ణించి ఉండరాదు ... ఆయన (జఠమలానీ) ఒక రాబందు లాంటివాడు ... ఎక్కువసేపు ఎక్కడో కాలక్షేపం చేస్తూ ఉంటుంది రాబందు కాని ఎక్కడ శవం తయారయ్యే అవకాశం ఉంటుందో అక్కడికి గురి తప్పకుండా వచ్చేస్తుంది ..."

ఈ మాటలు అన్నవారు ఎవరు? కాంగ్రెసు-ఐ వారా?

కాదు ఒకనాటి భారతీయ జనసంఘం, ఆ తరువాత భారతీయ జనతాలో ఉండి ప్రస్తుతం లోకదళంలో ఉన్న శ్రీ సుబ్రమణ్య స్వామి కలకత్తా నుంచి వెలువడే సన్‌డే వారపత్రికలో రాస్తూ ఆయన ఇటీవల కొంత కాలంగా ప్రదానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీని ప్రశ్నలతో వేధించిన శ్రీ జఠమలానీని గురించి ఈ వ్యాఖ్య చేశారు

శ్రీ స్వామి ప్రకారం జఠమలానీ లోకసభలో ఉన్నప్పుడు దాని సభ్యత్వాన్ని తన ప్రాక్టీసుని పెంచుకోవటానికి వాడుకునేవారు

అత్యవసర పరిస్థితి లేదా ఎమర్జెన్సీ కాలంలో ఆయన ఎగుమతి - దిగుమతులకి ప్రసిద్ధి పొందిన నారంగ్ సోదరుల వకాల్తా పుచ్చుకున్నారుట ఇంతకన్నా శ్రీ జఠమలానీ అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా చేసినది ఏమీ లేదని శ్రీ సు స్వా అన్నారు

1984లో 'నీలం నక్షత్రం' చర్యని ప్రశంసించిన శ్రీ జ 1985లో దానిని ఖండించారుట ఎందుకు? ఆ చర్య వలన దెబ్బతిన్నవారి కేసులు తీసుకున్నారు కాబట్టి

1976లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అంతులే సహాయం తీసుకుని ఒక అరెస్టు వారెంటుని తప్పించుకోవటానికి శ్రీ జ దేశం వదలి పారిపోయారట తనకి సహాయం చేసిన అంతులేకే శ్రీ జ వ్యతిరేకం అయ్యారుట తరువాత

ఒకసారి శ్రీ జఠమలానీకి శ్రీ సుబ్రమణ్యస్వామి మీదనే ఆగ్రహం వచ్చి ఆయన దేశం వదిలి వెళ్ళరాదని తీర్మానించుకుని (వెళ్ళినవారు అదే పోత పోతే?) అప్పటిలో బొంబాయికి మేయరుగా ఉంటున్న బా జ పా నాయకుడు డాక్టర్ ప్రభాకర్ పయి చేత శ్రీ సు స్వా దేశం వదిలి వెళ్ళరాదనే ఎప్లికేషను పెట్టించారుట డాక్టర్ పయికి వైద్య శాస్త్రంలో పట్టా లేదనీ ఆయన ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వద్ద నమోదు కాకుండానే ప్రాక్టీసు చేస్తున్నారనీ శ్రీ సు స్వా వెల్లడించి, ఆయనతో నే ఒప్పించటంతో కేసు తీసుకున్న మేజిస్ట్రేటు విచారణ నిలిపి వేశారుట

శ్రీ జ ఒక పెద్ద క్రిమినల్ లాయర్ ఆయన కుమార్తె ఒక పెళ్ళిలో శ్రీ సు స్వా మీద కేసు పెట్టగలమని బెదిరించారుట, చివరికి వీరంతా కోర్టుకి ఎక్కుతారో?...

ఒకరా? ఇద్దరా?




ఈయన (జెయిల్‌సింగ్)కి విద్యార్హతలు చెప్పుకో తగినవి ఏమీ లేవు, పార్లమెంటులో హిట్లర్‌ని మెచ్చుకున్నారు ఆడవారి మీద బలాత్కారం వంటి అత్యాచారాల ప్రసక్తి వచ్చినప్పుడు ఆడది భోగ్య వస్తువే కదా' అన్నారు – ఇటువంటి వ్యక్తికి వోటు వెయ్యవద్దని సూచిస్తూ 1982 జూ లైలో శ్రీరామ్ జఠమలానీ హిందుస్థాన్ టయిమ్స్ పత్రికలో ఒక ప్రకటన వేశారుట!

శ్రీ జఠమలానీ ఒక పెద్ద లాయరు. రాజకీయ వాది కూడా కొంత కాలం కింద దాకా భా. జ. పా.లో ఉండేవారు (తామూ ఒక కొత్త పార్టీ పెడతా మంటున్నారు) బొంబాయిలో దక్షిణాది వారు ఉండరాదనే శివసేనతో చేతులు కలిపి ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయారు కీ శే. లోంగోవాల్ తరపున వాదిస్తామంటే ఆయనే (లోంగోవాల్) అక్కర లేదన్నారు శ్రీమతి ఇందిరాగాంధీ హత్య కేసులో వాదించేందుకు శ్రీ జఠమలానీ వెనుకాడలేదు.

ఈ మధ్య కాలంలో ఆయన మళ్ళీ వార్తలలో బాగా ప్రముఖంగా కనపడుతున్నారు. ప్రతిరోజూ శ్రీ రాజీవ్‌గాంధీకి సవాలు చేస్తూ యక్షప్రశ్నల లాంటివి పది వేస్తున్నారు ఆయన ముందు కొత్తగా ఉన్నా క్రమంగా ఇవీ చచ్చుగా తయారవుతున్నాయనే వారు లేకపోలేదు అయితేనేమి ఆయనని ఎదురు ప్రశ్నలు వేసే 'వారూ ఉన్నారు శ్రీ హసన్ అహమద్ అనే కాంగ్రెసు –ఐ రాజకీయవాది ఆయనని ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు వాటిలో ఒకటి "మీకు (శ్రీ జఠమలానీకి) ఇద్దరు కళత్రాలు ఉన్నారా?" ఉన్నారనే తెలుస్తోంది! ఇలాంటి ప్రశ్నలు సమంచితంగా లేవని శ్రీ జఠమలానీ కూతురు శ్రీమతి రాణి వ్యాఖ్యానించారు.

"ఈ చర్యానికీదీనంతటికి సంబంధం ఏమిటి?" అని ఎవరయినా అడిగినా అడగవచ్చు...

నెరవేరని ఆశ



కేంద్ర పర్యాటక శాఖా మంత్రి ముఫ్తీ మహ్మద్ సయాద్ జూలై 14న తమ మంత్రి పదవికి రాజీనామా చేసారు. మత సంఘర్షణల విషయంలో ప్రభుత్వం అల సత్వం, పక్షపాత ధోరణి ప్రదర్శిస్తున్నందుకు నిర సనగా తాము రాజీనామా చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు గత మార్చిలో కూడా ఈయన తమ రాజీనామాని ప్రధానమంత్రికి అందజేసారు కానీ ప్రధాని కోరిక మీదట తాము దాని ఆమోదానికి వొత్తిడి చేయలేదని ఆయన అన్నారు ఇప్పుడు ఈయన సమర్పించిన రాజీనామా లేఖ శ్రీ వి పి సింగ్ శ్రీ ఆరీఫ్ మహమ్మద్‌ఖాన్‌లు గతంలో సమర్పించిన వాటిలాగే ఉన్నది మత పరమైన అల్లర్లతో సంబంధం ఉన్న కాంగ్రెసు కార్యకర్తలు దోషులైన సందర్భంలో వారిని శిక్షించటానికి చర్యలు తీసుకుంటారన్న తమ ఆశ నెరవేరని కారణంగా తాము రాజీనామా చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు అయితే తమకి పార్టీపై పూర్తి విశ్వాసం ఉన్నదని దేశాభివృద్ధి కాంగ్రెసు(ఐ)తో ముడిపడి ఉన్నది కాబట్టి పార్టీ బలపడటానికి తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, లౌకికవాదం, తదితర ఉన్నతభావాలని తాము కాంగ్రెసు(ఐ) నుంచే అలవరుచుకున్నామని ఆయన అన్నారు

మూగజీవుల కోసం



నేను నా అందాన్నీ యవ్వనాన్నీ పురుషులకు పంచి ఇచ్చాను ఇప్పుడు నాలోని ఉత్తమమైన భాగాన్ని, నా విజ్ఞతను, అనుభవాన్ని మూగ జీవుల రక్షణ కోసం వెచ్చించ దలచుకున్నాను అంటూ తన స్వంత ఆస్తిలో 116 విలువైన వస్తువుల్ని వేలం వేసింది ఫ్రెంచి తార బ్రిగిటి బార్డోట్ 52 సంవత్సరాల బ్రిగిటి గత వారం పారిస్‌లో బహిరంగంగా తన సంపదను వేలం వేస్తూ, వచ్చిన ధనాన్ని వన్యమృగ సంరక్షణ నిధిగా ఏర్పాటు చేస్తానని ప్రకటించింది మూడు వేల మంది హాజరైన ఈ వేలం పాట ఫలితంగా ఐదు లక్షల డాలర్ల డబ్బు సమకూడింది ఈ వేలంలో అమ్మకమైన వస్తువుల్లో 8 76 కోట్ల వజ్రం, ఫ్రెంచి రిపబ్లిక్ ప్రతీక ఐన మేరీఆనీగా బ్రిగిటి నటించిన శిల్పం, గృహాలంకరణ వస్తువులు వంటి వెన్నో ఉన్నాయి చివరికి ఆమె మూడో భర్త గుంథర్ సాక్స్ ఇచ్చిన వజ్రాలు పొదిగిన వివాహపుటుంగరం కూడ వేలంలో అమ్ముడుపోయింది □

ప్రకృతిధర్మం

సి.వి. సత్యనారాయణ శర్మ

సి.యస్. సోమయాజులు

'నాన్నగారు' ఇంక నేను స్కూలుకు వెళ్లను' పదవతరగతి చదువుతున్న నీరజ తండ్రి విష్ణు వర్ధనరావుతో కళ్లు వెంబడి నీళ్లు పెట్టుకుంటూ చెప్పింది

'ఏమ్మా' ఏం జరిగింది ఏడుస్తున్నావేంటి?' కూతురు కేసి చూసి కుర్చీలో కూర్చుని ఏదో రాసుకుంటున్న వర్ధనరావు అడిగాడు

రోజూ స్కూలుకు వెడుతూంటే ఎవడో తెలీదు మామ కూతురు వెళ్లి పోతోంది అని వెనకబడుతున్నాడు నీరజ అంది

మీ హెచ్ ఎమ్ గారితో చెప్పక పోయావా? వర్ధనరావు సముదాయించే దోరణిలో అన్నాడు

మా స్కూల్లో కుర్రాడు కాదు ఎవడో రోడ్డు మీద ఏదో అంటే నేనేం చేస్తాను అంటారు అందుకని చెప్పలేదు ఏడుస్తూ చెప్పుతోంది

అట్లాగా' వర్ధనరావు ఆలోచిస్తున్నాడు

నిన్నే అంటున్నాడా? అందర్నీ అంటున్నాడా?' తండ్రి అడిగాడు

మిగతా వాళ్ల గొడవ నాకేం తెలుస్తుంది మొన్న నా పేరు పెట్టి పిలిచాడు వాడికి నా పేరు ఎలా తెల్సిందో నీరజ చెపుతోంది

'మరినాకెప్పుడూ చెప్పలేదేమమ్మ అనునయంగా అడిగాడు

ఒకటి రెండురోజుల్లో వాడి గొడవ పోతుంది అనుకున్నాను కాని రోజు రోజుకు వాడి రౌడీతనం ఎక్కువవుతోంది నీరజ ఏడుస్తూనే చెబుతోంది

టిఫిన్ బాక్సు సర్ది తల్లి వీధి గదిలోకి వచ్చింది ఏడుస్తున్న నీరజను చూసి తల్లి రామలక్ష్మి ఏమిటి?' అని చూసింది వర్ధనరావు చెప్పాడు

'నేను చెప్పాను కదమ్మ రోడ్డు మీద వెడుతూంటే అనేక మంది అనేకం కూసుకుంటారు తలొంచుకుని నిన్ను కాదన్నట్టు వెళ్లి పొమ్మన్నాను గదా' రామలక్ష్మి చెప్పింది.

'మంచి సలహా ఇచ్చావు చిన్న పిల్ల మానసికంగా నలిగి పోతూంటే చూస్తూ ఊరుకుంటామా?' వర్ధనరావు అన్నాడు

'ఊరుకోక ఏం చేస్తాం? అనేక సమస్యలు ఎదురవుతాయి మవునంగా ఉంటే వాటంతట అవి పరిష్కారం అయిపోతాయి' రామలక్ష్మి అంది

నేను స్కూలు మానేస్తాను' నీరజ అంది

స్కూలుకు నేను తీసుకు వెళ్ళి దింపి తిరిగి తీసుకు వస్తాను నీ మీద ఈగ వాలనివ్వను' వర్ధనరావు పట్టుదలతో అన్నాడు

'ఏమీ అక్కర్లేదు నలుగురితో వెళ్లి వచ్చేస్తుంది ఒంటరిగా వెళ్లకు తల్లి నచ్చ చెప్పబోయింది

'నీకేం తెల్సు వంట ఇల్లు అనుకున్నావా? నడి రోడ్డు మీద వ్యవహారాలు వీటి సంగతి నేను తేలుస్తాను' వర్ధనరావు కోపంతో అన్నాడు

నీరజను స్కూల్లో తన స్కూటర్ మీద తీసుకు వెళ్లి దింపాడు తిరిగి వస్తూంటే ఒరేయ్' మామా ఎక్కడ నుండో గట్టిగా పిలుపు విన్పించింది

స్కూటర్ ఆపాడు చుట్టూ కలయ చూశాడు ఎవరూ అరకంగా అరచే వాళ్ళున్నట్లు కనపడలేదు పిరికి పంద కోపంతో పైకి అన్నాడు

స్కూలు వదిలే సమయానికి వచ్చాడు కూతుర్ని స్కూటర్ మీద తీసుకు వెళ్ళి పోయాడు రెండు రోజులు గడిచాయి

'అమ్మా' ఈవేళ నాకు చాలా ముఖ్యమైన పని ఉంది నువ్వు వెళ్లమ్మ నీజోలికి రాడు వస్తే వాడి సంగతి నేను చూస్తాను అన్నాడు వర్ధనరావు

నీరజ సాయంత్రం ఇంటికి వస్తూనే బోరున ఏడ్చింది

మామామ నన్ను చూసుకోమని వదిలేశాడు అంటూ వెదవ కూతలు కూస్తూ వెంబడించాడు నీరజ చెప్పింది

'పోలీసురిపోర్టు ఇస్తాను చాలా కోపంతో వర్ధనరావు బార్య రామలక్ష్మితో అన్నాడు

వాడు ఎవరో మీకు తెలుసా?' రామలక్ష్మి అడిగింది

'తెలీదు వాళ్లే పట్టుకుంటారు వెధవకు తిక్క కుదురుతుంది' వర్ధనరావు అన్నాడు

'వాడెవడో చెబితే వాళ్లేమయినా చేస్తారు అయినా పోలీసులకు రిపోర్టు లిచ్చి అల్లరి చేసుకోవడం మంచిదికాదు' రామలక్ష్మి చెప్పింది

'ఇలాంటి వెధవల్ని ఏరెయ్యాలి తలొంచుకుని స్కూలుకు వెళ్లే ఆడపిల్లని అల్లరి చేస్తాడా?' ఆవేశంతో వర్ధనరావు అంటున్నాడు

'ఎవరైనా పెద్ద వాళ్లతో చెప్పండి వాళ్ల పెద్ద వాళ్లకి కబురు పెట్టి వాడి అల్లరి తగ్గిస్తారు' రామలక్ష్మి చెపింది

వర్ధనరావు ఆలోచించాడు తను మధ్య తరగతి మనిషి ఉన్న కొద్ది ఆస్తితో స్కూల్లో టీచర్ ఉద్యోగం చేస్తూ కాలక్షేపం చేస్తున్నాడు అన్నింటికి సౌఖ్యంగా ఉంటుందని పట్నంలో మకాం పెట్టాడు దగ్గర్లో ఉన్న పల్లెటూళ్లో ఉన్న తను పని చేసే స్కూలుకు రోజూ స్కూటర్ మీద వెళ్ళి వస్తూ ఉంటాడు

ఒక నెల సెలవు పెట్టాడు ఆ సెలవు ఈ సమస్యకు ఖర్చయి పోయేటట్లు ఉంది

నమస్కారం' నేను విష్ణువర్ధనరావుని స్కూలు టీచర్ని మీతో చిన్నపని ఉండి వచ్చాను'' చెప్పాడు

వాలు కుర్చీలో చుట్ట కాల్చుకుంటూ పడుకుని వున్న గోళీలరావు తల ఎత్తి చూశాడు కర్ర కుర్చీ ఉంది దాని మీద కూర్చోమని సైగ చేశాడు విష్ణువర్ధనరావు కూర్చున్నాడు

ఏమిటి విశేషం? అన్నట్లు చూశాడు గోళీలరావు

మీతో ఒక విషయం మాట్లాడాలని వచ్చాను వర్ధనరావు సమాదానం చిరాకుగా ముఖం చిట్లించాడు ఏమిటి? గోళీలరావు అన్నాడు

ఈ చుట్టు పక్కల మీకు మంచి పరపతి ఉంది పైగా మీరంటే ఈ ఊళ్లో చాలా మందికి ఒక రకమైన గౌరవం' వర్ధనరావు చెప్తున్నాడు

గోళీలరావు వాలుకుర్చీలో సర్దుకుని కూర్చున్నాడు బుజాలు పైకి ఎగర వేశాడు చుట్ట పొగ గబగబా రెండు మూడు దమ్ములు లాగాడు

గోళీలరావు అసలు పేరు ఎవరకూ తెలీదు చిన్నప్పుడు గోళీలాటలో చాలా గొప్ప వాడిగా పేరు తెచ్చుకున్నాడు రౌడీలకు హడల్ మామూలు మనుషుల మాట వేరే చెప్పక్కర్లేదు ఇతరులకు ఉపకారం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి అయితే ఉపకారం వెనుక సామాన్యుని ఆలోచనకు అందని స్వార్థాలు ఉన్నాయని మేధావుల అంచనాలు

'ఏమిటి అసలు విషయం?' గోళీలరావు వర్ధనరావు వైపు చూశాడు

వర్ధనరావు విషయం చెప్పాడు 'తలొంచుకుని స్కూలుకు వెళ్లే పిల్లల్ని ఇలా అల్లరి చేయడం మర్యాదా? కొంచెం మీరు మందలించాలి' వర్ధనరావు అన్నాడు

గోళీలరావు పెద్దగా నవ్వాడు తెరలు తెరలుగా నవ్వుతున్నాడు వర్ధనరావు ఆశ్చర్యంగా చూస్తున్నాడు

'పంతులుగారు' ఇదొక పెద్ద విషయంటండీ ప్రకృతి ధర్మం కుర్రాగోడు వయస్సు వచ్చేసరికి ఇటువంటి లింకుల్లో దిగుతాడు'

వర్ధనరావుకి అరికాలి మంట నెత్తికెక్కింది నీలాంటి మూర్ఖులుండబట్టే సమాజంలో స్త్రీకి రక్షణ లేకుండా పోయింది వర్ధనరావుకు ఆవేశం అధికమవుతోంది అయినా చాలా అదుపులో ఉంచుకున్నాడు

ఇంతలో చిలకల రావు వచ్చాడు చిలకలరావు

ఎలిమెంటరీ స్కూల్లో మాష్టరు పిల్లలకు చదువు ఏం చెబుతాడో తెలీదు కాని గోళీలరావుకి కుడిభుజమని పెద్ద పేరు కాలేజీలో ఇంటర్ దాకా



చదివి తరువాత చదువు అబ్బకపోతే వాళ్లనీ వీళ్ళని పట్టుకుని టీచర్ ట్రయినింగ్ సీటు సంపాదించి చివరకు మాష్టరు అయిపోయాడు

'కూకో' గోళీలరావు అన్నాడు చిన్న పీట ఇంట్లోంచి తెచ్చుకుని గోళీలరావు కుర్చీ పక్కన వేసుకుని కూర్చున్నాడు

పంతులుగారి పిల్లని ఇస్కూలు కెడుతూంటే కుర్రగాడు యేడిపిత్తున్నాడంట' గోళీలరావు అన్నాడు

ఓస్! ఇంతేనా! ఇంకా పెద్ద రాజకీయం ఏదో అనుకున్నాను చిలకలరావు నిట్టూర్చాడు

మాష్టారు! నాకు ఒక సంగతి గుర్తు కొస్తోంది చెప్పమంటారా? చిలకలరావు అన్నాడు

నిశ్శబ్దుడయి ఉన్న వర్ధనరావు అచేతనంగా వింటున్నాడు

నేను కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లో ఒకసారి ఏం జరిగిందో తెలుసా?' చిలకలరావు అన్నాడు

చెప్పో! చెప్పకుండా ఎట్లా తెల్సుద్ది? గోళీలరావు అన్నాడు

ప్రిన్సిపాల్ చెట్టుకింద నుంచున్నాడు క్లాసు ల్లోకి అందరూ వెడుతున్నారు అప్పుడే మూడో బెల్లయింది ఒకమ్మాయి ప్రిన్సిపాల్ దగ్గరకు వెళ్ళింది

ఏం జేసిందేంటి? గోళీలరావు ఉత్సుకతతో గాడు

ఫలానా అబ్బాయి నా పమిట లాగాడు నన్ను ఏడిపిస్తున్నాడు అని చెప్పింది ప్రిన్సిపాల్ ఆమెను ఎగాదిగా చూశాడు

బొడ్డు క్రిందకు ఇంకా క్రిందకు చీరకట్టుకో ఆదేకాడు నేను లాగుతాను నీకొంగు' అన్నాడు ప్రిన్సిపాల్

భరించలేని విధంగా చిలకలరావు, గోళీలరావు నవ్వడం మొదలు పెట్టారు చిలకలరావు చెప్పిన మాట ఒక ప్రిన్సిపాల్ అంటాడా? అని ఎవరు ఆలోచిస్తారు ఆ చోటు వారిది అలాంటి చోట ఉండడం మంచిది కాదనిపించింది వర్ధనరావుకు

★ ★ ★ ★ ★

బస్సుస్టాండు కాలేజీ విద్యార్థినులతో కళకళ లాడుతోంది ఎంతో మంది బాడీగార్డ్సు వూరుగూరు నుండి వచ్చి చదువుకునే విద్యార్థినులు కాలేజీ వదలగానే బస్సుస్టాండుకు వస్తారు

అందంగా కన్పించే అవయస్సులో ఉండే అమ్మాయిలు సామూహికంగా కలసి వెళ్ళి

ప్రకృతి ధర్మం

పోతూంటారు చూడముచ్చటగా ఉండే అసమూహాల కదలిక మన దేశ ప్రగతికి ప్రతీకలుగా కన్పిస్తాయి

'హలో డార్లింగ్, కమాన్ బొత్తాలు పూర్తిగా పెట్టుకోని చొక్కాతో టైట్ ఫ్యాంటులో వున్న యిరవై ఏళ్ళ కుర్రాడు బెదిరిపోతూ చెయ్యి వెనక్కు లాక్కొంటున్న ఆమెను బలవంతంగా లాగేస్తున్నాడు

సర్కస్ చూసినట్టు అందరూ చూస్తున్నారు అందరకూ విషయం అవగాహన అవుతోంది అయితే ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకునే అవలక్షణం ఉండకూడదని నమ్మే నాగరికులు వాళ్ళంతా

చేతిలో చిన్న బ్యాగ్‌తో వున్న పాతికేళ్ళ యువకుడు స్పీడుగా వచ్చాడు 'ఆ అమ్మాయిని అలా లాగుతున్నావేమిటి?' గద్దించి అడిగాడు

'నోర్మూయ్! ఎదవ వేషాలు ఎయ్యకు ఇదేమన్నా నీకూతురా? జాగ్రత్త' యిరవై ఏళ్ళ కుర్రాడు పాతికేళ్ళ యువకుడిని తీసిపారేసి మాట్లాడు తున్నాడు

ఏంట్రా మాట్లాడుతున్నావు నన్నే ఇంత రెక్లెస్‌గా మాట్లాడు తున్నావ్ నువ్వు ఎవ్వడివైనా నీతొక్క ఎక్కలాగేస్తాను కాలర్ పట్టుకున్నాడు

పిల్లిలా ఇరుక్కుపోయాడు ఆకుర్రాడు పళ్ళు అమ్ముకునే కుర్రాళ్ళు, లైసెన్సు కూలీలు పుస్తకాల స్టాల్ యజమానులు అందరూ అన్నారు పాపం పండింది అన్ని రోజులూ మనవేనా? వీడి ఆగడాలు చూడ లేక పోతున్నాం'

పాతికేళ్ళ యువకుడు ఆ ఊరికి కొత్తగా వచ్చిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు అని చాలా మందికి తెలీదు ప్రయాణం వాయిదా వేసుకుని ఆ కుర్రాడిని ఈడ్చుకుంటూ పోలీసుస్టేషన్‌కు తీసుకు పోయాడు

వర్ధనరావు కూతురు నీరజకు లెక్కలు' చెబుతున్నాడు గుమ్మంలో ఎవరో నుంచుని ఉంటే తలెత్తి చూశాడు చిలకలరావు 'రండి లోపలకు' అని వర్ధనరావు ఆహ్వానించాడు నీరజ పుస్తకాలుచ్చుకుని ఇంట్లోకి వెళ్ళిపోయింది

'మీ సహాయం కోసం వచ్చాను' గోశీలరావు పంపాడు' చిలకలరావు చెప్పాడు

వర్ధనరావుకి ఏమీ అర్ధంకాలేదు

'మీ అమ్మాయికి సమస్య లేదు కదా? గోశీలరావు అడగమన్నారు ఆ రౌడీ వెధవకు గట్టిగా చెప్పారు' చిలకలరావు అంటున్నాడు

నిజంగా రెండు మూడు రోజుల నుండి ఆరౌడీ వెధవ కన్పించటం లేదు నీరజను ఏమీ అనటంలేదు గోశీలరావు తప్పకుండా కలుగ జేసుకుని ఉంటాడని నమ్మాడు వర్ధనరావు

'గోశీలరావు గార్కి నాకృతజ్ఞతలు చెప్పండి' వర్ధనరావు అన్నాడు

'మీ కృతజ్ఞతలు చెప్పుకోవడం కాదు మీ కృతజ్ఞతలు చేతల ద్వారా చూపించుకునే అవకాశం వచ్చింది మీకు' చిలకలరావు అన్నాడు

'నాకు సహాయం చేసిన వారికి నా చేతులో ఉన్న పని ఇతరులకు ఇబ్బంది రానంత వరకూ ఏదైనా చేస్తాను' అన్నాడు వర్ధనరావు

ఏమిలేదు! మూడు రోజుల క్రితం బస్సు స్టాండులో ఒక చిన్న గొడవ జరిగిందట అన్యాయంగా ఒక కుర్రాడు ఈ గొడవలో ఇరుక్కున్నాడు కొత్తగా మాణిక్యాలరావు అనే యస్ ఐ వచ్చాడు దేముడు దిగివచ్చినా ఆ కుర్రాడిని వదలనంటున్నాడు అన్యాయంగా వాడిని చితక బాదేస్తున్నారుట '

'నేనేం చెయ్యగలను?' వర్ధనరావు అడిగాడు

'ఉపాధ్యాయుడిగా మీ గొప్పదనం మా అందరకూ తెలుసు మాణిక్యాలరావు మీదగ్గర చదువుకున్నాడట మీరంటే చాలా గౌరవం అని తెల్సింది' చిలకలరావు చెప్తున్నాడు

మాణిక్యాలరావు బాగాగుర్తు తెచ్చుకుంటు న్నాడు అవును జ్ఞాపకం వచ్చింది పదేళ్ళ క్రితం జరిగిన సంఘటన మాణిక్యాలరావు తెలివైన విద్యార్థి ఇంట్లో తినడానికి లేనిస్థితి అనుకోని పరిస్థితులలో చదువు మానెయ్య వలసి వచ్చిందతనికి తనింట్లో పెట్టుకుని చదువు చెప్పించాడు మాణిక్యాలరావు లాంటి వాళ్ళు ఎందరో తగిన చేయూత లేక తమ భవిష్యత్తును కోల్పోసుకుంటున్నారు ఏవో పాత జ్ఞాపకాలు వర్ధనరావుకు ఏంతో ఆనందంగా ఉంది

'బహుశా మాణిక్యాలరావు గారు మీయింటికి వస్తారు ఆయనతో ఆకుర్రాడి సంగతి చెప్పి ఏడిచి పెట్టమనండి' చిలకలరావు వర్ధనరావు కేసి చూసి అన్నాడు

వర్ధనరావు తలూపాడు గోశీలరావుగారితో వ్యవహారం తనతో సిఫార్సు ఆనాటి వాళ్ళ నవ్వులు వర్ధనరావుకు ఇంకా వినిపిస్తూ ఉన్నాయి చిలకలరావు వెళ్ళిపోయాడు సాయంత్రం మాణిక్యాలరావుని చూడడానికి వెళ్ళాలనుకున్నాడు

'నమస్కారం! మాష్టారూ!' గుమ్మంలో నుంచుని వినయంగా పలకరిస్తున్న మనిషిని చూశాడు మాణిక్యాలరావు బాగా ఎదిగాడు పోల్చుకో లేనంతగా మారాడు

దా! మాణిక్యం! సాయింత్రం అయిదింటికి నేనే, నిన్ను చూడడానికి వద్దామనుకుంటున్నాను' వర్ధనరావు అన్నాడు

'అదేమిటండి మాస్టారూ! నేను ఏ ఉద్యోగం చేస్తున్నా ఎప్పటికీ మీ శిష్యుడినే నేను మీదగ్గరకు వచ్చి ఆశీర్వచనం పొంది వెళ్ళడం నాకు సంతోషం' మాణిక్యాలరావు అన్నాడు

'నీలాంటి శిష్యుడు దొరకడం నా అదృష్టం' వర్ధనరావు అన్నాడు

'కాదు మాష్టారు! మీలాంటి మాష్టారు దొరకడం నా అదృష్టం నాలాటి శిష్యులు మీకు చాలామంది ఉంటారు కాని నాకు మీలాంటి మాష్టారు ఒక్కరే మరింకెవ్వరూ లేరు' మాణిక్యాలరావు అభిమానంగా చెబుతూ ఉంటే వర్ధనరావుకు చాలా సంతృప్తిగా ఉంది

లోపలకు వచ్చిన మాణిక్యాలరావు కూర్చున్నాడు చిన్ననాటి కబుర్లు చెబుతున్నాడు కాఫీ తెచ్చింది రామలక్ష్మి 'నమస్కారమండి' మాణిక్యాలరావు ఆమెకు నమస్కరించాడు 'మీ పాప ఏది?' నీరజ వచ్చింది 'మేము చదువుకునేటప్పుడు మీరు చాలా చిన్న పిల్ల ఇప్పుడేం చదువుకుంటున్నారు'


టిన్త్ క్లాసు నీరజ చెప్పింది.

'ఎక్కడ చదువు తున్నారు'


'ఈఊళ్లోనే' నీరజ చెప్పింది, మాణిక్యాలరావు అదోలా అయిపోయాడు 'మాష్టారూ! మీ అమ్మాయిని మీ స్కూల్లో చేర్పించ లేదా?'

'రోజూ నేను ఎలాగో వెళ్ళక తప్పదు అమ్మాయిని ఈ ఊళ్లోనే జేర్పించాను' వర్ధనరావు అన్నాడు

'మూడు రోజుల క్రితం ఆడపిల్లలను వేధిస్తున్న నేరం క్రింద ఒక రౌడీ వెధవని అరెస్టు చేశాను. వాడు నా ఎదురుగానే ఆడపిల్ల చెయ్యి పుచ్చుకు లాగుతున్నాడు నన్ను తిట్టాడు మఫ్టీలో ఉన్నాను అప్పుడు నాకు చాలా కోపం వచ్చింది. వాడి



ధర్మపథం — సీతాదేవి విశిష్టత



మన పురాణ పతివ్రతలలోనూ, ఉత్తమ గుణవంతులలోనూ సీతాదేవిని మించిన వారు కానరారు.

కైక శ్రీరామునకే వనవాసాన్ని విధించింది కాని, సీతకు విధించలేదు. అయినా, భర్తతో డిదే లోకమని తలచిన సీత తానే కోరి అతన్ని అనుగమించింది. చిత్రకూటంపై ఉన్నప్పుడు కాకాసురుడు, రక్తం ప్రవహించేటట్లు తన్ను హింసించగా, భర్తకు నిద్రాభంగం కలుగుతుందని, బాధను సహించినదే కాని శ్రీరాముని లేపలేదు. స్త్రీ జనసామాన్యమైన భీరుత్వం ఆమెకు ఎంతో దూరంగానే ఉండినది.

మాయలేడిని పట్టుకొనుటకు భర్త దూరంగా పోయినపుడు, ఆర్తనాదం శ్రీరామునిదే అని భ్రాంతిపడి, భ్రాతృ రక్షణకై లక్ష్మణుణ్ణి వెళ్ళాలని తాను కోరినా, రామాజ్ఞను దాట సమ్మతింపని లక్ష్మణుడు తన మాట విననప్పుడు - ఆమె అతన్ని అనరాని మాట లనడం సముచితం కాదనే మనకు తోచవచ్చు. కాని, ఆ రీతిగా నిందిస్తేనే గాని అతడు కదలడనే సంకల్పంతోనే అలా నిందించడం జరిగిందే కాని లక్ష్మణునిపై ఆమెకు వాత్సల్యం, విశ్వాసం లేకకాదు.

తాను అశోకవనంలో ఉన్నప్పుడు రావణుడు తనను ఒప్పించుటకు రాగా, పరపురుషునితో ముఖాముఖి మాటలాడడం కూడదని తృణాన్ని అడ్డు పెట్టుకొని మాట్లాడి అతనికి బుద్ధి చెప్పడం ఆమె ఉచితజ్ఞతకు గొప్ప నిదర్శనం.

రావణ వధానంతరం తన ఉత్తమ శీలాన్ని ప్రదర్శించడానికి, పతి యానతి ననుసరించి అగ్నిప్రవేశం చెయ్యడం ఆమె వంటి దానికే తగి ఉన్నది.

జనాప వాదానికి భయపడిన రాముడు తన్ను అడవికి పంపి దిక్కులేని దానినిగా చేసినప్పుడయినా ఆమె ఆయనను పల్లెత్తు మాట ఆడలేదు. తన కష్టాలకు తన దురదృష్టమే కారణమనుకొన్నది. ఆ ధైర్యవతికి ఆత్మహత్య చాలా సులభమైనదే! అందువల్ల తన భర్తకు అపఖ్యాతి కలుగుతుందని, దానికి సిద్ధపడలేదు. అంతేకాని ప్రాణాలపై తీపి చేత కాదు. అశ్వమేధాశ్వం పట్టుకున్న కుశలవులు శ్రీరాముని సైన్యంతో యుద్ధం చెయ్యడం ఆమెకు తెలియదు. మొదట తెలిస్తే యుద్ధం జరిగేది కాదు.

పరమ పవిత్ర అని అందరి యెదుట రుజువైన తన్ను తిరిగి పరీక్షించదలచినపుడు ఆత్మాభిమానం గల ఆ మానవతి భూమిలో కుంగిపోవలసి వచ్చినది. ఆమె జీవితం దుఃఖంతోనే ముగిసింది.

—బులుసు వేంకటరమణయ్య

వ్యవహారం కూపీలాగాను

మాష్టారి అమ్మాయి నెవరినో స్కూలుకు వెడుతూంటే ఏడిపిస్తున్నట్లు తెల్సింది మాష్టారు అంటే నాకు ఎంత గౌరవమో మీకు తెలుసుకదా''

వర్ధనరావు వింటున్నాడు

'చాలామంది ఆడపిల్లల్ని వేధిస్తున్నాడుట అందరి గురించి తెలుసుకున్నాను తండ్రి మరొక రౌడీట పిల్లాడిని అచ్చుపోసిన ఆంబోతులా వదిలేశాడు స్టేషన్‌లో పడెయ్యగానే లబోదిబో మంటూ వచ్చాడు. చాలా మంది పెద్ద వాళ్ల చేత చెప్పించాడు. నా ఉద్యోగానికి నీళ్లు ఒదులుకొనేలో చేస్తానని బెదిరిస్తున్నాడు

మాష్టారు. చిన్నప్పుడు పాఠాలు చెప్పి పైకి తీసుకు వచ్చారు వమ్ము. నా కొక సందేహం ఉంది. చెప్పండి సార్' మాణిక్యాలరావు అడిగాడు

'ఉద్యోగం పోతుందనే భయంతో ఇటువంటి వెధవల్ని చూసి చూడనట్లు ఊరుకుని నా బ్రతుకు తెరువు నేను చూసుకుంటే ఇతరుల బ్రతుకులకు సమస్యగా వాడిని వదిలి వెయ్యడం సబబు అంటారా?' వర్ధనరావు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. తన దగ్గర పాఠాలు నేర్చుకున్న మాణిక్యాలరావు ఎంత గొప్పగా ఎదిగి పోయాడు తనకే పాఠాలు చెప్పే పెద్దవాడయ్యాడు

'ఉద్యోగం బ్రతుకు తెరువు కాదు. ఉద్యోగం చేస్తున్న తృప్తి ఎంతయినా అవసరం. ఉద్యోగాన్ని బట్టి గౌరవం పొందడం కాదు. విధి నిర్వహణ వల్ల ఉద్యోగానికి గౌరవం రావాలి. మీలాంటి మాష్టారు దగ్గర చదువుకున్నందుకు నాకు తెల్సిన ఆదర్శం అది' మాణిక్యాలరావు అంటున్నాడు

'మీ అమ్మాయిని చూసిన తరువాత మరొక విషయం తెలుస్తోంది ఆ రౌడీ వెధవ అల్లరి పెట్టిన అమ్మాయిల్లో మీ అమ్మాయి నీరజ కూడా ఉంది వాడి తండ్రి గోశీలరావుట

మాణిక్యాలరావు ఏదో చెబుతున్నాడు వర్ధనరావుకి వినిపించడం లేదు గోశీలరావు కొడుకు తన కూతుర్ని అల్లరి పెట్టిన రౌడీ వెధవ ఎంత నాటకం ఆడాడు

'దుష్ట శిక్షణ తప్పంటారా?' వర్ధనరావుకి ఈ మాట విన్పించింది

'అది ప్రకృతి ధర్మం' ఏదో ఆలోచిస్తూ అన్నాడు వర్ధనరావు. □

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

"కీ" ఇచ్చే యంత్రం

సూరిగాడు రెడ్డిగారి కమతంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు అయింది. ఈ విషయం రెడ్డిగారి భార్య ఏదో మాటల సందర్భంలో అంటే తెలిసింది వాడికి. సూరిగాడి చిన్నప్పుడే తల్లి పోయింది తండ్రి త్రాగుబోతు. తండ్రి సవతి తల్లి కోరికమీద సూరిగాణ్ని రెడ్డిగారి కమతంలో పెట్టాడు.

పద్నాలుగు సంవత్సరాల సూరిగాడికి ఎనిమిది సంవత్సరాల నుండి తెలిసింది ఒక్కటే. ఉదయాన్నే చీకటితో లేచినది మొదలు రాత్రి పదకొండు గంటలు వరకూ రెడ్డిగారి ఇంట్లో పని, పొలం పని, రెడ్డిగారి భార్య, కూతురు కొడుకుల, మనమల, మనుమరాళ్ళ స్వంత పనులు ఒక "కీ" ఇచ్చిన యంత్రం మాదిరిగా చేస్తూనే ఉండటం


రెడ్డిగారి ఇంట్లో ఎప్పుడూ సూరిగాడి పేరు జపిస్తూనే ఉంటారు, ఒరే సూరిగా అని వాళ్ళ పనులు చేయించు కోవటం. వాడికి తెలుసు ఎవరి పని అయినా కాస్త చేయటం ఆలస్యం అయితే ఏం జరుగుతుందో? అందుకే వాడు ఎంత పెద్ద పని అయినా, చేయలేనిది అయినా ఓపిగ్గా, బాధను బయట పెట్టకుండా చేస్తాడు. అందుకే ఎనిమిది సంవత్సరాల నుండి రెడ్డిగారి కమతంలో ఉండగలిగాడు

సూరిగాడు ఒక్క రోజు ఆ ఇంట్లో లేకపోతే ఆ ఇంటి పరిస్థితి, ఆ ఇంట్లో వాళ్ళ పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేం ఎందుకంటే సూరిగాడు ఎనిమిది సంవత్సరాల నుండి ఏ ఒక్క రోజూ లేకపోవటం జరగలేదు

రెడ్డిగారి ఇంట్లో సూరిగాడి విలువ, అభివృద్ధి చెందిన ఇతర దేశాలలో ప్రజలు వారి పనులు చేయించుకోవటానికి ఉపయోగించే కంప్యూటర్ "మర మనిషి" కంటే విలువైనదేమో ననిపిస్తుంది అనిపించటం ఏమిటి నిజమే

సూరిగాడి లాంటి కంప్యూటర్లు మన దేశంలో చాలా ఉన్నాయి. అవి ధనవంతుల, భూస్వాముల సేవలకే అంకితమై పోతున్నాయి వారి జీవితాలలో వెలుగు లేదు వారు కేవలం "కీ" ఇచ్చే యంత్రాలు మాత్రమే

"వేదనయే లేని బ్రతుకు దూదికన్నా తేలికౌను. వేదనలోనే పుట్టును వేదమ్ముల నాదమ్ములు" అన్నారు మన సినారె



మరి సూరిగాడి లాంటి వారి ఆర్తనాదాలు వినే దెవరు? వారి బ్రతుకుల్లో పేరుకున్న చీకటిని తొలగించి వెలుగును ప్రసాదించే మహానుభావు లెవరు?



ప్రభుత్వమా? ప్రజలా? దేవుడా? వేచి చూడాలి మరి? – షేక్ వలి, మాచవరం, విజయవాడ

* * *

మార్పు వస్తుందా?

బాలలు..

చిన్నారి బాలలు...


వారి మనస్సులు ఎంతో నిర్మలం కల్లలు, ఈర్ష్య, అసూయలు వారెరుగరు నిర్మల హృదయులైన బాలలు దేవుని రూపాలు.

అటువంటి బాలల పరిస్థితి ఈనాటి సమాజంలో ఎలా వుంది? ధనవంతుల ఇళ్ళలోనూ, మధ్య తరగతి కుటుంబాల్లోనూ పుట్టిన బాలలు ఎలాగూ చదువు కుంటారు వారి గురించి ఆలోచించాల్సిన పనే లేదు తల్లి దండ్రు లిరువురూ కూలి పని చేసే వారైతే వారి పిల్లల పరిస్థితి మరింత నికృష్టం!

రిక్షా కార్మికుడు తన కొడుకును చదివించలేక ఐదారు సంవత్సరాల వయస్సు రాగానే ఏ కాఫీ హోటల్లోనో, మెకానిక్ షాపులోనో చేర్పిస్తాడు. అప్పుడే.... ఆ క్షణంలోనే ఆ బాలల భవిష్యత్తు నాశనం కావటానికి పునాది ఏర్పడి పోతుంది.

పలకా బలపం పట్టుకుని బడికి వెళ్తున్న పిల్లలను చూస్తుంటే పనులు చేసే బాలలకు చదువుకోవాలనే కోరిక కలుగు తుంది కానీ ఆ అదృష్టం తమకులేదని సమాధాన పరచు కుంటారు.

బాలలను పనుల్లోనికి తీసుకోవటానికి చాలా మంది ఉత్సాహాన్ని చూపిస్తుంటారు. వాళ్ళు అలా ఉత్సాహాన్ని చూపించ టానికి కారణం? పెద్దవాళ్ళను పనుల్లో పెట్టుకుంటే, ఎక్కువ జీతం ఇవ్వాలి అదే పిల్లలకైతే 30, లేదా 40 రూపాయలు ఇస్తే చాలు అదీగాక పెద్ద వాళ్ళు ఏ పని చేయక పోయినా తిట్టేందుకు తమకు హక్కు వుండదు. పిల్లలైతే ఏ పొరబాటు చేసినా తిట్టొచ్చు వీలైతే కొట్టొచ్చు. కొట్టినా, తిట్టినా ఆ పిల్లలు కిమ్మన కుండా వుంటారు. పెద్ద వాళ్ళయితే ఊరుకోరు కదా! ఈ కారణాల వల్ల కూడా టీ,



మెకానిక్ షాపు యజమానులు పిల్లలనే పనుల్లో పెట్టుకుంటారు. అలా బాలల శ్రమను దోచుకుంటున్నారే తప్ప వారికి సరైన న్యాయాన్ని చేకూర్చటం లేదు యజమానులు.

తనలాగే తన కొడుకు కూడా రిక్షావానిగానో, కూలివాని గానో మారకూడదు, పెద్ద చదువులు చదవాలి అని అనుకున్న నాడే ఆ తండ్రి ఎలాగో ఒకలా కష్టపడి చదివిస్తాడు. పేద వాళ్ళయిన తల్లి దండ్రు లందరిలోనూ తమ పిల్లలను చదివించాలన్న కోరిక కలిగినప్పుడు బాల కార్మికుడు ఒక్కడు మన కంటికి కనిపించడు. పేద వాళ్ళయిన తల్లిదండ్రు లందరిలోనూ ఒకేసారి మార్పు వస్తుందా అన్నదే ప్రశ్న.

– ఎం. జ్యోతి కుమారి, విజయనగరం □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు . . . .

పూర్తి చిరునామా . . . .

. . . .

. . . .

పిన్ కోడ్:



నెస్టమ్ బేబి సిరియల్
ప్రారంభించేందుకు ఆదర్శప్రాయమైనది
పెరుగుదలకు ఆదర్శప్రాయమైనది
నెస్టమ్, పాలు-పూర్తి పోషక విలువలున్న ఆహారం.
మీ బాబు సుమారు 4 నెలలవాడయ్యేసరికి, కావాలి పాలతోపాటు ఘనఆహారం. పాపాయికి తేలిగ్గా జీర్ణమయ్యేట్టు, ప్రత్యేక శ్రద్ధతో తయారయిన నెస్టమ్ బేబి సిరియల్‌ని పెట్టడం ప్రారంభించండి. ముందుగా మరిగించి చల్లార్చిన గోరువెచ్చటి పాలతో కలపండి. ఇక, పూర్తి పోషక విలువలున్న ఆహారం సిద్ధమవుతుంది.
పాపాయి ఆరోగ్యంగా, చలాకీగా పెరిగేందుకు తోడ్పడుతుంది.
నెస్టమ్‌తో విూ వంటలు-పాపాయి ఆహారంలో బోలెడన్ని రకాలు
మీ పాపాయి ఎదుగుతున్న కొద్దీ కొత్త రకాలు రుచి చూపించండి.
ఉడికించిన కూరముక్కలూ, పండ్ల ముక్కలూ, పప్పు-వీటిని నెస్టమ్‌తో కలిపి పెట్టండి. బాబు, కుటుంబంలో నివారు తినే ఆహారాన్ని తినుకోవడం నేర్చుకునేందుకు ఇది తోడ్పడుతుంది.
నెస్టమ్.
రైస్
ఇనుము-విటమిన్లతో కూడినది
పాలలో కలపండి.
ఉచితం
మీ బాబు, తన ఆహారంలో, కొత్త రుచులను కోరుతాడు అందుకని-మీ ఉచిత నెస్టమ్ వంటల పుస్తకం కోసం రాయండి.
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం. 6016,
న్యూ ఢిల్లీ-110008.
Nestlé
Nestum
baby cereal
Rice
mix with milk
Nestlé
Nestum
baby cereal
Rice
mix with milk

నిత్య నూతన సీరియల్

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



వేయిపడగలు

(గత సంచిక తరువాయి)

రామచంద్రరాజు సుబ్బన్న పేటలో ఉండిపోవుటకే స్థిర పఱచెను తునివైపునకు పనిఉన్నప్పుడు పోవచ్చును, రావచ్చును. వలయునేని అచట రెండుమూడు నెలలుండి వ్యవసాయము చూచుకొని పంటలయిన తరువాత రావచ్చును. కాని అసలు నివాసము సుబ్బన్న పేటయే చేసెను ఇదివరకు ఇచటికి వచ్చుటకు రథంతరి అడ్డంకిగా ఉండెడిది. ఇప్పుడామెయే సుబ్బన్న పేట వదలి వెడలునట్లు లేదు. ఆమెకు ఇచ్చట బంధువులమీద మమకారము ఎక్కువయినది. మంగ ఒకతె చిత్రమైన మనిషి ఆమె రథంతరితో చమత్కారముగ మాట్లాడును. తోడికోడలు అరుంధతి రతనాలబొమ్మ ఆమె తన్ను చూచినపు డెల్ల ప్రాణము నిచ్చుచుండెను. ఆడుబిడ్డ గిరిక. ఆ పెండ్లికూతు రొక మత్సరాలు. దానితో మాటలాడుటలో రథంతరికి భోజనమైన అక్కఱ లేకుండెను. రామేశ్వర శాస్త్రి రాజా మంగమగాని, అరుంధతినిగాని, దేవదాసినిగాని వదలి ఉండదు. వారిమీదికి దూకును. వారిదగ్గర నుండి తల్లిదగ్గఱకైన రాదు సావిత్రమ్మగారి దగ్గఱ మఱీ చనవు. ఆయమ మనుమనిముద్దాడి అది యింటికి పోయి స్నానముచేయును రోజునకొక సారియైన అతనిని చంకన ఎత్తనే వలయును

అరుంధతీ గిరికా రథంతరుల సమాగమములు విచిత్ర సన్నివేశములు కాజొచ్చెను ప్రొద్దు వాటారును. దేవదాసి రామచంద్రరాజుగారి యింటికి పోవును అరుంధతి కూడ పోవును దేవదాసి "వదినగారూ! జడ వేయుదురా" అనును అరుంధతి "అడిగిన దెవరినే? నన్నా, ఆమెనా?" అనును "నాకు మీ యిద్దఱిలో ఎవరు వేసినను సరే" అనునామె

రథంతరి "పిల్లా! నీకు జడవేసిన ఏమియిచ్చెదవు?" అనును

అరుంధతి "ఏమియిచ్చును? ఒక ముద్దిచ్చును" అనును.


రథంతరి "దీనిముద్దులు నాకు వలదమ్మా! మనమేమి గొల్లవాండ్రమా కోడివాండ్రమా"? అనును. గిరిక మొగము ముడుచుకొనును.

అరుం రావే పిల్లా నేను వేసెదను. అదేమే నీ ముద్దు ఘొన్న వెన్నవాసన వేసినది

రథం అరుంధతీ! ఇది బాగులేదు. నిన్నా పిల్లను ముద్దు పెట్టుకొమ్మన్న దెవరు? నీవు దాని తప్పులు వెదుకుట ఎందుకు? దాని ముద్దు వెన్న వాసనయో మీగడవాసనయో! వెన్న తిని ఎవదు దానిని ముద్దాడెనో మనకేమి తెలియును?

అరుం ఎక్కడనైన తాంబూలము వేసిక్రొనిననోట ముద్దాడుదురు మా మఱదల పిల్ల అట్లు కాదమ్మా! ఇది వేరు!

గిరికకు కోపము వచ్చి లేచిపోవును. రథంతరి ఆమెను పోకుండ పట్టుకొని చెంపపై చిటిక వేసి "మొత్తానికి ఆడు బిడ్డ తనము పోనిచ్చితివి కావు, నిన్ను మే మే మైన అన్నామా? ఎవరైన మాత్రము నాలుగు మాటలు అనకుండ జడ వేసెదరా? ఎక్కడికి పోదువే, రేపల్లెపోదువా, బెజవాడ పోదువా! ఉన్న ఊరిలో ఉండరాదా? ఇచ్చట మాత్రము గొల్ల కొంపలు లేవా?" అనును. అక్క చెల్లెండ్రిద్దరును విరగబడి నవ్వుదురు. గిరిక తప్పించుకొని



తరువాత గిరిక మాట్లాడదు అరుంధతియో, రథంతరియో చివరకు జడవేయుదురు వేసినంత సేపును పరాచకములే ఆడెదరు అరుంధతి ఒకనాడు జడ వేయుచు తనకు రాజ్యలక్ష్మమ్మగారు నేర్పిన విద్య మఱదలి మీద ప్రయోగించెను అరుంధతి అన్నది కదా "పిల్లా! జాగ్రత్త! నీవసలు ప్రేపబెత్తము వంటిదానవు నీ జడ కూడ బెత్తమువలె ఉన్నది ఒడలు తెలియక స్వామిని దీనితో మోదెదవుసుమా?' అని ఆమాట అన్నంతనే గిరిక తలచుకొని, తలచుకొని ఏడ్వ ఆరంభించెను అక్కా చెల్లెండ్రిద్దరును భయపడి ఆమెను బుజ్జగించి ఓదార్చి "ఎందుకే ఏడ్చెదవు?" అని బతిమాలి అడిగిరి "చివరకు స్వామి ఒకనాడైనను నాకు 'దర్శన మీయలేదే' మీరేమో నన్ను ఎత్తిపొడవకుండ ఒక మాటయు అనరు నాకీ అప్రతిష్ఠ ఎందుకు?" అని పరిదేవనము చేసెను ఇద్దరును పెదవులు కొరుకుకొని ఊరకుండిరి

దేవదాసి అంతకు పదినాళ్ళకు ముందునుండి తీవ్రముగా ఉపవాసాదులు ప్రారంభించెను ఉపవాస మున్నన్నాళ్ళు పగలెల్ల భజనలే చేయును ఈ బజనలతో రత్నగిరి యిల్లు వైకుంఠమై పోయెను ఎవ్వరును ఆమెను ఎంత బలవంతము చేసియు అన్నము తినిపించలేరు తినిపించగలవాడొక్కడే, అతడు ధర్మారావు అతడు తినుమని చెప్పడు అతనికిని అనుమానమే- తన మాటయు ఆ విషయమున సాగునో, సాగదో అని

పోబోవును రథంతరి "ఒసేవు? దీనిని ఇట్లు కాదే' ఆ త్రాడు తెచ్చి యీ స్తంభమునకు కట్టివేయుము ఆ దశ దీనికి కూడ జరగవలయును రా అనును

అరుం పోదులేవమ్మా పసి పిల్లను ఎంత ఆరడి పెట్టెదవు రావమ్మా నేను జడవేసెదను నాజడ నీకు బాగుండునా?-

వేయి పడగలు

నిజమునకు, వెనుక గుమ్మటములాగుండు దేవదాసి నెల కెనిమిది దాక ఎగ్రబ్రాకిన యీ ఉపవాసములతో చిక్కి సగమయ్యెను ఆమె ఒడలుష్ణమెక్కి శైత్యోపచారము లెక్కువ వాంఛించుచుండెను కాని, ఆమె మొగము రోజు రోజుకు వేసగి నదివోలె ఒకశోభ పెంచుకొనెను

ఆ నాడు ఏకాదశి దేవదాసియు, అరుంధతి రథంతరులును కలిసి దేవాలయమునకు పోయిరి రుక్మిణమ్మారావుగారు కూడ వచ్చిరి ఆమె అరుంధతిని ఎరుగును రథంతరి ఎవరని అడిగెను "రంగాజమ్మగారి కోడ"లని అరుంధతి చెప్పెను దేవదాసి యిప్పుడు ఉపవాసములున్న దినములలో ఆలయములో ఎవరి తోడను మాటాడదు ఆమె శరీరమునందు సంపూర్ణయౌవనోదయమైనది తెల్లని చీర దాల్చి, జుట్టు దూముడివేసి, ఉపవాసముల చేత సన్ననయిన శరీరమునందు కఠినములైన ఉరోజములు మరియు విస్పష్టముగా ఎదురు రొమ్ము ఉబికినట్లు చిక్కి ఉన్న నడుము మూలమున మరియు శోభతేగా, అర్ధనిమీలిత నేత్రములతో దేవదాసి రాణి వంక చూడనట్లే చూచెను రుక్మిణమ్మారావుగారు మనసులో 'కృష్ణా' కృష్ణ అనుకొనెను అరుంధతీ రథంతరులు కూడ మడికట్టుకొని ఆమె కిరువైపుల నడచుచుండిరి రాణి వారి వెనుకనే పోవుచుండెను

అందరును ఆలయములోనికి పోయిరి ఈ రోజులలో వేణు గోపాలస్వామి గుడి ప్రత్యేకముగా దేవదాసి కొరకే తెరువబడుచుండెను అర్చకుడు స్వామి చూడామణి క్రిందపడినప్పటి నుండియు మరికొన్ని సంఘటనల చేతను దేవదాసి మహత్తు తెలిసికొని ఆమె వచ్చిన దనగానే ద్వారబంధము తీయును ఆమెను "అమ్మా" అని పిలుచును మనసులో అతనికి కూడ ఒక విధమైన మార్పు కలిగెను ఆలయములో ఉన్నంత వరకు అతడు రాణిగారి కన్నను దేవదాసినే ఎక్కువ గౌరవించును

అందరును ఆలయాంతర్భాగమునకు చేరినంతనే దేవదాసి చేతులు మొగిడ్చి నమస్కరించి, స్వామి పాదముల వంక చూచి, 'ఈ చరణమ్ములే యిందునిభానన? సనకాదిమునియోగసరణి నొప్పు, ఈ పాదతలములే యెలనాగ శ్రుతివధూసీమంత వీధుల జెన్ను మిగులు" అని చదువుచు, బాష్పలోచనయై ఊరక వెక్కి వెక్కి ఏడ్వ దొడగెను తోడికోడం(డ్రి)ద్దరును వివర్ణ వదనలై ఆమెను చెరియొక వైపున ఉండి పడకుండ చూచుచుండిరి, రాణి నిశ్చేష్టురాలై పోయెను. ఆలయములోనున్న స్వామి తొందర పడుచున్నట్లు తోచెను. క్రింద పడినను పట్టుకొనువా రున్నారు కదా అని స్వామి ధైర్య మందెను కాని, లేకపోయిన ఏమి నిలువగలడు? ఆయనకు కాళ్లాడుటలేదు

దేవదాసి మరల ఆగి "కిటియై కౌగిట జేర్చెను, వటుడై వర్ధిల్లి కొలిచె, వడికృష్ణుండై యిట దీపచిహ్నము లిడె, క్రిందటి జామున నేమి నోచితమ్మ ధరిత్రీ!" అని నేలపై కొరిగెను ఇద్దరును పట్టుకొని ఆమెను నెమ్మదిగా బలిపీఠముందు చోట పరుండ పెట్టిరి దేవదాసికి చాలా సేపటి వరకును స్మృతి రాలేదు కొంత సేపటికామె కనులు తెరవగా వారిద్దరు ఆమెను లేవ దీసి నిలుచుండ పెట్టిరి అర్చకుడు శఠగోపమిచ్చెను అందరును తీసికొనిరి అందరు ఆలయము నుండి వెలికి వచ్చిరి అర్చకు డిచ్చిన ప్రసాదము స్వీకరించి అందరును గృహాభిముఖులైరి

రాణి అమ్మా! సెలవు గిరికను జాగ్రత్తగా తీసికొని పోవుడు' పూర్వజన్మ సుకృత మొక్కొక్కరి కొక్కొక్క రీతి ఆమెకు మీ రిట్లు తోడు నీడ లగు సుకృతము మీది

మరునాడు రాణిగారు ధర్మారావును చూచి పొమ్మని కబురంపెను ధర్మారావు కోటలోనికి పోయెను రాణిగారు ధర్మారావునకు డబ్బిచ్చి చదివించుచున్నదని యిప్పుడందరకు తెలియును కనుక అతడు కోటలోనికి పోవుట ఎవరికిని వింతగా లేదు ఈ సంగతి రామేశ్వరముగారు మొదలయిన వారికిని తెలియును జమీందారుగారే తెలిసి ఊరకుండిరి. అందు చేత మిగిలిన వారును ఊరకుండిరి.

ధర్మారావు రాణిగారిని చూచినంతనే ఆమె లేచి నిలుచుండెను ధర్మారావు కొంచెము కలత పడి "అమ్మా! అది ఏమిటి? నాకు మీ యీ గౌరవమేమిటి? నేను మీ బిడ్డను. మీరు ఇట్లు చేయరాదు" అనెను.

రాణి : బాబూ! నేను నీ బిడ్డను నీవు గిరికను రక్షించినట్లు నన్ను కూడ రక్షించవలయును.

ధర్మా తల్లీ! అది నా చేతిలో ఉన్నదా? నా చేతిలో ఉన్నచో నన్ను నేను రక్షించుకోలేనా? ఎవరి పూర్వజన్మ సంస్కార మెట్టిదో వారి కట్టి మార్గమున నడచును గిరికకు నేను చేసిన దేమియు లేదు. ఆమె, దేవదాసీత్వ భావమంతయు గూడు కట్టిన మూర్తి. వందల ఏండ్లుగా మన దేశముననున్న యీ సంస్థ నశించిపోవు ఈ నాళ్లలో ఆమె ఒక్కసారిగా తన మాహాత్మ్య మంతయు చూపుటకు వెలసిన మూర్తి. తల్లీ! ప్రాత దంతయు పోవుచున్నది. క్రొత్తదంతయు వచ్చు చున్నది. రంగాజమ్మగారిని చూడుడు! ఆమె పూర్వవుభావోన్మాదము, పాతివ్రత్యము. వర్ణస్వచ్ఛతలకు చిహ్నమైన మూర్తి అవి అన్నియు ఆమెతో అంతరించినవి కృష్ణమనాయుడుగారు పూర్వరాజ చిహ్నము ఆయనతో అది పోయినది దేవదాసితో దేవదాసీత్వమే నశించిపోవును మీతో రాజ్ఞీత్వమే నశించును తెనుగు సంప్రదాయము ఎరిగిన రాణి మీతోనే ఆఖరు నేను మీ అందరును నశించిపోవు చుండగా చూచుటకు మాత్రము పుట్టినమూర్తిని నేనును ఈ కాలమునకు తగిన వాడను కాను ఇవి అన్నియు వచ్చి పోవుచున్న ఒకజాతి చివరి మెరపులు

ఎనిమిదవ అధ్యాయము

ఆషాఢశుద్ధ పాడ్యమినాడు ధర్మారావు రాత్రి పదిగంటల వేళ కూర్చుండి ఏదో వ్రాసికొనుచుండగా కనులు మిరుమిట్లుకొనెను తల ఎత్తి పడమటి దిక్కు చూచెను తన కన్నులలో ఆడిన క్రొక్కారు మెరుగు పోయి దూరమున ఉత్తరములో దట్టముగా క్రమ్మిన మబ్బు వెనుక జీల్చుకొని అంత విస్పష్టముగా కన్పించలేక వర్షా లక్ష్మి కన్ను తెరచి మరల మూసినటులు కొంచెము తెల్లనయి మరల ముసుగు పడెను తూర్పు దక్షిణముల తెల్ల ఆకాశము నిర్మేఘము నుండి తారకలు ప్రకాశించుచుండెను

మరల పాఠశాలలు తెరచిరి భార్యతో తల్లితో ధర్మారావు గుంటూరు చేరెను రథంతరి తోడి కోడలిని, అత్తగారిని దిగవిడిచి పొమ్మనెను కాని, అరుంధతి ఏకాంతమున మగని వెంటనే పోవుటకు పోరాడెను దేవదాసిని ధర్మారావు రథంతరి కప్ప చెప్పెను

క్రొత్త భార్యతో సంసారము ధర్మారావునకు రాణిగారు పంపించు ఏబది రూకలు జీతములు కట్టుటకు, ఇంటి అద్దెకు, సంసారము సాగించుటకు చాలినది కాదు. అవి బియ్యపు కంట్రోలు దినములు రూపాయి బియ్యము దొరుకునప్పటికి తల ప్రాణము తోకకు వచ్చుచుండెను అమెరికా నుండి కిరసనాయిలు వచ్చుట లేదు పది రూపాలింటి అద్దె ధర్మారావునకు కాళ్ళుచేతు లాడలేదు ఇన్‌ఫ్లూయంజా జ్వరములు దేశములో అప్పుడే క్రొత్తగా దిగుమతి అయినవి. ధర్మారావున కా జ్వరము వచ్చి వారము రోజులు మంచమున ఉండెను. ఇంతలో ఆ ఊర కలరా పెల్లురేగెను. జనము రోజునకు నలుబది ఏబదిగా మరణించుచుండిరి. పాఠశాలలు నెల రోజులు మూసిరి మొదటి నెలలో రాణిగారి నుండి తెచ్చిన డబ్బంతయు సంసారము మొదలు పెట్టుటకు, జీతము కట్టి పాఠశాలలో చేరుటకు అయినది. తర్లువాత ఆమె పంపించిన డబ్బు డాక్టరు బిల్లులకు ఇంటి అద్దెకు పాలకు, పండ్లకు అయినది. సెలవు తీయగా ఇంటికి పోవుటకు వీలులేక పోయినది. ఊరి బయట పాకలు వేసి పురపాలక సంఘము వారందులోనికి పొమ్మని జనులను ఒత్తిడి చేయ అరంభించిరి. అది వర కెట్లున్నను శాకలలోనికి చేరిన తరువాత బయటపడుట వట్టిది ప్రతి చిన్న సంగతికి

జరిగినకథ :17–రుక్మిణమ్మా రావుగారి సాయంతో ధర్మారావు కళాశాలలో చేరతాడు. పుట్టింటిలో తాను పడిన కష్టాలను ధర్మారావుకు అరుంధతి చెబుతుంది. రంగాజమ్మగారికి జబ్బు చేస్తుంది. రామచంద్రరాజు గిరికను ఆదరణతో చూస్తాడు. పసిరిక ఒక రోజున పరుగున ధర్మారావు ఇంటికి వస్తాడు. రామచంద్రరాజు తన కొడుకుకి రామేశ్వరశాస్త్రిరాజు అని పేరు పెడతాడు. రంగాజమ్మగారు మరణిస్తారు. రంగాజమ్మగారిని గురించి ఊరిలో అందరూ గొప్పగా చెప్పుకుంటారు.



సుప్రీమ్ వక్కలు
CRANE
BETEL NUT POWDER
సుప్రీమ్ సుగంధ ద్రవ్యాలు
SUPREME
సుప్రీమ్ ఫార్ముల
మేలు రకములైన పీటి వక్కలు, విలువైన యాలుక్కాయలు, లవంగాలు, జాజికాయ, జాపత్రి, మెంథాలు, పచ్చ కర్పూరం మొదలైన సుగంధ ద్రవ్యాలు, వక్కపొడి తయారిలో మాకున్న అనుభవం, మీకు అత్యుత్తమమైన వక్కపొడి అందించాలనే మా 30 సంవత్సరముల అహర్నిశ కృషి, అన్నిటికి మించిన మీ అభిమానం, వీటి అన్నిటి కలయికల ఫలితమే.
క్రేన్
వక్కపొడి
సుప్రీమ్ క్వాలిటి
దీనికి సాటి మరొకటి లేదు.
TARA-CBNP-768

చంద్రహారము "నన్నమ్ముము, నన్నమ్ముము" అని హెచ్చరిచును చచ్చిన కృష్ణమనాయుడు, బ్రతికి దూరమున ఉన్న రుక్మిణమ్మారావుగారును దీనముగా చూతురు ధర్మారావు ప్రాణములు మెలికలు తిరుగును

పురపాలకాధ్యక్షునకు, దర్మారావునకు మొగమెరుక ధర్మారావు కవి అని ఆయన ఎరుగును దానితో ఈ బెడద అట్లట్లు త్రోసికొని పోయినది ఇంతలో నీ మహావ్యాదియు, పురమునందలి దుర్వాసనయు చాలవన్నట్లు వానలు లంకించు కొన్నవి మనిసి బయటకు పోవుటకు విలు లేనట్లు వీధులన్నియు జలమయమయ్యెను సందు లన్నియు బురదలయ్యెను

ఒక నెలనాళ్ళు చాల గడ్డుగా గడచెను, మరల పాఠశాలలు తెరచిరి కలరాయును వెనుక పట్టెను వర్షములు కొంచెము తగ్గెను సుబ్బన్నపేట నుండి డబ్బు రాలేదు జ్వరము పడిన తరువాత దర్మారావు మరల సరిగా కోలుకోలేదు ఊరిలో అన్ని ఎడల అప్పులు, కంట్రోలు కిరసనాయిలు కరవు రోజ రోజుకు మితిమీరిపోవు చుండెను

దారిద్ర్యమంతయు మరల ధర్మారావును ఆశ్రయించెను ఆహా! అదృష్టమన్న అతనిదే అదృష్టము! పదమూడేండ్లు రాక ముందు అతనికి బుద్ధి తెలియక ముందు సుఖ మేమిపడెనో! తరువాత ఇప్పటి కిర్వదినాలుగేండ్లు వచ్చెను సుఖ మన్నది ఎరుగడు అరుంధతి తోడ కొన్ని రాత్రులు మాత్రము స్వర్గసుఖము చూరగొనెను గాని సంసారములోనికి దిగిన తరువాత ఆమెను సుఖపెట్టలేదు, తాను సుఖపడలేదు. ఇంతకును ధన ప్రాప్తి లేదు "ధనమూల మిదం జగత్" అన్న లోకోక్తి బహుళ ప్రయోగము చేత తా చెప్పు అర్థమును చూడ విస్పష్టముగా చెప్పలేక తత్ప్రయోగము జరిగినట్లు జరుగునట్లును గాక ఉండెను. లోకమునందలి శబ్ద ప్రయోగమే కాదు, మహాకఠినములైన ఆ పదలును అంతియ, మొదట మనము వానిని చూచినప్పుడున్నంత మనఃకష్టము తరువాత ఉండదు. ప్రతిరోజును కనులార అనుభవించ రాని దుఃఖము లనుభవించుచున్న పేద వారిని, భిక్షకులను చూచుచునే ఉన్నాము వారిని గురించి మన మూహించుట కూడ మానివేసితిమి, మానిసి హృదయమునకు కూడ సర్వ వేళల బాధననుభవించు శక్తి లేదు, దుఃఖము కూడ ఆవేశముగా వచ్చును మరల అదే తగ్గిపోవును

ఒకడు దారిద్ర్య మనుభవించుచుండెను వానితో మనకు ప్రథమ సమావేశ వేళ "అయ్యో పాపము" అని జాలిపడెదము ప్రతిదినమతని కలిసికొనుటయే, అతని దీనకథలు వినుటయే క్రమముగా అది ఆ యలవాటైపోవును. మహావ్యాధిచే బాధపడు వానిని చూచి ఊరకున్నటులే, దరిద్రుని కాంచియు ఊరకుందము. ఊరకుండక చేయునదియు ఏమియు లేదు ఒకానొక ధనవంతుడు పేదగుండె వాడు దరిద్రున కొకనికి సహాయపడును తక్కిన

వారందరు ఏమి కావలయును? ఎంత మందికని సాయపడును? దారిద్ర్యము కూడ పూర్వజన్మకృత కర్మఫలము అనుభవించనేవలయును అనుభూతిచే గాని కర్మ నశించదు ఏ నాడో ఎవనికో పెట్టలేదు, ఈ నాడు దొరకలేదు ఇది తత్త్వము ఒక బ్రాహ్మణుడు ఒకనాడు పంచాదిలో కూర్చుండి భోజనము చేయుటకు విస్తరాకు లంటబొడుచు కొనుచుండగా ఇంకొక బ్రాహ్మణుడు ఉపాదానమునకు వచ్చెనట గృహస్థు మూడు జన్మల దరిద్రుడు వచ్చెను, కొంచెము ముష్టి వేయవే అనెనట ఆ ఉపాదానమునకు వచ్చిన వానికి కోపము వచ్చి గృహస్థును కోపించెను గృహస్థు అవునయ్యా! పూర్వజన్మములో నీకు లేదు ఎవరికిని పెట్టలేదు అందుచే ఈ జన్మలో దరిద్రుడ వైతివి ఈ జన్మలో దరిద్రుడ వెవరికినీ పెట్టలేవు ముందు జన్మలో ఇందుచేత దరిద్రుడవు మూడు జన్మల యందు దరిద్రుడ వగుదువా కాదా? అనెనట కావున ఎప్పటికయిన ఎవనికయిన పెట్టనేవలయును పెట్టని రోజులలో రానే రాదు ఉన్నంతలో తనకన్న లేని వానికిచ్చుచుండనే వలయును

ధర్మారావున కింత కష్టముగా నుండెడిది కాదు బిచ్చములో బిచ్చ మన్నట్లతడు తనకన్న పేదవారిని ఏరి వారికి దానములు చేయుచుండెను తన యింట ఇర్వురు పేదబాలురకు వారము లిచ్చెను ఒక స్కూలు ఫైనలు విద్యార్థి మరీ నిరుపేద – అతనికి, నెలకు పది రూపాయలుగా గడచిన ఏడాది అంతయు ఇచ్చెను అతడు పరీక్ష తప్పి మరల చదువుటకు రాగా వానికి జీతము కట్టెను ఇది ఒక హేతువై అతని కిబ్బంది అయ్యెను మరల రెండు నెలలు గడచెను రాణిగారు డబ్బు పంపించలేదు పాఠశాలలో జీతములు పెరుగుచుండెను వారు పేరు తీసి వేసెద మనుచుండిరి నిరుపేద విద్యార్థి యింటి చుట్టు తిరుగుచుండెను

ఒకనాడు ప్రొద్దున లేచెను. తల్లి "యింటిలో బియ్యము లే' వని చెప్పెను అతడు పోయి ఏ మిత్రుడయిన రెండు రూకలప్పిచ్చునేమో అని తిరిగి తిరిగి యింటికి వచ్చెను తల్లి అతడు బియ్యము తెచ్చునని కూర్చుండి, కూర్చుండి వట్టిచేతులతో ఇంటికి వచ్చిన అతనిని చూచి, ఉస్సురని కొంగు పుచ్చుకొని పొరుగిళ్ళ కప్పునకు పోయెను ఇదివరకే అందరకు అప్పులు ఎవ్వరు ఇచ్చిరి కాదు. చివర కూరకే యింటికి వచ్చెను. ఏమి చేయవలెనో తోచలేదు. ధర్మారావు బియ్యపు కొట్లు వద్దకు పోయి అప్పు అడిగెను ఇదివరకు వారికి అప్పు లున్నవి చివర కొకడు వంద దెప్పులు దెప్పి ఒక రూపాయ బియ్యము కొలిచెను. అవి యింటికి వచ్చు వరకు రెండు జాము లయ్యెను "ఈ లోపుగా వంట చేయుము. నేను పాఠశాలకు వెళ్ళెదను" అని తల్లితో చెప్పి అతడు నకనకలాడు మొగముతో బడికి పోయెను. జీతములు ప్రాత బాకీలున్న వారి పేరులు హాజరు పట్టీలో కొట్టివేసి వారందరని ఇంటికి పంపించిరి ధర్మారావు పోయిన కాళ్ళతోనే యింటికి తిరిగి వచ్చెను. తల్లి అన్నము వండెను. అన్నము లోనికి పదార్థము లేవియు లేవు. ఆమె చింతపండు పచ్చడి మాత్రము చేసెను ధర్మారావు భోజనము ముందు కూర్చుండెను. చేతి మీదికి నేతిబొట్టు లేదు ఆ ఒక్క పచ్చడితో తినలేక పోయెను అతనికి కన్నుల వెంట నీరు వచ్చెను రెండు నెలల నుండి బాకి అయినను దాని అమ్మకడుపు చల్లగా మజ్జిగపోయునది మజ్జిగ పోయుచునే ఉండెను అతడు చల్ల పోసికొని లేచెను ఆకలి తీరలేదు తల్లియు, భార్యయు అట్లే భుజించి లేచిరి

తల్లికి ఒక్కటే ధోవతి, బార్యకు ఒక్కటే చీర అరుందతి చీర ఎంత వేసికొని, దుప్పటి చుట్టుకొని చెర ఎండు వరకు కూర్చుండెను ధర్మారావు పోయి చూచెను అతనికి దుఃఖము పొంగి పొరలి వచ్చెను అరుంపతి చూచి బాగున్నది, నా చీరలన్నియు రంగాపురములో ఉన్నవి మీరు పోయి తీసికొని వచ్చితిరి కాదాయెను ఇది కూడ దారిద్ర్యములోనే లెక్కయా? చాలులెంతు అని ఓదార్చెను అతడు పోయి గదిలో పండుకొనెను, వారు కాపురమున్న వారి దొడ్డిలో బాదము చెట్టున్నది సావిత్రమ్మగా రాఆకులు వాసముతో కొట్టి అవి విస్తరి కుట్టును ఆ యింటి యజమాని పరమలోభి అత డామెతో ఆకులు కొట్టినందుకు పోట్లాడును ఈ పోట్లాట ఒకటి ధర్మారావు మంచము మీద పరుండగా వినవచ్చెను అయ్యో, అన్ని విధముల అతనికి దుఃఖమే పొడసూపు చుండెను

అరుంధతి భోజనము చేసి గదిలోనికి వచ్చెను ఆమె వంక చూచుటకు కూడ మనసొల్లక ధర్మారావు ఒక వైపు మొగమిడి పండుకొనెను అరుంధతి యీ మూడు నెలలుగా తిండి సరిలేక కృశించిపోయెను ఆమె ఎఱ్ఱని శరీరము కప్పువేసిపోయెను. ఆమె దేహమున లావణ్యము పోయెను చిక్కి సగమునకు సగమైపోయెను కాని మొగమున సౌందర్యము లేశమును తగ్గలేదు ఆమె పతి తన వైపు చూచుటకు కూడ శంకించుచుండెనని తెలిసికొనిపోయి అతనికి పార్శ్వ శాయనియై కౌగలించుకొని ఇదేమి సంపదలు మనము కొనితెచ్చితిమా ఇందు మీదోస మేమి కలదు? నాయందు మీరేమో అపచారము చేసినట్లు మొగ మాతలకు త్రిప్పుట నాకు రుచిగా లేదు నా కన్న మిరే ఆ గర్భశ్రీమంతులు మీకన్న నేను సుకుమారురాలను గాదు కష్టముల కేమి? అని మీరు చెప్పినట్లు హరిశ్చంద్రాదులకు తప్పలేదు నా మాట విన్నారా? ఇదిగో. నవ్వుడు నా వైపునకు తిరుగుడు నవ్వకున్న నా మీద ఒట్టు" అని అతనిని బలవంతముగా. తన వైపునకు త్రిప్పుకొని అతనికి చక్కిలిగింత పెట్టి గది అంతయు నవ్వు లారబోయించెను దానితో ధర్మారావునకు ఆ నాటి మనోదైన్యము మాయమయ్యెను

ప్రతి దినము రెండు పూటలకు ప్రొద్దుననే ఒక్కసారియే అన్నము వండుదురు వంట చెర కాదా చేయుటకు ఇది ఒక మార్గము కిరసనాయిలు దొరకక సూర్యాస్తమయము కాకముందె భోజనము

చేసి శయనింతురు సావిత్రమ్మగారు పెండి చేసికొనలేక ప్రతిదినము ఏకభుక్తముండి అట్లే నిద్రించును ప్రొద్దు క్రుంకినంతనే చీకటింటిలో ఏమి తోచును? రాత్రి ప్రొద్దు పోవు వరకు దొడ్డిలో కూర్చుండి కాలయాపన చేయుదురు దర్మారావు పురాణ కదలు, పిట్టకథలు చెప్పి కాలక్షేపము జరుపును సావిత్రమ్మగారు తన చిన్ననాటి కథలు, తను సంసారము చేయు నాటి రామేశ్వరశాస్త్రి గారి విచిత్ర వృత్తాంతములు ఇవి చెప్పును అరుంధతి ఎప్పుడును శ్రోతయే వాన ఉండేనా, మొద్దు దుప్పటు లున్నవి అవి అన్ని కథలు తామే చెప్పును

కడుపులో తగినంత ఆహారము లేక నిద్ర వెంటనే రాదు వచ్చెనా, ఒకటియే నిద్ర? ధర్మారావునకు మరునాటి సంగతి ఏమి అని మనసులో మదన ప్రారంబించెను అరుంధతి అతని ప్రక్క సుఖముగా అతని దుఃఖము సంచుకొని దాని వలె నిద్రించెను

మరునాటికి రోజు గడచు తెరవు కన్పించలేదు బియ్యము మరల నాలుగు రోజులకు వచ్చును తక్కిన సంబారములు ఎక్కడ? అప్పులరువది ఎనుబది రూకల దాక పెరిగి ఉండెను అవి తీర్చుట ఎట్లు? ఇంక తనకు గుంటూరులో ఉందు ప్రసక్తియే లేదు సుబ్బన్నపేటకు పోవుదమా? పోదమన్నను దారి ఖర్చులేదు రాణిగారు డబ్బేల పంపించదు? పోయి కనుగొని వత్తమన్న చేత కాసు లేదు నాలుగు రూపాయలు చేబదులు దొరకు మార్గమైన కనిపించలేదు ఊహాసోపానముల మీద అతని చేయి చంద్రహారము మీద పడెను ఇది చిత్రముగా ఉన్నది

పరమ దరిద్రుని ఇంట పూర్వులిచ్చిన పూజా మాణిక్యమున్నది అది దేవతా ప్రసాదము దానిని అమ్మినచో దారిద్ర్యము పటాపంచలగును కాని పూర్వుల శాపమున్నది అది పూజింపదగినదే కాని అమ్ముకొని తినరాదు అమ్మినచో పూర్వుల కందరకు నరకలోక ప్రాప్తి చంద్రహార మిట్టి వస్తువుగా కన్పించెను

దారిద్ర్యమున్నన్ని దినములు తన చేయి చంద్రహారమును వగుల రాదని దర్మారావు నిర్ణయించెను కాశికి పోయి ప్రియమైన వస్తువు పరిత్యజించి వచ్చినట్లతనికి ప్రియావక్షస్పర్శయే దీనితో పరిత్యాజ్యమైనది ఆ సంగతి అతనికి మరు నిమసమున గాని విస్పష్టముగ తెలియలేదు సగము నిద్రలో అరుంధతి పతి వైపు మరలి అతని చేతులు తన ఎదురు రొమ్ము పైకి తీసికొనబోయెను దర్మారావు తద్గత చంద్రహార స్పర్శబీతి చేతులు వెనకకు లాగికొనెను అరుందతికి వెంటనే మెలకువ వచ్చెను పతి మేల్కొనియే ఉన్నాడు తన చేతులు వెనుకకు లాగుకొనుట బుద్ధిపూర్వకముగ ఆచరించిన పనియే తానేమి తప్పు చేసెను? సహవాసము చాల చెడ్డది దనముతో గాని, ధనవంతులతో గాని చెలిమి పాప చెలిమి అది ధనమున్నంత వరకే ఉండును ధనము తానున్న చోట స్నేహమును చేరనీయదు ధనమున కదేమి రోగమో? స్నేహము, మార్దవము, దయ మొదలైన సర్వదేవతా గుణములును తనవి కావనును అరుందతీదేవి అంతర్హృదయముతో ఏమియు సంబంధము లేని యీ చంద్రహారము తన స్థితి దోషము చేతనే ఆమెకు విరోది అయ్యెను ఈ బంగారము పొత్తే హేయము

అరుంధతి దీనములైన కనులతో భర్త ముఖము వంక చూచెను అతడామె చెక్కిళ్ళు రెండు చేతులతో చాచి ఆ చేతులు ముద్దిడుకొనెను ఆమె అతనిని కౌగలించుకొనబోయెను అతడు దూరముగా పోయెను అరుంధతికి అర్థము కాలేదు

దర్మా ప్రియా! ఏటి కంత గగ్గోలు పడెదవు? ఆ చంద్రహారమును నేను స్పృశించను దానికని నాకును సంబందమేమి? హేయమైన ధనమును నేను స్పృశించను అందులో అది నాది కాదు తద్గత లోభమును నాకు పోలేదు ఇంద్రియములను తడవినంత సేపు ఇంద్రియములు చేయు దురాకర్షణకు మనస్సులు లొంగుచునే ఉండును వానిని జయించవలయునన్న వాని ప్రసక్తియే ఉండరాదు అట్లే యీ చంద్రహారమును కూడ తాకరాదు అది నా ఒడలికి కలిగినంత సేపు నాకు దాని మీద వ్యామోహము తీరునట్లులేదు అది నాకు పరి గ్రాహ్యము కాదు కానపుడు నేను దానిని స్పృశించను ఇది నీ మీద కోపము కాదు అని ఆమె చెక్కిలి మరల స్పృశించెను అరుంధతి ఆలోచనలో దిగెను తనకు భూషణమైనది దూషణమైనది


అరుం ఇనుముతో కూడిన అగ్నికి సమ్మెట పెట్టునట్లు చంద్రహారము ధరించినంత మాత్రమున నాకీ అనాదరమేల? నిజమునకు నాకిది అలంకారముగా కూడ లేదు చేతులకు ఏమియు లేవు నడుమునకు లేదు, చెవులకు లేవు, పాదములకు నాపకడియలు మాత్రమున్నవి మెడలో ఇది అలంకార ముండియు నిరలంకారము గనే ఉన్నది దీని ఉనికి నా కిన్నాళ్ళుగా అసుఖదాయినిగానే ఉన్నది ఈ నాటి కిది దీని సహజగుణము సంపూర్ణముగా బయట పెట్టినది చెడ్డవారితో చెలిమి ఎన్నటికైన చెరుపు తేకమానదు అయినను నేయి అని త్రాగుటకును, నూనె అని తలకు ప్రోసికొనుటకును కాని యీ చంద్రహారము మన యింట ఎందులకు అరువు తెచ్చుకొన్న నగ వలె ఇది హృదయ బాధాహేతువే అగుచున్నది దీనిని మరల రాణిగారికి పంపించి వేయుదము గాడిదలు హోదా యెత్తినట్లు నా కిది తగినట్లులేదు

అని ఆమె చంద్రహారమును తీసి గదిలో నేల మీద విసరి వేసి పతిని కౌగిలించుకొనెను పుణ్యదంపతులు వా రిద్దరు తన్ను నిరాకరించి నందులకు దనలక్ష్మి దుఃఖపడి మూల్గినట్లు చంద్రహారము నేల మీద జర్రున జారి ధ్వని చేసెను

అట్లు చంద్రహారము నేలపై విసరివేయు చున్నప్పుడు దర్మారావునకు, వస్తువునట్లు పారవేయుట మనస్సునకు కష్టమే అనిపించెను కాని ప్రియావక్షస్పర్శ సుఖములో ఆ ఊహ ఎగిరి పోయెను ప్రేమ చాల విచిత్రమైనది దాని కన్న మక్కరలేదు, నీళ్ళు అక్కరలేదు ఎడారిలో తిండిలేక ఒంటరిగా చచ్చుచున్న రెండు పక్షులు కూడ క్రమక్రమముగా మేనుల యందు శక్తి క్షీణించుచు చావు నిశ్చయమైన వేళ యందు నేత్రములలో ప్రేమతోనే చచ్చును ఆ రాత్రి దర్మారావునకు అరుంధతి తనతో లేచి వచ్చిన రాత్రిటి కన్న కూడ ఎక్కువ ప్రియురాలయ్యెను అంత ప్రేమ అతనిది పూర్వ మెరిగి ఉన్న అరుంధతియు ఆ నా డతను తనకు తన సర్వస్వ మిచ్చినట్లు భావించుకొనెను

(ఇంకా ఉంది)





పబ్లిసిటీ

గోగినేని మణి

శేఖర్ కాలింగ్ బెల్‌పై చేయి వేయబోయేంతలో నే తలుపులు తెరుచుకున్నాయ్ స్వాగతం చెబుతోన్నట్లుగా చిరునవ్వుతో గుమ్మంలో నిలబడి వుంది కవిత

ఏమిటీ, నేను వస్తున్నట్లు ముందే తెలిసిందా, పిలవకుండానే తలుపులు తీశావ్? అడిగాడు శేఖర్

కవిత పెదవులపై చిలిపి చిరునవ్వొకటి చిందులు వేసింది!

ఆ అడుగుల సడి నా కెరుకే, ఆ అడుగుల వడి నా కొరకే అంది కళ్ళతో అభినయిస్తూ!

అబ్బ! అదర గొట్టేశావ్ లే! నవ్వుతూ లోపలికి వచ్చి సోపాలో కూర్చున్నాడు అతని కెదురుగా కవిత కూర్చుంది

నీకో శుభవార్త చెప్పాలని వచ్చాను చెబితే ఏమిస్తావో చెప్పు ముందు అన్నాడు శేఖర్


నీది కాని దేముంది నాలో నిజానికి నే వున్నది నీలో ముసి ముసి నవ్వుతో మెల్లగా చెప్పింది కవిత

భలే తప్పించుకున్నావ్ గానీ, ఏమిటివ్వాళ్ళ చాలా హుషారుగా వున్నట్లున్నావ్! అవునూ నిన్నటితో నీ ఎగ్జామ్స్ పూర్తయ్యాయి. ఈవేళ నీ బర్త్‌డే! ఫ్రెండ్స్‌తో ఏ మార్నింగ్‌షోకో చెక్కేసి వుంటావను కున్నానే, ఇంట్లోనే వున్నావ్, ఏం చేస్తున్నావ్?

నీ రూపమె భావనం నీ కోసమె జీవనం

'ఏమైంది నీ కివ్వాళ! మాటలు మానేసి పాటలు పట్టుకున్నావ్! పైత్యంగానీ చేసిందా? అల్లరిగా





తాతయ్య గమత్తులు మళ్ళీ మొదలయ్యాయి!

తాతయ్య ఎక్కడ ఉంటే అక్కడ అంతా అల్లరే. ప్రతి క్షణం కూడా హడావిడే. ఆయన తోటలో మొక్కలకు నీళ్ళు పోస్తూ, వాటి మధ్య హడావుడిగా ఉంటారు. ఆ పనిలో లేరంటే, ఆయన తన మనవలని ఆడించడానికి కొత్త ట్రిక్కుల గురించి ఆలోచిస్తూ ఉంటారు. అరవై అయిదేళ్ళ ఆ వయసులో ఆయన చలాకీతనం చూస్తే, ప్రపంచంలో అంత చురుకైన తాతయ్యలు చాలా తక్కువ మంది ఉంటారని అనిపిస్తుంది.


అదంతా హార్లిక్స్ చలవే. అదే ఆయనని యిన్నేళ్ళూ ఆరోగ్యంగా, చురుగ్గా ఉండేటట్టు చేసింది. కాని, తాతయ్య హార్లిక్స్‌నే ఎంచుకోడానికి ఒక ప్రత్యేక కారణం ఉంది.

ఆ వయస్సులో తాతయ్యకి తేలిగ్గా, సులువుగా జీర్ణమయ్యే రూపంలో పోషక పదార్థాలు అవసరం. ఆయన ప్రతి రోజు రెండు సార్లు హార్లిక్స్ తాగుతారు. అది ఆయన అలవాటు. మరి అందులో ఆశ్చర్యపడవలసినది లేదు కదూ!



50 ఏండ్లకు పైగా తాతయ్యకు యిష్టమైన ఆరోగ్య పానీయం

మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికరమైన పానీయం. పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?



మంచి పుష్టికరమైనది

HMM-9242 TEL

నవ్వాడు శేఖర్.

కవిత ఒక్క వుదుటున లేచివచ్చి శేఖర్ ఎదురుగా రెండు చేతులూ నడుంమీద పెట్టుకుని నిలబడి పోట్లాడుతున్నట్టుగా అడిగింది-

"ఏమిటీ.... నీకు పైత్యంలా అనిపిస్తోందా? కృష్ణశాస్త్రి లాంటి మహాకవుల కవితలకి గుండె గుబాళించి పోవాలి గానీ!"

"ఏం గుబాళింపో.... నీకేమైనా అయిందేమోనని గుండెల్లో గుబులు మాత్రం మొదలైంది!" నిట్టూరుస్తూ, భయాన్ని అభినయిస్తూ అన్నాడు

"చాల్లే!" మూతి బిగించుకుని వెళ్ళి సోఫాలో కూర్చుంది కవిత

"ఇంతకీ శుభవార్త అన్నావు, చెప్పనే లేదు. ?"

"మనం సినిమాని ధైర్యం చేసి స్వంతంగా రిలీజ్ చేసినందుకు బాగానే నడుస్తోంది అదీ శుభవార్త! అన్ని సెంటర్స్‌కీ తిరిగొచ్చాగా. మామయ్య క్లబ్బు దగ్గిర కనుపిస్తే చెప్పి యిటు వచ్చాను " శేఖర్ మాటల్లో ఆనందం, గర్వం పోటీ పడ్డాయ్!

"ఓస్ ఇంతేనా! శుభవార్త అంటూ వూరిస్తే, ఇంకేదో అనుకున్నా ఇది నాన్నకీ, నీకూ శుభవార్త కావచ్చునేమొ కానీ నాకు మాత్రం మామూలు వార్తే! నిర్లిప్తంగా అంద కవిత.

"శుభవార్త అంటే ఏమనుకున్నా వేమిటీ? పెళ్ళి ముహూర్తాలు పెట్టారన్న సంగతేమోనని ఎదురు చూశావా?" శేఖర్ కొంటెగా నవ్వుతూ కళ్ళల్లోకి గుచ్చి చూస్తుంటే, కవిత కళ్ళు అప్రయత్నంగ క్రిందికి వాలిపోయాయి

"ఏం కాదులే!" అంది కొంచెం సిగ్గుపడి

"సాయంకాలం నీ ఫ్రెండ్సుని ఎంత మందిని తీసుకుని వస్తావో చెబితే, నేను మీకు టిక్కెట్సు రిజర్వ్ చేసి వుంచుతాను హాలు దగ్గరికి టైముకి మీరు వచ్చేయండి "

కవిత ఒక క్షణం మనసులో లెక్క వేసి "అరుగురుం వస్తాం" అంది శేఖర్ వెళ్ళటానికి లేచాడు శేఖర్ స్కూటరు కనుమరుగయ్యేంత వరకూ గుమ్మంలోనే నిలబడి తర్వాత లోపలికి నడిచింది

పబ్లిసిటీ

సాయంకాలం ఫ్రెండ్స్‌తో కలిసి కవిత సినిమా హాలు దగ్గరికి వచ్చేసరికి మేనేజరుతో మాట్లాడుతూ నిలబడివున్న శేఖర్ ఎదురొచ్చి కవిత చేతికి టిక్కెట్సు యిచ్చి వెళ్ళి పొయాడు.

వెళ్ళిపోతూన్న శేఖర్‌ని పరీక్షగా చూస్తూ, ఎవరే ఈ ఆరడుగుల అందగాడు?" ఒకమ్మాయి అడిగింది

"పేరు కూడా రాజశేఖరమే . తెలుసా!" పకపక నవ్వుతూ అంది కవిత

"నిజంగా ?!'

"నిజ్జంగా!"

"ఏమిటో! నవలల్లోని హీరోలు ఆకాశమార్గం వదిలి యిలా నేల మీదకి కూడా వచ్చేస్తున్నారు ఏమిటో " ముక్కు మీదకి జారుతోన్న కళ్ళజోడు పైకి తోసుకుంటూ, భుజా లెగుర వేస్తూ, ఆ అమ్మాయి అన్న తీరుకి అంతా ఫక్కున నవ్వారు.

"ఇంతకీ అతనికీ, నీకూ ఏమిటి బంధుత్వం?' ఇంకొక అమ్మాయి ఆరా తీసింది

"ఇప్పటి వరకూ లేదు ఏ బంధుత్వం

త్వరలో ఏర్పడనున్నది ఓ మధురమైన బంధం' తన సహజ ధోరణిలో గేయంలా కవిత చెప్పింది

అమ్మ దొంగా . మా కిన్నాళ్ళూ చెప్పలేదేం? ఇద్దరు ముగ్గురు ఒక్కసారిగా అడిగారు

ఈమధ్యనే అనుకున్నారులే నాన్నగారికి వాళ్ళ ఫాదర్‌తో ఎప్పటి నుండో స్నేహం వుంది. శేఖర్ ఎమ్ ఏ పూర్తిచేసి ఈ మధ్యే వాళ్ళ బిజినెస్సులన్నీ చూసుకుంటున్నాడు. ఈ సినిమా నిర్మాతల్లో ఒకడు మా నాన్నగారితో కూడా కొంచెం పెట్టుబడి పెట్టించాడు, ఈ సినిమాకి. ఈ వ్యవహారంలో నాన్నగారికి అతనితో పరిచయం పెరిగి ఈ పెళ్ళి సజెస్ట్ చేస్తే, అతనూ, వాళ్ల పెద్దవాళ్ళూ అంతా ఒప్పుకున్నారు నాకూ ఏం అభ్యంతరం కనుపించ లేదు ఒకె అన్నాను పరీక్షలయ్యాయిగా, ఈ నెలాఖరికి నిశ్చితార్థం, ఆ పై నెలలో డింగ్ డింగ్ డింగ్" నవ్వుతూ ఆపేసింది

కంగ్రాట్సు" అంటూ అంతా ఒక్కసారిగా కవిత చేతులు పట్టుకున్నారు

"ఏయ్.. ఏయ్.. ఎందుకే కంగ్రాట్సూ... ? చేతులు విదిలించుకుంటూ అంది కవిత

'ఎందుకేమిటీ, పెళ్ళి కుదిరినందుకు." అంతా కోరస్ పాడారు

"ఓహ్ .... పెళ్ళి కుదిరితేనే సంబరపడి పోకూడదే పిచ్చి తల్లులూ .. ఓ సారీ.... పిచ్చిపిల్లలూ ఆరిందాలా ఫోజు పెట్టి అభినయిస్తూ చెప్పింది.

"పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడు కాదు, ఆ పుత్రుడు ప్రయోజకుడైనపుడు గానీ అన్నారు. అలాగే పెళ్ళి కుదరగానే సంబరపడి పోకూడదు ఆ వైవాహిక జీవితం ముచ్చటగా మూడు సినిమాలు , ఆరు షికార్లుగా సాగుతోంటే .. నేను ఆనందపడవచ్చు మీరు అభినందించవచ్చు తెలిసిందా?"

"అబ్బ! నువ్వింత విపులంగా చెప్పాక కూడా తెలియకుండా వుంటుందా? అలాగే ఆనక మీ కాపురం దివ్యంగా సాగుతున్నపుడు చెబుతాంత తల్లీ!" సాగదీసిందొక అమ్మాయి

"పేరేమిటే యిలా పెట్టారు! 'రౌడీలొచ్చారు' ఏం పేరు బాబూ యిది!"

అదే నేనూ అంటే, మిగతా పార్ట్‌నర్స్ ఈమధ్య దొంగలతో, రౌడీలతో వచ్చేపేర్లే క్లిక్ అవుతున్నాయని పట్టుబట్టారట ఈ మధ్య ఎక్కువగా సినిమాల్లో దొంగలు, రౌడీలేకదా హీరోలు మరి!' అంది కవిత


ఇదిగో మన నవ్వులూ, కబుర్లూ చూ సినిమాపేరు మీద 'రౌడీలొచ్చారు' అంటూ ఎదురుగా నిలబడ్డ వాళ్ళు జోక్ చేస్తున్నారు ఇ లోపలికి పదండి మరి" అంటూ దారి తీసిందొ అమ్మాయి

సినిమా పూర్తయ్యేసరికి కవిత మొహంలోని హుషారంతా 'టప్' అని వూదేసినట్లుగా ఎగిరిపోయింది! సినిమా ఏవరేజ్‌గా వున్నా సంభాషణలు చాలాచోట్ల అశ్లీలంగా వున్నాయి ఫ్రెండ్స్ ఏదో మాట్లాడబోయినా ఏం మాట్లాడకుండా సీరియస్ అయిపోయి ఇంటికొచ్చేసింది

రాత్రి భోజనానికి శేఖర్‌ని రమ్మంది కవిత కవిత వచ్చేసరికి కవిత తండ్రి రామారావుగారూ, శేఖర్ కూర్చుని మాట్లాడుకుంటున్నారు 'ఎలావుంది సినిమా' అని ఇద్దరూ అడిగేసరికి కవిత ఒక్కసారిగా విరుచుకు పడింది

'ఛ! ఛ! హీరో, హీరోయిన్లు క్రొత్తవాళ్ళు కూడా కాదు ఒక స్థాయికి ఎదిగిన వాళ్ళు అంత అసహ్యంగా వున్న డైలాగ్స్‌కి ఎలా ఒప్పుకున్నారో నాకర్థం కావటం లేదు ఆ రచయిత మాత్రం ఎలా వ్రాశాడు? మీరెలా ఒప్పుకున్నారు?"

రామారావుగారికీ సినిమా వ్యవహారంలో ఏం సంబంధం లేదు. శేఖర్ మాట మీద కొంచెం పెట్టుబడి పెట్టారంతే. ఇక మిగతా వ్యవహారమంతా కాబోయే అల్లుడికే వదిలిపెట్టి వూరుకున్నారు.



1వ వారం

2వ వారం

3వ వారం

4వ వారం

5వ వారం



చూడండి! కేవలం 6 వారాల్లో త్వరగా మీ చాయ మెరుగవుతుంది

6వ వారం



క్లియర్•టోన్ తెచ్చే మెరుగైన చాయను మీరూ చేజిక్కించుకోవాలిక కదూ?

క్లియర్•టోన్

ద్వారా చాయ మెరుగయ్యే పథకం

మీ ముఖంపైన చాయ మరింత మెరుగ్గా మిలమిల మెరిసేలా, ప్రకృతి మీకిచ్చిన వరంలా.

క్లియర్•టోన్, చాయను మెరుగు పరిచే క్రీమ్, చేస్తుందిది నిజం.


క్లియర్•టోన్‌ని రోజుకి రెండుసార్లు మృదువుగా రాయండి. దానిలోని మృదుత్వాన్ని మీ చర్మంలో లోపలికి యింకుతూన్న అనుభవాన్ని పొందండి —మిగిలేదిక కేవలం అద్భుతమైన ఆ ఫ్రెంచి సుగంధం. క్లియర్•టోన్ యొక్క 4 విధాల చర్య యిక మొదలు.

అద్వితీయమైన తీరులో చర్మపు చాయని మెరుగు పరిచే పదార్థం (మరేక్రీములోనూ లేదు యిది). మీ చర్మం లోపలనుంచి ప్రకృతి సహజమైన ఆ మెరుగు మెరుపును పునరుజ్జీవితం చేస్తుంది.

సూర్యకిరణాలను వడగట్టగల ప్రత్యేకమైన పొర మీకు రోజంతా రక్షనిస్తుంది, సూర్యకిరణాల నుంచి నల్లబడకుండా.

సమృద్ధవంతమైన మాయిశ్చరైజర్ మీ చర్మాన్ని అలా కోమలంగా యవ్వనంలోని నేవళంగా వుండే ఆ లక్షణాన్ని తీసుకొస్తుంది.

వారాలు తిరిగే సరికల్లా చర్మంపైన మచ్చలలా మాసిపోతాయి. అలా చూస్తూచూస్తూ ఆరు వారాలు తిరిగేసరికల్లా క్లియర్•టోన్ తెచ్చే ఆ తేడాని మీరే చూస్తారిక-దేశమంతట్లోని వేలకి వే స్త్రీలూ యిప్పుడికే వారి అనుభవంలోకి తెచ్చుకున్న ఆ అనుభవాన్ని.



Clear·tone
the perfect fairness cream

లండన్•ప్యారిస్•న్యూయార్క్

daCunha/NICL/93/87 TEL

ఆయనసలు సినిమా కూడా చూడలేదు. అందుకే కవిత అలా మాట్లాడుతోంటే ఏమిటన్నట్లు ప్రశ్నార్థకంగా శేఖర్ వైపు చూశారు

శేఖర్ కొంచెం ఇబ్బందిగా కదులూ 'ఆ పార్టనర్స్ ఇద్దరూ ఇపుడు ఇలాంటి ద్వందార్థాలున్న డైలాగ్స్ వుంటినే సినిమా బాగా నడుస్తుందని పట్టుబట్టారు మరి వ్యాపారం కదా, ప్రజలకేది ఇష్టమైతే అదే తీయాలి మరి" అన్నాడు

"ద్వందార్థాలా?!" ఆశ్చర్యంగా చూస్తూ ఎత్తిపొడుపుగా అంది కవిత 'ఈ సినిమాలో మాత్రం ద్వందార్థాల ప్రసక్తే లేదు ఒకటే అర్థంతో డైరెక్టుగా బూతులే! ఇంత ధైర్యం ఇంతకు ముందెవ్వరూ చేయలేదు ఈ క్రెడిట్ మాత్రం మీదేలే"

"వ్యాపారం అన్నాక లాభం చూసుకోవాలిగా! ప్రజలంతా అవే ఆదరిస్తుంటే, ఏం చేస్తాం!"

'పాపం! ప్రజలంతా వచ్చి మీతో ఎపుడు విన్నవించుకున్నారటా యిలాంటి డైలాగులే కావాలని?! హీరోయిన్ పాత్ర ఓ వేశ్య స్థాయి కంటె ఏమాత్రం ఎక్కువగా లేదు! అసహ్యంగా మాట్లాడటం, చీదరించుకుంటూన్నా హీరో మీద పడటం! ఛ! ఛ! ఫ్రెండ్సందర్నీ మా సినిమా అంటూ గొప్పగా తీసుకెళ్ళి సిగ్గుతో తలొంచుకుని వచ్చాను ఆవేశం, ఆవేదన ఆమాటల్లో సుళ్ళు తిరిగాయ్!

పార్టనర్స్ నలుగురున్నప్పుడు అందరి అభిప్రాయాల ప్రకారం పోవాలిగదా! అదే జరిగింది గానీ ఇందులో నాబాధ్యత చాలా తక్కువ'. నచ్చ చెబుతున్నట్టుగా అన్నాడు శేఖర్

అంతా కలిసి భోంచేశాక శేఖర్ వెళ్ళిపోయాడు

కవిత రాత్రి చాలాసేపటి వరకూ నిద్రపోలేదు ఆ సినిమా గురించి ఆలోచిస్తూనే వుంది ఆలోచించే కొద్దీ కోపం, ఆవేశం పెరిగిపోసాగాయ్ ఏదో చేయాలన్న తపన మొదలైంది! ఒక నిర్ణయానికి వచ్చి అర్థరాత్రి దాటాక నిద్రపోయింది

ఆ మరునాడు కవిత మహిళామండలి ప్రెసిడెంటు సరోజినీదేవి ఇంటికి వెళ్ళింది కాలేజి ఫంక్షన్‌కి

పబ్లిసిటీ

ఒకసారి ఆమెను ఆహ్వానించటానికి కవిత కూడా వెళ్ళింది వాళ్ళింటికి. ఆ పరిచయంతోనే ఇపుడు మళ్ళా వచ్చింది చాలాసేపు ఇద్దరూ మాట్లాడుకున్నారు ఆమరునాడు నగరంలోని కొంతమంది ప్రముఖులైన స్త్రీలను కలిసి మాట్లాడారు మహిళా మండలిలో చర్చించారు కవిత చేయాలనుకున్న పనిని చాలా మంది సమర్థించారు సహకరిస్తామన్నారు

కవిత ఎంతో ఉత్సాహంతో ఇంట్లో ఈ వార్త చెప్పింది వినగానే కవిత తల్లి కమలమ్మ గయ్‌మంటూ విరుచుకు పడింది

"ఆడపిల్లవి, నీకిదేం బుద్ధి! ఊళ్ళో వాళ్ళందరికీ లేని ఆరాటం నీకెందుకు? ఊరేగింపులూ, సభలూ అంటూ రోడ్లమ్మట తిరిగితే నేనొప్పుకోను పైగా పైనెలలో పెళ్ళి అనుకుంటున్నాం! శేఖర్ వాళ్ళు అంతా ఏమనుకుంటారు?

అదేమిటమ్మా! మన వేలితో మనకన్నే పొడుచుకున్నట్టు మన సినిమాని విమర్శిస్తూ నువ్వు సభలు జరపటం ఏమిటి?! శేఖర్ ఏమనుకుంటాడో ఆలోచించావా?" రామారావుగారు కవితకి అనునయంగా నచ్చచెప్ప బోయారు

కవిత మాత్రం స్థిర నిర్ణయానికి వచ్చిన దానిలా ఏం మాట్లాడ కుండా వుండిపోయింది రామారావు గారు ఫోన్ చేస్తే కాస్సేపటిలోనే శేఖర్ వచ్చాడు రామారావుగారు, కమలమ్మ ఇద్దరూ చెప్పిన దాన్ని విని ఒకక్షణం నిర్ఘాంత పోయాడు! ఆ తర్వాత రెండు నిముషాలు ఆలోచించాడు అక్కడే కూర్చున్న కవిత వైపు చిరునవ్వుతో చూసాడు

"మామయ్యా, కవిత చేయాలనుకున్నది చెయ్యనివ్వండి. నాకేం అభ్యంతరం లేదు మీరేం వర్రీ కాకండి ఎవరికైనా ఏదైనా అన్యాయమని అనిపించినపుడు ప్రతిఘటించే హక్కు వుండాలి' నిదానంగా అన్నాడు శేఖర్

"ఏమిటి శేఖర్ నువ్వనేది! లక్షలు పోసి తీశావ్ ఇలాంటి ప్రచారం జరిగితే సినిమాకి ఎలాంటి చెడ్డపేరు వస్తుందో ఆలోచించావా"? రామారావు గారు ఆందోళనగా అన్నారు

శేఖర్ పెదవులపై చిరునవ్వు అలాగే వుంది

"అయినాసరే మామయ్యా. కవిత వాదనని నేనూ సమర్థిస్తున్నాను ఈ సినిమా నిర్మాణంలో పూర్తి బాధ్యత నాదే కాదుకదా! నిర్మాత లందరికీ కనువిప్పు కలిగించాలని కవిత కోరుకుంటోంది. కానివ్వండి అన్యాయాన్ని చూస్తూ ఎదిరించలేక సహించటం కూడా చాలా క్షోభ కలిగిస్తుంది కొంతమందికి కవిత కూడా అలాంటిదే అందుకే నేనూ తనని సమర్థిస్తున్నాను చేయాలను కున్నది చేయనివ్వండి "

శేఖర్ మాటలు విని రామారావుగారు, కమలమ్మ ఆశ్చర్యంతో బిగుసుకు పోయారు. కవిత ఆనందోద్రేకంతో ఒక్క వుదుటన లేచి శేఖర్ దగ్గరికి వచ్చి అతని చేతులను పట్టుకుని వూపేస్తూ అంది-

"శేఖర్ . రియల్లీ యు ఆర్ వెరీ గ్రేట్! నష్టానికి చూసుకోకుండా న్యాయానికి సపోర్టు ఇచ్చినందుకు నా కెంత సంతోషంగా వుందో తెలుసా! ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ యూ '

కవిత కళ్ళల్లో ఆనందం, గర్వం తొంగి చూసాయ్!' ఆ క్షణంలో కవితకి శేఖర్ మహోన్నతంగా కనుపించాడు కవితకి ఎంత ఆనందం కలిగిందంటే , తన కృతజ్ఞతని తెలియజేయ టానికి అతని చేతులను గాఢంగా చుంబించాలనేంత ఉద్రేకం వచ్చేసింది. కానీ తమాయించుకుని తన కృతజ్ఞతనీ, ఆరాధననీ కళ్ళతోనే తెలియ చేసింది!


నిర్ణయించుకున్న ప్రణాళిక ప్రకారం ఆ రోజు నగరం నడిబొడ్డు నుండి ఊరేగింపు బయలుదేరింది. ఎంతోమంది గృహిణులు, ఉద్యోగినులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు నగరంలో ఆడుతోన్న 'రౌడీలొచ్చారు' సినిమాలోని అసభ్యకరమైన సన్నివేశాలకి, సంభాషణలకి తమ తీవ్ర అభ్యంతరం తెలుపుతూ, అలాంటి సినిమాలను త్రిప్పి కొట్టాల్సిన బాధ్యత మహిళల మీదే వుందని ప్రబోధించే రకరకాల స్లోగన్స్ వ్రాయబడిన అట్టముక్కలను పట్టుకుని, నినాదాలిస్తూ ఊరేగింపు సాగింది!

సభ జరిగే మైదానం వరకూ వచ్చారు

సాయంకాలం బ్రహ్మాండమైన సభజరిగింది నేటి సినిమాల తీరు తెన్నులు గురించి విమర్శిస్తూ కొందరు స్త్రీలు ప్రసంగించారు కవిత ఉపన్యాసం చాలామందిని ఆకర్షించింది

కవితకి సినిమాలు, పాటలు చాలా ఇష్టం. శెలవుల్లో ఎక్కువగా పాత, క్రొత్త సినిమాలు చూస్తూ, టేప్‌రికార్డర్‌లో పాటలు వింటూ, వాటి గురించి ఫ్రెండ్సుతో చర్చిస్తూ కాలం గడుపుతూంటుంది ఆ పరిజ్ఞానం కవిత ప్రసంగానికి బాగా ఉపయోగించింది!

దోమలు, ఈగలు చేరకుండా వుండేందుకు ఆరోగ్యం కోసం మన పరిసరాలను శుభ్రంగ వుంచుకోవాలని ఎలా అనుకుంటామో, అలాగే మన పిల్లల, మన మానసిక ఆరోగ్యం కోసం చెత్త



బైద్యనాథ్ ....


ఇద్దరికీ ఆరోగ్యము మరియు పెరుగుదల కొరకై

జీవితమంతా
మీరు భాగస్వాములు కనుక
మీరు శ్రద్ధవహిస్తారు కనుక

మీరు ఒకరికి మరియొకరు ఆనందముగా ఉండుటకు శ్రద్ధ తీసుకుంటారు.

మీకు శక్తిని, బలమును కలుగచేసి రోజు రోజుకు సంవత్సరముల తరబడి విటా-ఎక్స్ మిమ్ములను కాపాడును.

స్త్రీ పురుషులకు బలవర్ధకమైన ఔషధము.



బైద్యనాథ్ విటా-ఎక్స్

మొటిమలా?

మొటిమలు, మచ్చలు, ఉడుకు పొక్కులు మరియు చర్మరోగములకు ఆదర్శమైన నివారిణి
మంచి రక్తశుద్ధికరము, చర్మమును పరిశుద్ధముగా ఉంచును,



బైద్యనాథ్ సురక్తా స్ట్రాంగ్

రక్తమును శుద్ధి చేయును. చర్మమును నిర్మలముగా ఉంచును.



మామూలు పండ్లపొడికాదు ఔషధముకూడా దంతక్షయము మరియు చిగుళ్ళ వ్యాధులకు అత్యవసరమైన నివారిణి ఆరోగ్యకరమైన దంతములు బలమైన చిగుళ్ళు ఆరోగ్యముగా చింతలు లేకుండా ఉంచును.

బైద్యనాథ్ ఎర్ర పండ్లపొడి మాత్రమే ఈ పనిచేయును

బైద్యనాథ్ ఆయుర్వేద పండ్లపొడి

B3P 97T

సినిమాలను వూళ్ళో ప్రదర్శింప బడకుండా మనం త్రిప్పి కొట్టాలి! నకిలీ మందులు అమ్మే వాళ్ళు ఎంత నేరస్థులో .. అసభ్య కరమైన సినిమాలు నిర్మించే నిర్మాతా అంతే నేరస్థుడు! అవునంటారా?' కవిత ఆవేశంతో అనగానే సభలో "అవును అవును" అనే అరుపులు ప్రతిధ్వనించాయ్!

"మునుపు సినిమాలో హీరో హీరోయిన్లు నీతులు చెప్పేవాళ్ళు. ఇపుడు ప్రేక్షకులికి బూతులు నేర్పిస్తున్నారు ఉదాహరణకి 'రౌడీలొచ్చారు' సినిమా చూస్తే, సెన్సారు వాళ్ళు చెవులు మూసుకుని సర్టిఫికెటు ఇచ్చారని ఎవరికైనా అర్థమవుతుంది.

ఈ ధోరణి ఆమధ్య విజయవంతమైన ఒక సినిమాతో మొదలైంది అందులో కొంత చౌకబారు హాస్యం వున్నా, కథ, కథనం, పాటల బాణీలు బాగుండటంతో ఆ సినిమా సక్సెస్ అయింది అయితే నిర్మాతలు మాత్రం ద్వంద్వార్థాల డైలాగ్స్‌తో నే సక్సెస్ అయిందని భ్రమపడి ఈ ధోరణిని సినిమా సినిమాకి పెంచటం మొదలు పెట్టారు నిర్మాతలంతా కూడా పోటీకి దిగుతున్నారు 'రౌడీలొచ్చారు' సినిమాలో ఈ ధోరణి పరాకాష్ఠకు చేరుకుంది.

సినిమాలు తీసి ప్రజలను బాగు చెయ్యక పోయినా ఫర్వాలేదు కానీ చెడగొట్టకుండా వుంటే చాలు మహానటుడు అక్కినేని అన్న మాటలు ఈ సందర్భంలో గుర్తు చేసుకోవటం సమంజసంగానే వుంటుందనుకుంటాను

'కళాఖండాలే తియ్యాలని మేం కోరటం లేదు నిర్మాతలను లాభాలను దృష్టిలో పెట్టుకుని వ్యాపారాత్మక చిత్రాలే తీసుకోమనండి కానీ అసభ్య సన్నివేశాలను, అశ్లీల సంభాషణలను మాత్రం మేం అనుమతించం' అని మనం నిర్మాతలను హెచ్చరించాలి! పైగా ఇలాంటి సినిమాలకి 'మహిళలు ఆదరిస్తున్న మహత్తర చిత్రమని' ప్రకటనలు! ఇది ఖచ్చితంగా ఆడవాళ్ళని అవమానించటమే అవుతుంది!

పబ్లిసిటీ

ఏ హంగులు , అట్టహాసం లేకున్నా కథాబలం వున్న మంచి సినిమాలను ప్రేక్షకులు ఆదరిస్తారనే సత్యం ఎన్నిసార్లు ఋజువు కాలేదు? అయినా నిర్మాతలు ఈ సత్యాన్ని గ్రహించరు పైగా ప్రేక్షకుల ఆదరణని బట్టీ, అభిరుచిని బట్టీ తీస్తున్నాం అంటారు

ఈ ఆరోపణకి మహాకవి శ్రీశ్రీ జవాబిచ్చారు ఒకసారి 'వాసన నూనెతో వంట చేయించే హోటల్ ప్రొప్రయిటరు పరిశుభ్రమైన నూనెతో చేస్తే మా కష్టమర్లు తినరు అంటే ఎలా వుంటుంది?" అని అన్నారు గత్యంతరం లేక తింటోంటే, అదే వాళ్ళకి యిష్టమని అనుకోవచ్చా?

పాటల విషయానికి వస్తే మూడొంతుల సినిమాలలో పాటలు ఎలా వుంటున్నాయ్? పాటలంటే ప్రేయసీ ప్రియులు వాళ్ళ ప్రేమనీ, మనోభావాలనూ అందంగా వ్యక్త పరుచుకుంటున్నట్లుగా అర్థంకదా! చాలా సినిమాల్లో డ్యూయెట్సు ఎలా వుంటున్నాయంటే హీరో, హీరోయిన్లు సిగ్గు విడిచి కోరికనీ, ఉద్రేకాన్ని చాటుకుంటున్నట్లుగా వుంటున్నాయ్!

ఆనాడు హీరో హీరోయిన్‌ని 'చిగురాకులలో చిలకమ్మా చిన్నమాట వినరావమ్మా' అని మధురంగా పిలిచి 'హృదయాలు కలిసి ఉయ్యాల లూగి ఆకాశమే అందుకోవాలనీ, తమ ప్రేమ బంధం 'ఎన్ని యుగాలైనా ఇగిరిపోని గంధమ'నీ మనోహరంగా వెల్లడించేవాడు తన బావాలను. మరి ఈ నాడు ! హీరో 'ఓలమ్మి' తిక్కరేగిందా, వళ్ళంతా తిమ్మిరెక్కిందా' అని అడుగుతున్నాడు నీ యమ్మ నా అత్త, నా యమ్మ నీ అత్త అని వరసలడుగుతున్నాడు భాష, భావం ఎలా వున్నాయో చూడండి!'

సభలో నవ్వులు చెలరేగాయ్!

కవితలో ఉత్సాహం యినుమడించి పోయింది. ధారావాహికంగా ప్రసంగం సాగిపోయింది

"పాటల్లో వస్త్రధారణ సంగతి చూడండి హీరోయిన్ లాయరైనా, డాక్టరైనా, సాంప్రదాయిక కుటుంబంలోని స్టూడెంట్ అయినా ఎవరైనా సరే క్లబ్ డాన్సర్‌లా డ్రెస్ చేసుకోవటమే! తెలుగు సినిమా ఉన్నత శిఖరాలు ఇలా పాతాళానికి పతనమై జారిపోతుంటే మనం చూస్తూ వూరుకోవాల్సిందేనా? మనకేమీ బాధ్యత లేదా? సమాజం పట్ల గల నైతిక బాధ్యతను విస్మరిస్తున్న నిర్మాతలకు మనం బుద్ధి చెప్పనక్కర లేదా?

నిర్మాతలు, దర్శకులు, నటులు, రచయితలు, గాయకులు అంతా డబ్బుకోసం చేస్తున్నాం అంటారు మనం మాత్రం డబ్బులిచ్చి ఈ అసహ్యాన్ని ఎందుకు భరించాలి?

మనం సభలు, ఊరేగింపులూ జరిపి సెన్సారు వాళ్ళకి, వీళ్ళకి మెమొరాండంలు పంపి వూరుకుంటే నిర్మాతలకు చురుక్కుమనదు .ఒకసారి మనమే బాన్ చేసి సినిమాని త్రిప్పికొడితే తప్ప నిర్మాతలకు కనువిప్పు కలుగదు

కనుక నేను మీ కందరకూ విజ్ఞప్తి చేసేదేమిటంటే రేపటి నుండీ మహిళ లెవ్వరూ 'రౌడీలొచ్చారు' సినిమాకి వెళ్ళకూడదు మీ పిల్లల్నీ, భర్తల్నీ కూడా వెళ్ళకుండా ప్రయత్నించండి"

ఆ విజ్ఞప్తితో కవిత తన ప్రసంగాన్ని ముగించింది కవిత తర్వాత ఇంకో ఇద్దరు మహిళలు మాట్లాడాక సభ ముగిసింది

కవిత ఇంటికి బయలుదేర బోతోంటే ఒక నలభై యేళ్ళ స్త్రీ వచ్చింది తన చేతిలో వున్న జంటగులాబీ రెమ్మని కవిత కిచ్చింది

"అమ్మాయ్ నీ ప్రసంగం నాకెంతో నచ్చిందమ్మా నువ్వుగానీ తెరవెనుక నుండి మాట్లాడి వుంటే, నీకు ఇరవై ఏళ్ళంటే ఎవరూ నమ్మరు నలభై ఏళ్ళనుకుంటారు అంతటి మానసిక పరిణితి నీమాటల్లో కనుపించింది. ఏ రంగంలోని అవినీతినయినా సరే నీలాంటి యువతీ యువకులు ప్రతిఘటిస్తే.. నానాటికీ దిగజారి పోతున్న నైతిక విలువలు కొంతయినా మెరుగు పడి, కొన్నేళ్ళ

నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.



మీ కుటుంబంలోని వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని ఇవ్వండి!

క్రమం తప్పకుండా కోల్గేట్ ని వాడటంతో మీ కుటుంబంలోని
వారి నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా ఉంటుంది, వారి పళ్ళు యిక దృఢంగా,
ఆరోగ్యంగా ఉంటాయి. కోల్గేట్ రక్షణ చక్రం చేసేది అదే,
వారికది యివ్వడం అందుకే.


మీరు పళ్ళు తోముకున్న ప్రతిసారీ, కోల్గేట్ యొక్క
నమ్మకమైన ఫార్ములా చేసేదిది-చూడండెలాగో.



మీ పళ్ళలో యిరుక్కుపోయిన ఆహారపు
తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే
సూక్ష్మజీవులు పెరుగుతాయి.




కోల్గేట్ లోని అద్వితీయమైన శక్తిగల నురగ
లోపలికి చొచ్చుకుపోయి, అక్కడ గల దుర్వాసన
కలిగించే ఆహారపు తునకల్ని, దంతక్షయాన్ని
కలిగించే సూక్ష్మజీవుల్ని తొలగిస్తుంది.



క్రమం తప్పకుండా కోల్గేట్ తో పళ్ళు
తోముకుంటే, దాంతో యిక మీకు శుభ్రమైన,
తాజా శ్వాస, దాంతోపాటే దృఢమైన,
ఆరోగ్యమైన పళ్ళూను.

న తర్వాత ప్రతిసారీ మీ కుటుంబంలో వారంతా
ళ్ళు తోముకుంటున్నారని ధృవపరుచుకోండి.
న పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.
క్షణ చక్రాన్ని యివ్వండి.



B84.55 Tel

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీకెంతో నచ్చుతుంది!

కయినా ఈసమాజం కొంతయినా బాగుపడుతుందనా ఆనందాన్ని తెలియజేస్తూ, నిన్ను ఆశీర్వదిస్తూ నీకు ఏమైనా యివ్వాలనిపించి నీ ఉపన్యాసం అవ్వగానే మాయింటికెళ్ళి కోసుకొచ్చాను ఈ పువ్వుని. మాయిల్లు ఈ ప్రక్కనేలే"

ప్రశంసగా చూస్తూ ఆవిడ అన్న ఆమాటలకు కవిత ఆశ్చర్యంతో, ఆనందంతో మైమరిచి పోయింది! ఒకమంచి పని చేసినపుడు కలిగే అనిర్వచనీయమైన తృప్తితో మనసంతా నిండిపోయింది! ఒక క్షణం ఆ గులాబీ వైపు అపురూపంగా చూసింది

"ఆంటీ ఈ క్షణం నాకు కలిగిన ఆనందం, ఇన్నేళ్ళ నా జీవితంలో నాకెపుడూ కలుగలేదు! ఈ రోజుని నేనెప్పటికీ గుర్తు పెట్టుకుంటాను. మీలాంటి పెద్దల ఆశీర్వాదం, సహకారం వుంటే మేం ఏదైనా ఉత్సాహంగా చేయగలుగుతాం! మీ అభిమానానికి నా కృతజ్ఞతలు" అంది కవిత రెండు చేతులూ జోడించి

ఇంటికి కవిత కారులో కాదు, గాలిలో

పబ్లిసిటీ

తేలిపోతున్నట్టుగా వచ్చింది. ఇంటిముందు స్కూటరు కనుపించగానే 'ఓ! శేఖర్ వచ్చాడన్న మాట!' అనుకుంది ఆనందంగా

"అయ్యగారూ, శేఖరం బాబూ పైన కూర్చుని మాట్లాడుకుంటున్నారమ్మా" నౌఖరు వీరయ్య చెప్పాడు

మేడ మెట్లు ఎక్కుతూంటే, కవిత మనసులో ఒక తీయని ఊహ మెదిలింది!

'అవును! ఈ గులాబీ రెమ్మని శేఖర్‌కివ్వాలి! ఇస్తూ 'శేఖర్, నా ప్రయత్నాన్ని ప్రశంసించి ఒక గృహిణి ఆశీర్వదిస్తూ ఇచ్చిన పువ్వు యిది. నీ ప్రోత్సాహం యిచ్చిన ఊపిరితోనే నేనీ పని చేయగలిగాను. అందుకే ఇది నీకు ఇస్తున్నాను. ఇది కేవలం గులాబీ పువ్వు మాత్రమే కాదుసుమా! నా గుండెలో ఎగసి ఎగసి పడుతున్న ప్రేమభావనకి ప్రతీక కూడా!" అని చెప్పాలి అనుకుంది మనసులో

పైకి వెళ్ళి బాల్కనీలోకి వెళ్ళబోతూ తన పేరు వినిపించటంతో కవిత అక్కడే ఆగిపోయింది

శేఖర్ అంటున్నాడు-

"మామయ్యా, కవిత ఈ ఊరేగింపులూ, సభలూ జరుపుతానంటే ఎందుకు ఒప్పుకున్నాననుకున్నావా? నేనేం తెలివి తక్కువ వాడిని కాదు పైలెవల్లో సినిమాని బేన్ చేయకుండా నేను మేనేజ్ చేసుకోగలను అఫ్‌కోర్స్ సినిమాకి చెడ్డపేరే వస్తుందనుకో, అయినా కవిత చేసిందంతా సినిమాకి బ్రహ్మాండమైన 'పబ్లిసిటీ'గా పనికొస్తుంది 'చూడు! ఇపుడు కొంచెం, అటూ, యిటూగా వున్న కలెక్షన్సు రేపటి నుండీ బాగా పుంజుకుని హౌస్‌ఫుల్‌గా నడుస్తుంది గ్యారంటీగా!"

అమ్మాయికి తెలితే ఫీలవుతుందేమో అది ఆలోచించావా?" తండ్రి అంటున్నాడు

"మామయ్యా, జీవితంలో నేను ప్రాముఖ్యత నిచ్చేది మొదట 'మనీ'కి ఆ తర్వాతే మనిషి! మనీ వుంటే మనుష్యులంతా మన చుట్టూనే తిరుగుతారు

శేఖర్ మాటలు విని నిర్విణ్ణురాలై అలాగే నిలబడిపోయింది కవిత

హాయ్ కవితా! ఏమిటీ అలా శిల్ప సుందరిలా నిలబడిపోయావ్' హుషారుగా అన్నాడు శేఖర్ దగ్గిరికి వచ్చి

అప్పటికి షాక్ నుండి కొంచెం తేరుకుంది కవిత కళ్ళెత్తి శేఖర్ వైపు క్రొత్త వ్యక్తిని చూసినట్టుగా విస్మయంగా చూసింది అతని అంతరంగాన్ని తరిచి తరిచి చూస్తున్నట్టుగా నిశితంగా చూస్తూ రెండు క్షణాలు అలాగే నిలబడి పోయింది

'శేఖర్, ఈ పువ్వుని ఒక గృహిణి నన్ను మెచ్చుకుంటూ ఇచ్చింది నాకు నచ్చిన వ్యక్తికి నా ఆనందానికి, ప్రేమభావనకి గుర్తుగా ఇవ్వాలని అనుకున్నాను" చేతిలోని జంటగులాబీ వైపు చూస్తూ మెల్లగా అంది

"మరింకేం! ఎదురుగానే వున్నానుగా! ఇవ్వుమరీ!" సరదాగా భుజాలెగుర వేస్తూ అన్నాడు చిరునవ్వుతో

'శేఖర్ నీ మాటలు ఇపుడే విన్నాను ప్రేమకి నీ జీవితంలో ప్రథమ స్థానమైతే సంతోషించేదాన్ని. నీతి, నిజాయితీలకైతే. గర్వపడే దాన్ని! కానీ నీ ఆలోచనలు వేరుగా వున్నాయ్! రేపు నీ భార్య కూడా చెడ్డపేరు తెచ్చుకుని అయినా డబ్బు సంపాదిస్తే ఆనందిస్తా వనుకుంటా. కోపం ఎందుకు ..! నువ్వు చేసిన పని అంతకన్నా ఎక్కువైందేం కాదులే!"

బిగుసుకున్న కవిత పిడికిలిలో జంటగులాబీ నలిగి నేలరాలి పోయింది!

అక్కడ నుండి వెళ్ళబోతూ ఒక క్షణం ఆగి శేఖర్ కళ్ళల్లోకి నిశితంగా చూస్తూ, దృఢంగా చెప్పింది కవిత-

"డబ్బు కూడా ముఖ్యమైతే ఫర్వాలేదు. కానీ డబ్బే ముఖ్యమనుకునే మనిషిని నేనెప్పటికీ ప్రేమించ లేను!" ☐

వెంకట్, ఉరవకొండ

★ నల్లబజారులో సంపాదించిన డబ్బును స్విస్ బ్యాంకుల్లో దాచిపెట్టి భారత ఆర్థిక వ్యవస్థను అస్థిరత్వానికి గురి చేస్తూంటే ఈ పరిస్థితిని ప్రభుత్వం ఏవిధంగా ఎదుర్కోకలదు.

● చూస్తూ అడుగుతారేం?! ఆనల్లడబ్బు భారత దేశంలో దాస్తే మటుకు ప్రభుత్వం చేయకల్గిందేమిటి? ఏమీలేదు. ఐదూ పదీ కక్కుర్తి పడి పుచ్చుకున్న చిన్న చేపలని పెద్ద వలవేసి పట్టి ఘనంగా పత్రికలకి వార్తలిస్తారు. కాని తిమింగలాలని పట్టడం ఎవరితరం కాదు కనుక – స్వేచ్ఛగా తిరుగుతూ వుంటాయి, ప్రభుత్వం కూడా మనుమలే కద!

శంకర్, దొడ్డవరం

★ అభిమాన దురభిమానాల మధ్య అమాయక జీవులు నల్గిపోతూ వుంటే కృష్ణ పరమాత్మ ఆదుకోడా?

● ఎందుకాదుకోవాలి? హాయిగా వినోదం తిలకిస్తూంటాడు!

★ శిల్పిని మెచ్చుకొని శిల్పాన్ని మెచ్చుకోని యీ కలి కాలంలో శిల్పుల కర్తవ్యం?

● రాముల వారిని ఆశ్రయించడం ఒకదారి– ఇంకా హైదరాబాదులో బోలెడు ఖాళీ స్థలాలున్నాయి కద? పోలికలతో పనిలేకుండా శిల్పాల కక్కడ గిరాకీ తప్పక వుంటుంది.

ఎస్. ఎస్. ఆర్. ఖర్గపూరు

★ న్యాయం అనే బీజం కోసం జనసమూహం దగ్గిర గాలించాను.

● జనంలో న్యాయం వెతకడం ఏమిటి? అందునా సమూహంలో. మూకన్యాయం అక్కడ. మనిషికికాదు.

ఎస్. వి. ఆర్. బిర్లాగోవా

★ ఈనాటి వాళ్లకోసం ఒకప్పటి వాళ్ల తల్లితండ్రులు ఆస్తి అంతస్తు పరువు ప్రతిష్ఠ సంపాదించారు. మరి రేపటి వారి కోసం యీనాటి తల్లి తండ్రులు సంపాదించే దేమిటి?



● ఎందుకు సంపాదించి ఇవ్వాలి?!

టి. జె. ఆర్. విజయవాడ

★ జీవితాన్ని కాచివడ బోసినానంటాడు. అంటే జీవితం డికాక్షన్ లాగా వుంటుందా?

● కష్టసుఖాల నిగ్గు తేల్చి చూశాను– కళ్ళు తెరుచుకుని– మనలకలనని కాస్త అతిశయోక్తిలో చెప్పడం – అంతేగాని డికాక్షన్ చేసి జౌపోసన పట్టాననికాదు.

పి. ఆర్. ఎం. ఎస్., కోటబొమ్మాళి

★ కె. ఆర్. గారూ అవినీతి, లంచగొండితనం, మద్యపానం, జూదం ప్రభుత్వ నిధులు, ఆస్తులు. దుర్వినియోగం లాంటివన్నీ సమాజానికి పట్టి పీడించే చీడ పురుగులు అని నా అభిప్రాయం.

● ఏం చేస్తాం. లోకోభిన్నరుచిః అన్నారందుకనే. ఇవన్నీ యిప్పుడు సాహిత్య విలువలు సంతరించుకున్న కథా వస్తువులు, మొన్నో చక్కని కార్టూను చూశాను. 'ఏడూళ్ల ఎధవ' నేడే చూడండి అని ... ఆ టైటిలు హీరో సబ్బు కక్షయి - దాన్నెవరయినా రిజిస్టరు చేసినా నాకు ఆశ్చర్యంగావుండదు.

బి. ఎస్. ఆర్., చినపాలెం

★ వరకట్నం నిషేధించడం కేవలం గొప్పతనం కోసం అని ఎందుకనుకోవాలి? ఆ దురాచారంపై వ్యతిరేకత అని ఎందుకనుకోకూడదు.ఆశయ సాధనలోనూ, పేద యువతికి చేయూత నివ్వడంలోనూ పొందే తృప్తి కోసం కాకూడదా? మీరిచ్చిన సమాధానం (10.4.87) ఏమాత్రం రుచించలేదు.

● రోగం కుదిర్చే చేదు మాత్ర ఎవరికీ నచ్చదు. అయినా బలవంతంగా మింగిస్తారు. హితం కోరేవాళ్ళు. ఇదీ అంతే అనుకోండి. ఆశయం, తృప్తి, ఆదర్శం ఇవన్నీ పెళ్లికి ముందే. తరువాత మామూలే. నూటికి కోటికి ఒకరిద్దరుంటారు. వాటిని పట్టి వేస్తూ కూర్చొని వాళ్ళు వీటిని జీవించే వాళ్ళూ. అంచేత - కట్న నిషేధం అవసరం అవడమే కట్నం మీదున్న మోజుకి నిదర్శన అని గ్రహించండి.ప్రేమిస్తే పేదా గొప్ప ఏమిటి?చేయూత యివ్వడానికి ఆదర్శంపల్లి వేయడం దేనికి? నేను నమ్మేది - ఒక్కటే - నిజంగా ఆదర్శవంతమయిన జీవితాలు సాగించేవాళ్ళు - వాటిని కోట్లై కూస్తూ పబ్లిసిటీ చేసుకోరు. పబ్లికు లో అతి ప్రేమ నటించే భార్యా భర్తలిందరోయిళ్ల దగ్గర కొట్టుకు చావడం - తెలుసు నాకు!" ఇంత కట్నం పోసి యీ పెళ్లి చేసి వుంటే - మా నాన్నకి జీవితాంత పీడ వుండక పోయే దేమో' అన్న ఓ అమ్మాయి తెలుసు నాకు. ఆదర్శం కోసం కట్నం వద్దని చెప్పక్కరలేదు అందరికీ నచ్చేలా రాయడం కుదరని పని - సారీ.

కె. ఆర్. కె., కోటబొమ్మాళి

★ సరదాగా మావూరి హిస్టరీ మాస్టారిని ప్రేమకు నిర్వచనం అని అడిగా. రెండు అక్షరాలు ప్రేమ. దాన్ని నేను నమ్మనయ్యా అనేశారు.

● అయినా మాస్టర్లని యీ రోజుల్లో విద్యార్థులయివా అడుగుతున్నారు?! ఇవన్నీ సినిమాల ప్రభావమా? బుద్ధి వక్రతా - అర్థం కాడంలేదు. ఇక్కడ మా వూళ్లో టిన్+ వాళ్లకి కౌన్సెలింగ్ వుంటూంటుంది. అలాంటప్పుడిలాంటి శొప్పదంటు ప్రశ్నలకు జవాబులు చెప్పడం జరుగుతూంటుంది!

టి. వి., తంగళ్లపల్లి

★ ఆడవారి జీవితం పెళ్ళితో మొదలైతే మగవారి జీవితం దేనితో మొదలవుతుంది?

● ఎవరు చెప్పారు. ఆడవారి జీవితం పెళ్లితో నే మొదలవుతుందని?! ఎవరి జీవితాలైనా వారి పుట్టుకతో నే ప్రారంభమయ్యేది.

వి. ఎస్., వడ్లమూడి


★ మీరు ప్రశ్నావళి ఎందుకు కోరుతున్నారు?

● మనసుకి ముసలితనం రాకుండా వుండడానికి?

కె. ఆర్. ఆర్., అనంతపురం

★ పత్రికలో వచ్చే న్యూఢిల్లీ లేఖ చదువుతున్నాం. ఆయన నెహ్రూ వంశాన్నే దూ షిస్తుంటాడు. ప్రభుత్వాలు ఎన్నో తప్పులు చేస్తున్నా' వారిపై ఒక దూషణ కూడా చేయడు నెహ్రూ వంశంపై కక్ష ఈ విధంగా తీర్చుకుంటున్నాడా?

● నెహ్రూ వంశం కాని ప్రభుత్వం మనకుందా? అని ఆలోచించరేం?' □



కొత్త సీరియల్ ప్రారంభం!

"భార్యని చంపిన భర్త"

కరీంనగర్ జిల్లా మెట్‌పల్లిలో రుద్రయ్య తన భార్య సత్తెమ్మను హత్య చేసాడు.

సత్తెమ్మ కొంత కాలంగా మరో పురుషుడితో అక్రమ సంబంధం పెట్టుకుంది.

అది తెలిసిన రుద్రయ్య ఆగ్రహం పట్టలేక రుబ్బుడు పాత్రంతో సత్తెమ్మ తల మీద బాది హత్య చేసాడు.

పోలీసులు అతన్ని బంధించి కేసు దర్యాప్తు చేస్తున్నారు

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

వండ్రఫుల్, చదువుతూన్న పేపరు చేతిలో పట్టుకుని సోఫాలోంచి ఒక్క హైజంపు చేశాడు భాగవతార్ బేలన్స్ తప్పి తూలి పడబోయి టీపాయి పట్టుకుని నిలదొక్కుకున్నాడు మరొక్కసారి పేపర్‌లోని వార్త చదవబోయాడు అక్షరాలు అలుక్కుపోయి మసక మసగ్గా కనిపించాయి

ఓరి దేవుడా! నాకేమైంది అని ఖంగారు పడిపోతూ జుట్టు పీక్కున్నాడు ఎప్పటికప్పుడు క్రిందకు జారిపోయే కళ్ళజోడుని పైకి నెట్టుకోవడం అతని కలవాటు అలా కుడిచేతి చూపుడు వేలితో ముక్కు మీద వున్న కళ్ళజోడుని పైకి తీసుకోబోయి చేతికేమి తగలకపోవడంతో అరెరె! నా చేతికేమైనా అయిందా? స్పర్శ జ్ఞానం పోయిందా?" అని ఖంగారు పడిపోయాడు కొంత దూరంలో కిటికీలోంచి వస్తున్న సూర్యకిరణాలు పడి మెరుస్తూ కనిపించింది కళ్ళజోడు నా కళ్ళజోడు కిందకెలా వచ్చింది?" అని కాస్సేపు బుఱ్ఱ గోక్కుని కళ్ళజోడు పెట్టుకుని పేపర్లో వచ్చిన వార్త మళ్ళా చదివాడు భార్యని చంపడం వరకూ బాగానే వుంది భర్త అరెస్టు కావడం బాగాలేదు భార్య లవర్‌ని అరెస్టు చేయాలి ఈ ఆలోచన బాగుంది మొదట మృదులని హత్య చేయాలి తరువాత ఆ నేరం మృదుల లవర్ మీదికి నెట్టేయాలి ఇంతకీ ఎవరు మృదుల లవర్? మృదంగం వాయించే అమెరికన్ "ఏండేటో"యా ప్రఖ్యాత రచయిత అనంగ్" అనుకోవాలా? లేక అడవుల్లో కొండల్లో మూలికల కోసం వెతికే టిబెటియన్ "మింగియార్" అని అనుమానించాలా?

మొదట ఈ ముగ్గురిలో ఎవరు మృదుల ప్రియుడో తెల్సుకోవాలి? ఆ తరువాత పకడ్బందీగా పథకం వేసుకోవాలి

ఏమంది మృదుల? "లైఫ్ ఈజ్ టు లివ్" అని కదూ! "అసలు నీకు లైఫ్ అనేది లేకుండా చేస్తాను మృదులా అహ్హహ్హ అహ్హహ్హ

హాలంతా అటూ యిటూ తిరుగుతూ తనలో తను ఆలోచించుకుంటూ మళ్ళీ మళ్ళీ నవ్వుకున్నాడు భాగవతార్

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

అహ్హహ్హ " చప్పట్లు కొడుతూ వెక్కిరిస్తూ చిన్న పిల్లలా నవ్వసాగింది మృదుల కార్పెట్ మీద బోర్లాపడ్డ భాగవతార్ మొదట భయంగా చూసి తరువాత కోపం తెచ్చుకుని తరువాత ధైర్యంగా నిలబడ్డారు

"ఏమిటీ అల్లరి?" కసరాలని ప్రయత్నించాడు కాని ఆ స్వరం దీనంగా బ్రతిమాలుకుంటున్నట్టుగా వచ్చింది

మృదుల నవ్వుతూనే ఏమిటి! మీరు పిల్లికి కూడా భయపడతారా? పిల్లి "మ్యావ్"లో కూడా గొప్ప సంగీతం ఉంది తెలుసా?" అంటూ మొఖానికి తొడుక్కున్న ప్లాస్టిక్ పిల్లి ముఖం తీసేసి అతడి కుర్చీ చేతిమీద వచ్చి కూర్చుంది మోకాళ్ళ వరకు వున్న టైట్ ఫ్రాక్ వేసుకోవడం వల్ల తెల్లగా నున్నగా కనిపిస్తున్నాయి మోకాళ్ళు వాటి వేపు చూడాలని ఎంత కుతూహలంగా

రేపటి మహిళ

వుంటుందో అంత బాధగానూ వుంటుంది భాగవతార్‌కి

ఎప్పుడూ పరాగ్గా ఆలోచించుకోవడం భాగవతార్‌కి అలవాటు రకరకాల ప్లాస్టిక్ మొహాలు తొడుక్కుని అతను పరాగ్గా వున్నప్పుడల్లా భయపెట్టడం మృదులకి సరదా అంత పెద్దమనిషి అంతర్జాతీయ సంగీత విద్వాంసుడు చిన్న పిల్లాడిలా భయపడుతూంటే చూడ్డానికి చాలా ఫన్నీగా వుంటుంది ఆమె గదిలో గోడల మీద ఒక దానిపైన మరొకటి పేర్చిన స్టాండ్స్ మీద రకరకాల జంతువుల భూతాల కార్టూన్ ప్లాస్టిక్ ముఖాలు తగిలించి వుంటాయి ఆ గది ఒక గృహిణి పడగ్గదిలాగ కాక చిన్నపిల్ల బొమ్మల గదిలా తోస్తుంది అయితే, ఇది ఆ గదిలోని మొదటి భాగం మాత్రమే గది రెండో వైపు వుడెన్ షెల్ఫ్స్‌లో రకరకాల పుస్తకాలు, సగం, సగం వ్రాసిపెట్టిన కాగితాలున్న ఎన్నెన్నో ఫైల్సు, ఒక క్రమంలో సర్ది వుంచిన పాటల కేసెట్స్ లైబ్రరీ, మరో ప్రక్క వీడియో కేసెట్స్ లైబ్రరీ వుంటాయి. ప్లాస్టిక్ ముఖాలతో ఆడుకుంటున్నా, సేకరించిన మెటీరియల్ ఫైల్ చేసుకుంటున్నా, రికార్డు చేసిన వీడియోలు చూస్తున్నా మృదుల మాత్రం ఎప్పుడూ నవ్వుతూనే ఉంటుంది కన్నీళ్ళు, ఏడుపు, బాధ, చికాకు మొదలైన మాటలు ఆమె నిఘంటువులో లేవు

"నువ్వు ఇలాంటి గౌనులు వేసుకోవడం నాకు బాగుండదు" ఏడుపు మొహంతో చెప్పాడు భాగవతార్

"నాకు తెలుసు నేను ఇలాంటి గౌన్లు వేసుకున్నప్పుడల్లా, నువ్విలా అంటూనే వున్నావు"

"అంతేగాని, నువ్వీ గౌన్లు వేసుకోవడం మానవన్నమాట

'నేనెందుకు మానటం నాకీ గౌను బానే వుంది"

"నాకు బాగుండలేదని మానెయొచ్చుగా"

"నీకు బాగుండకపోతే యిలాంటి గౌన్లు నువ్వు వేసుకోవద్దు నువ్విలా ఏడుపు మొహం పెట్టి మాట్లాడ్డం నాకు బాగాలేదు నువ్వు మానగలవా?' పక పక నవ్వుతూ . ఆ నవ్వుకి అనుగుణంగా అతని తలమీద చేతులతో మద్దెల వాయించింది.

"ఎలా వుందీ వాయిద్యం? మొన్న ఏండెటో డైనింగ్ టేబిల్‌మీద యిలా వాయించి చూపించాడు"

"ఎప్పుడూ ఏడుపు మొహం తప్పడంలేదు భాగవతార్‌కి

"టీ కి వచ్చినప్పుడో, లేక డిన్నర్‌కి వచ్చినప్పుడో నాకు గుర్తు రావడంలేదు "

"ఎప్పుడు పిలిచావు అతన్ని డిన్నర్‌కి?"

"అదీ గుర్తులేదు ఎప్పుడో నువ్వు లేనప్పుడు ఒక్క దానికి బోర్‌కొడ్తే పిలిపించుంటాను"

జుట్టు పీక్కున్నాడు భాగవతార్

'అస్తమానూ అలా జుట్టు పీక్కుంటే బట్టతల మరికాస్త పెద్దదౌతుంది"

పకాలున నవ్వింది ఆ అమ్మాయి నవ్వినప్పుడల్లా ఎక్కడో కొండల్లో పుట్టిన సెలయేరు అడ్డూ అదుపూ లేకుండా బండరాళ్లను తప్పించుకుంటూ ఎక్కడికో గలగల ప్రవహిస్తున్నట్టు అహ్లాదకరంగా వుంటుంది ఏదో ఉత్సాహం నవచైతన్యం ఆమె అణువణువునా వెల్లివిరుస్తున్నట్టు మెరిసిపోతుంది ఇరవైయేళ్ళు ఇంకా నిండలేదు ఆ పిల్లకి, చేసుకునే అలంకరణ వల్లనో మనసులో వున్న నైర్మల్యంవల్లనో ఉన్న వయసుకంటే చాల చిన్నదానిలా పదహారు దాటని దానిలా కనిపిస్తుంది

మృదుల నవ్వగానే గబుక్కున జుట్టుపీక్కోవడం ఆపేసాడు భాగవతార్. మృదుల మరింత నవ్వుతూ అతడి జుట్టు చెలిపిగా రేపిపారేసి పరుగులు తీస్తూ టి వి రూమ్‌లోకి వెళ్ళిపోయింది ఆ పిల్ల సాధారణంగా నడవదు పరుగులే దిగాలు పడిపోయాడు భాగవతార్ మృదుల చెలిపి చేష్టలు. చెలిపి అల్లరి అతడికెంతో యిష్టం తను ఉత్సాహంగా వుండడమే కాదు. తన పరిసరాలలో అందరికీ ఉత్సాహాన్ని ప్రసరింప చేస్తుందా అన్నట్టు ఎవ్వరినీ స్తబ్దంగా వుండనివ్వదు ఆమె కళ్ళ ఎదుట వున్నంతసేపూ సప్త వర్ణాల హరివిల్లు ఆకాశంతో నిమిత్తం లేకుండా నాట్యం చేస్తున్నట్టే వుంటుంది ఆ మెరుపులు, ఆనందింప జేస్తాయి, మైమరపిస్తాయి, కాని భయపెడతాయి కూడా– ముఖ్యంగా భాగవతార్‌ని అతనికి ఈ నాటికీ సమాధానం దొరకని ప్రశ్న నలభై పైబడిన తనని మృదుల ఎందుకు ఏరికోరి పెళ్ళి చేసుకుందాని?

సరిగ్గా సంవత్సరం కిందట–

రవీంద్రభారతిలో పాటకచ్చేరీ చేస్తున్నాడు ఎప్పటిలానే రవీంద్రభారతి పైనా కిందా కూడా నిండిపోయారు జనం టిక్కెట్టు కొనుక్కుని వచ్చినవాళ్ళే ప్రేక్షకులందరూ, మూడున్నర గంటలసేపు సాగిందా కచేరి భాగవతార్ కర్నాటక సంగీత కచ్చేరీకి అమెరికానించి వచ్చి భాగవతార్ శిష్యుడైన ఏండెటో మృదంగ వాయిద్యం ఒక ప్రత్యేక ఆకర్షణ పాట కచ్చేరీ పూర్తయ్యాక అభిమానులు ఒకరినొకరు తోసుకుంటూ స్టేజి మీదకి ప్రవాహంలా రాసాగారు. వాలంటీర్లు, పోలీసులు వాళ్ళ నదుపులో పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు కొందరు పూలదండలు తీసుకొచ్చి మెడలో వేస్తున్నారు మరి కొందరు పాదాలకు నమస్కరించి పాదధూళి శిరస్సున ధరిస్తున్నారు ఈ అభిమానుల గౌరవ ప్రశంసలకు పొంగిపోతూనే వాళ్ళని తప్పించుకుని బయట పడడానికి ప్రయత్నిస్తున్నాడు భాగవతార్ ఫ్లాష్ కెమెరాలు క్లిక్, క్లిక్ మంటున్నాయి ఈ సందట్లో పంజాబీ డ్రస్సులో హైహీల్స్ వేసుకున్న అమ్మాయి జనాన్ని తోసుకుంటూ వచ్చేసి భాగవతార్ బుగ్గమీద ముద్దు పెట్టేసుకుని రెండు చేతులూ పట్టుకుని వూపుతూ, మార్వెలెస్– వండ్రఫుల్– వసంత రాగం పాడితే మోడులు చిగురిస్తాయని, దీపక్‌రాగం పాడితే చీకట్లో దీపాలు వెలుగుతాయని–' మేఘ మల్హార్ పాడితే మండు వేసవిలో చినుకులు పడతాయని వర్ణిస్తారే అలా వుంది మీ పాట

కదలకుండా అయిదు నిముషాలు కూర్చోలేను మూడున్నర గంటలు కదల్లేక పోయానంటే నాకే ఆశ్చర్యంగా వుంది ఆటోగ్రాఫ్ ప్లీజ్' ఎఱ్ఱగులాబీ పువ్వులాంటి లేత అరచేతిని ముందుకు జాపింది ఇదివరల్లో కొందరు అరచేతిలో ఆటోగ్రాఫ్‌లు పెట్టమని అడిగినప్పుడు భాగవతార్ అదేదో అవమాన మన్నట్టు భావించి వాళ్ళపైన కళ్ళెర్ర జేసేవాడు ఈ పిల్లలో యేముందో కోపం తెచ్చుకోవడం అతనికి సాధ్యం కాలేదు ఏండెటో దగ్గిర బాల్‌పాయింట్ పెన్ తీసుకుని ఆ అమ్మాయి అరచేతిలో ఆటోగ్రాఫ్ చేసాడు కెమెరాలు మళ్ళీ క్లిక్ మన్నాయి ఆ మర్నాడు అన్ని పేపర్లల్లోను ఆ అమ్మాయి భాగవతార్ బుగ్గమీద ముద్దు పెట్టుకుంటూన్న ఫోటో వచ్చేసింది అది చూసి భాగవతార్ మండిపడుతూ, ఈ పత్రికల వాళ్ళకి బుద్ధిలేదు ।ఏ ఫోటో పడితే ఆ ఫోటో



వేసేస్తారు ఛీ. ఛీ. అని విసుక్కున్నాడు విసుక్కుంటూనే ఆ ఫోటో వైపు మరో నాలుగుసార్లు చూసుకున్నాడు ఏందెటో నవ్వుతూ. కోపం దేనికి సార్? దిసీజ్ ది బెస్ట్ కాంప్లిమెంట్ ఫర్‌యూ. మీరు గర్వపడాలి హౌ బ్యూటిఫుల్ యూజ్‌షి?" అన్నాడు ఫోటో వైపు మరోసారి చూసాడు భాగవతార్. ఫోటో చూస్తున్న కొద్దీ అంతకుముందు ఎన్ని సంవత్సరాలుగానో పోగొట్టుకున్న ఆత్మవిశ్వాసం తిరిగి తనలో చేరుకుంటున్నట్టుగా తోచింది పదిహేనేళ్ల కిందట అతనొక అమ్మాయిని ప్రేమించాడు అప్పటికి అతను సంగీత విద్వాంసుడిగా యింత ప్రఖ్యాతి పొందలేదు. ఆ అమ్మాయి మధ్యతరగతి కుటుంబీకుల పిల్లే, అయినా, "ఏం చూసి చేసుకోమంటావు నిన్ను? అని నిరసనగా నవ్వేసింది ఇప్పుడా అమ్మాయి ఎక్కడుందో తెలియదుగాని ఆ తరువాత అతడు మరే స్త్రీని పెళ్లి చేసుకోమని అడగలేక పోయాడు అవమానాలు భరించే శక్తి లేదతనిలో



రెండ్రోజుల తరువాత కొత్త స్వరకల్పన ఆలోచిస్తున్న భాగవతార్ 'వచ్చేసానండీ' అన్న తియ్యని మాటలకు ఉలిక్కిపడి తలెత్తాడు ఎదురుగా రవీంద్రభారతిలో అమ్మాయి ఈ సారి పాంట్ షర్టులో వుంది రెండు రోజుల్నించి తెగ ఆలోచించానండి ఒక నిర్ణయానికొచ్చేసాను నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను. అఫ్‌కోర్సు మీరు ఒప్పుకుంటేనే అనుకోండి అని నవ్వేసింది ఆ అమ్మాయి వేళాకోళం చేస్తోందో నిజంగా మాట్లాడుతోందో అర్థంకాలేదు భాగవతార్‌కి కంగారుగా, ఏమిటేమిటి? అన్నాడు

"పెళ్ళిసార్ పెళ్ళి, చేతులతో మంగళసూత్రం కట్టడం అభినయించి చూపింది

"నీకు అమ్మా నాన్నా లేరా?'

"ఉన్నార్ సార్, మా నాన్నగారు ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ మా అమ్మ ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ నేనింకా వాళ్ళకి చెప్పలేదు ముందు మనం నిర్ణయించుకోకుండా పెద్దవాళ్ళకెందుకు చెప్పడం?"

ఈ రకమైన మాటలు ఎప్పుడూ ఎక్కడా వినలేదు భాగవతార్ అతనికి అభిమానులు చాలానే వున్నారు కొంత మంది కళ్ళల్లో ఆరాధన చూసాడు కొందరి చూపుల్లో కాంక్ష కనిపించింది కాని యీ దేశంలో ఆడపిల్ల, అందులోనూ తెలుగుపిల్ల యిలా మాట్లాడ గలుగుతుందని అతడెప్పుడూ ఊహించలేదు

"ఏమిటిసార్ అలా చూస్తున్నారు మీకు ఆలోచించుకోవడానికి టైమ్ కావాలా? సరే ఒక రోజు టైమ్ యిస్తాను రేపటిలోగా సమాధానం యిచ్చారా ఒకే. లేకపోతే జన్మలో మీ ముఖం చూడను బై బై

అతి మామూలుగా నాక్కైస్క్రీమ్ ఇస్తావా? అన్నంత సునాయాసంగా నన్ను పెళ్ళి చేసుకుంటావా అని అడిగేసి వెళ్ళి పోయింది కంగ్రాట్యులేషన్స్', సంబరంగా అన్నాడు ఏండెటో


"దేనికి?

"అదేమిటి సార్ అంత అందమైన అమ్మాయి ఏరికోరి మీదగ్గిరకొచ్చి మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాననంటే-

"కాని ఒక్కరోజే టైమ్ యిచ్చింది

"ఒకరోజు కూడా ఎందుకుసార్ ఒక్కగంట గట్టిగా మాట్లాడితే ఒక్క నిముషం చాలు ఇందులో ఆలోచించడానికి నిర్ణయించుకోడానికి సమస్యేముంది సార్ నాకేగనక ఆఅమ్మాయి ప్రపోజ్ చేసివుంటే ఆ అమ్మాయి చెయ్యిపట్టుకుని ఇప్పుడే రిజిస్ట్రార్ ఆఫీస్‌కి తీసుకొని పోయివుండేవాడిని'

"కాని సైకియాట్రిస్ట్‌ని, జనటిక్ స్పెషలిస్టుని, ఫిజీషియన్‌ని కలుసుకుని డిస్కస్ చేసుకోవద్దూ! నాకు నలభై ఆ అమ్మాయికి నావయస్సులో సగం కంటే తక్కువ. మాయిద్దరి జీవితం సరిగ్గా సాగుతుందో సాగదో సైకియాట్రిస్ట్‌ని అడగాలి. అలాగే వయసుకారణంగా నాబాడీలో జీన్స్ ఎవైనా శక్తి



హీనమైయ్యాయేమోనని అనుమానంగా వుంది అది తెల్సుకోవాలి. వయస్సులో వున్న విబేధం కారణంగా సెక్సు జీవితం సవ్యంగా వుంటుందో లేదో స్పెషలిస్టు నడిగి నిర్ధారించుకోవాలి "

ఇంకా యేవేవి యెవరెవరిని అడిగి నిర్ణయించుకోవాలో ఆలోచిస్తున్నాడు భాగవతార్

ఏమిటిసార్ అర్థం లేని ఆలోచనలు ఎప్పుడు ప్రాబ్లమ్స్ వస్తే అప్పుడే విడిపోవచ్చు మీరు అప్పుడే ఆ అమ్మాయిని లవ్ చేస్తున్నారని నాకర్థమై పోయింది గో ఎహెడ్'

అలాగా అన్నట్టు చూసాడు భాగవతార్

తను ఆఅమ్మాయిని ప్రేమిస్తున్నాడా? అతని మనసంతా గంద్రగోళం అయింది

ఆమర్నాడు మళ్ళీ వచ్చింది 'ఏం నిర్ణయించుకున్నార్ సార్?" అంది ఎప్పటిలా నవ్వుతూనేవుంది. ఈసారి మేక్సీలో వచ్చింది సోఫాలో స్వతంత్రంగా కాలుమీద కాలువేసుక్కూర్చుంది అయింట్లో ఆవిడే యజమాను రాలైనట్టు మిగిలినవాళ్ళు ఆవిడ సేవకులైనట్టు వుంది వాతావరణం భాగవతార్‌తో మాట్లాడుతూనే ఏండెటో వైపుతిరిగి "మీ మృదంగం కూడా చాలాబాగుంది అయితే దాన్ని వర్ణించాలంటే ఆటెక్నికల్ టరమ్స్ నాకు తెలియవు మృదంగం మీద మీ వేళ్ళు కదులుతోంటే నాకు లేచి నిలబడి స్టెప్స్ వెయ్యాలని పించింది అంది

ఈ చివరి వాక్యం నచ్చలేదు బాగవతార్‌కి

మీరు డాన్సు చేస్తారా?" అడిగాడు ఆ అమ్మాయిని

"చెయ్యను ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నాను పెర్‌ఫెక్షన్ వస్తే పెర్‌ఫారమెన్స్ యివ్వడానికి ట్రై చేస్తానేమో? ఇప్పుడు చెప్పలేను

మీపేరు

మృదుల, మృదులాకేశవనాథ్ మానాన్నగారి పేరు కేశవనాథ్.

మా అమ్మపేరు చూడామణి మాయింట్లో కుక్కపేరు బ్లాకీ పిల్లిపిల్ల పేరు ఆ అమ్మాయి నవ్వుతోందని స్పష్టంగా తెలుస్తోంది

మీ అమ్మగారితో, నాన్నగారితో మాట్లాడక్కరలేదా?

'వాళ్ళతో మీరెందుకు మాట్లాడడం? నేను మాట్లాడతాను మీ వాళ్ళెవరైనా వుంటే వాళ్ళతో మాట్లాడుకోండి మీ అభిప్రాయం చెప్పండి , చేతిగడియారం చూసుకుంది

మతి పోతోంది భాగవతార్‌కి ప్రేమ గురించి -- ప్రేమ పెళ్ళిళ్ల గురించి అతను చాలా చాలా చదివాడు విన్నాడు ఇదేం ప్రేమపెళ్ళి?

లేచి నిలబడింది మృదుల ఐ డోంట్ వాంట్ టు వేస్ట్ మై టైమ్ వెళ్తాను పెళ్ళి మాట మర్చిపోండి పోనీ' టాటా చెప్పేసింది

వొద్దొద్దు వెళ్ళకండి. నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను హడావిడిగా తొందరతొందరగా చెప్పేపాడు

ఒకే మమ్మీ డాడీలతో మాట్లాడి డేట్ నిర్ణయిస్తాను" కాంపౌండ్‌లో పార్క్ చేసిన మోపెడ్ మీద వెళ్ళిపోయింది

మెరుపులు తళుక్కుమని చీకట్లు కమ్ముకున్నట్లైంది

* * * * * * * * * *

మృదుల నిర్ణయం విని నిర్ఘాంతపోయారు తల్లిదండ్రులు

ఈకాలంలో టీనేజర్స్‌కి మతులుపోతున్నట్టున్నాయి" అంది తల్లి

"మృదూ! నీకు పూర్తిగా స్వేచ్ఛ యిచ్చి పెంచాం అది సరిగ్గా వినియోగించుకో ముఖ్యంగా మనదేశంలో పెళ్ళి అనేది "

"నూరేళ్ళ పంట- ఒకసారి లోపలికి అడుగు పెడితే బయట పడలేని జైలు - జన్మజన్మల బంధం - ఆత్మబంధం - ఇంతేకదా మీరు చెప్పదలుచుకున్నది ఈ డైలాగులన్నీ ఇదివరకటి తెలుగు సినిమాల్లో చాలాసార్లు విన్నాను ఇప్పుడిప్పుడు తెలుగు సినిమాల్లో సైతం యిలాంటి డైలాగ్సు రావడంలేదు ఏది యేమైనా నేను నిర్ణయం తీసేసుకున్నాను ఆయనకి చెప్పేసాను అతడొప్పేసుకున్నాడు ఇంక నానిర్ణయం మారదు

మన పెంపకంలో యేమైనా లోపం వుందా?" బెంగగా అంది చూడామణి

"ఏమీలేదు మన సమాజంలో చాలామంది ఆడపిల్లలకు లేని ఆత్మవిశ్వాసం

నాకుంది. మీరు కలిగించారు. నేను స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోగలను. వాటి వల్ల వచ్చే సాధకబాధకాలు స్థైర్యంగా ఎదుర్కోగలను. మొదట్నించీ మీ కో ఆపరేషన్ నేను ఎంజాయి చేస్తున్నాను. ఇప్పుడీ పెళ్ళి విషయంలో కూడా నాతో కో – ఆపరేట్ చెయ్యండి."

నిట్టూర్చింది చూడామణి.

"ఓ. కే. మైడియర్. ఒక్కమాట మాత్రం యెప్పుడూ మర్చిపోకు. నీకెప్పుడు యే యిబ్బంది యెదురైనా, యేం కావలసి వచ్చినా నీకు నేనున్నాను".

"నాకు తెలుసు మమ్మీ!" తల్లి నడుం చుట్టూ చేతులు వేసి గారాబంగా అంది. ఒక్కతే కూతురు కావటం వల్ల ఎంత పెద్ద అయినా తల్లి దగ్గర గారాలు పోతూనే వుంటుంది మృదుల.

కేశవనాథ్, చూడామణి దంపతులు భాగవతార్‌తో మృదుల పెళ్ళి వైభవంగా జరిపించారు. పెళ్ళిలో జరీపూల కంచిపట్టుచీర కట్టుకుని పూలజడకి జడగంటలు వేళ్ళాడేసుకుని కళ్యాణ తిలకం పెట్టుకుని పీటల మీద కూర్చున్న మృదులని చూసి మురిసిపోయాడు భాగవతార్. పెళ్ళయ్యాక ఆ అమ్మాయి ఫ్రాక్‌లు, మేక్సీలు, జీన్స్‌లు వగైరాలు మానేస్తుందని ఆశపడ్డాడు. పెళ్ళైన మర్నాడే పాంట్ అండ్ బ్లౌజ్‌తో ప్రత్యక్షమైంది.

"చక్కగా తెలుగు ఆడపడుచులా చీరా పూలు బొట్టు కాటుక వీటితో కనపడాలి కాని యీ డ్రెస్సు లేవిటి?" అన్నాడు భాగవతార్, అదేదో పెద్ద జోక్ అయినట్టు నవ్వింది. "ఇదివరలో తెలుగు సినిమావాళ్ళు వ్యాంప్‌ని మాత్రమే మోడరన్ డ్రస్‌లో చూపించి కథానాయికని ఛాదస్తంగా చీరలో చూపేవారు. ఇప్పుడిప్పుడే వాళ్ళు హీరోయిన్‌ని కూడా మోడ్రన్ డ్రెసెస్ లోనే చూపిస్తున్నారు. తెలుగు సినిమా వాళ్ళైనా మారుతున్నారు కాని మీ బోటి మగవాళ్ళు మాత్రం మారటం లేదు. గమ్మత్తుగా లేదూ! నన్ను తెలుగింటి ఆడపడుచుగా తయారవమంటున్నావు కాని నువ్వున్నావా తెలుగు వాడిలా? ఎండాకాలం ఉక్కబోసి అవస్థగావున్నా ఉలెన్ పాంట్ టెర్లిన్ షర్టులు వేసుకుని తయారవడం లేదా? జరీ అంచు నేత పంచె కట్టుకుని. నేతచొక్కా వేసుకుంటున్నావా?" నిలదీసినట్టడిగింది.

సమాధానం చెప్పలేక పోయాడు. మృదుల తనని నువ్వు అని పిలవడం కూడా బాగులేదు. మొదటిసారి నువ్వు అని సంబోధించినప్పుడు షాక్ తిన్నట్టై నన్ను "నువ్వు" అనకూడదు. "మీరు" అని పిలవాలి – నచ్చజెప్ప బోయాడు.

"నన్ను నువ్వు అంటే నువ్వు అంటాను – మీరు అంటే మీరు అంటాను. అంచేత అదేదో నువ్వే తేల్చుకోండి". చివరివాక్యం కావాలని వెటకారంగా అని వెక్కిరించింది. ఆ అమ్మాయి అలా వెక్కిరిస్తూంటే– అంత హుషారుగా మాట్లాడుతూంటే యేమనడానికి నోరు రావడం లేదు అతనికి. ఈ విషయం చాలాసేపు ఆలోచించి తల మీది పది పన్నెండు వెంట్రుకలు పీక్కుని (తీవ్రమైన ఆలోచనకు నిదర్శనంగా) భార్యని మీరు అని పిలవడం కంటే ఆమెచేత నువ్వు అని పిలిపించు కోవడమే మేలు అనే నిర్ణయానికొచ్చాడు. భాగవతార్ సమస్యలు అక్కడితో ఆగలేదు. మృదుల వంటమనిషి వండి పెట్టింది తింటూ అతను సంపాదించింది ఖర్చు పెట్టుకుంటూ బొమ్మలా ఇంట్లో తిరుగుతూ వుండిపోడానికి ఒప్పుకోలేదు. పెళ్ళి కాకముందు నుంచీ ఆ అమ్మాయి ఒకరకమైన ప్రాజెక్టు ప్లాన్ చేసుకుంది. మారుమూల గిరిజన గ్రామాలు ఎంచుకుని ఒక్కొక్క గ్రామంలోను కొన్ని రోజులుండి అక్కడ వాళ్ళ పిల్లల చదువులకి కావలసిన యేర్పాట్లు చేయటం, ప్రభుత్వం చేత చేయించడం – పెళ్ళయ్యాక కూడా ఈ ప్రాజెక్టుని వదులుకోలేదు. నెలకొకసారి మృదుల ఒంటరిగా ఎక్కడికో వెళ్ళిపోయి పదిరోజులకో – పది హేను రోజులకో వస్తుంటే గుండె బేజారై పోతోంది భాగవతార్‌కి.

ఇలాంటివి తన కిష్టంలేదని ఖచ్చితంగా చెప్పాడు. మృదుల పోట్లాడదు– డైలాగులు కొట్టదు – కన్నీళ్ళు ఆమె దరిదాపుల్లోకే రావు. హాయిగా ఏదో ఒక ఏపిల్ కొరుక్కుతింటూ," నీకిష్టం లేక పోతే నాకేం! నాకిష్టం", అంటుంది.

"నాకిష్టం లేని పనులు నువ్వు చెయ్యకూడదు", అంటాడు పరమ గంభీరంగా.

"నాకిష్టం లేని పనులు నువ్వు మానేస్తావా?"

"ఓ! మానేస్తాను. చెప్పు."

"పరే పాటకచ్చేరీలు చెయ్యడం మానెయ్యి".

నిర్ఘాంతపోయాడు.


"త్రీ ఛీర్స్ టు మృదుల – హిప్ – హిప్– హుర్రే", చప్పట్లు కొట్టి నవ్వింది. మర్నాడే ప్రయాణమై వెళ్ళిపోయింది.

ఒకసారి మృదులతో పాటు ఒక టిబెటియన్ కూడా వచ్చాడు.

"ఈయన పేరు మింగియార్. టిబెట్ లామేసరీ నుంచి వచ్చాడు. ఏవో కొన్ని ప్రత్యేకమైన మూలికల కోసం మన అడవుల్లో తిరగడానికి మన గవర్నమెంటు నుంచి పర్మిషన్ తీసుకున్నాడు. ఇతను చెప్పే విషయాలు చాలా ఆసక్తిగా వుంటే వివరంగా తెలుసుకోవాలని మన యింటికి రమ్మన్నాను". భర్తకి పరిచయం చేసింది. లోలోపల గుఱ్ఱుమంటున్నా పైకి చచ్చినట్టు మర్యాదగా మాట్లాడేడు. ఆరోజే మింగియార్ వినకుండా, "ఇతను మనింట్లో వుండటం నాకిష్టం లేదు", అన్నాడు యమ సీరియస్‌గా.

"నాయింట్లో", అనే పొరపాటు అతను చేయలేదు. దాని పర్యవసానం అనుభవించక పోయినా ఊహించ గలడు.

"అలాగా! అయితే సరే మా నాన్నగారింటికి తీసుకుపోతాను. నేను రెండు మూడు రోజులక్కడే వుంటాను" ఈవెనింగ్ ఎక్సర్‌సైజ్‌లో ఒక భాగమైన స్కిప్పింగ్



చేసుకుంటూ అంది.

తెల్లగా పాలిపోయింది అతని ముఖం. ఈ అమ్మాయితో ఎలా వ్యవహరించాలో అతనికేమీ బోధపడటం లేదు. నిజంగా కోపం వచ్చేసింది.

"మనిద్దరి మధ్యా అన్నీ అపార్థాలే వస్తున్నాయి."

స్కిప్పింగ్ మానకుండా నవ్వుతోనే, "అయితే విడిపోదాం," అంది. గుండె గుభిల్లుమంది భాగవతార్‌కి. కళ్ళప్పజెప్పి నిలబడ్డ అతన్ని చూసి స్కిప్పింగ్‌రోప్ విసిరి అవతల పారేసి, అతని మెడ చుట్టూ చేతులు వేసి పెదవులతో మెడ మీద, చెవుల వెనక గిలిగింతలు పెడుతూ ముద్దులు పెట్టుకుంది. ఏ లోకాలలోకో తేలిపోయాడు.

ఎలా! ఇలాంటి అమ్మాయితో పోట్లాడటం. ఇది చాలదన్నట్టు ఆనంగ్ మరొకడు తయారయ్యాడు. అతడొక ప్రఖ్యాత రచయిత. ట్రైబల్ లైఫ్ మీద మెటీరియల్ కావాలంటూ వచ్చి కూర్చుంటాడు. అతనికి చాలా మంది ఆడ స్నేహితులున్నారని ప్రతీతి. ఇలాంటివి చెప్పినా మృదుల లక్ష్య పెట్టదు. "అతని పర్సనల్ లైఫ్‌తో నాకేం సంబంధం? ఇతడు సిన్సియర్‌గా ట్రైబల్ లైఫ్ గురించి రాస్తే వాళ్ళకెంతో కొంత మేలు జరుగుతుంది కదా!" అంటుంది. అతనితో గంటలు గంటలు మాట్లాడుతూ కూర్చుంటుంది. ఎన్నని భరించడం? ఎలా భరించడం? భరించక ఏం చెయ్యడం?

(ఇంకా ఉంది)

సినిమా విశేషాలు-జి.వి.జి.



"యువచిత్ర" 6 వ చిత్రంలో భానుప్రియ

రాఘవేంద్రరావు, బాలకృష్ణ కాంబినేషన్‌లో "దొంగరాముడు"

"జూలైలో 15, ఆగస్టులో 20, సెప్టెంబర్‌లో 10 రోజులతో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన దర్శకత్వంలో గోపి ఆర్ట్ పిక్చర్స్ అధినేత చలసాని గోపి నిర్మించే పై చిత్రంలో బాలకృష్ణ, రాధ, మోహన్‌బాబు, చంద్రమోహన్, శివకృష్ణ, పి. ఎల్. నారాయణ, చలపతిరావు, బాలాజీ, వై. విజయ, కుయిలీ, శ్రీదుర్గ, పండరీబాయి పాత్రధారులు. పరుచూరి సోదరుల రచన, జొన్నవిత్తుల గీతాలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. ప్రకాష్ ఛాయ, భాస్కరరాజు శిల్పం, సాహుల్ సాహసాలు, రవి- అనిల్ కిశోర్- సునీల్ వర్మ సహకార దర్శకత్వం, సలీమ్ నృత్యాలు, రామమోహనరావు - సత్యం ప్రొడక్షన్, డి. వెంకటరత్నం కూర్పు నిర్వహిస్తున్నారు.

శ్రీధర్ దర్శకత్వంలో ఉషాకిరణ్ చిత్రం

"వినోదాత్మకమైన సంగీతమయ ప్రణయగాథ. విశాఖపట్నంలో జూలై 17 నుంచి 15 రోజుల పాటు మొదటి షెడ్యూల్. చివరి షెడ్యూల్ ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 5 వరకు," అన్నారు ఉషాకిరణ్ మూవీస్ వారి పై చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అయిన అట్లూరి రామారావు. ఇందులో నరేష్, సత్యనారాయణ, కోట శ్రీనివాసరావు, మిశ్రో, పొట్టి ప్రసాద్, డాక్టర్ తంబు, చిడతల అప్పారావు, మేల్కోటే, ప్రసన్నకుమార్, కాంచన, రమాప్రభ పాత్రధారులు. గణేష్ పాత్రో, బాలసుబ్రహ్మణ్యం, వేటూరి, ఎం. వి. రఘు, భాస్కరరాజు, శివసుబ్రహ్మణ్యం, గౌతంరాజు కూర్పుతో సి. హెచ్. రామోజీరావు నిర్మాత. "హిందీ తార పూనమ్‌ను నాయికగా పరిచయం చేస్తున్నాం," అన్నారు డైరెక్టర్ శ్రీధర్. నిర్వహణ : కె. బాపినీడు చౌదరి.

కోడి రామకృష్ణ, కల్యాణ చక్రవర్తితో నవభారత్ ఆర్ట్ మూవీస్ చిత్రం "దొంగకాపురం"

"ఇంటి బయటకు వాళ్ళు ఆదర్శ దంపతులుగా కనిపించినా - ఇంట్లోపల మాత్రం వాళ్ళు ఆగర్భ శత్రువులు. ఇదొక విశిష్టమైన ఇతివృత్తం," అన్నారు కోడి రామకృష్ణ. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే నవభారత్ ఆర్ట్ మూవీస్ చిత్రంలో కల్యాణచక్రవర్తి, రజని, గొల్లపూడి మారుతీరావు, గిరిబాబు, వై. విజయ, అన్నపూర్ణ వగైరా నటవర్గం. శ్రీనివాస చక్రవర్తి కథకు సత్యానంద్ సంభాషణలకర్త. కె. వి. మహదేవన్ సంగీతం, ఎస్. ఎస్. రెడ్డి - తవిరాజ్ సహకార దర్శకత్వం, బాలు శిల్పం, సత్యం - నాగేశ్వరరావు కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మించే డి. ప్రతాప్ రాజు "ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు.

"ది సిటీ" ఎడిటింగ్ పూర్తి



"ది సిటీ" దర్శక నిర్మాత, ఛాయా గ్రాహకులు బి. నరసింగరావు, ఎ. కె. బీర్

హైదరాబాదు మీద మొట్టమొదటి పూర్తి నిడివి చలన చిత్రాన్ని "ది సిటీ" పేరుతో నరసింగరావు రూపొందిస్తున్నారు. ఈ బహుముఖ సెల్యులాయిడ్ సజీవ చిత్రం ఇప్పుడు ఎడిటింగ్ దశకూడా దాటింది. అన్నపూర్ణ స్టూడియోలో జూన్ ఒకటి .నుండి నెలాఖరు వరకు నిర్విరామంగా జరిగిన ఎడిటింగ్ కార్యక్రమం ముగిసిన తర్వాత నరసింగరావు "ది సిటీ' తనకు సంతృప్తి కరమైన స్థాయిలో రూపు దిద్దుకొంటున్నదని చెప్పారు.

తన చిత్రానికి తాను ఆశించినట్లే ఎ. కె. బీర్ ఛాయాగ్రహణం అమూల్యమైన సాంకేతిక అలంకారం అయిందని ఆయన అన్నారు.

ఇటీవలనే అత్యంత ప్రతిష్టాకరమైన బ్రిటిష్ రాయల్ అకాడమి ఫెలోషిప్ లభించిన ప్రసిద్ధ ఫొటోగ్రాఫర్ రాజన్‌బాబు ది సిటీ చిత్రానికి స్టిల్ ఫొటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారని కూడా నరసింగరావు తెలియచేశారు.

"ది సిటి" నిశ్శబ్ద చలన చిత్ర ప్రవాహాన్ని చూసి "కథా ధార లేకుండా కూడా ఒక డాక్యుమెంటరీని ఇంత బిగువుగా, రూపొందించ వచ్చునా" అని హైదరాబాదుకి చెందిన ఒక సీనియర్ సాంకేతిక నిపుణుడు ఆశ్చర్యం ప్రకటించారు.

చిత్రం ప్రారంభం నుంచి తుది వరకూ చరిత్రాత్మకమైన కట్టడాలూ, స్వప్నలోకం నుంచి అవతరించినట్టు కనిపించే రాజ ప్రాసాదాలూ రాజసం ఉట్టిపడే మహా రాజుల సమాధి మందిర అంతర్భాగాలూ, ధారా ప్రవాహంగా కదలిపోతుంటాయి.

సుమారు నాలుగు శతాబ్దాల చరిత్రను తనలో అంతర్గతం చేసుకున్న హైదరాబాదు గతంలోంచి భవిష్యత్తులోకి ప్రవహిస్తున్న తీరును 'ది సిటీ మనసుకి హత్తుకునేలా చూపించనుంది.

ప్రాచీన నిర్మాణాల నుంచి, ప్రస్తుత నగర జీవనం వరకు హైదరాబాదు మహానగరంలో వున్న భిన్నమైన స్థితిగతులని, జీవన వైరుధ్యాన్ని కూడా నరసింగరావు ఈ చిత్రంలో ప్రదర్శిస్తున్నారు.

జులై నెలలో సౌండ్ రీరికార్డింగ్ వంటి మిగిలిన హంగులు సమకూర్చుకుని ఆగస్టులో సెన్సార్‌కి సిద్ధమవుతున్నది.

లిటిల్ ఇండియా పతాకంతో బి. నరసింగరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఛాయా గ్రాహకుడు: ఎ. కె. బీర్, ధ్వని : అరుణ్ శర్మ, స్క్రిప్ట్ : హరి, బి. నరసింగరావు, సహాయ దర్శకుడు : వి. కృష్ణారావు, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ ; వి. మల్లికార్జున్, ఎడిటింగ్ : డి. రాజగోపాల్, స్టిల్స్ : రాజన్‌బాబు, ఆర్ట్ : వైకుంఠం, లొకేషన్ ఇన్‌చార్జి : వేద్‌కుమార్, రీసెర్చి : నూర్మజ్ హజ్, ఎమ్. టి. ఖాన్, సినేరియో, సంగీతం, దర్శకత్వం : బి. నరసింగరావు.

"పెళ్లికాని ఇల్లాలు"లో నూతన నటుడు విజయకృష్ణ, వరలక్ష్మి



మొదటి షెడ్యూల్ పూర్తయిన "భానుమతిగారి మొగుడు"

"వినోదాత్మక చిత్రం. కథ ప్రథమార్థంలో కొంత భాగం గ్రామీణ వాతావరణంలోను, ద్వితీయార్థం నగర వాతావరణంలోను నడుస్తుంది. హీరో బాలకృష్ణ సిటీకి వెళ్ళాక సినిమాలలో డూప్‌గా వేయడం విశేషాకర్షణ. జూన్ 25 నుంచి జూలై 10 వరకు అమలాపురం, అల్లవరం, పొడూరుపాడు, కొమరగిరి పట్నం, బెండమూరు లంక, గోపాయలంక వగైరా ప్రాంతాలలో షూటింగ్ జరిగింది. కోనసీమ ప్రాంతం కనువిందు చేస్తుంది," అన్నారు డి. వి. ఎస్. రాజు. ఈయన డి. వి. ఎస్. ఎంటర్ ప్రైజెస్ పతాకంలో నిర్మిస్తున్న ఫై 20వ చిత్రంలో బాలకృష్ణ, విజయశాంతి, అశ్విని, సుధాకర్, వేలు, రాజేష్, బాలాజీ, వీరభద్రరావు, మల్లికార్జునరావు, కొంగర జగ్గారావు, పుష్పలత, అర్జుణ, గెస్ట్‌గా రంగనాథ్ పాల్గొంటున్నారు. కలైమణి కథకు పరుచూరి సోదరులు మాటలు రాశారు. వేటూరి గీతాలకు చక్రవర్తి స్వరకర్త. నందమూరి మోహన్‌కృష్ణ ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, చలసాని రామారావు సంయుక్త దర్శకత్వం, రఘు నృత్యాలు, పి. నిర్మల్‌రాయ్ సహకార దర్శకత్వం, గోపాలకృష్ణ – మోహన్‌రావ్ ప్రొడక్షన్, బాబూరావు కూర్పుతో డి. ఎ. కె. రాజు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు.

కృష్ణతో టి. ఎస్. కిషోర్ చిత్రం

భోగి మంటలు – చిత్రం అనంతరం అయిదేళ్ళకు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాను మా మీద అభిమానంతో కృష్ణగారు కాల్ షీట్సు ఇచ్చారు వచ్చే 'సంవత్సరం ఆరంభంలో షూటింగ్ మొదలవుతుంది పూర్తిగా హైదరాబాద్‌లోనే షూటింగ్ దేవీకృష్ణా బానర్‌లో ఈ చిత్రం తయారవుతుంది, అన్నారు టి ఎస్ కిశోర్ ఈయన చిత్రంలో కృష్ణ, గుమ్మడి, ప్రభాకరరెడ్డి నూతన్‌ప్రసాద్, గిరిబాబు వేలు, కోట శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి పాల్గొంటారు మహారథి రచన, హరి అనుమోలు ఛాయ, గౌతంరాజు కూర్పుతో ఈ చిత్రానికి కథ సమకూర్చి, దర్శకత్వం వహించే త్రిపురనేని వరప్రసాద్ నా తొలి చిత్రం 'సంతానం లో హీరో కృష్ణగారు తొలిసారి గెస్టు పాత్ర నిర్వహించి, నా అభివృద్ధిని కాంక్షించారు నేను డైరెక్ట్ చేసిన నా పేరే దుర్గ, బ్రహ్మ నీ రాత తారుమారు' చిత్రాలు త్వరలో విడుదల కానున్నాయి,' అని తెలిపారు

"యవ్వన లీలలు" లైంగిక విజ్ఞాన చిత్రం

నేడు ప్రపంచంలో అన్ని దేశాల వారినీ అల్లకల్లోలం చేస్తున్న 'ఎయిడ్స్' వ్యాధి కాన్సర్ కన్నా భయంకరమైనది వైరస్ ద్వారా ఈ వ్యాధి ఎలా సంక్రమిస్తుంది, ఈ వ్యాధి సోకిన వారు రోజు రోజుకి ఎలా మృత్యువును సమీపిస్తారు ఈ వ్యాధి సోకకుండా నిరోధించడానికి మార్గాలు వగైరా ఎన్నో విషయాలను తెలిపే ప్రయోగాత్మక ప్రయోజనాత్మక చిత్రమిది, అన్నారు ఎం రాఘవయ్య ఈయన ఎం డి ఆర్ట్సు పతాకంలో నిర్మించిన ఈ వైజ్ఞానిక చిత్రంలో అనిత డాక్టర్ సావిత్రి, సరోజిని, గోమతి, సోమన్, దిలీప్, ప్రతాప్ చంద్రన్ పాల్గొన్నారు రాజశ్రీ రచన లక్ష్మీకిరణ్ సంగీతంతో వి పి మహమ్మద్ దర్శకుడు



కొన్ని తెలుగు సినిమా పాటలు విన్నప్పుడల్లా కామంతో కళ్ళు మూసుకు పోతున్నాయి డాక్టర్‌గారూ!

కృష్ణంరాజు, విజయబాపినీడు' కాంబినేషన్‌లో "మాఇంటి మహారాజు"

అర్జునుడిలోని వీరత్వం భీమునిలోని పరాక్రమం ధర్మరాజుకు ఉండే శాంతం – అన్నీ మూర్తీభవించిన విలక్షణమైన పాత్ర కృష్ణంరాజుగారిది సంపన్నుల పుత్రిక, నిరుపేద పుత్రిక ఒకే కుటుంబంలోకి కోడళ్ళుగా వస్తే ఉత్పన్నమయ్యే సమస్యలు ప్రధానాంశం జూలై 15 నుంచి ఆగస్టు 5 ఆగస్టు 18 నుండి సెప్టెంబర్ 3 వరకు మద్రాసు పరిసరాలలో షూటింగ్, అన్నారు విజయ బాపినీడు ఈయన కథ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో యు సూర్యనారాయణరాజు నిర్మిస్తున్న గోపి కృష్ణ కంబైన్స్ వారి ఈ చిత్రంలో కృష్ణంరాజు, నూతన్‌ప్రసాద్ కోట శ్రీనివాసరావు, రాళ్ళపల్లి, వేలు, సారథి, శుభలేఖ సుధాకర్, జయసుధ, నిర్మల, తాతినేని రాజేశ్వరి, తులసి, రోహిణి సంధ్య వగైరా నటవర్గం కాశీ విశ్వనాథ్‌సంభాషణలు, బాబూరావు రచనా సహకారం వాసూరావు సంగీతం మహీధర్ ఛాయ దిలీప్‌సింగ్ శిల్పం వెంకటరత్నం కూర్పు నిర్వహిస్తున్నారు ☐



శతచిత్ర నటి సుమలత సమాధానాలు!

ఏ. బేబీరాణి, జగ్గయ్యపేట

ప్ర : అక్కా! మీకు విమర్శలంటే ఇష్టమా, లేక పొగడ్తలంటే ఇష్టమా?

జ : విమర్శలు. అందునా నిర్మొహమాటమైన, నిష్పక్షపాతమైనవి.

మిట్టా బో సుబాబు, పలాస

ప్ర : నేడు విడుదలగుచున్న చిత్రములో క్రొత్తదనమేమీ లేదందును. మరి, మీరేమందురు?

జ : మీ ఆరోపణలో కొత్తదనమేమీ లేదని:

ఐ. ఎస్. హరిబాబు, పాకాల

ప్ర : సుమలతగారూ! మీరు ఏ హాస్యానికి ప్రాముఖ్యత ఇస్తారు? కడుపుబ్బ నవ్వించే దానికా? కనుల నిండా నీరు నింపేదానికా?

జ : మనసును రంజింప జేసే దానికి.

తంగెళ్ళ శివశంకర్, భద్రాచలం

ప్ర : ఇక్కడ మా మిత్రుతో కడు ఉత్త పుణ్యానికే కొందరు సినిమా తారల గురించి లేని పోనివి కల్పించి చెబుతూంటాడు. అతన్ని ఏం చేయమంటారు?

జ : వెంటనే మద్రాసుకు పంపించండి. అంతటి కల్పనా చాతుర్యం గల కథకుల అవసరం ఇక్కడ ఎంతైనా ఉంది.

డి. ధనరాజు, శ్రీకాకుళం

ప్ర : నక్కకూ, నాగలోకానికీ గల దూరమెంత?

జ : ఎన్నికలకు ముందు రాజకీయ వేత్తల వాగ్దానాలకు, గెలుపొందాక వారి చేతలకు ఉన్నంత దూరం.

జి. అప్పారావు, ఖర్గపూర్

ప్ర : సినిమారంగంలో తమ వారసులుగా తమ కుమారులను చిత్రరంగంలో తెస్తున్నారు. కాని, కుమార్తెలను తీసుకురావడం లేదు. కారణము?

జ : నటీమణి పుష్పలత తన కుమార్తె మహాలక్ష్మిని చిత్రరంగానికి పరిచయం చేశారు కదా!

పి. మంజుల, కాకినాడ

ప్ర : మీరు వీరనారిగా అద్భుతంగా నటిస్తే చూడాలని ఉంది. మా కోరిక తీరుతుందా?

జ : మీదేమంత గొంతెమ్మ కోరిక కాదే! ఎనాటికైనా తీరవచ్చు.

ఉత్తమ ప్రశ్న

వక్కలంక రామారావు, మానేపల్లి

సుమలతగారూ! మీరు మామూలు కంటి కళ్ళజోడు ధరించినప్పుడే మరింత అందంగా ఉంటారు. మీరేమంటారు?

ఇంకా నయం! మీరు కళ్ళజోడుగుండా చూసినప్పుడే అలా కనిపిస్తానని అన్నారు కాదు.

బి. ఫణిశ్రీ, వరంగల్

ప్ర : ప్రేమించి పెళ్ళి చేసుకోవడం గొప్పా? లేక పెళ్ళి చేసుకుని ప్రేమించడం గొప్పా?

జ: రెండో వదే!

కళారాణి, నందికొట్కూరు

ప్ర : మిమ్మల్ని 'అక్కా' అని సంబోధించాలా లేక, చెల్లాయీ' అని సంబోధించాలో తెలియక నా బుర్ర వేడెక్కి పోవుచున్నది: మీరేమందురు!

జ : అంత మాత్రానికే బుర్ర వేడెక్కించుకుంటే ఎలా? 'సోదరీ' అని సంబోధిస్తే పోలా?

పి. జ్యోత్స్న, వాల్తేరు

ప్ర : ప్రేమ గుడ్డిదంటారు చూడండి. అంత గుడ్డిగా నేను నా స్నేహితురాలి అన్నను ప్రేమించాను. ఈ విషయాన్ని ఆ స్నేహితురాలికి తెలియజేయడ మెలా?

జ : ప్రేమ గుడ్డిదే కాని, మూగ కాదుగా?

ఎం. షేక్‌బాషా, నెల్లూరు

ప్ర : ఒక బస్సులో భర్త డ్రయివర్‌గా, భార్య కండక్టర్‌గా ఉంటే.... ?

జ : సంసారమనే బస్సు అదేనండి

వంగా సన్యాసిరాజు, అమలాపురం

ప్ర : మన చలన చిత్రములందు హీరో హీరోయిన్‌లు పార్కులోనో, బీచ్‌లోనో పాడుతున్నప్పుడు వాళ్ళిద్దరు తప్ప ఇతరులు ఒకరిద్దరైనా కనిపించక పోవడము అసహజము కాదా?

జ : అసలలా పాటలు పాడడం సహజమేనంటారా'

భట్ల సరోజిని, బిక్కవోలు

ప్ర : నేతి బీరకాయలో నెయ్యి లేదు. మైసూర్ పాక్‌కు మైసూరుతో సంబంధం లేదు. లెడ్ పెన్సిల్‌లో లెడ్ లేదు.....

జ : ప్రశ్నల శీర్షికకు పంపిన మీ ఉత్తరంలో అసలు ప్రశ్నే లేదు! □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
సుమలత సమాధానాలు

ప్రశ్న...

....


....

పంపినవారి పేరు..

పూర్తి చిరునామా...

అభిమాన తారలపై అభిప్రాయం

డేరింగ్, డాషింగ్ డైనమిక్ కింగ్ చిరంజీవి నేను అతన్ని చూసింది మొదట పున్నమి నాగు లో ఆ చిత్రం చూసిన దగ్గర నుంచి ప్రతి మాట, పాట, ఫైట్ అన్ని నన్ను అతని అభిమానిగా చేసాయి హీరో లందు పుణ్య హీరో లివరయా అంటి అది (మీ) మా చిరంజీవి గారని చెప్పవచ్చు చిత్రసీమలో




తనకంటూ ఒక బాణీని ఏర్పరచుకున్నారు ప్రేక్షకుల్లో ఆవేశాన్ని, ఉద్రేకాన్ని తీసుకు రాగలడని చెప్పడానికి ఖైదీ, యమకింకరుడు, దేవాంతకుడు, చట్టానికి కళ్ళు లేవు వంటి చిత్రాలు చూసిన వారెవరైనా ఒప్పుకోక తప్పదు ప్రేక్షకుల్లో ఆవేశాన్నే కాదు వారి కంటిలో కన్నీళ్ళు కూడ తెప్పించగలడని తెలియ చెప్పడానికి నిదర్శనం విజేత, ఆరాదన చిత్రాలు పల్లెసీమల్లో గాని, పట్నవాసాల్లో గాని మరే ఇతరత్రా గాని ప్రేక్షకుల మనస్సులో నిలిచిపోయిన (మీ) మా మంచి దొంగ గారికి నా అభినందనలు

-ఎ విజయ్‌కుమార్, సాతురాజుపాళెం (నెల్లూరు)

★ ★ ★

పశ్చిమ గోదావరి జిల్లాలో వరదల వలన దెబ్బతిన్న ప్రజలకు స్వయంగా కాలి నడకన వెళ్ళి దుస్తులు పంపిణీ చేసి భోజన సదుపాయాలు కల్పించి ఇంకా అనేక సహాయములు చేసి దర్మాత్ముడు అని 'నిరూపించుకొన్న నటరాజు కృష్ణంరాజు గారు నా అభిమాన నటుడు నాటి చిలకా – గోరింక నుండి నేటి మరణ శాసనం వరకు రకరకాల పాత్రలు పోషించి ప్రేక్షకుల హృదయాలలో చోటు





చేసుకున్నారు కృష్ణంరాజుగారు నటించిన చిత్రాలలో భక్తకన్నప్ప, శివమెత్తిన సత్యం, అమరదీపం, దర్మాత్ముడు, బొబ్బిలి బ్రహ్మన్న, తాండ్రపాపారాయుడు నాకు బాగా నచ్చినవి ఎక్కువగా అమరదీపం , బొబ్బిలి బ్రహ్మన్న వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులకు ఇంకా ఆనందము మరియు అభిమానము కలిగించాలని కోరుచున్నాను

పేర్ని మధుసూదనరావు, చల్లపల్లి

★ ★ ★

నా అభిమాన నటి గోల్డ్ స్టార్ విజయశాంతి 1983 జనవరి 1 విడుదలైన పెళ్ళిచూపులు చిత్రం చూచి నేను ఆమె అభిమానిగా మారాను వందేమాతరం అరుణ కిరణం, దేశంలో దొంగలు పడ్డారు, రేపటి పౌరులు, దేవాలయం లాంటి సందేశాత్మక చిత్రాలు ఆమెకెంతో ఖ్యాతి తెచ్చి పెట్టాయి ఎన్నో ఉత్తమ నటి అవార్డులుఅందుకున్నా విజయశాంతి ఇంకా ఎన్నో అవార్డులు ఆమె గెలుచుకోవాలని ఆకాంక్ష ఆమెత్వరలో ఒక చిత్రానికి దర్శకత్వం వహించ బోతున్నారు త్వరలో మంచి దర్శకురాలుగా పేరు





తెచ్చుకుంటారు. ఆమె అలంకరణ మీద, ఆమె నటించే దుస్తుల మీద ఇంకా చాలా జాగ్రత్త వహించాలి.

–టి. జి. శేఖర్, పలమనేరు

★ ★ ★

నా అభిమాన హీరో యంగ్ ఎండ్ ఎనర్జిటిక్, ఆంధ్రుల అందాల నటుడు కరాటే కింగ్ సుమన్ సుమన్ నటించిన "నేటి భారతము" మరియు "సితార", చిత్రములు నన్ను సుమన్ అభిమానిని





చేసాయి సుమన్ డాక్టరుగా నటించాలని నా కోరిక సుమన్ ఎదుర్కొన్న విపత్కర సమస్యలు త్వరలో తొలగి తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకోవాలని కోరుకొంటున్నాను సుమన్, సుహాసిని కలిసి నటించాలని కోరుకుంటున్నాను

కోట్ని వెంకటేష్, అనకాపల్లి

★ ★ ★

సినిమారంజని నిర్వహించిన ఫిలిం బ్యాలెట్‌లో గోల్డ్‌స్టార్ గా ఎంపికయిన యువరత్న నందమూరి బాలకృష్ణ నా అభిమాన నటుడు మా 'యువకిశోర్ నటించిన డిస్కోకింగ్' చిత్రము చూసి అతని అభిమానిగా మారాను "డిస్కోకింగ్ చిత్రము నుండి ముద్దుగోపాలుడు చిత్రము వరకు నటించిన పాత్రలు అద్భుతమయినవి మంగమ్మ గారి మనవడు పట్టాభిషేకం , దేశోద్ధారకుడు చిత్రములలోని రాముడు కృష్ణుడు, సుయోధనుడు పాత్రలు చూస్తున్నప్పుడు అలనాటి నటరత్న నటించిన పాత్రలు గుర్తుకు రాక మానవు. స్టెప్స్‌లో మరియు ఫైట్స్‌లో వెరైటీ, డైలాగ్స్ చెప్పటంలో నటరత్న కు దీటుగా గల ఏకైక





సాహస "సామ్రాట్" మా "యువరత్న"

మా యువరత్న మాస్ చిత్రాల కథా నాయకుడే గాదు కథాబలం కల్గిన చిత్రాల కథానాయకుడు అని నిరూపించాడు ముద్దుగోపాలుడు చిత్రములోని గోపి పాత్రలో మా సాహసరత్న కి ఓ చిన్న సలహా ఏమిటంటే ముందు కథాబలం కల్గిన చిత్రాల లోను జస్టిస్, డాక్టరు, పోలీస్ ఆఫీసర్ పాత్రలను పోషించి ప్రజలను మెప్పించి నటరత్న ను మించిన యువరత్న అని అనిపించుకోవాలని ఆశిస్తూ

బండ్లమూడి రమేష్‌బాబు, మాచవరం (గుంటూరు)

★ ★ ★

సౌత్ ఇండియా సుప్రీమ్ హీరో చిరంజీవి నా అభిమాన కథా నాయకుడు ఆయన నటించిన చిత్రాలు చూస్తుంటే ఉత్సాహం ఉరకలు వేస్తుంది తెలుగు సినిమా హీరో పాత్రలకు సరికొత్త మలుపు, ఊపు తీసుకొచ్చిన నటుడు చిరంజీవి కేవలం స్టంట్, స్టెప్స్ పాత్రలకే పరిమితం కాకుండా అన్ని రకాల పాత్రలు పోషించి మెప్పించ గల నటుడు చిరంజీవి పున్నమినాగు, మగమహా రాజు, అభిలాష, వేట, ఆరాదన మొదలైన చిత్రాలలో




చిరంజీవి నటన అద్భుతం తెలుగు చిత్ర పరిశ్రమ 'స్లంప్ ని ఎదుర్కొంటున్న సమయంలో కూడా బిజీగా ఉన్న అతి తక్కువ హీరోలలో చిరంజీవి' ఒకరు' నటనకే భాష్యం నేర్పగల నటుడు చిరంజీవి అంటే అతిశయోక్తి కాదేమో


-శ్రీనివాసరావు, ద్రాక్షారామ □



రాధామాధవ ఫిలింస్
గౌతమి
క్రాంతి కుమార్ మండవ గోపాలకృష్ణ
వేమూరి సత్యనారాయణ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం హరి అనుమోలు



వై. హరికృష్ణ సారధ్యంలో కృష్ణచిత్ర (హైదరాబాద్)
ఇదా ప్రపంచం
SREE PUBS.
ముత్యాల సుబ్బయ్య వై. అనిల్ బాబు
చక్రవర్తి - యం వి యస్ హరనాధరావు - ఆర్ రామారావు - గౌతంరాజు
కృష్ణా: నాగార్జున ఫిలింస్ • సీడెడ్: వి.యం.సి.



నాసికోపాఖ్యానం

బిట్టా దామోదర శాస్త్రి

'నాయనా! ప్రసాద్! ఇక్కడ సీటు ఖాళీ! రా, కూర్చో!' అన్నాడు పరంధామయ్య. సిటీ బస్సు కిటకిట లాడుతోంది. ఆఫీసులు వదిలి జనాలిళ్లకు వెళ్లే వేళ. ఆ జనం సందుల్లోంచి ఎవరో తన్ను చూస్తున్నట్లనిపించింది పరంధామయ్యకు. అంత రద్దీలోను పరకాయించి చూశాడు. పిల్ల తెల్లగా కుందనపు బొమ్మలా ఉంది. చూపువడి జారిపోయేట్లుంది. ఆ ముక్కైతే తానెక్కడో చూసినట్లుంది – సన్నగా, పొడుగ్గా, కొసదేరి. అంతలో బస్సు కదిలింది. జనమూ కదిలారు. ఆ అందమైన ముక్కు అదృశ్యమై పోయింది.

ముక్కు అనగానే పరంధామయ్యకు ముక్కు తిమ్మన్న గుర్తు వచ్చాడు. తిమ్మన్న ఇంటి పేరు నంది వారు అది ముక్కుగా మారటాని కోకథ. ఓ నాడాయన ఓ అందమైన అమ్మాయి ముక్కు చూశాడట! ఆయనకు గంధఫలి – అంటే సంపెంగ పువ్వు గుర్తు వచ్చింది. అన్ని పూల మీదా వాలి ఆనందించే సారంగం – అంటే తుమ్మెద తన మీదెందుకు వాలదా అని సంపెంగ కోపించి తపస్సు చేసి అందమైన అమ్మాయి ముక్కుగా మారిందట! ఆ అమ్మాయి చూపులు తుమ్మెదల బారులై ఆ ముక్కు రెండు వైపులా ఉన్నట్లనిపించిందా మహాకవికి. అంతే, ఆ ముక్కులా ముద్దు లొలికేటట్లుగా

"నానా సూన వితాన వాసనల నానందించు సారంగ మే

లా నన్నొల్ల దటంచు గంధఫలి బల్కాకం దపం బంది, యో

షా నాసాకృతి బూని సర్వ సుమన స్సౌరభ్య సంవాసమై

పూనెన్ ప్రేక్షణ మాలికా మధు కరీ పుంజంబు లిర్వంకలన్"

అంటూ ఓ పద్యం వ్రాశాడట! దాన్ని మెచ్చుకుంటూ వసుచరిత్ర కారుడు, భట్టుమూర్తి ఆ పద్యాన్ని తన కావ్యంలో నిక్షేపించుకొన్నాడట! అందుచేతనే నందితిమ్మన్న గారు ముక్కు తిమ్మన్నగా ప్రసిద్ధి పొందాడట్ట!

ఇది కట్టు కథే కావచ్చు. కాని ఆ పద్యం వ్రాసిన కవి ఇట్లాంటి ముక్కే చూసి ఉంటాడు. ఇంతకూ ఇట్లాంటి ముక్కు తానెక్కడ చూసినట్లు? ఎప్పుడు చూశాడు? ఒక్కసారి పరంధామయ్య మనస్సు మూడు దశాబ్దాల వెనక్కి వెళ్లిపోయింది. తల్లిదండ్రులతో తాను మొదటి సారి పెళ్లి చూపులకు వెళ్లాడు. ఆ అమ్మాయి పని పాటల తీరు విని. అమ్మ మురిసిపోయింది. నాన్న చూపంతా వాళ్లిచ్చే కట్నం కానుకల మీదే! తనకైతే తిమ్మన్నో, భట్టుమూర్తో వర్ణించిన ముక్కుగల అందాల రాశిని అప్పటికప్పుడే సొంతం చేసుకోవాలనిపించింది. అదంత సులభం కాదు గదా! దానికి ముందు కొలెడంత తంతు. ఆ తంతులో అవగింజలో అరవయ్యో వంతు ఈ పెళ్లి చూపులు!

పిల్ల నచ్చిన వైనం ససేమిరా / బైట పెట్ట గూడదన్నాడు తండ్రి. ఠక్కున పేనల్లే కూర్చుండి పోయాడు పరంధామయ్య. జాతకాల ప్రస్తావన వచ్చింది గాని అంతకంటె ప్రమాదమైన కట్నం కానుకల గడబిడలో అది మునిగిపోయింది. తాను చేసేది లేక తల వంచుకొని వార్తాపత్రికలో తల దూర్చాడు.


ఐదు రోజుల పెళ్లి కావాలంటూ మొదలు పెట్టి కనీసం మూడు రోజులైనా జరగాలన్నాడు తండ్రి. పరంధామయ్య మనస్సులో గొణుక్కొన్నాడు – ఆలాగున అక్క పెళ్లి చేశాడా నాన్న? పోనీ, చెల్లాయి పెళ్లి మూడు పూటలు చేయగలడా? మరి వాళ్లను ఐదు రోజులు పెళ్లి చేయమని అడగటంలో సబబేమిటి? ఈలాగున మనసులో గుడుసుళ్లు పడ్డాడే కాని పైకి ఒక్క నలుసు తేలలేదు తాను. ఆ తండ్రంటే ఇంటిల్లిపాదికీ సింహస్వప్నమే!

చివరికి కాళ్లావేళ్లా పడ్డాడు పిల్లతండ్రి కట్నం విషయంలో బెడిసే సరికి. కాని తన తండ్రి కరిగితేనా? వస్తూ వస్తూ పిల్ల తండ్రితో 'మీ పిల్ల మా వాడికి నచ్చ లేదట!' అని చక్కా వచ్చాడు తన తండ్రి. కళ్ల నీళ్ల పర్యంతమైంది పరంధామయ్యకు. రత్న దీపం లాంటి ఆ అమ్మాయి తనకు నచ్చలేదని చెప్పగలదా? ఈ మాట వింటే దీపకళిక లాంటి ఆ అమ్మాయి అల్లాడిపోదా?

'ఇక్కడే మనం దిగాలి బాబాయ్!' అంటున్నాడు ప్రసాద్! పరంధామయ్య ఊహా లోకం లోంచి బస్సులోకి వచ్చాడు. లేచి ఆ దిక్కుగా చూచాడు. ముక్కు తిమ్మన్నగారు వర్ణించిన ముక్కుగలమ్మాయి ఎప్పుడో దిగిపోయింది. పరంధామయ్య నీరసంగా బస్సు దిగాడు, పది వేల రూపాయల పర్సు పోయి దిగాలు పడిన వాడి లాగా!

'ఏమైంది బాబాయ్!' అన్నాడు ప్రసాద్. పరంధామయ్య మనస్సులో ముక్కు తిమ్మన వర్ణించిన ముక్కును స్మరించుకొంటూ 'ఏం లేదు నాయనా!' అన్నాడు □


రాములన్న తెలివి
లక్షుమయ్య పెద్దన్న రాములు కూతురు బుజ్జమ్మ పెళ్లి ఏర్పాట్ల హడావిడి జరుగుతుంటుంది. అంతలోనే వెంకన్న బాబాయి అక్కడికి వస్తాడు...
రా, వెంకన్న బాబాయ్, రా. మంచి శుభ సమయానికే వచ్చావు.
ఏమిట్రా సంగతి? ఏమిటీ హడావిడి. ఎవరిదైనా పెళ్లా?
అవును బాబాయ్. రాములన్న కూతురు బుజ్జమ్మ పెళ్లి!
అలాగా! శుభం!
మీ బోటి పెద్దల దీవెన్లే బాబాయ్
రాములన్న కూడా ఉండుంటే ఎంత బాగుండేదో!
అదంతా దేవుడిష్టం బాబూ. అది సరే...ఈ యిల్లూ, ఈ సేద్యమూ, పైగా ఇప్పుడు బుజ్జమ్మ పెళ్లీ... ఇదంతా మీ వదినెమ్మ ఎలా నెట్టుకొస్తున్నట్టు?
న్యూ ఇండియా భీమా కంపెనీ వాళ్లు వదినెమ్మకు డబ్బిచ్చి బలే సహాయ పడ్డారనుకో! గ్రామీణ భీమా పాలిసీ తీసుకుని రాములన్న మంచి తెలివైన పనే చేశాడు!
గ్రామీణ భీమా పాలిసీయా?
అవును బాబాయ్! గ్రామీణ భీమాతో మన భవిష్యత్తు భద్రంగా ఉంటుందనుకో. ఖర్మ కొద్దీ ఏదైనా ప్రమాదంలో కాళ్లో చేతులో మరేమన్నానో పనికిరాకుండా పోవడమో, ప్రాణమే పోవడమో జరిగిందంటే, న్యూ ఇండియా వాళ్లు ఆ నష్టానికి పరిహారంగా 6000 రూపాయల దాకా ఇస్తారు.
అంత డబ్బూ ఉట్టినే ఇచ్చేస్తారా?
ఊహుఁ. ఏడాది మొత్తానికి 5 రూపాయలు మాత్రం కట్టే చాలు 3 ఏళ్ల పాలిసీకైతే 12 రూపాయలు, 5 ఏళ్లకైతే 19 రూపాయలు మాత్రమే.
గ్రామీణ భీమా పాలిసీ నేను కూడా తీసుకోవచ్చా?
లక్షణంగా! 10 ఏళ్ల నుంచి 65 ఏళ్ల దాకా వయసుగలవారెవరైనా గ్రామీణ భీమా పాలిసీ తీసుకోవచ్చు.
గొప్పగా ఉందే! న్యూ ఇండియా వాళ్లు మంచి ఏర్పాటే చేశారు. దేవుడు వాళ్లని చల్లగా చూడనీ!
నిజం బాబాయ్. నష్టాలు వచ్చినప్పుడు భీమాయే మనకు ఆధారం!
R K SWAMY/NIA/2977/TL



(గత సంచిక తరువాయి)

కొంచెం దూరం వెళ్ళిన విజయ్ కళ్ళు తళుక్కున మెరిశాయి. దూరంగా జీప్ ఒకటి కనపిస్తోంది. ఒక వ్యక్తి కిందికిదిగి ఏదో సరిచేస్తున్నాడు. ఇటువేపు చూసిన ఆ వ్యక్తి చెంగున జీప్‌లోకి గెంతాడు. తాగినవాడిలా ఒక్కసారి అటూ ఇటూ ఊగి వెంటనే స్పీడందుకుని ఆ రాళ్ళమీద సునాయాసంగా గాల్లో తేలిపోతూ పరుగెడుతోంది జీప్

విజయ్ కాలు యాక్సిలేటర్‌ని బలంగా అదుముతోంది. వీలైనంత స్పీడ్ పెంచుతూ వాళ్ళననుసరిస్తున్నాడు

ఉన్నట్టుండి జీప్‌లోనుంచి ఏదో సౌండ్ అసహజంగా రావటం మొదలెట్టింది. డీసెలంతా కారిపోతూ నేలమీద నల్లగా మరకలవుతున్నాయి. .

జీప్ ఆగిపోయింది

కిందికిదూకి పరుగెత్తాడు విజయ్.

మెరుపు వేగంతో ముందు పరుగెడుతున్న జీప్‌ని నేలమీద పరుగెడుతున్న విజయ్ అందుకోలేకపోతున్నాడు

కొద్ది క్షణాల్లో జీప్ అదృశ్యమయింది.

వెనకాల అంత వేగంగా పరుగెత్తలేక ఆయాసపడుతున్న హెడ్ కానిస్టేబుల్ తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నాడు మనసులో ...

"మాయముండా డిపార్ట్‌మెంట్. ఎప్పుడూ ప్రాణాలతో చెలగాటమే. ఆ దొంగ ముండా కొడుకులకు మంచి కండిషన్లో ఉన్న వెహికల్సు . ఆధునికమైన ఆయుధాలూ ఉంటాయి తమకు సరైన జీప్ కూడా ఉండదు. ఇలాంటి డొక్కు వాటిల్లో బయల్దేరితే ఇలాగే నడిమధ్యలో ఆగిపోయి బర్రు బర్రుమంటూ కొట్టుకు ఛస్తుంటాయి ఈలోగా వాళ్ళు కాస్తా ఉడాయించేస్తుంటారు. ఖర్మ!" అనుకుంటున్నాడు రొప్పుతూ...

జరిగిన కథ – 2 : బ్లూస్టార్ హోటల్ యజమాని రంగారావుకు ఎన్నో అక్రమ వ్యాపారాలుంటాయి. కొత్త డి.ఎస్.పి విజయ్ హోటల్ మీద దాడి చేసి శాసనసభ్యుడు ధర్మారావును, రౌడీ నాగును అరెస్టు చేస్తాడు. అక్కడ అనూహ్యంగా వైజయంతి కనబడి మాయమవుతుంది. చమన్‌లాల్ జ్యూయలరీ షాప్‌లో జరిగిన దోపిడీ కేసులో విజయ్ నాగును అరెస్టు చేసి నగలు స్వాధీనం చేసుకుంటాడు నాగు తప్పించుకుని అడవిలోకి పారిపోతాడు.

విజయ్ ఎంత పట్టుదలగా పరుగెత్తినా ఆ అడవిలో మలుపు తిరిగి అదృశ్యమైన జీప్ జాడ తెలుసుకోలేకపోయాడు. అలా ఎయిమ్ లేకుండా అడవిలోకి దూసుకుపోతే దారి తప్పి చిక్కుకుపోవటమే తప్ప ప్రయోజనముండదు.

నిస్పృహగా వెనుతిరిగాడతను.

ఓసారి ప్రధానమంత్రి తమ ప్రొబేషనరీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించినప్పుడు "ఎలాంటి ప్రదేశంలోనయినా లాఘవంగా వేగంగా నడుపుతూ, అవసరమైతే కుడిచేత్తో కాల్పులు జరుపుతూ ఎడమ చేత్తో వెహికల్‌ను కంట్రోల్ చేసుకోగల నేర్పు... కరాటే, జూడో మొదలైన మెలకువలతో శత్రువుబారినుంచి తప్పించుకుని వాళ్ళను ఓడించగల తెలివి కందకాలను దాటుతూ, కొండలమీద పాకుతూ శత్రు వ్యూహాలను ఛేదించగల యుక్తి ప్రొబేషనర్లకుండాలని, అలా ఉండేలా వాళ్ళకి ట్రైనింగివ్వాల'ని సూచించారు.

దాదాపుగా ఆయన చెప్పిన యుక్తులన్నీ తనకున్నాయి కానీ ఏంలాభం?

శత్రువు వైజ్ఞానికంగా ముందున్నాడు. వాళ్ళ వెహికల్స్ ఆధునికంగా మంచి కండిషన్లో ఉంటాయి. తాము వాళ్ళని ఫాలో అవటానిక్కూడా సరైన సాధనాలుండవు. తామంతా పాత పద్ధతుల్ని పట్టుకునే వేలాడుతుంటే .. శత్రువు తమ కళ్ళముందే రక రకాలుగా ఎదిగిపోతున్నాడు.

పోలీస్ డిపార్ట్‌మెంటు స్థితి.·.. ఫెసిలిటీస్ ఇంత అధ్వాన్నంగా ఉన్నాయి

ఈసంగతి ఇంత స్పష్టంగా తెలుస్తున్నా ఎవరూ తగిన చర్యలు తీసుకోరు ఇందుకు లక్షా తొంభై కారణాలు. ఈ పద్ధతి మారదు.

ప్రజలు పోలీసుల అసమర్థతను శంకిస్తారే తప్ప.... ఇవన్నీ వాళ్ళకు తెలియవు...

ఆలోచిస్తూ.... పరిసరాలను పరికిస్తూ వచ్చినదారినే నడిచి రోడ్డెక్కాడు విజయ్.

దార్లో.... బోనాలమ్మ గుడి దగ్గర తచ్చాడుతున్న ఇద్దరు ముగ్గురు చెంచులు తనను చూసి దూరంగా పారిపోవటాన్ని గమనించాడు విజయ్

కాకీ బట్టలవాళ్ళంటే వాళ్ళకు భయం

వాళ్ళనలా చూస్తుంటే విజయ్ మనసులో ఓ మెరుపు మెరిసింది...

తిరిగి గోగినేని పల్లిమీదుగా వస్తుంటే ఎత్తయిన బురుజులతో ఉన్న గడీ కనిపించింది.

ఒకసారి మఫ్టీలో వచ్చి ఈ గడీని పరిశీలించాలి రహస్యంగా. ఇక్కడేదయినా క్లూ దొరకొచ్చు అనుకున్నాడు విజయ్.

* * * * * * * * *

భోజనంచేసి సిగరెట్ వెలిగించుకుని వరండాలో కొచ్చాడు విజయ్. బిర్యానీ తోకాడిస్తూ అతన్నే చూస్తోంది. వాలు కుర్చీలో పడుకుని "కమాన్" అన్నాడతను

సంతోషంగా వచ్చి, ముందరి కాళ్ళెత్తి అతని మోకాలిమీద ఆనించింది బిర్యానీ.

ప్రేమగా దాని కళ్ళమీద రాసి. ఊసులాడుతున్నట్టుగా దాని మూతి పట్టుకుని అటూ ఇటూ ఊపాడు తను. ..

నిలువెత్తు జాగిలమది. నుంచోబెట్టి నలుగుర్ని ఏకబిగిన చీల్చిపారెయ్యగల చేవ గలది. గొలుసువిప్పి దాన్ని ఒదిలేస్తే... ఇహ ఆ కాంపౌండులో అడుగుపెట్టే దమ్ము ఎవరికీ ఉండదు

"సార్" గేటవతలనుంచి ఒక స్త్రీ కంఠం వినిపించింది.



డి. ఎస్. పి. విజయ్

చివ్వున తలతిప్పి ముందుకు దూకబోతున్న జాగిలం "బిర్యూ!" అన్న విజయ్ గొంతులో వారింపుకు అలాగే ఆగిపోయి గుర్రుగా చూడసాగింది.

"లోపలికిరామ్మా" అన్నాడు విజయ్.

"కుక్క..." భయంగా అన్నదామె.

"ఏం చెయ్యదు. నే ఉన్నాగా."

అయినా ఆమె సందేహంగా అక్కడే ఉండటం చూసి బిర్యూను గొలుసుతో కట్టేశాడు విజయ్.

ఆమె కుక్క వంకే చూస్తూ గేటు తీసుకుని లోపలి కొచ్చింది.

"ఎవరమ్మా మీరు? ఏం కావాలి?" అన్నాడు విజయ్.

"నమస్కారం బాబూ! నేను... ఈమధ్య చనిపోయిన త్రీ నాట్ త్రీ భార్యను. ఆడపిల్లలు పెళ్ళి కెదిగి ఉన్నారు. మగపిల్లలు చిన్న పిల్లలు. ఆయన పోగానే మేం రోడ్డునపడ్డాం. వాళ్ళిచ్చిన ఎక్స్‌గ్రేషియోతో మాకు అప్పులు తీరగా ఒక్క నెల కూడా జరగలేదు. ఒక పోలీసు డ్యూటీలో చనిపోతే వాళ్ళ కుటుంబ సభ్యులలో ఎవరికైనా ఆ ఉద్యోగమిస్తారని ఎవరో చెప్పారు. మా అమ్మాయికి మహిళా పోలీసు ఉద్యోగమిస్తారా బాబూ? ఏదో ఇంత నెల జీత మొస్తుంటేనే మా బతుకులు అత్తెసరులా ఉన్నాయి. ఇప్పుడిహ నిరాధారమయిపోయాం. ఆ ఉద్యోగం దానికొచ్చేలా మీరు సాయం చేస్తే.... బాబూ మీ పేరు చెప్పుకుని ఓ ముద్ద తింటాం. మీమీద ఎంతో ఆశపెట్టుకున్నాం." అంటుంటే ఆమె కళ్ళనుంచి జలజలా రాలాయి కన్నీళ్ళు.

విజయ్ మనసు కలుక్కుమంది.

నిజమే! కానిస్టేబుల్ జీతం అంతంత మాత్రమే గనక... పిల్లా జల్లా ఉంటే వాళ్ళ బ్రతుకులు అత్తెసరుగానే ఉంటాయి. ఇహ అతను హఠాత్తుగా చనిపోతే ఏముంది?

అనటమేగానీ... అంత అర్జంటుగా ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం దొరకదు. ఖాళీలుండవు. అవి ఉంటేనే ఎవరైనా ఏదైనా చెయ్యగలరు.

ఒకవక్క తగినంత పోలీస్ బలగం లేదు. పోలీసులు, ప్రజలు 1:1300 రేషియోలో ఉన్నారు. ఒక పోలీసు పదమూడు వందల మందిని అదుపు చెయ్యాలి.

బ్రిటిష్ వాళ్ళ కాలంలో దొంగలకు సెటిల్‌మెంట్లు ఏర్పాటు చేశారు.

అప్పుడు నేరస్థుల సంఖ్య పరిమితంగా ఉండేది. వాళ్ళలో మార్పు తేవటానికి... ఉపాధి కల్పించటానికి... వాళ్ళలా విడిగా ఉంటే నేరాలు జరిగినప్పుడు వాళ్ళను తేలికగా పట్టుకోటానికి అవి ఏర్పాటు చేశారు.

ఇప్పుడో?

నేరస్థులంటూ ప్రత్యేకంగా ఎవరినీ విడదియ్యలేం. జనాభా పెరుగుదలతో పాటు నేరస్థుల సంఖ్య కూడా అత్యధికంగా పెరిగిపోతోంది. పోలీసుల సంఖ్య అదే రేషియోలో ఉండగా ప్రజల సంఖ్య పెరుగుతూ వస్తోంది.

అవసరమయినా... పోలీసుబలగం పెరగటల్లేదు. ఎవరైనా చస్తే వాళ్ళ కుటుంబాలు చాలావరకూ ఇలా రోడ్డున పడుతున్నాయి...

ఉద్యోగాలివ్వాలనే పాలిసీ ఉంది. కానీ... ఖాళీలుండవు. కొత్తవి సృష్టించటాని కనేక అడ్డంకులు. ఏ సంస్కరణకీ నోచుకోనిది తమ డిపార్ట్‌మెంటేనేమో!

జీతాలు సరిపోవు. అవి పెంచకపోయినా పర్లేదు. నేవీ, మిల్టరీ వాళ్ళకుమల్లే తమకు అన్నీ కంట్రోల్ రేటుకు ప్రత్యేకమైన పద్ధతుల ద్వారా సప్లయి చెయ్యగలిగితే చాలు.

ఆలోచనలకూ, ఆచరణకు మధ్య అధిగమించలేనంత దూరముంటుం దెప్పుడూ...

"ఏం బాబూ, ఉద్యోగం దొరకదా?" నిరాశగా అడిగిందామె.

"ప్రయత్నిస్తానమ్మా. వేకెన్సీ రాగానే మీ అమ్మాయికే ప్రిఫరెన్సిచ్చేలా చూస్తాను" అన్నాడు విజయ్ ఆలోచనల్ని అవతలికి నెడుతూ.

"ఏంటో బాబూ! ఆయనున్నప్పుడే తడుములాటగా ఉండేది. పిల్లల్ని చదివించుకోడానికి, రోగమొస్తే చూపించుకోటానికయినా మనకు ప్రత్యేకమైన వసతులుంటే బాగుండునని వాపోయేవాడు. అలా మనల్ని ఆదుకునేటట్లయితే డిపార్ట్‌మెంటుకోసం ప్రాణాలయినా ఇస్తాను" అనేవాడు. ప్రాణాలయితే ఇచ్చేశాడు గానీ... మమ్మల్నాదుకునేవారే లేకపోయారు" అంటుంటే ఆమెకు మళ్ళీ దుఃఖం ముంచుకొచ్చింది.

"నేను తప్పకుండా ప్రయత్నిస్తానమ్మా! ప్రామిస్." అన్నాడు విజయ్.

ఆమె వెళ్ళిపోయింది.

అలా చనిపోయిన ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యులకూ ఉద్యోగాలు దొరకవు. కొందరికే దొరుకుతాయి. మిగిలిన వాళ్ళిలా నిశ్శబ్దంగా నాశనమైపోవటమే! ఏమిటో ఈ వ్యవస్థ!

* * * * * * * *

ఇంద్రాపూర్‌లో ఉన్న ప్రఖ్యాత లాయరు చంద్రరావుకూ, డి. ఎస్. పి. విజయ్‌కి దూరపు బంధుత్వముంది. చంద్రరావు భార్య రాజ్యలక్ష్మి. వాళ్ళమధ్య స్నేహం కూడా ఉంది. ఆ స్నేహం చంద్రరావు వేపు నుంచే మొదలయింది. అది అలాగే ఉండటానికి ఆ దంపతులిద్దరూ ప్రత్యేకంగా కృషి చేసేవారు.

విజయ్‌కి తరుచుగా ఫోన్ చేసి క్షేమ సమాచారా లడగటం.,. అతను మొహమాటంతో దూర దూరంగా ఉంటున్నా ఆ ప్రయత్నాలు సాగనివ్వకుండా బలవంతపెట్టి, పండక్కీ పబ్బానికీ భోజనానికి పిల్చి వచ్చిందాకా వదలకపోవటం... ఇవన్నీ చేసేవారు. చంద్రరావు సహృదయుడు, స్నేహశీలి. సరదా అయిన మనిషి. విజయ్‌ని అభిమానంగా చూసేవాడు. తీరికదొరికినప్పుడు వాళ్ళింటికెళ్ళేవాడు విజయ్. అయితే... అతని కలాంటి తీరిక దొరకటం అరుదు. రాజ్యలక్ష్మికి తన చెల్లెల్ని విజయ్ కిచ్చి పెళ్ళి చెయ్యాలనుంది. ఇందుకోసం ఆమె తహతహలాడుతోంది.

అసలు తమ మధ్య బంధుత్వముందో లేదో తెలీదు విజయ్‌కి. తను వాళ్ళనెప్పుడూ చూడలేదు. చంద్రరావే ఎవరెవరిపేర్లో చెప్పి అటూ ఇటూ తిరగేసి తమ మధ్య బంధుత్వముందని తేల్చాడు. ఉన్నా లేకున్నా దీని గురించి తనకేం పట్టింపులేదు.

రాజ్యలక్ష్మి ఉద్దేశ్యం విజయ్‌కి తెలీదు...

"ఏమండీ... మా చెల్లెలులేదూ సుధ?"


"ఎందుకులేదూ? లక్షణంగా మీ ఊర్లో చదువుకుంటోంది కూడాను!" రాజ్యలక్ష్మి మాటలకు ఆమె ననుకరిస్తూ అన్నాడు చంద్రరావు.

"అది అందంగా ఉంటుందా?"

ఇది చాలా క్లిష్టమైన ప్రశ్న. ఏ భార్యకూ భర్త తకీమని జవాబు చెప్పటానికి వెనుకాడే ప్రశ్న!

భార్యవేపు అనుమానంగా చూస్తూ, "నన్నెందులో ఇరికించబోతున్నావు?" అన్నాడాయన.

"అంటే?"



"అంటే ఏముంది? బాగుండలేదు అన్నాననుకో.

"మా చెల్లెలు మీ కళ్ళకంత వికారంగా కనపడుతోందా?" అంటూ పోట్లాట కొస్తావు. "అందంగా అద్భుతంగా ఉంది" అన్నాననుకో "పరాయి ఆడపిల్ల అందాన్ని నా ఎదురుగానే మెచ్చుకుంటారా' అంతేలెండి. నేను తప్ప మీ కందరూ బాగనే ఉంటారు..." అంటూ నువ్వు తిండి తినవు... నన్ను తిననివ్వవు."

"గొప్పే లెండి. అద్భుతంగా ఉందని ఎందుకనాలి? అందంగానే ఉంది అంటే సరిపోతుందిగా?"

"ఇ. సీ! అయితే... అందంగానే ఉంది."

"నిజం చెప్పండీ."

'నువ్వు చెప్పమన్నట్లే చెప్పాగా? మళ్ళీ అనుమానమెందుకు నీకు?

ఏం కథ?

వ్యవహారం... చెల్లెలి అందాన్ని పొగిడి, పొగిడించటం వరకూ వచ్చింది."

"ఏంలేదండీ! సుధని విజయ్‌కిస్తే బావుంటుందనిపిస్తోంది."

"మన కనిపిస్తే సరిపోతుందా? వాళ్ళకీ అనిపించాలిగా?"

"ఎందుకనిపించదు?"

"ఎందుకనిపించాలో చెప్పు ముందు."

"విజయ్ కేం తక్కువని సుధ అతన్ని తిరస్కరిస్తుంది? అలాగే... సుధలో ఏం లోపమని విజయ్ కాదంటాడు?"

"ప్రపంచంలో యువతీ యువకులు ఒకర్నొకరు తిరస్కరించుకోటానికి కేవలం ఈ ఎక్కువ తక్కువలే కారణాలు కావు."

"మరి? మీ ఉద్దేశ్యమేమిటో చెప్పండసలు."

"నీ ఆలోచనకు నా మద్దతు ప్రకటిస్తున్నాను. నీ ప్లానేమిటో చెప్పు. ఎటునుంచి ఎలా రంగం సిద్ధం చెయ్యబోతున్నావు?

పెద్దమనుషులద్వారానా?

నువ్వే సూటిగా అతన్నడుగుతావా?

వాళ్ళిద్దర్నీ ఒకరికొకర్ని పరిచయం చేసి... వాళ్ళే 'యస్' అనుకునేందుకు వీలుగా వాతావరణాన్ని కల్పిస్తావా?"

"ముందుగా సుధ నిక్కడికి పిలిపిస్తాను సెలవులేగనక.. ఖంగారు లేకుండా అవసరమైనన్ని రోజు లిక్కడుంచుకోవచ్చు దాన్ని. అది వచ్చాక ఏదో ఒక అకేషన్ సృష్టించి విజయ్‌ని మనింటికి డిన్నర్ కాహ్వానించి ఒకరినొకరికి పరిచయం చేస్తాను..."

"కానీ... అతని విషయంలో ఆ పరిచయం నువ్వూహించినంతగా పెరగదేమో."

"ఎందుకని?"

"అతను తీరికగా ఉండటమనేది చాలా అరుదు. నువ్వోసారి సుధను పరిచయం చేశాక. . ఇహ దాని గురించి ఆలోచించనంత బిజీలో అతనుంటాడు.

ఆ ఆలోచన లతనిలో బలపడిపోవటానికి వీలయేంత తరుచుగా వాళ్ళిద్దర్నీ కలపటం కుదరదు. అతనికి తీరదు.

సుధే ఏదో పని కల్పించుకుని అతనింటికెళ్ళే వీలు కూడా లేదు.

అతను ఒంటరిగా ఉంటున్నా డా బంగళాలో. పెళ్ళికాని అమ్మాయి అలా అతని దగ్గర కెడితే సహజంగా ఉండదు. చీప్‌గా అనిపిస్తుంది. సుధ భవిష్యత్‌దృష్ట్యా అది మంచి పద్ధతికాదు."

"ఈ అనుమానాలన్నీ మనం ముందే ఊహించుకుని వెనక్కి తగ్గితే ఎలా? సుధని పిలిపిద్దాం. ఆ తరవాత అతనికి పరిచయం చేద్దాం. అతని తీరిక సమయాన్ని వీలైనంతగా మనతోనే గడిపే ఏర్పాట్లు చేద్దాం. ఈమాత్రం చెయ్యలేకపోతే ఎలా?"

"అసలీ రిస్కంతా ఎందుకు? ఒకసారి దాన్ని పరిచయం చేసి "అబ్బాయ్. మా ఉద్దేశ్యమిది. నీ ఉద్దేశ్యమేమిటని ప్లెయిన్‌గా అడిగేస్తే పోలా?"

"ఒద్దు."

"ఏం?!"

"అతను చటుక్కున తిరస్కరిస్తే?"

"అలాంటి ఉద్దేశ్యమున్నవాడు ఎప్పుడైనా అలాగే చేస్తాడుగా?"

"చెయ్యడు."

గడుసులోకం — బాబు



డి.ఎస్.పి. విజయ్

ఎ కారణం నీ కంత నమ్మకాన్ని కలిగిస్తోందో తెలుసుకోవచ్చా?"

తప్పకుండా "

చెప్పు

మి లాయరుబుద్ధి పోనిచ్చుకున్నారుకాదు ."

"మళ్ళీ ఇదేమిటి?"

ఇంట్లో భార్యను కూడా ఇలా క్రాస్ పరీక్ష చెయ్యటమేనా?"

ఒక సమస్యనిలా అన్ని కోణాల్లోనుంచి పరీక్షించిచూస్తే దాన్ని విజయవంతంగా పరిష్కరించటానికి వీలు కుదురుతుంది "

"నిజమే!"

"మరి? మా లాయర్లెప్పుడూ అబద్ధాలు చెప్పరు."

'ఔనౌను' చెప్పస్తారు "

'నువ్వనవసరంగా విషయాన్ని తప్పుదారి పట్టిస్తున్నావు. నాకు నిద్దరొస్తోంది " మాట తప్పిస్తూ కళ్ళు మూసుకుంటున్న భర్తనిచూసి నవ్వుతూ వేషం చాలుగానీ .. చెప్పేది వినండి" అన్నది రాజ్యలక్ష్మి.

"చెప్పు" అన్నాడు చంద్రావు కళ్ళు తెరుస్తూ.

"మనం సుధని చేసుకుంటావా అని అడిగామనుకోండి... అలా హఠాత్తుగా అడిగితే... అప్పటికి ఏ ఉద్దేశ్యమూ ఏర్పడి ఉండదు గనక... తేలికగా తిరస్కరించొచ్చు అలా కాకుండా వాళ్ళ పరిచయం బలపడేలా చేస్తే ఒకరినొకరు అర్థం చేసుకుంటారు.

ఆ దగ్గరతనం అతనిలో దీన్ని చేసుకుంటే బావుండుననే అభిప్రాయాన్ని కలిగించొచ్చు. అప్పుడు మన పని తేలికవుతుంది. ఇంత డెలికేట్‌గా మారిన ఈ సమస్య అలా అయితేనే సక్సెస్‌ఫుల్‌గా పరిష్కరింపబడుతుంది. తీరా మనం అడిగాక అతను కాదంటే అతనికీ మనకీ కూడా గిల్టీగా ఉంటుంది...

అందుకని నేను చెప్పినట్లే చేద్దాం."

"విష్‌యూ ఆల్‌ది బెస్ట్!"

"థాంక్యూ" అన్నది రాజ్యలక్ష్మి అతన్ననుకరిస్తూ.

"ఇహ ఆ లైటు తీసేసి ఇలా వస్తావా?" అన్నాడు చంద్రావు.

'ఇదిగో! ముందరే చెపుతున్నాను సుధ వచ్చింతరవాత నేను ఇలా మీ పక్కన పడుకోను '

'ఎవరిపక్కన పడుకుంటావుమరి?'

"దానిపక్కనే

'ఛీ! ఏం బావుంటుంది?"

నాకు బావుంటుంది '

"నాకు బాగోదు. కోర్టువారు దీనికి అనుమతివ్వరు.'

' కోర్టువారు అనుమతివ్వకపోయినా నేను కేర్ చెయ్యను

కోర్టు ధిక్కార నేరంకింద నీకు శిక్ష వెయ్యక తప్పదు

"ఏం శిక్ష వేస్తారు?

"నిన్ను నీ పుట్టింటికి పంపేస్తాం "

"మరీ మంచిది. నాత్రో జలపాటు ప్రాణానికి హాయి. నా పక్కన పడుకో అంటూ మీ పీకుడుండదు. చక్కగా.. స్వేచ్ఛగా మా చెల్లీ నేనూ పడుకుని హాయిగా కబుర్లు చెప్పుకుంటాం."

"ఇదేం దరిద్రపు టేస్టు నీకు?

అయినా.. పుట్టింటి కెళ్ళిపో అనగానే "హే నాథా! ఈ ఒక్కసారికీ మన్నించండి. ఇంకెప్పుడూ ఇలా మిమ్మల్ని ధిక్కరించను. మీ పద సన్నిధినుంచి నన్ను దూరం చెయ్యకండి. పొద్దున్నే లేవగానే మీ పాద పద్మాలను దర్శించి నమస్కరించే భాగ్యాన్నుంచి నన్ను వేరు చెయ్యకండి " అని కన్నీళ్ళతో నా కాళ్ళు కడగాల్సిందిపోయి "పీడా పోయింది!" అంటూ కులుకుతావా! ఆడదానివేనా నువ్వసలు?"

"ఆ సంగతి మీకు తెలియాలి."

"బాగా తెలుసు గనకనే ఈ బాధ. ఏం చేస్తాం. నీమీద దండోపాయం పని చెయ్యదు.

రాజ్యం.. నా మాట విను. పోనీ... ఒకరోజు నా దగ్గర ఒకరోజు మీ చెల్లి దగ్గర. లేదా... పగలు ఆవిడ దగ్గర, రాత్రి నా దగ్గర..." అనిబ్రతిమాలుతున్న చంద్రావును చూసి నవ్వేసింది రాజ్యలక్ష్మి.

(ఇంకా ఉంది)

నిర్ణయం

దేవినేని ఉష

"అమ్మా! నామాట విను. రేవతి చాలా మంచి అమ్మాయి. ప్లీజ్ నువ్వు కాదనకు" బ్రతిమలాడాడు శేఖర్.

అనసూయమ్మ మొహం చిట్లించింది.

"శేఖర్! నీకిదేం బుద్ధి? నీ కోసం లక్షలు కట్నాలు ఇస్తామని వస్తున్నారు. వాళ్ళందర్నీ కాదని అందం లేని రేవతిని ఎలా చేసుకుంటావు"! విసుగ్గా ప్రశ్నించింది.

అనసూయ ఒక్కగానొక్క సంతానం శేఖర్. అతని తండ్రి పెద్ద వ్యాపారస్థుడు. శేఖర్ ఎమ్. కామ్ పూర్తి చేసాడు. అతనికి ఇంజనీరింగ్ కాలేజీలో జాబ్ వచ్చింది. శేఖర్ ఆకాలేజీలో జేరి ఆరు నెలలు అయింది.

అనసూయమ్మ కొడుకు వివాహం చేయాలని తలపెట్టింది ఎన్నో మంచి సంబంధాలు కాళ్ళ వరకూ వస్తున్నాయి. కానీ .శేఖర్ మాత్రం తమ హోదాకు సరిపడే ఫామిలీలోని అమ్మాయిలను అంగీకరించ దల్చుకోలేదు.

డబ్బు లేకపోయినా సామాన్యమైన అందం. దాన్ని మించిన వినయం, అనురాగం కలయువతిని అతను భార్యగా ఊహించుకుంటున్నాడు.

అలా అని డబ్బున్న వారి అమ్మాయిలు సంసారం చేయరని అతని అభిప్రాయం కాదు. తమకు కావాల్సినంత ధనం ఉంది. ఎదుథ ధనవంతుల అమ్మాయే ఈ ఇంటికి కోడలిగా వస్తే స్టేటస్ కోసం పాకులాడి తన జీవితంలో సరైన ఆనందం కలిగించదని అతని నమ్మకం.

శేఖర్ తండ్రి ఆనందరావుగారి దగ్గర గుమాస్తా జాబ్ చేసే వెంకట్రామయ్య కూతురు రేవతి శేఖర్‌కు బాగా నచ్చింది.

నెల రోజుల క్రితం శేఖర్ పనిమీద హైద్రాబాద్ వెళ్ళాడు. పని పూర్తి చేసుకుని బస్ డిపోకి వచ్చి విజయవాడ బస్ ఎక్కాడు. అతని ముందు సీట్‌లో ఒక అమ్మాయి కూర్చుంది.

ఆమె సన్నగా, పొడవుగా ఉంది. ఆమె అల్లుకున్న బారెడు జడమీదే శేఖర్ దృష్టి నిలిచి పోయింది. సైడ్ నుండి ఆమె మొహం అందంగా ఉంది. శేఖర్‌కు ఎందుకో ఆమె చాలా బాగా నచ్చింది. పదే పదే ఆమెనే గమనించసాగాడు.

ప్రయాణిస్తున్న బస్ హఠాత్తుగా ఆగిపోయింది. అందరూ ఏమిటీ! అని ఉత్సుకతతో చూడసాగారు.

చెకింగ్ ఆఫీసర్స్ బస్‌లో ఎక్కారు. కండక్టర్ ఒక్కసారిగా నిశ్శబ్దంగా అయిపోయి ఒక పక్కగా నిలబడ్డాడు.

చెకింగ్ ఆఫీసర్స్ రావడం, బస్ చెక్ చేయడం అప్పుడప్పుడు ఇలా జరుగుతూనే ఉంటుంది. అందులోనూ ఇప్పుడు బస్‌లో స్పెషల్ ఆఫీసర్స్ ఎక్కారు. ముగ్గురు ఆఫీసర్స్ టికెట్స్ చెక్ చేయసాగారు. శేఖర్ ముందు సీట్లో కూర్చున్న అమ్మాయి కూడా టికెట్ చూపించింది.

ఒక ఆఫీసర్ శేఖర్ దగ్గరకు వచ్చాడు. శేఖర్ తన ఫాంట్ జేబులో చెయ్యిపెట్టి అదిరి పడ్డాడు. ఫాంట్ జేబులో పర్స్‌లేదు. హైదరాబాద్ బస్ డిపోలో టికెట్ తీసుకుని ఆటికెట్ పర్స్‌లో పెట్టుకుని పర్స్ ఫాంట్ జేబులో వేసుకున్నాడు. తరువాత కాంటీన్‌కు వెళ్ళి మంచినీళ్ళు తాగాడు. అంత వరకూ గుర్తు ఉంది. ఆతరువాత పర్స్ ఎలా పోయిందో గుర్తులేదు.

"ఏదండీ టికెట్"! ఆఫీసర్ అడుగుతున్నాడు రెట్టించి.

"అయాంసారీ నా పర్స్ పోయింది" మెల్లగా చెప్పాడు శేఖర్.

పర్స్ పోయినందుకు అతనికేం బాధలేదు కానీ టికెట్ లెస్ ట్రావెల్‌గా నిలబడాల్సి వచ్చినందుకు సిగ్గుగా ఉంది.

ఆఫీసర్ నమ్మలేదు. టిప్‌టాప్‌గా డ్రస్ వేసుకుని కూడా మోసాలు చేసే ప్రబుద్ధులు ఉన్నారని అతనికి అనుభవపూర్వకంగా తెలుసు.

"మిష్టర్! కట్టుకథలు అల్లకు. బస్ దిగు" ఆఫీసర్ కఠినంగా హెచ్చరించాడు. అందరూ కుతూహలంగా చూడసాగారు.

శేఖర్ మొహం అవమానంతో కంది పోయింది.

"ప్లీజ్! నేను చెప్పేది నిజం. దయచేసి నా మాట వినండి" అర్థించాడు.

"షటప్ ఐసే. ముందు బస్ దిగు రాస్కెల్! నీలాటి దొంగ పాసెంజెర్స్ వల్ల మా ఉద్యోగాలు పోతాయి" కండక్టర్ చాలా రాష్‌గా శేఖర్ వీపు మీద చెయ్యి వేసి ముందుకు తోసాడు. శేఖర్ ముందుకు తూలాడు.

ముందుసీట్లో కూర్చున్న అమ్మాయి చప్పున లేచి శేఖర్‌కు ఆసరా ఇస్తూ అతను పడకుండా ఆపింది.

"సార్! ఈయన టికెట్ ఫైన్‌తో కలిపి నేను కడతాను. బిల్ ఇవ్వండి" ఆమె ధైర్యంగా అంది ఆఫీసర్‌తో. బస్‌లో అందరి చూపులు ఆమె మీదకు తిరిగాయి.

"చూడమ్మా! ఇలాటి మోసగాళ్ళను మేం నిత్యం చూస్తూనే ఉంటాం. అన్యాయానికి ఆనకట్ట వేయాలికానీ. అతనేదో ఎర్రగా, బుర్రగా ఉన్నాడని అతనికి ఇలా హెల్ప్ చేయడం దేశంలో చీడపురుగులను మరింత పెంచడమే" ఆఫీసర్ అన్నాడు.

రేవతి మొహం ఎర్రబడింది.

"ఆయన చీడపురుగు అని నాకు అనిపించటం లేదు. నిర్దోషులను శిక్షించడం మన చెదలు పట్టిన దేశానికి అలవాటే" నిర్లక్ష్యంగా అంటూ పర్స్ తీసింది.

శేఖర్ ఏమీ మాట్లాడలేక పోతున్నాడు. అతనిలోని సంస్కారం వాళ్ళతో పేచీ పడలేక పోతోంది.

"మీకు కావాల్సింది టికెట్ మనీ. అంతే కదా! ఫైన్‌తో సహా తీసుకోండి. ఆయన మాబంధువు. ఆయన్ని వదలండి" అంటూ పర్స్‌లో నుండి వందరూపాయలనోటు తీసి చెకింగ్ ఆఫీసర్ చేతిలో పెట్టింది.

ఆఫీసర్స్ ముగ్గురూ ఒకరినొకరు చూసుకుని ఓ. కే చేసుకున్నారు.

ఫైన్‌తో కలపి శేఖర్ టికెట్ తీసుకుని రసీదు ఛేంజ్ ఆమెకు ఇచ్చారు.

వాళ్ళు ముగ్గురూ బస్ దిగిపోయారు. బస్ స్టార్ట్ అయింది. అయితే బస్‌లో అందరూ శేఖర్, ఆమె గురించే చర్చించుకో సాగారు.

"థాంక్స్ మిస్! మీరు చేసిన హెల్ప్ కంఠంలో ప్రాణం ఉండగా మర్చిపోను. నన్ను పెద్ద అవమానం నుండి రక్షించారు" శేఖర్ ఆమెను కృతజ్ఞతతో చూస్తూ చెప్పాడు.

"ఫరవాలేదు. మీరు మోసగాళ్ళు అనిపించలేదు. అందుకే నాకు తోచిన సహాయం చేసాను" మొహమాటంగా నవ్వింది.

బస్ విజయవాడ జేరాక ఇద్దరూ బస్ దిగారు. "వస్తానండీ" అంది.

"అదేమిటి? మీరు నాకు ఇచ్చిన మనీ తిరిగి ఇచ్చేస్తాను. మీ ఎడ్రస్ ఇవ్వండి" అడిగాడు.

"భలేవారే. మీరు తిరిగి ఇస్తారనా నేను ఇచ్చింది. ఆపదలో ఉన్నారని......"

"అలాకాదు మీ ఎడ్రస్ ఇవ్వండి" శేఖర్ బలవంతం చేస్తే తను ఎడ్రస్ రాసిచ్చింది.

శేఖర్ రిక్షాలో ఇంటికి వచ్చేసాడు. బస్ విషయం తల్లీ, తండ్రితో అనలేదు.

మర్నాడు సాయంత్రం వందరూపాయలు తీసుకుని ఆమె ఇచ్చిన ఎడ్రస్ ప్రకారం వెళ్ళాడు.

ఆమె వాకిట్లోనే ఎదురు వచ్చింది. శేఖర్‌ను చూస్తూనే సంతోషంగా పలుకరించింది. ఇంతలో 'రేవతీ" అంటూ ఆమె తండ్రి వచ్చాడు.

శేఖర్‌ను చూస్తూ ఆయన ఆశ్చర్యపోయాడు.

"చిన్నబాబు గారూ! మీరు ఇలా వచ్చారేమిటి"? అంటూ శేఖర్ కూడా ఆయన్ని చూసి గుర్తు పట్టాడు.

"ఎవరునాన్నా! ఈయన మీకు తెలుసా"! రేవతి అడిగింది.

శేఖర్ ఎవరో వెంకట్రామయ్య చెప్పాడు. ఆయన శేఖర్‌కు అనేక మర్యాదలు చేసాడు. శేఖర్ రేవతి తనకు చేసిన హెల్ప్ సంగతి చెప్పాడు.

"మా అమ్మాయి హృదయం నవనీతం బాబూ! మీరేకాదు తనకు తెలిసినంత వరకూ ఎవరికి కష్టం వచ్చినా ఆదుకుంటుంది. బి. ఎ. చదివినా మా అమ్మాయికి గర్వం లేదు డబ్బులేని వాళ్ళం అయ్యాం కానీ మీలా డబ్బుంటే మా అమ్మాయి కర్ణుడి



చెల్లెలు అయిఉండేది" గర్వంగా చెప్పాడు వెంకట్రామయ్య.

రేవతి సిగ్గుపడిపోయి లోపలకు వెళ్ళిపోయింది. శేఖర్ మనసులో రేవతి రూపం అల్లుకుపోయింది. పెద్దగా అందం లేకపోయినా, ధనవంతుల అమ్మాయి కాకపోయినా ఆమెలోని విశాలహృదయం, సౌశీల్యం అతన్ని ఆకర్షించాయి.

పెళ్ళి చేసుకుంటే రేవతినే చేసుకోవాలని ఆక్షణంలోనే నిర్ణయించుకున్నాడు

అతని నిర్ణయం అతని తల్లి అనసూయమ్మకు ఎంతమాత్రం నచ్చలేదు తమ హోదాకు సరిపడే సంబంధం వద్దని కొడుకు తక్కువ అంతస్థులోని పిల్లను చూసుకోవటం ఆవిడకు నచ్చలేదు

* * * * *

కొడుకు వ్యవహారం. అంతా ఆనందరావుకు చెప్పింది కొడుకు మీద ఆనందరావుకు చాలా విశ్వాసం ఉంది అతను ఏవిషయంలోనూ తప్పటడుగు వేయడని ఆయనకు తెలుసు

ఆయన వెంకట్రామయ్య గురించీ, ఆయన కూతురి గురించీ పూర్తి వివరాలు సేకరించాడు మంచి రిజల్ట్స్ వచ్చాయి.

తండ్రీ, కొడుకూ ఒక మాట మీద నిలబడినా అనసూయమ్మ ఎంత మాత్రం అంగీకరించటం లేదు తల్లి అంగీకారం లేకుండా తెగించి పెళ్ళి చేసుకోవటం శేఖర్‌కు ఇష్టం లేదు.

* * * * *

ఆరోజు మహిళా మండలిలో టూర్ ఏర్పాటు చేసారు అనసూయమ్మ మహిళామండలి సెక్రటరీ ప్రెసిడెంట్ లలితాంబ కుమార్తె చందన అంటే అనసూయమ్మకు ప్రత్యేకమైన అభిమానం చందన బాగా చదువుకుంది ఇంగ్లీషు అడుగడుగునా దంచికొడ్తుంది తెలుగు వచ్చిన వాళ్ళ దగ్గరకూడా ఇంగ్లీషు మాట్లాడి వాళ్ళు తెల్లమొహం వేస్తే ఎగతాళిగా నొసలు ఎగరేస్తుంది

లలితాంబ కూతురికి చాలా సొమ్ము ఇస్తుంది అనసూయమ్మకు చందన తన కోడలు అయితే బాగుంటు అని ఉంది ఆవిడతో వియ్యానికి లలితాంబ ఎప్పుడో అంగీకరించింది శేఖర్ విముఖత కారణంగా అనసూయమ్మ ఈ సంబంధం ఖాయం చేయడానికి జంకుతోంది. తీరా లలితాంబ వాళ్ళకిమాట ఇచ్చాకా శేఖర్ ఒప్పుకోక పోతే పరువు పోతుంది

తిరుపతి, కాళహస్తి, చంద్రగిరి మొదలైన దగ్గర దగ్గర ఊళ్ళు తిరిగి రావడానికి ప్రోగ్రాం వేసారు. అనసూయమ్మ కూడా ప్రయాణానికి సిద్ధం అయింది

మహిళా మండలిలోని సభ్యులు చాలామంది తమ అమ్మాయిలను వెంటపెట్టుకొచ్చారు.

అనసూయమ్మ కావాలని చందన పక్క సీట్‌లో కూర్చుంది

రేవతితో పెళ్ళికి తను అంగీకరించక పోతే శేఖర్ తన మాట కాదనలేక చందనను పెళ్ళి చేసుకుంటాడని చందన తెచ్చే కట్న కానుకలతో తమ ఇల్లు మరింత దేదీప్యంగా వెలిగి పోతుందని ఆమె ఆశ.

ప్రయాణంలో కొడుకు మొండితనం గురించి చందనకు చెప్పి ఆమె ద్వారానే కొడుకు మనసు మరలించాలని అనసూయమ్మ ఆలోచన

చందన పెదవులకు లైట్‌గా లిప్‌స్టిక్ వేసుకుంది. ఒడిలో ఒక ఇంగ్లీషు నవల పట్టుకుని కిటికీ లో నుండి బైటకు చూస్తూ కూర్చుంది. అనసూయమ్మ పదేపదే పలుకరిస్తుంటే చందనకు బోర్ కొట్ట సాగింది.

మొదట మర్యాదగా సమాధానాలు ఇచ్చినా రానురాను బోర్‌గా ఫీల్ అవసాగింది.

అనసూయమ్మ ఆ అమ్మాయి మనసు తెలుసుకోకుండా కొడుకు గురించి గొప్పగా చెప్పసాగింది.

వినీ వినీ చందనకు చిరాకెత్తి పోయింది. అనసూయమ్మ మాటలకు ఇంగ్లీషులోనే ముభావంగా జవాబులిస్తూ కిటికిలో నుండి బైటకు చూడసాగింది.

మంచి మిత్రుడు మధుసూదనరావు



ప్రతివారికీ మిత్రులు చాలా మంది వుంటారు. కానీ.... వారందరితో మనం మాట్లాడాలని అనుకోము. కొందరు రాగానే.... ఈ జిడ్డు రాముడు ఎందుకు వచ్చాడురా బాబూ... అని లోలోపలే తిట్టుకుంటాం! మరి కొందరు సుత్తివీరులు వుంటారు! వాళ్ళు ప్రొద్దుటే వచ్చి వెళ్ళారంటే . . ఆ రోజంతా ఆ సుత్తి దెబ్బలు అలాగే వుంటాయి!.... కొందరు రాగానే.... ఏదో తలమీద బరువు దిగిపోయినట్టుగా.... ఏదో ఒక సమస్య పరిష్కారం అయినట్టుగా అనిపిస్తుంది! అలాంటి.... మిత్రుడే.... మా మధుసూదనరావు.

వృత్తిరీత్యా.... ఎల్. ఐ. సి. ఏజెంట్ అయినా... అయన రాగానే కాస్సేపు మాట్లాడాలని అనిపిస్తుంది!.... నిజానికి.... ఎల్. ఐ. సి. ఏజెంట్‌ని చూడగానే చాలా మంది భయపడతారు! ...

ఎందుకంటే.... ఆ వృత్తి అలాంటిది కాబోలు! లైఫ్ ఇన్సూరెన్స్ కట్టించడానికో.... బాకీ వసూలు చేయడానికో ఇలాంటి వాళ్ళు వస్తారు తప్ప.... ఊరకరారు మహాత్ములు! వీళ్ళలో... చాలా విచిత్రమయిన మనుషులు వుంటారు!.... లైఫ్ ఇన్సూరెన్స్ మన కోసమే అయినా. .. ఒక్కో పరిస్థితిలో వీళ్ళు.... యమకింకరుల్లాగా కనిపిస్తారు!

కానీ.... మధుసూదనరావుని చూస్తే.... ఎల్. ఐ. సి. ఏజెంట్‌లాగా కనిపించరు! మంచి మిత్రుడులాగా.... కనిపిస్తారు!

పాలసీ కట్టినా.... కట్టక పోయినా ఓసార్తి తప్పనిసరిగా కనిపించి ... నాలుగు మాటలు చెప్పి.... మూడు నిమిషాల్లో వెళ్ళిపోయే మిత్రుడు మధుసూదనరావు–

నాకు తెలిసి– పాలసీ కట్టిన తర్వాత.... కనిపించే ఏజెంట్లు తక్కువ! ... ఓటు వెయ్యడానికి కార్లో తీసుకు వెళ్ళి.... ఓటు వేశాకా .. మన ముఖం కూడా చూడకుండా వదిలేసే రాజకీయ తత్వం వీళ్ళలో వుంటుంది!.. అలాంటి వాళ్ళని రప్పించాలంటే... పాలసీ ప్రీమియం ఆలస్యం చేస్తే సరి. . బ్రతికున్నామో లేదో అని కంగారుపడి వస్తారు యిలాంటి వారు!

కానీ... మధుసూదనరావు గారు అలాంటి వారు కాదు! అందుకే– ఆయన ఇటీవల ఏడవ కోటి రూపాయల భీమా ఏజెంట్‌గా.... గుర్తింపబడి అభినందనలు అందుకున్నారు!.... స్టార్‌హోం వాళ్ళు కాబట్టి.. ఎనిమిది సార్లు స్టార్ అవార్డు అందు కొన్నారు! నాలుగు సార్లు "అర్ధ కోటీశ్వరన్"గా గుర్తించ బడ్డారు! ఇప్పుడు "కరోర్‌పతి"గా అభినందన అందుకున్నారు!

శ్రీ యు. మధుసూదనరావు ఎవర్నీ పాలసీ కట్టమని, బాధించరు! వేధించరు!.... మధుసూదనరావు గారికి ఓ పాలసీ ఇస్తే బాగుంటుంది అనిపించేలా చేస్తారు! అటువంటి.... సేవా కార్యక్రమాలు చేసే తత్వం ఆయనది! అదే.... ఆయన వ్యాపారంలో గల అసలు కిటుకు! ఇలాంటి వారు ఒక కోటి కాదు... ఎన్నిసార్లు అయినా "కరోర్ పతి" కాగలరు! ఏమంటారు?....

– జీఎస్సార్

నిర్ణయం

చందన్ని కోడలిగా చేసుకోవాలని విపరీతమైన కాంక్షతో ఉన్న అనసూయమ్మ చందన మనసులో కొడుకు రూపం ప్రతిష్ఠించడానికి పాటుపడసాగింది.

ఎలాగో తిరుపతి జేరారు. కాటేజ్‌లో బసచేసి దైవ దర్శనం చేసుకున్నారు. ఆ రాత్రి కాటేజ్‌లోనే గడిపి ఉదయం చుట్టుపక్కల ప్రదేశాలు చూడాలని అందరూ నిర్ణయించుకున్నారు.

చందనకు అనసూయమ్మ బస్‌లో మాట్లాడిన మాటలకు బోర్ కొట్టిపోయి తిరుపతిలో దిగాకా ఆవిడను తప్పించుకుని తిరగసాగింది. అనసూయమ్మ అది ఎంతమాత్రం గ్రహించుకోక చందనపై ప్రేమ ప్రదర్శించసాగింది. చందన వెళ్ళి తల్లి పక్కలో పడుకుంది.

ఒక రాత్రి హఠాత్తుగా ఎందుకో అనసూయమ్మకు మెలకువ వచ్చింది.

లలితాంబ, చందన స్వరాలు వినబడుతున్నాయి తగ్గుస్థాయిలో.

అనసూయమ్మ ఆసక్తిగా చెవులు రిక్కించింది.

'మమ్మీ! ఆ ఓల్డ్ ఉమెన్ నా ప్రాణం తీసేస్తూంది. నాకు ఎందుకీ చెర"? చందన స్వరం విసుగ్గా వినిపిస్తోంది.

"ఆ, దాని బొంద. దానికే కొడుకు ఉన్నట్టు. వాడేదో రాజకుమారుడు అయినట్టు. మొన్నొకసారి హైదరాబాద్ నుండి ఆర్టీసీ బస్‌లో వస్తూ టికెట్ లేకుండా పట్టుబడ్డాడట. తీరా పట్టుకున్నాకా ఎవరినో దేబిరించి టికెట్ కొనుక్కున్నాడట. అంతా పైని పటారం లోన లొటారం. వాడికి టికెట్ కూడా డబ్బులేదంటే వాళ్ళు ఎంత లాస్‌లో ఉన్నారో! అందుకే నిన్ను కోడలిగా చేసుకుంటే బాగా ముట్టచెప్తాం అని మనవెంట పడుతోంది. దాని కొడుకు ఎక్కిన బస్‌లోనే మీ చిన్నాన్న ఉన్నాడు ఆయన చూసి నాతో చెప్పాడు అదివరకైతే ఆ అబ్బాయి బాగుంటాడని నేనూ నిన్ను అతనికి ఇద్దాం అనుకున్నాను కానీ మీ చిన్నాన్న వచ్చి ఆ సంగతి చెప్పాకా నామనసు విరిగిపోయింది. సరే ఆమె అడిగినప్పుడే డైరెక్ట్‌గా నో అనేయవచ్చుని నేను ఊరుకుంటున్నాను".

లలితాంబ అన్న మాటలన్నీ తననూ, కొడుకునూ ఉద్దేశించి అన్న మాటలని అనసూయమ్మకు అర్ధం అయిపోయింది. నెత్తిన బండరాయి పెట్టినట్టుగా అయింది. కొడుకు ఎందుకు టికెట్ తీసుకోలేదో. కేవలం చెప్పుడు మాటల ఆధారంగా లలితాంబ ఆనిర్ణయం తీసుకున్నందుకు ఆవిడకు చాలా బాధ కలిగింది

శేఖరేకాదు మూడుతరాలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి భర్త సంపాదించి పెట్టాడని ఆవిడకు తెలుసు. శేఖర్‌కు ఆడంబరం గిట్టదు. అందుకే కారు ఉన్నా అతను బస్‌లోనే ప్రయాణం చేస్తాడు.

"ఓగాడ్ మమ్మీ! ఇలా అయితే నేను ఈ అనసూయమ్మ కోడల్ని అయితే మన ధనరాసులన్ని వాళ్ళ ఇంట్లోకి నడిపించేలా ఉంది" చందన అంది.

"అవును దురాశ ఎక్కువలా ఉంది అయినా దానితో ఎవడు వియ్యం పొందేడు? పోనిద్దూ వెధవ సోది పడుకో" లలితాంబ అంది. ఇద్దరూ పడుకున్నారు నిశ్శబ్దంగా

చదువుకున్నా, అందం ఉన్నా, ధనం ఉన్నా చందనలో సంస్కారం లేదని అనసూయమ్మకు అర్ధం అయింది ఆవిడకు తెల్లారి వాళ్ళ మొహాలు చూడాలంటే అసహ్యం అనిపించింది.

ఉదయం ఆతల్లీ, కూతుళ్ళు లేవకముందే తనకు ఒంట్లో బాగాలేదని తను ప్రయాణం కాన్సిల్ చేసుకుని తిరిగి వెళ్ళిపోతున్నానని మిగిలిన వాళ్ళతో చెప్పి బస్ డిపోకి వచ్చి విజయవాడ బస్ ఎక్కేసింది

★ ★ ★ ★ ★

ఇంటికి రావటమే శేఖర్‌ను పిలిచి టికెట్ లేకుండా ప్రయాణం చేసిన సంగతి చెప్పమని నిలదీసింది. తన గారాల. కొడుకు ఎవరినో దేబిరించుకుని డబ్బుతీసుకుని ప్రయాణం చేసాడని లలితాంబ అన్న మాట ఆవిడ హృదయంలో ముల్లు గుచ్చి నట్టుగా గుచ్చుతోంది.

శేఖర్ జరిగిందంతా తల్లికి చెప్పాడు భాగ్యవంతులు కాకపోయినా రేవతి చూపించిన ఉదారత చెప్పాడు

అంతా విన్నాకా అనుసూయమ్మ హృదయం రేవతిపట్ల ప్రేమతో పొంగిపోయింది.

ధనవంతుల అమ్మాయి చందనలో లేని సంస్కారం పేద అమ్మాయి రేవతిలో ఉన్నందుకు ఆమె మనసు పొంగిపోయింది.

"శేఖర్! నువ్వు తీసుకున్న నిర్ణయం నేను మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాను నాన్నా"! సంతోషం నిండిన స్వరంతో చెప్పింది.

శేఖర్ మొహం విప్పారింది. □


విజయ్ మిక్సీ

**55 నిమిషాలు నిర్విరామంగా
పనిచేయుగలదు.**



ఉచితం!

"ప్రతీ విజయ్
మిక్సీతో ఒక
విజయ్
స్విచ్ ఐరన్
ఉచితం."



ఈ అవకాశం
కొద్ది రోజులు మాత్రమే

Vijay® - a friend of your family

JAISONS AMA 687

ప్రేమసాగరమథనం

డాక్టర్ కొత్త రవీంద్రబాబు



సీరియల్

(గత సంచిక తరువాయి)

"రాణీ! షీలా యింటి అడ్రస్ చెప్పు!" బతిమిలాడుతూ అడిగాడు నాగరాజు.

"గుర్తు లేదు"!

"రాణీ! చెప్పు! చాలా అవసరం!"

"అమ్మో! అళీ! మద్రాస్ వెళ్ళాక చెబుతాను"

"చెప్పమ్మా! రాజు అంకుల్‌ని నమ్మవా?"

"పాపం! కులుకుదాం! అంకుల్ రాజు మమ్మీ తమ్ముడేగదా! అంటే నా మేనమామ గదా! మేనమామ సంగతి యీ మేనగోడలుకు బాగాతెల్సు. నీ మాట లింతవరకు నమ్మాలో నాకు తెలుసు."

"రాణీ! రాణీ నువ్వు!"

'మైడియర్ సిల్వెస్టర్‌స్టాలోన్! పద! ఇద్దరం సర్కార్‌లో ఫస్ట్‌క్లాస కూపేలో మద్రాస్ వెళదాం! దారిలో నువ్వు స్టాలోన్‌లా ప్రవర్తిస్తే మద్రాస్‌లో నీకు షీలా యింటి అడ్రస్ చెబుతా?"

"సరే! ఇంటికి వెళ్ళి బట్టలు తెచ్చుకో!"

"అమ్మో! యింటికి వెళ్తే మమ్మీ వూరుకుంటుందా? అయినా ఆ దర్టీ క్రీచర్ విలూని కట్టుబట్టలతో తీసుకుని వెళ్ళాడట ఆమె మేనమామ కొడుకు! అలా వెళితేనే థ్రిల్!"

"ఆ! విలూ వెళ్ళింది మేనమామ కొడుకుతోనా".

"ఏమో నాకు తెలియదు! నీకన్నీ చెప్పాలి పాపం".

సూట్‌కేస్‌లో బట్టలు సర్దుకుని రాణిని తీసుకు సర్కార్‌ఎక్స్‌ప్రెస్‌లో మద్రాస్ బయల్దేరి వెళ్ళాడు నాగరాజు.

* * * * * * * * * *

"బాస్!" పంగనామం నెమ్మదిగా పిలిచాడు.

"ఏమిట్రా!" కళ్ళు మూసుకునే అన్నాడు కింగ్‌కాంగ్.

"కోటి, టైగర్ హోటళ్ళు, లాడ్జిలు, సత్రాలు అన్నీ తెగ గాలిస్తున్నారు!"

"ఊ! ఇంకా గాలిస్తున్నారా!"

"ఆ! మధ్య మధ్యన వాళ్ళ ముఠాలవాళ్ళు చిన్న చిన్న ఫైట్సు చేస్తున్నారు!"

"మద్రాసు వచ్చినా వాళ్ళ వైరం సమసి పోలేదు!"

జరిగిన కథ –10 : నాగరాజు మనుషులు, సన్నీ మనుషులు విలాసిని గది ముందర భీకరంగా ఘర్షణ పడుతుండగా అక్కడ్నించి పారిపోయిన విలాసిని, సందీప్‌లు దొరికిన రైలెక్కి మద్రాసు ప్రయాణం కడతారు. తన అస్తులకు ముప్పు వస్తుందేమోనని రాఘవరావు విలాసిని వేట మొదలు పెడతాడు. మరో వైపు నాగరాజు, టైగర్ కూడ తమ ముఠాలను పంపి వేట మొదలెడతారు. అన్ని ముఠాలూ మద్రాసులో విలాసిని కోసం వెతుకుతుండగా విలాసిని, సందీప్‌లు సందీప్ స్నేహితుని ఇంట్లో బస చేస్తారు.

"బాస్! ఈ రోజు నాగరాజూ, చిన్నమ్మాయి సర్కార్‌లో దిగారు!"

"అలాగా! పద్మవర్మనాన్ని వాళ్ళ మీదో కన్ను వేసి వుంచమను!"

"అలాగే బాస్! మరి మనం పెద్దమ్మాయి కోసం ఎక్కడ వెదకాలి– ఏం చేయాలి?"

"డోన్ట్ వర్రీ పంగనామం! కోటి, టైగర్ నాగరాజు ఏం చేస్తున్నారో చూస్తుండు! మిగిలిన విషయాలు నేను చూసుకుంటాను!"

"అలాగే బాస్!" వంగి సలాం చేస్తూ వెళ్ళాడు పంగనామం.

పంగనామం అవతలకు వెళ్ళగానే కింగ్‌కాంగ్ ఫోన్ డయల్ చేసాడు. అవతల నుండి 'హలో' అన్న శబ్దం వినపడగానే.

"ఆరుముగం గారున్నారా?" అని అడిగాడు కింగ్‌కాంగ్.

"ఆమ! యారు మాట్లాడేది!"

"కింగ్‌కాంగ్! విజయవాడ నుండి వచ్చాను".

"వొరు మినిట్! బాస్ మాట్లాడతారు! హలో కింగ్‌కాంగ్! ఎప్పుడు వచ్చి వుడిస్తివి?"

"వణక్కం అరుముగం సార్! వణక్కం!"

'వణక్కం! క్షేమమా?"

"క్షేమమే! మీతో చిన్న పని వుంది మాట్లాడాలి! ఇప్పుడు రావచ్చునా?"

"ఆమ!"

"థాంక్యూ బాస్!"

ట్రిప్లికేన్‌లో అరుముగం ఎక్స్‌పోర్ట్సు ఇంపోర్ట్సు ఆఫీసుకు వెళ్ళాడు కింగ్‌కాంగ్.

కింగ్‌కాంగ్ భారీదేహం అంబాసిడర్ టాక్సీ నుండి దిగగానే అప్పటి వరకు అణిగి వున్న సీటు స్ప్రింగ్‌లు క్రీకీమంటూ పైకి లేచాయి!

కింగ్‌కాంగ్ రూములన్నీ దాటుకుని వెనకవున్న ఎయిర్ కండిషన్డ్ రూందగ్గరకు వెళ్ళాడు. అది అరుముగం ఆఫీస్ రూం.

కింగ్‌కాంగ్ గదిలో పలకు రాగానే "వణక్కం కింగ్‌కాంగ్ భయ్యా?" అంటూ ఎదురొచ్చి కరచాలనం చేసాడు అరుముగం.

అరుముగం ఎత్తు అయిదడుగులు. బరువు తొంభై పౌనులు. వుక్కు తీగతో మనిషి ఆకారం చేసిపైన చర్మం తొడిగినట్టుంటాడతను. ఎనభై పౌనులు ఎముకలు కండ పది పౌనులు మిగిలిన శరీరావయవాలు వుండే అతని శరీరం ఒక కంప్యూటరైజ్డ్ హ్యూమన్ రోబట్‌లా పని చేసుకు పోతుంది.

అంత చిన్న మనిషి యావత్తు తమిళదేశాన్ని గుప్పెట్లో వుంచుకుని గడగడలాడించే శక్తి సంపన్నుడని నమ్మడం కష్టం!

ఆకారం చూసి మోసపోవద్దన్న సూక్తి అతని విషయంలో పూర్తి నిజం అనిపిస్తుంది, అతని శక్తి అర్థం చేసుకున్న వాళ్ళకు!

అతని శక్తి గూర్చి సరయిన అంచనా వేసుకో లేక అలక్ష్యంగా ప్రవర్తించిన

వాళ్ళు భయంతో అతి త్వరలో అతనికి పాదాక్రాంతులయ్యే వాళ్ళు! లేదా మట్టికరిచి పోయేవాళ్ళు.

అరుముగం అతని అసలు పేరుకాదు! ఆరురంగాలలో తిరుగు లేని ఆధిపత్యం సంపాదించి మకుటం లేని అండర్ వర్ల్డ్ మహారాజుగా వెలుగుతున్నందు వలన అతనికాపేరు వచ్చింది!

1. తమిళనాడులోని రౌడీలు దాదాలు అందరూ అతన్ని తమ పెద్దన్నగా గుర్తించి గౌరవిస్తారు.

2. తమిళనాడు పోలీస్ ఫోర్స్‌లో వివిధ హోదాలలోని వాళ్ళు కొంతమంది అతనితో సత్సంబంధాలు కలిగివుంటారు.

3. అధికారంలో వున్న రాజకీయ పార్టీ (అది ఏపార్టీ అయినా సరే) అధినాయకులు అతనిపై తమ కరుణా వీక్షణాలు ప్రసరిస్తుంటారు.

4. తమిళ పత్రికలు ముఖ్యంగా ఎల్లో జర్నల్స్ అతను ఏది రాయమంటే అవి రాసి అతని ఎడ తమ భక్తిని ప్రదర్శిస్తుంటాయి.

5. బ్యూరోక్రాట్స్, పలుకుబడి గల వొకగ్రూప్ అతని కొమ్ము గాస్తూ క్లిష్టపరిస్థితుల నుండి పరిరక్షిస్తూ వుంటుంది.

6. ఈస్టుకోస్టులోని స్మగ్లర్లలోని ముఠాలు యావత్తూ అతన్ని గౌరవిస్తూ తమలో తగూలొచ్చి నప్పుడు పరిష్కరించుకోవటానికి అతని వద్దకు వస్తుంటారు!

రౌడీలు, పోలీసులు, రాజకీయ నాయకలు, పత్రికలు, ఎల్లోజర్నల్స్ బ్యూరోక్రసీ, స్మగ్లర్లు – ఒకదానికొకటి సంబంధం లేని ఆరురంగాలలో తిరుగులేని గుత్తాధిపత్యం సంపాదించిన వాడవటంతో అరుముగం అని పేరొచ్చిందతనికి-

సోఫాలో కూర్చుని పక్కనున్న సోఫాలో కూర్చోమని కింగ్‌కాంగ్‌కు సైగ చేస్తూ

"ఏమిటిలా వచ్చారు?" అని అడిగాడు అరుముగం. అత్యంత శక్తి సమన్వితుడగు అరుముగం గొంతు వినయవిలసితమై శ్రోతలను సమ్మోహ పరుస్తుంది. ఆకారాన్ని చూసి మోసపోయే వాళ్ళలాగానే గొంతువిని "ఏదో వానపాము" అని భ్రమపడిన వాళ్ళు త్వరలోనే అందుకు మూల్యం చెల్లించ వలసి వస్తుంది.

విరుద్ధ స్వభావాల మాదిరిగానే విరుద్ధ ఆకారాల మధ్య కూడా ఆకర్షణ ఎక్కువ! కింగ్‌కాంగ్ అంటే అరుముగానికి గురి ఏర్పడటానికి గల కారణాలలో అది ఒక కారణం అయివుండవచ్చు.

"ఏదో చిన్న పని తగిలి మీ దర్శనానికి వచ్చాను! నిజానికి యీ చిన్న పనికి మిమ్మల్ని శ్రమపెట్ట కూడదు! కాని చిన్న పామునైనా పెద్దకర్రతో కొట్టమన్నారు.

మా బాస్ రాఘవరావు కూతుర్ని ఆమె మేనమామ కొడుకు లేవదీసుకు



ప్రేమసాగర మథనం

మద్రాసు వచ్చేసాడు. అతన్ని ఫినిష్ చేసి అమ్మాయిని మాకు అప్పజెప్పాలి!" రాఘవరావు సంతకం వున్న బ్లాంక్ చెక్ వొకటి అరుముగం ముందున్న బల్ల మీద పెట్టాడు కింగ్‌కాంగ్.

కాశీ చెక్కు వంక సాలోచనగా చూసాడు అరుముగం! అతని మౌనం అంగీకారంగా తీసుకుని విలాసిని ఫొటో తీసి అతని ముందుంచాడు కింగ్‌కాంగ్.

"ఇది అమ్మాయి ఫొటో! అమ్మాయి మేనమామ కొడుకు పేరు సందీప్! వయసు ఇరవై సంవత్సరాలుంటుంది. దీప్ ఎంటర్ ప్రైజెస్ అనే మోటార్ సైకిల్ కంపెనీ ప్రొప్రయిటర్ అతను! దురదృష్ట వశాత్తు అతని ఫొటో దొరకలేదు!"

"డోన్ట్ వర్రీ! అరేయ్ ముత్తూ!" అంటూ కేకేసాడు అరుముగం.

ముత్తు రాగానే "దీప్ ఎంటర్‌ప్రైజెస్ పేర ఇవాళ్టి హిందూ పేపర్లో ఎడ్వర్టయిజ్‌మెంటు వున్నది పట్రా"! అన్నాడు.

ఉలిక్కిపడి చూసాడు కింగ్‌కాంగ్. హిందూ పేపర్లో దీప్ ఎంటర్ ప్రైజెస్ ఎడ్వర్టైజ్ మెంట్‌లో పైన సందీప్ ఫొటో కింద దీప్ టు వీలర్ ఫొటో వున్నది.

ఈ ఫొటోలో వున్న వ్యక్తి మద్రాస్‌లో వున్నాడు! అతని ఆచూకీ తెలుసుకుని ఫినిష్ చేయాలి!" అన్నాడు అరుముగం సాలోచనగా!

అరుముగం మాటలు వింటూనే కింగ్‌కాంగ్ మనసు సంతృప్తితో నిండి పోయింది!

లేచి నిలబడి రెండు చేతులూ జోడించి "మరి నాకిక సెలవిప్పిస్తారా?" అన్నాడు కింగ్‌కాంగ్ వినయంగా.

* * * * * * * * * *

"విలూ!"

"ఊ!"

"దానిమ్మ మొగ్గలాంటి నీ ముఖం చూస్తూవుంటే ఆకలి వెయ్యడం లేదు. దప్పిక అనిపించటం లేదు!"

"ఇదేం కొత్తరకం నిరాహార దీక్షా?"

"ఉహు! శ్రోత్ర, త్వక్, చక్షు, జిహ్వ, ఘ్రాణేంద్రియము లైదు తమ పనులు మాని విలాసిని తనూ విలాసానందంలో మునిగి తేలుతున్నాయి!"

"దీప్!"


"నాకడుపులో ఎలుకలు దూరి గంతులు వేస్తున్నాయి! చపాతీలు, బంగాళ దుంప కూర డైనింగ్ టేబిల్ మీదుంచాను! తిందాంరా!"

"నేను రాను!"

"ఏం?!"

"కడుపులో ఆహారం పడితే జ్ఞానేంద్రియాలు మేల్కొని తమ తమ కర్తవ్యాలు నిర్వర్తిస్తాయి!

విలాసిని తనూ విలాస వైభవ విలోకన సందం కుంటుపడుతుంది!"



"తప్పు దీప్! పరాయి అమ్మాయిని అదేపనిగా చూడగూడదు!"

"నువ్వు పరాయి అమ్మాయివి కాదు! మేనత్త కూతురువి!"

"ఆ! ఏమిటి నువ్వనేది?"

నాలుకకరచుకుని "చలమయ్యతో నేను నీ మేనమామ కొడుకునని చెప్పావుగదా!" అన్నాడు దీప్.

"ఓహ్! అదా! ఏదో అతన్ని వుడికించటాని కన్నాను! ఆమాట పుచ్చుకున్నావా! ఇంకానయం?"

"ఎగతాళి కన్నా నిజంగా అన్నా అది నువ్వన్న మాటేగదా!"

"దీప్! ప్లీజ్! ఆ విషయం గుర్తు చేయవద్దు!" విలాసిని దీనంగా అనే సరికి దీప్ మనసులో కలుక్కుమని ముల్లుగుచ్చుకున్నట్లయింది.

విలాసిని మనసులో డాడీ అంటే వుండే ద్వేష భావాన్ని అధిగమించే దెలానో అర్థం కాలేదతనికి!

* * * * * * * * * *

సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఫస్ట్‌క్లాస్ కూపేలో విజయవాడ నుండి మద్రాసు ప్రయాణం చేసి దాదాపుగా అలసి నీరసస్థితికి వచ్చిన నాగరాజు. మాటలతో చూపులతో అతన్ని కవ్వించటం మానని రాణి మద్రాస్ సెంట్రల్ స్టేషన్‌లో దిగారు!

"రాజు అంకుల్! నువ్వు సిల్వెస్టర్ స్టాలోన్‌లా హుషారుగా వుండాలి! ప్రయాణంలో నా చీర ఎలానలిగి పోయిందో చూడు! స్టేషన్ దాటగానే కనపడే మొదటి రెడిమేడ్ షాప్‌లో జీన్స్ స్లాక్ కొని వేసుకుంటాను". అంది టాక్సీ ఎక్కుతూ.

ఆమె కోర్కె ప్రకారం పెద్ద రెడీగార్ మెంట్స్ షాప్ దగ్గర కారు ఆపించాడు నాగరాజు.

ఖరీదైన జీన్స్‌స్లాక్ సెలెక్ట్ చేసుకుని డ్రెసింగ్ రూంలో అవి తొడుక్కుని బయటకు వచ్చింది రాణి. బిల్ పే చేసి వచ్చాడు నాగరాజు.

కొంచెం దూరం వచ్చాక హెయిర్ స్టైలిస్ట్ దుకాణం దగ్గర టాక్సీ ఆపించింది. రాణి.

బాబ్డ్ హెయిర్ చేయించుకుని షాంపూ చేయించుకుని, మేకప్ పూర్తి చేయించుకుని బయటకు వచ్చినదాకా వుండి బిల్‌పే చేసి వచ్చాడు నాగరాజు.

నగల దుకాణం దగ్గర ఆగి కావలసిన నగలు సెలెక్టు చేసుకుని వచ్చింది రాణి.

ముఖం మాడ్చుకుని బిల్‌పేచేసి వచ్చాడు నాగరాజు.

"రాణీ! షీలా యింటి అడ్రస్ చెబుతావా?" అని అడిగాడు నాగరాజు.

"వుండు! ఆకలిగావుంది! చైనీస్ రెస్టారెంట్‌కు పోనీయ్." అందిరాణి.

బ్రేవ్ మని త్రేనుస్తూ రెస్టారెంట్ బయటకు వస్తున్న రాణిని మరలా అడిగాడు నాగరాజు షీలా యింటి అడ్రస్.

"అబ్బ! నిద్రొస్తుంది! రాత్రంతా నిద్రలేదు! నువ్వేమో షీలా షీలా అంటూ వేధిస్తున్నావు. పద హోటల్‌కు వెళ్ళి రూము తీసుకుని కాసేపు నిద్రపోదాం" అంది రాణి.

మనసులోని విసుగు పైకి కనపడకుండా డ్రైవర్‌తో టాక్సీ ఉడిపి హోటల్ దగ్గరకు పోనీయ మన్నాడు నాగరాజు.

రాణి నిద్రలేచి టాయిలెట్ అయేసరికి చీకటి పడిపోయింది.

అప్పుడు చెప్పింది రాణి షీలా అడ్రసు!

"పద! షీలా యింటికి వెళదాం!" అన్నాడు నాగరాజు.

"ఎందుకు?"

"విలాసిని వొకవేళ వాళ్ళింటికి వచ్చిందేమో కనుక్కోవటానికి!"

"పోవోయ్! నీకెంత సేపటికి ఆ దర్టీ క్రీచర్ మీదే ఆలోచన!

ఎదురుగా చక్కని చుక్క వుంటే కన్నెత్తి చూడవు?" అంది గారాబంగా రాణి.

"మారాణి మంచిది! అందమైంది! తెలివైంది హుషారుగా వుంటుంది!"

"అవు నీదరదకం! నీకు కావలసింది ఆ దర్టీ క్రీచర్ గదా! పదవెళ్దాం!" అంటూ బయటకు నడిచింది రాణి.

ఆమె వెంట తోకాడిస్తూ వెళ్ళే పెంపుడు కుక్కలా వెళ్ళాడు నాగరాజు.

రచయిత జవాబులు



ఎన్. వెంకటేశ్వరరావు, అమ్మపాలెం

ప్ర: సార్ మీరు "ప్రేమసాగర మథనం" నవల అనంతరం దేశ దేశాలలో ప్రసిద్ధి గాంచిన, మన జంట నగరాలలో ప్రసిద్ధి కెక్కిన ఇరానీ హోటల్స్‌పై ఒక సీరియల్ వ్రాయకూడదూ?

జ: సబ్జెక్ట్‌పై మీకు తెలిసిన వివరాలన్నీ పంపండి. నవలకు సరిపడేంత సబ్జెక్టు దొరుకు తుందేమో ఆలోచించి చూస్తాను.

చామర్తి సాయి గంగాధర్, విజయవాడ.

ప్ర: నేటి పాఠకులలో అధికశాతం ఎవరో ఒకరు వ్రాసిన నవల చాలా బాగుండటం వలన ఆ రచయిత నవలలే చదువు తుంటారు. ఇతర రచయితల నవలలు చదువరు. ఎందుకని?

జ: ఇష్టాయిష్టాలు వ్యక్తిగత మైనవి (సబ్‌జెక్టివ్) వస్తుగత మైనవి (ఆబ్‌జెక్టివ్) కాదు.

ఎమ్. లక్ష్మి, వెదురుపాక

ప్ర: రచయితలు సెక్స్, హత్య, దోపిడి, క్రైమ్ అనే అంశాలను దృష్టిలో పెట్టుకుని వ్రాస్తున్నారు.

జ: కాల చక్రగమనంలో నిన్న ఫామిలీ సెంటిమెంట్ నేడు సస్పెన్స్ థ్రిల్లర్స్ నచ్చుతున్నాయి.

ఉజ్వల, రామవరం (ఖమ్మం)

ప్ర: సామాజిక స్పృహగల రచనలు చేసే రచయిత ఆదర్శప్రాయుడై వుండాలి.

జ: తప్పకుండా! కాని చాలా మంది పాఠకులు అందుకు విరుద్ధంగా జీవిస్తున్న రచయితలను నెత్తిన పెట్టుకుని గౌరవిస్తున్నారు!

మంతెన విజయలక్ష్మి, విజయవాడ

ప్ర: తెలుగు సాహిత్యం నానాటికీ దిగజారుతుంది. ప్రఖ్యాత రచయితలు చెత్త రాస్తున్నారని కొందరంటారు. కాలానుగుణంగా రచనలు చేస్తున్నామని రచయిత లంటున్నారు.

జ: లోకోభిన్న రుచి. తెలుగు ప్రజలందరూ ఒకే విధంగా ఆలోచించ లేరు. హెచ్చుట తగ్గుట కొరకే– తగ్గుట హెచ్చుట కొరకే!

ఉత్తమ ప్రశ్న

నాగండ్ల వెంకటేశ్వరరావు, దోర్నకల్

ప్ర: వైద్యవృత్తి – రచనా ప్రవృత్తి – రెంటిలో దేనిలో ఎక్కువ తృప్తి కల్గుతుంది?

జ: దేనివలన కలిగే సంతృప్తి దానిది. చేస్తున్న పనిని మార్చటమే నిజమైన విశ్రాంతి అన్నారు వెనుకటి ప్రముఖులు. వైద్య వృత్తిలో తీరిక దొరికినప్పుడు, మూడ్ కుదిరినప్పుడు యింట్లో ప్రశాంత వాతావరణం (చుట్టాలు, స్నేహితులు లేనప్పుడు) వున్నప్పుడు మనసులో దొర్లే ఆలోచనలను కాగితం మీద గిలుకు తుంటాను!

కొర్లపాటి ప్రదీప్‌కుమార్, అంబాజీపేట

ప్ర: సందీప్ పాత్రను మహోన్నత భావాలతో అత్యుత్తమంగా మలచి నవలను ప్రత్యేక శైలితో వ్రాసినందుకు అభినందనలు. నా స్నేహితులు నన్ను దీప్ అని పిలుస్తారు!

జ: థాంక్స్ ప్రదీప్!

ప్ర: మీ సాహిత్య కృషికి ఎవరి ప్రోత్సాహం వుంది?

జ: గతంలో తెలుగులో, యింగ్లీషులో గొప్ప రచనల్ను చేసిన వారందరి ప్రోత్సాహం నా కున్నది అనుకుంటున్నాను! అందుకే మన ప్రబంధాలలో ప్రఖ్యాత కవు లందరినీ ప్రత్యేకించి ప్రశంసించే వారు!

కె. శివరామకృష్ణప్రసాద్, ఏలూరు

ప్ర: రచయిత పేరు ప్రఖ్యాతులు పాపులారిటీ పత్రికకు మార్కెట్‌లో వున్న పేరు, సర్క్యులేషన్ మీద ఆధారపడి వుంటాయా?

జ: కొంతవరకు మాత్రమే ఆధారపడి వుంటాయి. రచన బాగుండనప్పుడు ఏ పత్రికలో వేసినా ఒకటే. రచన బాగుంటే మంచి పత్రికలో పడ్డప్పుడు ఎక్కువ పాప్యులర్ అవుతుంది.

ఓ. ఉమాపతి, శింగనమల

ప్ర: విలాసినిని ముందు ముందు ఆపదలకు గురి చేయవద్దు!

జ: అలాగే!

ఎం. శాంతి, కొత్తచెర్వు (అనంతపురం)

ప్ర: ఎటువంటి రచనలకు ప్రాముఖ్యం యిస్తారు.

జ: పాఠకులను అలరిస్తూనే అంతర్గత సందేశం కల్గిన రచన లంటే యిష్టం.

సలీం, కొత్తగూడెం

ప్ర: ప్రేమసాగర మథనం వ్రాయాలని ఎప్పుడు నిర్ణయించు కున్నారు.

జ: 1985లో! ఆలోచన రూపు దిద్దుకుని నవలగా రావటానికి కొంత కాలం పట్టింది.

ఎం. సత్యనారాయణ, అన్నవరం

ప్ర: రచయిత రచనలలో చూపెట్టే ఆదర్శాలను నిజ జీవితంలో ఆచరించ గలడా.

జ: ఆదర్శవంతంగా జీవించటం అందరకూ సాధ్యం కాదు! □

రాణి నాగరాజు ఎక్కిన టాక్సీ ఉడిపి హోటల్ నుండి బయల్దేరగానే వెంబడే రెండు టాక్సీలలో కోటి అతని అనుచరులు వచ్చారు.

చెట్‌పట్‌లో షీలా యింటి దగ్గర టాక్సీ దిగి లోపలకు వెళ్ళింది రాణి.

షీలా యింటి చుట్టూ అక్కడక్కడా వలయంలా నిలబడి కాచుకున్నారు కోటి అనుచరులు!

అరగంట వున్నా రాణి రాకపోయే సరికి ఇంటి లోపలకు వెళ్ళాడు నాగరాజు.

డ్రాయింగ్ రూంలో కూర్చుని ఐస్ క్రీం తింటున్న రాణిని చూడగానే నాగరాజుకు చిర్రెత్తు కొచ్చింది.

"విలూ వుందా?" అని అడిగాడు.

"ఊహు! ఇక్కడకు రాలేదట!" అంది రాణి తాపీగా.

"వెళ్దాం పద! ఇంకెందు కిక్కడ?" అన్నాడు నాగరాజు కోపంగా.

"షీలా నూడుల్స్ చేస్తున్నది. తినివస్తా" అంది రాణి. కోపంగా వురిమి చూస్తున్న నాగరాజుతో "నీకంత తొందరగా వుంటే వెళ్ళు! నేను కాసేపాగి వస్తాను" అంది రాణి తాపీగా!

"తీరిగ్గా షీలా వండినవి తిని నిదానంగారా! మరేం తొందర లేదు!" అంటూ వెళ్ళి పోయాడు నాగరాజు.

హోటల్ రూంలో కోటితో పొద్దు పోయిందాకా మంతనాలాడి అతన్ని పంపివేశాక మంచం మీద పడుకున్నాడు నాగరాజు. నిద్రపట్టక అటూ యిటూ పొర్లసాగాడు.

షీలా యింటి నుండి రాణి తిరిగి రాలేదేమా అని అనుకుంటూ మగత నిద్రలోకి జారుకున్నాడతను.

పూర్తిగా తెల్లవారాక గాని నాగరాజుకు మెలకువ రాలేదు!

రాణి రాలేదన్న విషయం జ్ఞప్తికి వచ్చి హడావిడిగా ముఖం కడుక్కొని షీలా యింటికి బయల్దేరి వెళ్ళాడు.

షీలా పుట్టిల్లు విజయవాడ. విలాసిని ఆమె ప్రాణస్నేహితురాలు. పెళ్ళి అయ్యాక మద్రాసు వచ్చేసిందామె. నాగరాజు అంటే సదభిప్రాయం లేదామెకు.

కారుదిగి లోపలకు వస్తున్న నాగరాజును చూస్తూనే ఆమెకు మనసులో కంపరం కలిగింది. అయినా "పైకి రండి అంకుల్!" అంటూ ఆహ్వానించింది.

"రాణి రూంకు రాలేదు!" అన్నాడు నాగరాజు.

"ఆ! రాత్రి మీరు వెళ్ళిపోయిన గంటసేపటికి టాక్సీ పిలిపించుకుని వెళ్ళి పోయిందే" అన్నది షీలా ఆశ్చర్యంగా.

"మరి రూముకురాకుండా ఏమయి పోయింది" అంటూ తలపట్టుకు కూర్చుండి పోయాడు నాగరాజు.

"రాణినేం చేశావ్?" అని అక్కడయిందిర కోపంగా అరుస్తున్నట్టు అనిపించి వళ్ళు జల్లు మందతనికి "విలాసినిని వెతకటానికి వచ్చి రాణిని పోగొట్టు కొన్నాను" అనుకుంటూ దిగులుపడి పోసాగాడు. (ఇంకా ఉంది)



దూరదర్శనం
లత

ఈ నమ్మకాలు నిజాలుతో అయిదారు వారాలుగా బాధ పెడుతున్నారు – అన్నం తినేప్పుడు మంచినీళ్ళు తాగకూడదు. వేళ్ళు నాక్కోకూడదు లాటివి ఖర్మ.

బాలరామాయణం

కథనం రేవతి సంగీతం చిత్తరంజన్ – నిర్మాత భద్రవ్రత స్క్రీన్‌ప్లే గిడుతూరి సూర్యం – సంగీతం బాగుంది. విశ్వామిత్రుడికి లక్ష్మణుడు శేముడవటం రాముడు శేముడి మీద పడుకోటం ఎవరో స్త్రీ లక్ష్మి కాబోలు వచ్చి ఆయన పాదాలకు కాసిని నీళ్ళు చల్లటం జరిగినట్టు కనపడి చెయ్యెత్తి దండం పెడతాడు. శ్రీరాముడు మానవుడు – ఆయన జీవితంలో గురువులైన వశిష్ఠ విశ్వామిత్రులతో నమస్కారం అందుకోలేదు. ఈ సీను కృతకంగా ఉంది. వాల్మీకంలో నే కాదు మరెక్కడా లేదు. అలాగే అస్త్ర ప్రదానం చేయగానే ఆగ్నేయ – వారుణ నాగ – గారుడాస్త్రాల్ని వెంటనే ప్రయోగింప చేశారు రాముడి చేత. లోకం నాశనమవుతుంది అన్న విషయం రచయితలకు తెలియలేదు. కనీసం శిరోమణి రామాయణం అయినా చదివినట్టు లేదు. హైదరాబాద్ జూలో తాటకిని చంపించినప్పుడు రాక్షసి బల్లి బొమ్మ కెమేరాలోకి రాకూడదు. యజ్ఞంలో గణపతి పూజా? మనం పిల్లలకి చెప్పేటప్పుడు జాగ్రత్తగా చెప్పాలి. డైలాగులు చెప్పలేక పోతున్నారు పిల్లలు. రాముడి మొహం ఫరవా లేదు – లక్ష్మణుడు గాని మరెవరు గాని బాగా లేదు. ఇంత ఖర్చు పెట్టినప్పుడు పెద్దవాళ్ళ చేత వేయించాల్సింది. మొత్తం మీద బాగా లేదు. ఇంకో వారం చూసి దీన్ని గురించి వ్రాయటం ఆపేస్తాను.

చహరా

బేసడి అనే – వరకూ చదవగలిగాను. నేను చాలా త్వరగా చదవగలిగినా టి. వి. టైటిల్సు పట్టుకోటం కష్టంగా ఉంది. ఎవరి కథ మీద బేస్ అయిందో ఈ చహరా? బహుశా బెంగాలీ కథ అయి ఉంటుంది. కథ ఇది- భర్త చిన్న ఖూనీ కేసులో జైలు కెడతాడు – భార్య రోజూ శివపూజ చేస్తుంటుంది. అత్తగారు ఆమెను కులట భ్రష్ట అంటుంది. ఇంతలో భర్త జైలు నుంచి పారిపోయి వచ్చి తనతో రమ్మంటాడు. లోకానికి కులట అవాలనే భయంతో భర్తతో వెళ్ళదు. మరునాడు అత్తగారు నీవు శివపూజ చేయరాదంటుంది. వచ్చింది కొడుకని తెలియక నిజం చెప్పలేక మానలేక శివుడి ఎదుట ఏడుస్తుంది. ఇదీ కథ.

ముంజేతి ఇంద్ర ధనుస్సు

గాజులపై చక్కని కార్యక్రమం. చక్కని గాజులకు హైదరాబాద్ పెట్టింది పేరు. లాడ్ బజార్ భారత దేశంలోనే గాజులకు ప్రసిద్ధి – పెళ్ళికీ గర్భవతిగా ఉన్నప్పుడూ గాజులు తొడగటం మన సంప్రదాయం – లక్క మీద అనేక రంగుల రాళ్ళు పొదిగిన ఈ గాజులు వేసుకున్న చేయి ఇంద్రధనుస్సుని గుండ్రంగా మలిచి ధరించినట్లే ఉంటుంది. ఈ కార్యక్రమం బాగుంది.

పాపం అప్పారావు

రచన సి. హెచ్. వి. సుబ్బారావు. లంచాలు పట్టమని భార్యలు ప్రోత్సహించటంతో సోమరాజు భీమరాజులు పోలీసుల పాలవుతారు. స్త్రీలకి వస్తువుల మీద ఉండే అర్థంలేని మోజు ఎక్కువయింది. చీటీలు కట్టటం మునిగిపోవటం, వాయిదాల మీద వస్తువులు తీసుకుని కట్టలేక రెంటికీ చెడటం – భర్తల్ని లంచాలు పట్టమనటం భర్తలకి తెలియకుండా అప్పులు తీసుకోటం చాలా ఎక్కువగా ఉంది. ఈ పోటీ మనస్తత్వం చాలా కొంపలు కూలుస్తోంది. ఈ విషయం మీద నాటకం ఇది. ప్రయోజనం ఉన్న నాటిక. రచన బాగుంది.

చునౌతీ

సీరియల్ – దర్శకుడు సంజీవ భట్టాచార్య – స్టూడెంట్స్ ఎన్నికలు రాజకీయవాదుల చేతిలో ఎలా పడుతున్నాయో? హత్యలూ రేపులూ ఎలా జరుగుతున్నాయో ఈ నాటికలో చాలా చక్కగా చూపిస్తున్నారు.

"చునౌతీ"లో దీపక్‌జైన్, భరత్‌కపూర్



ఉత్తరాంధ్ర సాహిత్యం – కళలు

క్రొవ్విడి రామంగారు – గంజాం విజయనగరం శ్రీకాకుళం కలిపి కళింగదేశం అనేవారు – నరసన్న పేట దగ్గర శ్రీగాసి అనే చోట శాసనంలో 997 శకం నుంచీ కవిత ప్రశస్తిలో ఉందని ఉన్నది. అని రామంగారు చెప్పారు- కాని ఉత్తరాంధ్ర అనరు- కళింగదేశం అంటారు అక్కడి పెద్దలు. ఇది విడిపోవటమా? ఏమో మరి. ఆ మాట గురజాడ వారి నుంచి రామంగారి వరకూ అన్నారు. అయితే వారు మాట్లాడేది ఆంధ్రమే. దానికి మరోపేరు కళింగ భాష అని ఉన్నట్లున్నది- గురజాడ అప్పారావు గారు న్యాయానికి క్రిష్ణాజిల్లావాడు- అయినా కాళింగుడై పోయారు. వారు ఉత్తరాంధ్రులైతే ఫరవాలేదు. కాళింగుడైతేనే బాధ- శ్రీశ్రీ గారు కూడా కాళింగుడే విశాఖపట్నంలో పుట్టినా విజయనగరం వాడినే అనేవారు.

డాక్టరు వి. వి. బి. రామారావుగారు ఆది భట్ల నారాయణదాసు గురించీ కోడి రామ్మూర్తి గారి గురించీ – తప్పెటగుళ్ళు గురించీ ద్వారంవారి గురించీ. వీణ వెంకటరమణదాసు గారు – సంపత్కుమార్ గారు సంగీతరావుగారు పీసపాటి వారు సుశీల ఉత్తరాంధ్రులేమో గాని ఘంటసాల కృష్ణాజిల్లావాడు. ఏమైనా ఈ కార్యక్రమం బాగుంది. ఇలాగ కృష్ణా గుంటూరు జిల్లాల గురించి పరిచయం చేయాలనీ నెల్లూరు చిత్తూరు కడప కర్నూలు జిల్లాల్లో.... ఆ మాటకొస్తే తెలంగాణాతో సహా అన్ని చోట్లా మహామహులు జన్మించారనీ టి. వి. వారికి మనవి చేస్తున్నాను.

కాలాజల్

ఉగని – దర్శకుడు అనిల్ ఆహూజా – దారోగా కొడుకు సవతి తండ్రిని భరించలేడు. అందుకని అతన్ని బోర్డింగ్‌లో చేర్చి గాజుల వ్యాపారం చేస్తుండగా ఏదో గందరగోళం రేగి దారోగా మొదటి భార్యా మరో అతనికి రెండో భార్యా అయిన ఆమె కిందపడి పోతుంది. అందరూ ఆమెను తొక్కుకుంటూ పోతారు. ఇంతవరకూ ఇదీ కథ. బాగుంది.

రాజా భోజ్‌కీ దర్బామే

అంటే సింహాసన భంజిక – భోజ విక్రమాదిత్య కథలు సీరియల్- దర్శకుడు చంద్రకాంత్.

భోజుడికి ఒక రత్న పరీక్ష అగ్నిపరీక్ష అవుతుంది. ఊరిబయట మట్టిదిబ్బ మీద కూర్చున్న ఒక గొడ్ల కాపరి న్యాయం చెపుతున్నాడని విని రత్నపరీక్షని అక్కడికి తరలిస్తాడు. గొడ్ల కాపరి న్యాయ విచారణకి ఆశ్చర్యపడి ఆ మట్టి దిబ్బ తవ్విస్తే విక్రమాదిత్యుడి సింహాసనం కనిపిస్తుంది. అధి అధిష్ఠించాలని ప్రయత్నిస్తే ఒక సాల భంజిక అనగా బొమ్మ ఆ సింహాసనంలోంచి ఇవతలికి వచ్చి విక్రమాదిత్యుడు గొప్పవాడని చెప్తుంది- ఈ కథలు చాలా బాగుంటాయి. ఈ సీరియల్ సక్సెస్ అవుతుంది. అయితే డైలాగులు వినపడనివ్వకుండా బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ఎక్కువగా ఉంది. □

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు

తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

–సంపాదకుడు.

వారఫలం

7-8-1987 శుక్రవారం మొదలు 13-8-1987 గురువారం వరకు

★ **మేషం :** భారీ వ్యాపారమందు మేలు. అధికాదాయం. కొందరకు వ్యాపారాన చెప్పదగిన అనుకూలం. పోగొట్టుకొన్న వస్తువులను సేకరించుకోగలరు. ఆదాయమున్నది. కళా రంగాన అనుకూలమే. స్త్రీలకు : ఆదాయం, కార్యానుకూలం, వ్యవహార విజయం చెప్పదగిన వారం.

★ **వృషభం :** నీతి న్యాయంతో కొన్ని విషయాలందు మేలు చేకూరుతుంది. అధిక విద్యా వ్యాప్తికి అనుకూలం. పై విద్యార్జనకు ఆస్కారమైన దినాలు. అనుకొన్నట్లు విద్యార్థి విద్యార్థినీలకు 'సీట్లు' చిక్కుతాయి. ఉద్యోగంలో పెంపు. స్త్రీలకు : అధికారమందు వృద్ధి. ధనాదాయమున్నది. ఆరోగ్య విషయంగా పెంపు, గమనించండి.

★ **మిధునం :** విద్యా విధానాన మేలున్నది. వృత్తి యందు ప్రగతికనిపిస్తుంది. కృషి యందు లాభమున్నది. ఉద్యోగ రీత్యా ప్రగతి కనిపిస్తుంది. రావలసిన ప్రమోషన్ లభ్యమయ్యే దినం. గ్రహించండి. స్త్రీలకు : ఆదాయం, అనుకూలం, రాజకీయంగా మేలు. మాటకు విలువ, సభా పత్రికా గౌరవాదులు.

★ **కర్కాటకం :** సకల విధ సౌకర్యాలు అమరుతాయి. వస్తువులు విరివిగా కొనుగోలు చేయగలరు. ఇంట శుభ ప్రస్తావనలుంటాయి, మీరు కొన్న వస్తువులకు గిరాకీ అధికమవుతుంది. ఆలోచనలకు అంతరాయం రావచ్చు. స్త్రీలకు : వస్తు వాహన సేకరణమునకు అనుకూలం, రాజకీయంగా మేలు, ఉద్యోగ రీత్యా సంకటం ఏర్పడవచ్చు.

★ **సింహం :** పది మందిలో పేరు తెచ్చుకొంటారు. అలాంటి సంఘటనలకు అవకాశం. అభివృద్ధికరమైన వారం. ఎందులోనా? ధన సంబంధంగా, కళా సాహితీ రంగాలందు చక్కని అవకాశాలుంటాయి. 'అర్ధాష్టమ' శని బాధ క్రమంగా తగ్గు ముఖం పట్టింది, ఇక కోలుకొంటారు. స్త్రీలకు : వృత్తి రీత్యా మేలు, ఆదాయమున్నది, గ్రహించాలి.

★ **కన్య :** ఇంట్లో వారుగాని, చుట్టు ప్రక్కల వారుగాని దూర దేశాలకు వెళ్లారా? తిరిగి వచ్చే సమయమే. మీ విదేశ యానం వాయిదా పడుతుంది. ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవటం అవశ్య కర్తవ్యం. రాజకీయంగా మేలుగాదు, దూరంగా ఉంటారుగా! స్త్రీలకు : ఉద్యోగమందు అనుకూలం, వృత్తియందు వికాసం.

★ **తుల :** ఇది ఒక విశిష్టమైన వారం: ఏవేవో గొడవల నుండి తప్పించుకొంటారు. వృత్తియందు ప్రగతి ఏర్పడుతుంది, మీ మాటకు తిరుగు లేకుండా ఉంటుంది. అవకాశవాదులను దరిదాపులకు రానీయకండి. స్త్రీలకు : వస్తు వాహన, ధన వసతికి అనుకూల వారం. యత్నించండి.

★ **వృశ్చికం :** ఇంకా 'శని' బాధ విముక్తి కాలేదు. అనుకొన్న వ్యవహారమేదీ సానుకూలంగాదు. ఉద్యోగంలో పెంపు చెప్ప వీలు లేదు. అందవలసిన రూకలు అందవు. చిక్కిన అవకాశం, కళా రంగ సంబంధంగా జారిపోవచ్చు. స్త్రీలకు : యింట్లు మార్పు, ఉత్సాహ లోపం, అనానుకూల వార్తా శ్రవణం.

★ **ధనుస్సు :** ఏది ఎదురు తిరిగితే మీకేమి? సర్వ వ్యవహారాలు సానుకూలం. అయిన బేష్ మాట. 'వ్యయ శని' పట్టి చూడకపోదు. 'సీనీ' నిర్మాణం సాగిరాదు. అప్పులు వసూలు కావు. అనుకొన్న విధంగా డబ్బు అందదు. స్త్రీలకు : ఆస్తి తగాదాలు, ఉద్యోగరీత్యా గొడవలు, స్వల్పంగా అనారోగ్యం.

★ **మకరం :** సకల విధాల మేలైన వారం. 'శని' మిమ్ము కాపాడుకొంటూ ఈ వత్సరమంతా జరిగేలాగు చూచాడు. ఆనందకరమైన వ్యవహారాలు జరుగుతాయి. వారమంతా ఉత్సాహ జనకం. రాజకీయాలందు మేలు. విద్యా విధానాన పెంపు. స్త్రీలకు : అన్ని రంగాలలో వృద్ధి చేకూరటం, ధనాదాయం సంభవించటం.

★ **కుంభం :** అత్యంత శ్రద్ధతో ఆచరించిన ఒకానొక వ్యవహారం అనానుకూలం కాగలదు. రాజకీయంగా మేలే. మాటకు విలువ హెచ్చుతుంది. కృషి యందు రాణింపు, గుర్తింపు ఉన్నది. స్త్రీలకు : ఆదాయం, శుభ కార్య వ్యవహారాలు. ఉద్యోగ మందుంటే కొంత మేలే.

★ **మీనం :** అనుకొన్నదేమి సాధించారు? గురుడు అనుకూలుడే, అయితేనేం? కృషి కావలదా? తిరుగ వద్దా? మాటా మంచీ మాట్లాడ వద్దా? రాజకీయాలకు దూరంగా ఉండాలి, తెలిసిందా? స్త్రీలకు : వారమంతా హడావుడి, స్వల్పాదాయం, ఆరోగ్య రీత్యా వెనుకటికన్నా మేలే.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

"నా కొడుకు పైసదువు సదవాలన్నప్పుడు, నేనాడ్ని సదివించగలిగినందుకు నాకెంతో సంతోసంగుంది...
ఇదంతా అద్భుతమైన కొత్త ఎవసాయం, జై కిసాన్ ఎరువుల పనితనం వల్లే!"





ఆధునిక వ్యవసాయ పద్ధతులకు

జైకిసాన్ తోడైతే—బంగారు పంట

మీ భూమి నుంచి అత్యధికంగా దిగుబడి పొందాలి అంటే ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించడం అతి ముఖ్యం. భూమి పట్ల అవసరమైన శ్రద్ధంతా చూపండి బదులుగా పుష్కలమైన ఫలితాలిస్తుంది మీకు.

ఉదాహరణకు: ఎల్లప్పుడూ అధిక దిగుబడినిచ్చే విత్తనాలే వాడండి. నీటి పారుదలకు ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు జత చేయండి. సస్యరక్షణ చేకూర్చండి, కలుపు మొక్కల్ని అరికట్టండి. ఇక బంగారు పంటకోసం ఎల్లప్పుడూ ఏ ఎరువులు వాడాలో తెలివైన రైతుకు తెలును. అవి జైకిసాన్—నాణ్యతకూ, పనితనానికీ నమ్మకమైన పేరు.

జైకిసాన్ సామ్రాట్ 18 : 46 : 0

పంట ఎదిగే తొలి దశల్లో సరైన మేరకు నత్రజనినీ, అత్యధిక పాలులో ఫాస్ఫేట్ పోషణనీ అందిస్తుంది.

జైకిసాన్ సంపూర్ణ 19 : 19 : 19

మన దేశంలో ఇటువంటి తరహా ఎరువు ఇదొక్కటే. పంటలకు అత్యధికంగా ఎన్ పి కె (నత్రజని, భాస్వరం, పొటాష్) పోషక పదార్థాలు అందిస్తుంది ఫలితంగా మొక్కలు ఆరోగ్యంగా ఎదిగి, పుష్కలంగా దిగుబడి ఇస్తాయి.

జైకిసాన్ యూరియా 46.4%

స్వచ్ఛమైన తెల్లని సూక్ష్మ గుళికల రూపంలో వుండే ఈ ఎరువులో నత్రజని పోషక పదార్థాలు వుంటాయి. బైయూరేట్ పాలు అతి తక్కువగా ఉంటుంది. పైపాటుగా వేయటానికీ, ఆకుల మీద చల్లటానికీ ఆదర్శవంతమైనది.

- సంతులితమైన ఎరువులు అత్యధిక దిగుబడికి హామీ.
- జువారి వారి ఉచిత భూసార పరీక్ష సేవకోసం అడగండి.

జైకిసాన్
ఎరువులు

తెలివైన రైతులకు సుఖసంపదల మార్గం.

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్
జైకిసాన్ భవన్, జువారినగర్, గోవా 403 726.

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు : సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగ్‌పూర్, పుణె, ఇండోర్, ఆగ్రా, ఔరంగాబాద్, జువారినగర్.

రామా..శ్రీరామా....

వారణాసి ప్రసాదరావు

శ్రీరామ... శ్రీరామ శ్రీరామ... రామకోటి రాసుకుంటూ బయటకు కూడా ఉచ్చరిస్తోన్న రాఘవయ్య కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి! కళ్ళద్దాల్ని తీసి ఉత్తరీయం కొసతో కళ్ళను తుడుచుకున్నారు. తిరిగి తన పనికి సిద్ధం కాబోతూ ఆగారు, లోపల ఏవో మాటలు హఠాత్తుగా తీవ్రస్థాయిలోనే వినబడినందుకు.

శ్రీను భార్యను కోపగించుకుంటున్నాడులావుంది. ఆమె కూడా అందుకు తగ్గట్టే వుంది. మాటకు మాట.....!

ఈకాలం పిల్లలు....పైగా కొత్త జంట..... చిన్నగా నవ్వుకున్నారు రాఘవయ్య. "పది గంటలు దాటినా ఆ ముసలాయన పడుకోక ఇంకా గొణుగుడేమి టండీ....." గట్టిగా వినిపించడంతో రాఘవయ్య ఒక్కసారిగా నిశ్చేష్టులయ్యారు.

"మరీ అంతగా తీసెయ్యకు సునీతా. డబ్బయ్యయి దేళ్ళు పైబడిన ముసలాయన కదా. నిద్ర పట్టదు సరిగ్గా. అందుకే నిద్రొచ్చేంతవరకూ అలా భగవంతుణ్ణి ధ్యానించుకుంటూనే వుంటారు" మనవడంటున్నాడు.

"చాల్లెండి మీ సంజాయిషీ. ఆయన లైటు వేసుకుని రాసుకుంటూ, పైగా గొణుక్కుంటూ వుంటే అదాయనకు బాగుంటుందేమోకానీ, నా కదోలా వుంటోంది. ఏం మీకు మాత్రం...?"

"సర్లే మరీ అంత గట్టిగా మాట్లాడకు. ఆయన వింటే బాధపడతారు".

'వింటే విననీయండీ. మన బాధేమిటో కూడా తెలుస్తుంది."

"ఇంకచాలించు. మరీ బుద్ధితక్కువగా మాట్లాడుతున్నావు".

"హుం. బుద్ధి తక్కువ! అవున్లెండి. నాది బుద్ధి తక్కువే. అయినా మీకేం తెలుస్తుంది లెండి నా తపన. పగలంతా ఆఫీసులో వుంటారు మీరు. కనీసం రాత్రి వేళయినా భార్యగా మీదగ్గరకు చేరి మీతో మనసు విప్పి మాట్లాడుకోవాలనుకోవడం నాదే బుద్ధి తక్కువ. ఆయనకు నిద్ర వచ్చేవరకు, నేనూ నిద్ర మానుకుని మీకోసం..... మీ ముచ్చటకోసం తాపత్రయపడటం కూడా నా బుద్ధితక్కువేలెండి".

శ్రీరామా. ఒక్కసారిగా చెవులు మూసుకున్నారు రాఘవయ్య ఆ చివరి మాటలు వింటూనే.

రామచంద్రా! ఏమిటీ వింత పరిస్థితి?తనూ.... తను నిద్రరాక మేలుకుని వుంటూ రామాక్షరాల్ని లిఖించుకోవడం, వల్లించుకోవడం వారి కాటంకంగా పరిణమించిందా! అయ్యో, అది తెలుసుకోలేని తను జడుడే అయ్యాడు! రామ నామ మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ, అలౌకిక ఆనందాన్ని అనుభవిస్తున్నాడే తప్ప, వారి 'ఇహలోకాని'కి తను ప్రతిబంధకం అవుతున్నాడని తెలుసుకోలేక పోయినాడు.

రాఘవయ్య మనసు గిలగిలలాడింది. రాసుకుంటోన్న పుస్తకాన్ని మడిచి పక్కనపెట్టారు. నెమ్మదిగా నవారు మంచం నుంచి లేచి లైట్ తీసివేసారు. తీసివేసేముందు కొన్నిక్షణాలు ఆగి మరీ ఆపని చేసారు.

తిరిగి మంచాన్ని ఆశ్రయించిన రాఘవయ్య మనసంతా వెనక్కి మళ్ళింది.

ఆ రోజుల్లో అంతా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. లంకలంతేసి కొంపలు. తన బాల్యం, యవ్వనాలు ఆ వ్యవస్థలోనే సాగిపోయినయ్! చతుర్విధ పురుషార్థాలలో తనుగానీ; తన తండ్రి తాతలు గానీ మొదటిది.. . చివరిదీ అయినవాటికే ప్రాధాన్యత నిచ్చారు తప్ప మధ్య రెండింటికి కాదు వాటిని తమ గృహస్థ ధర్మాల్లో ఒకటిగానే ఎంచేవారు.

అదంతా ఆనాటికే చెల్లు. ఏళ్ళు మళ్ళుతున్నకొద్దీ వ్యవస్థా ధర్మాలు మారుతున్నయ్. పోకడలే మారుతున్నయ్. దేనికయినా మార్పు అనివార్యమే అయినప్పుడు తెలిసీ తనెందుకు బాధపడాలి? తన తరాని కవి సహజమయితే ఈ తరానికిది నైజమయింది. అంతే! తను తన ఏకైక మగ సంతానం శ్రీరాముచంద్రమూర్తి వద్దనే వుండేవాడు. తన తాతలనాటి మంచువాలు పోయిన సామిదేవమ్మ ఆరోగ్యానికీ, ఎదిగే పిల్లల చదువులు, పెళ్ళిళ్ళకూ శూన్యమైనాయి తనకు నిలువ నీడలేకపోతేనేం వారికి భవిష్యత్తును చూపాడు. తన రెక్కలు ఎగరగలుగుతున్ననాడు అందరూ తనవద్దనే వుండేవారు.

తను రెక్కలుడిగిన నుండీ కొడుకు అద్దె పంచన పడివున్నాడిన్నాళ్ళూ. వాడిది కాస్త మంచి ఉద్యోగమే. మొన్న సంక్రాంతిలోనే ప్రమోషనిచ్చి, పరాయి రాష్ట్రం బదిలీచేశారు. ఆ లోనూ, ఈ లోనూ సేకరించి తన స్వగ్రామం శ్రీకాకుళంలో స్థిరపడదలచి ఇల్లు కట్టేందుకు నిర్ణయించాడు. తను కోరుకున్నదీ అదే. నాగావళి సమీరాలు తనకు సేదతీరుస్తూ వుంటే తను ఆఖరి వూపిరి విడవాలి మరి! కానీ అదేం అడ్డంకులో మరి... పునాదులు వరకూ వచ్చిన ఇల్లు అక్కడితోనే ఆగింది. ఏవో గొడవలొచ్చి, చుట్టుప్రక్కల నిర్మించేవాళ్ళంతా సంఘమయి కోర్టులకు వెళ్ళారు. తీర్పు తమ కనుకూలంగానే వస్తుందన్నాడు కొడుకు. తీర్పు వస్తే ఎన్నాళ్ళని? రెండు నెలల్లోనే పూర్తవుతుంది. వాడూ మరో రెండేళ్ళలో రిటైరు కాబోతున్నాడు. "అందరం కల్సి ఆ గూడులోనే పడివుండొచ్చు. ఈలోగా రెండో మనవడి దగ్గర వుందునాన్నా వాడెలాగూ వుండేది విజయనగరంలోనే కదా. పెద్ద మనవడూ, నేనూ పై రాష్ట్రాల్లోనే వున్నాం. మా వెంబడి తిరగలేరు మీరు" అన్నాడు కొడుకు.

అదీ నిజమే ఈ వయస్సులో బొందితో ఎన్ని లోకాలని తిరగ్గలడు? ఇక్కడ తన చిన్ననాటి స్నేహితులు ఒకరిద్దరున్నారు. అయ్య కోనేరు గట్టుమీదకు వచ్చి కలుస్తూనే వుంటారు. వాళ్ళతో చక్కని కాలక్షేపమయిపోతున్నదికూడా. తన ముసలి మనసు అంతవరకే అనుకున్నది. కానీ తన మూడోతరం మనసులను కనిపెట్టలేకపోయింది! ఆఫీసుకూ, బజారుకూ అన్నింటికీ దగ్గరని ఇక్కడ యిల్లు తీసుకున్నాడు శ్రీనివాస్. అద్దె కూడా సబబుగానే వుంది. నీళ్ళ గది. వంట గది మినహాయిస్తే మధ్య గది వాళ్ళది. తనకోసం వరండా! నాలుగిళ్ళ భాగంలా కాకుండా, దానికదే ప్రత్యేకంగా ఉన్నది. పాపం పిచ్చిపిల్ల ఏదో అసౌకర్యానికి గురి అవుతున్నట్టుందీ కొంపలో. తను కాస్త వాళ్ళకు ఏకాంతాన్నివ్వాలి. తప్పదు! నిశ్చయించుకున్న రాఘవయ్య గుండె కాస్త స్థిమితం కావడంతో అప్రయత్నంగానే నిద్రపట్టేసింది.

* * * * *

"ఒరేయ్ శ్రీనూ వేసవి వచ్చేసిందికదరా. ఉక్కపోసి అస్సలు నిద్రపట్టడంలేదు. మన గట్టుమీది గుమ్చిలేదూ.... దానిమీదకి చెరువుగాలి బలేగా వస్తోందిరా. అక్కడోక్షణం కూర్చుంటేచాలు వద్దన్నా వచ్చేస్తుంది నిద్ర." భుక్తాయాసం వచ్చి ఆగారు రాఘవయ్య.

"ఏమిటి తాతయ్యా. తాతయ్య ఏం చెప్పబోతున్నాడో చూచాయగా అర్థమైన శ్రీనివాస్ కంగారుపడిపోయాడు. అనుమానంగా ఆయనవైపు చూసాడు. కొంపతీసి గతరాత్రి సునీత అన్న మాటలుగానీ వినలేదుకదా! భయపడిపోయాడు మళ్ళీ.

రాఘవయ్య తన కదేం తెలియనివాడిలా మామూలుగానే నవ్వుతూ అన్నాడు. "నీతో మొన్నట

నుంచే చెప్పుదామనే అనుకుంటున్నాను. రాత్రి పూట అక్కడే నిద్ర తీసి వస్తే నా వంటికి బాగుంటుందిరా. అక్కడికీ – యిక్కడికీ ఎంతో దూరం లేదుకదా. ఎదురుగానే కన్పిస్తోందికూడా. నా లాంటి ముసలాళ్ళు ఓ ఇద్దరు తోడుంటారు కూడానూ".

శ్రీనివాస్ కేమనాలో తోచలేదు. అతని మనసు పీకుతోంది. అంతా తాతయ్య వినే యిలా అన్నాడేమో అని. ఓ విధంగా తాతయ్య చెప్పింది నిజమే. కానీ..... కానీ...... సందిగ్ధంలో పడింది మనసు.

"ఏరా? ఏమంటావ్?"

ఉలిక్కిపడ్డాడు శ్రీనివాస్. ఏదో అనబోయేంతలో సునీత కల్పించుకుంది. "నిజమే తాతగారూ! అక్కడి చల్లని గాలికి మీకు ప్రశాంతంగా నిద్రపడుతుంది లెండి" అంది.

"నిజమే అమ్మాయ్." చిన్నగా నవ్వుకున్నాడు రాఘవయ్య.

అంట్లు పూర్తిచేసి వెళ్ళబోతున్న పనిమనిషిని పిలిచింది సునీత.

"రంగమ్మా తాతగారి పక్క ఆ గుమ్మిమీద వేసెయ్యి. తెల్లారగట్లనే మళ్ళీ తెచ్చెయ్యాలి సుమా" అంది. "అన్నట్టు తాతగారూ ఈ వరండా ఫెన్సింగుకు బయటినుంచి తాళం వేసుకుని వెళ్ళండి. మీరు మధ్యలో వచ్చెయ్యాలనుకున్నప్పు డల్లా వచ్చెయ్యొచ్చు. మరో కీ ఎలాగూ మా వద్ద వుంటుంది కనక ఫర్వాలేదు. ఏమంటారు?" అంది.

మళ్ళీ చిన్నగా నవ్వుతూ తలూపాడు రాఘవయ్య అవునన్నట్టుగా. ఆ వెంటనే తేలికయిన మనసుతో లేచాడు! ఎదురుగా గట్టుమీది గుమ్మి రమ్మని పిలుస్తున్నట్టుగా వుంది. "వెళుతున్నారా శ్రీనూ" చెప్పి నడిచారు.

వెనుకగా మనవడు భార్యని కొరకొర చూస్తున్నాడో..... అభినందిస్తున్నట్టుగా చూస్తున్నాడో గమనించలేదు రాఘవయ్య.

* * * * *

ఎదురుగా ఆవలిగట్టున అంజనేయస్వామివారి కోవెల. చెరువు మీదనుంచి వచ్చే చల్లని గాలి. గుమ్మిపైన అప్పుడప్పుడు పురాణ కాలక్షేపం. ఇష్టాగోష్ఠులతో హాయిగానే గడిచిపోతోంది రాఘవయ్యకు. ఆరోజు మరీ ఉక్కపోతగా వుంది. రోహిణీ కార్తె మరి! పైరగాలీ వడగాలిగానే వుంటోంది. గుమ్మి దగ్గరున్న మున్సిపాలిటీవారి ట్యూబ్‌లైట్ దివ్యంగానే వెలుగుతోంది.

నిద్రరాని రాఘవయ్యకు ఓ ఆలోచన చప్పున స్ఫురించింది! తన రామకోటి పుస్తకాన్ని తెచ్చుకుంటే కాస్త కాలక్షేపం కాదూ. అవును చక్కని కాలక్షేపమే! అనుకున్నదే తడవుగా లేచి వెళ్ళారు. ఆ వీధి దీపం ఒకటి గత పక్షం రోజులుగా నిర్జీవంగా వుంటే. వీధి చివరగా నున్న దీపం వెలుతురు క్రీనీడగా వీధంతా పర్చుకునివుంది. అలవాటువల్ల ప్రాణం కనుక తడుముకోకుండా వెళ్ళారు రాఘవయ్య.

వరండా ఫెన్సింగు ముందు తాళం తీయాలనుకున్న చేతులకు తాళం కప్పు దొరకనందుకు కొద్దిగా ఆశ్చర్యపోయారు.



ఇ వేమన పద్యాలు



కానలేడు నుదురు కర్ణముల్ వీపును
నెరులు కానలేడు నెత్తిమీద
దన్ను గానలేడు తత్త్వమే మెఱుగును
విశ్వదాభిరామ వినురవేమ.

"ఇంతవేళవరకూ వేసుకోకుండా వుండిపోయారేమిటీ పిల్లలు." అనుకుంటోన్న రాఘవయ్య గుండె ఝల్లుమంది. లోపలగా ఏవో వింత చప్పుళ్ళూ.. ... గుసగుసల్లున్నూ "ఎవరదీ...." అప్రయత్నంగా వచ్చేసిందా మాట.

లోపలినుండి జవాబు రాకపోవడంతో రాఘవయ్య మనసు కీడు శంకించింది.

ఈసారి గట్టిగా పిలిచారు.

అంతే! లోపల్నుండి ఓ రెండు మానవాకారాలు దూకుడుగా బయటికొచ్చి, ముసలాయన్ని గిరాటేసినయ్! తూలిపడ్డారు రాఘవయ్య.

పడుతూనే "దొంగ.....దొంగ" కేకలుపెట్టారు.

వీధి చివరగా ఎవరో అటకాయించబోయారు

రామా..శ్రీరామా

పరుగెత్తుతున్నవారిని. ఫలించలేదు. విదిలించుకుని తప్పించుకున్నారా యిద్దరూ. ఆ గలాభాకు నిద్రలేచిన చుట్టుపక్కలవాళ్ళు గబగబా వచ్చారు. ముసలాయనను లేవనెత్తారు. ఏమయింది తాతగారూ. "ఏమయిందీ" ఆదుర్దాగా అడిగారు.

"దొంగ.....దొంగ" ఆయాసంతో ఆగిఆగి చెప్పారు రాఘవయ్య.

కొందరు తోడుపట్టి యింట్లోనికి తీసుకునివెళ్ళి నీళ్ళిచ్చారు.

"మీ మనవడూ - అతని పెళ్ళామూ రంజనీకి సెకెండ్‌షోకు వెళ్ళారండి" ఎవరో చెప్పారు.

"అయినా ఇదేం చోద్యం. ముసలాయన్ని వీధిలోనికి తగిలేసి రాత్రిళ్ళు తిరుగుళ్ళేమిటీ" ఓ ముత్తయిదువ మండిపడిపోయింది!

ఇంకా ఎవరో ఏమో అంటున్నారు. అంతలోగా ఎవరో థియేటరుకు వెళ్ళి వాళ్ళను పిలుచుకు వచ్చినట్టుంది.

రిక్షా దిగుతూనే "ఏమయింది తాతయ్యా!" అంటూ పరుగున వచ్చాడు శ్రీనివాస్. సునీత అదురుతున్న గుండెతో ఇంట్లోనికి వెళ్ళింది.

రాఘవయ్య నోరు విప్పేలోగా ఒకాయన తనే అందుకుని జరిగింది వివరించి తర్వాత మెల్లగా మందలించాడు.

"దెబ్బలేం తగల్లేదుకదూ తాతయ్యా-" నొచ్చుకున్నాడు శ్రీనివాస్. "లేదురా. ముందర ఇంట్లోనివి ఏమయినా పోయినాయేమో చూడు. పిదపకాలం! శ్రీరామ... రామ" రాఘవయ్య మనస్సు ఆక్రోంచింది.

అన్నీ పరీక్షించి వచ్చిన సునీత ఉద్వేగంతో అంది "ఏవండీ. ఏవీ పోలేదండీ. హమ్మయ్య" సంతోషంతో నిట్టూర్చింది సునీత.

"తాతగారు రావడం ఓ పది నిముషాలు లేటయితే - అన్నిటికన్నీ ఊడ్చుకుపోయివుండేవాళ్ళు." మరెవరో దెప్పిపొడిచారు.

దీర్ఘంగా నిట్టూర్చారు రాఘవయ్య. "శ్రీరామ రక్ష....శీనూ... ఏమీ పోలేదంటే ఆయన రక్షేరా! ఇంటి ముందున్న ఇసకదిబ్బమీద పడ్డాను. ఆ పక్కింటి పక్కనేవున్న సిమెంటు పలకమీద నయితే 'ఏం జరిగివుండేదో ఆ రాముడికే ఎరుక!" వేదాంత ధోరణిలో తనకు తానే చెప్పుకుంటోన్న రాఘవయ్యను చూస్తోన్న శ్రీనివాస్‌కు కళ్ళు చెమ్మగిల్లాయి!

"అయినా ఆ దొంగముండా వాళ్ళకి చిన్న కొంపే దొరికిందా...." ఇంకొకరు మళ్ళా ఎత్తుకున్నారు.

"దొరకడమేమిటండీ.... అవకాశం రావాలిగానీ... తాతగారి వ్యవహారం ముందరే కనిపెట్టుకుని కాసుక్కూచున్నట్టుంది. ఈరోజు వాళ్ళకి కల్సివచ్చింది" జవాబు అందించారు వేరొకరు.

అలా విన్పిస్తూనే నెమ్మదిగా సద్దుమణిగింది! దొంగలు పడ్డందుకు మాత్రం ఆ రాత్రి మేలుకొనే వుందా వీధి!

అర్ధరాత్రి దాటుతుండగా పక్కమీద బరువుగా అనుతూ అనుకుంది సునీత.

"ప్చ్.....సిన్మాకు వెళ్ళేటప్పుడు తాతగార్ని ఇంట్లో వుండమని చెప్పకపోవడం పొరపాటయిందని!"

తమకేదో అడ్డుగా వున్నాడని ఇంట్లో వుండనివ్వకుండా గాలి సోకున బయటకు తరిమిన తమకు తగిన శాస్తి జరిగింది! తనలో బాధపడిపోయాడు శ్రీనివాస్.

"తాతగారూ.... ఏమాశించి రాత్రనకా పగలనకా ఈ రామకోటిని రాసుకుపోతూవుంటారు." రెండు మూడు సార్లు ప్రశ్నించింది గ్రాడ్యుయేట్ మనవరాలు. తను రామకోటిని ప్రారంభించిన రెండేళ్ళకు పుట్టిన పిచ్చిపిల్ల.... గుర్తొచ్చి నవ్వుకున్నారు రాఘవయ్య. □

వైభవోపేతంగా దివాకర్ల వారి 75 వ జన్మదినోత్సవం :–

ఆచార్య సత్తములు, మహావక్తలు, ప్రాచీన సాహిత్య ప్రచారకులు వినయ భూషణులు అయిన డాక్టర్ దివాకర్ల వేంకటావధాని 75 వ జన్మ దినోత్సవాన్ని ఆయన శిష్యులు, అభిమానులు, బంధు మిత్రులు జూలై 10 11 వ తేదీలలో త్యాగరాజ గానసభలో ఘనంగా జరిపారు జయంతి నిర్వాహక సంఘం అధ్యక్షులు శ్రీ ఎం ఏ నారాయణరావు స్వాగతం చెబుతూ తమకు ఆచార్య అవధానితో దాదాపు అర్థశతాబ్దిగా గల పరిచయాన్ని వివరించి డాక్టర్ అవధాని చేసిన సేవకు స్మారకంగా రాష్ట్రంలోని ప్రతి విశ్వవిద్యాలయంలోను ఒక ఆచార్య పీఠం వక్తృత్వపు పోటీలలో బంగారు పతకం, విశ్వవిద్యాలయాల్లో ప్రథములుగా వచ్చిన వారికి బహుమతులు, ఒక పఠనాలయం ఏర్పాటు చేయదలచామని. వీటిలో కొన్నిటికి రాష్ట్ర ముఖ్యమంత్రి అంగీకరించారని అన్నారు తొలి నాటి సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పైడిగంటం కోదండరామయ్య తమ ప్రసంగంలో డాక్టర్ అవధాని గుణగణాలను శ్లాఘించారు వారు అర్థ శతాబ్ది సాహిత్య సేవ చేసిన మహనీయులు వారి వదనం ప్రసాద సదనం వారు వాఙ్మయ తపస్సులు సత్యాన్ని హితంగాను, ప్రియంగాను చెప్పే వారు తెలుగు దేశమంతా ఆయన వాఙ్మయ సరోవరం ఆయన సాత్త్విక మూర్తి, సౌలభ్యమూర్తి పుణ్యశాలి అని విశ్వనాథ సత్యనారాయణగారి నుంచి ప్రశంసలు పొందిన వారు అట్టి ఆ మహనీయునికి భర్తృహరి జయంతి, తేసుకృతినో రససిద్ధా కవీశ్వరా, నాస్తితేషాం యశః కాయే జరామరణ జం భయం అని అన్నట్లు అవధాని గారికి మరణం లేదు – అని అన్నారు పిదప ఆయన డాక్టర్ అవధాని ఛాయా చిత్రాన్ని ఆవిష్కరించారు ముఖ్యఅతిథి, లోకాయుక్త శ్రీ ఆవుల సాంబశివరావు అవధాని గారి స్మారక ప్రత్యేక సంచిక దివాకర ప్రభను ఆవిష్కరిస్తూ, ఆచార్య దివాకర్ల వేంకటావధాని గారి సాహిత్య ప్రచార యాత్ర అలనాటి తిరుపతి వేంకట కవుల పద్య యాత్రను తలపిస్తుంది అవధాని గారి ప్రసంగాలు మొదటి నుంచి విన్న వారికి వాటిలో క్రమ పరిణామం కనిపిస్తుంది ఆయన ప్రసంగాలు ఇటీవల ఆధ్యాత్మిక చింతనతో ఉన్నాయి ఆయన సంప్రదాయబద్ధతను వదల లేదు తన భావాలను సౌమ్యంగా చెప్పినా, స్పష్టంగా చెప్పేవారు ఆయన రచించిన గ్రంథాలు అమూల్యమైనవి, ప్రస్తుతం లభించనివి గనుక పునర్ముద్రించాలి అని అన్నారు పిదప హైదరాబాద్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ పి నారాయణరెడ్డి ప్రసంగిస్తూ తమ గురువర్యులకు నివాళులు అర్పించారు "గురువుగారు అవధాని గారి సాహిత్య వ్యక్తిత్వం సముద్రం నా చేత ఉన్నది చిన్న బిందె.దానితో తోడి చూపలేను ఒక చిన్న కోణం మాత్రమే చూపగలను

హైదరాబాదు నోట్‌బుక్

ఆయన మహాశిష్యవత్సలులు నా నలుగురు కుమార్తెల వివాహముహూర్తాలు స్వయంగా పెట్టారు ఆయన ప్రధాన శక్తులు రెండు – ఒకటి అపార వాగ్ధార రెండు అసాధారణ ధారణాశక్తి నిత్య విద్యార్థిగా వుంటూ ప్రాచీన సాహిత్య ప్రచారాన్ని ఉద్యమంగా నడిపారు మూర్తి [illegible] ౌజన్యం ఉపన్యాసాలతో చమత్ [illegible] లు చేసేవారు – గోదావరి గోదారి గోరి అం... ...దలుగా ఆముక్తమాల్యద వంటి అయః పిండాన్ని కూడ సుమపేశలంగా మధుమయంగా చెప్పేవారు అమరోదాత్త మనీషి అని కొనియాడారు డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు ప్రసంగిస్తూ, అవధాని గారు సూర్య గోళం వంటి వారు కొందరు సులభమయిన దాన్ని గహనం చేస్తుంటారు అవధానిగారు జటిలమైనదాన్ని- వేదబుక్కుల నుంచి వేమన వరకు- సామాన్యులకు అర్థమయ్యేట్టు చెప్పేవారు నమ్రత ఆయన సొమ్ము ఆయన తాము ఉద్యోగంలో ఉన్నప్పుడు తమ తెలుగు సబ్జక్టులో ఎవరినీ ఫెయిలు చేయలేదు శతేషు జాయతే శూరః సహస్రేషు చ పండితః దాతా శత సహస్రేషు వక్తా భవతి వానవా॰ అన్న ప్రాచీనోక్తికి తార్కాణగా మహావక్త ఆయన ధారణ గొప్పది వచన కవితను కూడ పచనం చేసుకొని నిరామాటంగా ఉదాహరించే వారు – అన్నారు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి నవనీతరావు ప్రసంగిస్తూ 1952 నుంచి అవధాని గారితో సంబంధం వుందని, తాను ఆయన శిష్యుడు కాకపోయినా, ఆయనను గురువుగా గౌరవించే వాడినని, ఆయన ప్రసంగాలు ఎన్ని సార్లు విన్నా విసుగు కలిగేది కాదని ఆయన మంచి ఉపాధ్యాయుడని అన్నారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆయన పేర ఎండోమెంట్ లెక్చర్సు పెట్టిస్తామని అన్నారు పిదప విజ్ఞాన దీపిక ఆధ్వర్యాన దివాకర్ల వేదిక భువన విజయం సాహిత్య రూపకం ప్రదర్శించింది శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావు కృష్ణరాయలుగా, శ్రీయుతులు ఉత్పల సత్యనారాయణాచార్యులు పెద్దనగా, ధాజన్న శాస్త్రి అయ్యలరాజు రామభద్రుడుగా, తిరుమల శ్రీనివాసాచార్యులు పింగళి సూరనగా శ్రీ తిరుమల శేషాచార్యులు మాదయగారి మల్లనగ॰ అక్కిరాజు సుందరరామకృష్ణ నందితిమ్మనగా సీతాపతిరావు భట్టుమూర్తిగా మూలా రామమూర్తి ధూర్జటిగా జి ఏ సుబ్రహ్మణ్యం తెనాలి రామకృష్ణుడుగా వ్యవహరించి రక్తి గట్టించారు జూలై 11 న జరిగిన రెండవ నాటి సభకు శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించి తమకు దివాకర్ల వారితో మూడున్నర శతాబ్దాలుగా గల సన్నిహితత్వాన్ని వివరించారు పిదప ప్రొఫెసర్ ఎం కులశేఖరరావు రచించిన సీతాపతి అనే కావ్యాన్ని మహారాష్ట్ర మాజీ గవర్నర్ శ్రీ కోన ప్రభాకరరావు ఆవిష్కరించారు 'తర్వాత జరిగిన దివాకర్ల సాహితీ సదస్సులో మహావక్త దివాకర్ల అనే విషయమై ప్రొఫెసర్ జి వి సుబ్రహ్మణ్యం, మహావ్యక్తి దివాకర్ల అనే విషయమై ప్రొఫెసర్ ఎం కులశేఖరరావు, ఆదర్శ అధ్యాపకుడు దివాకర్ల అనే విషయమై ప్రొఫెసర్ పి యశోదారెడ్డి, ఉత్తమ విమర్శకుడు దివాకర్ల అనే విషయమై డాక్టర్ వి వి ఎల్ నరసింహారావు సాహితీ రూపకాలు – దివాకర్ల అనే విషయమై డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ ఉత్తమ పరిశోధకుడు అనే విషయమై ప్రొఫెసర్ శలాక రఘునాథ శర్మ ప్రసంగించారు అనంతరం శ్రీ సి ఎస్ ఆర్ కళామందిరం వారు శ్రీకృష్ణ తులాభారం నాటకం ప్రదర్శించి ప్రేక్షకులను ఆనందింప జేశారు చివరన సంఘ కార్యదర్శి శ్రీ కె వై ఎల్ నరసింహారావు ధన్యవాదాలర్పించారు

(74 వ పేజీ చూడండి)

ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని టి ఎల్ ఎన్ సభా హాలులో మాజీ ప్రొ–చాన్సలర్, విజయనగరం రాజా శ్రీ పి వి జి రాజుగారి నిలువెత్తు తైలవర్ణ చిత్రాన్ని రాష్ట్ర గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్‌జోషి ఆవిష్కరించినప్పటి చిత్రం ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నరు శ్రీమతి కుముద్ బెన్‌జోషి చిత్రకారులు ప్రొ నేమాని కృష్ణమూర్తిని సన్మానించారు చైర్మన్, ఉన్నత విద్యా కమిషనరేట్ వైస్ ఛాన్సలర్ ప్రొ కె రామకృష్ణారావును కూడా ఈ చిత్రంలో చూడవచ్చు





ఇంటి ముందు కోచ్‌తో అంజురాణిడే

అంతర్జాతీయ జిమ్నాస్టిక్ క్రీడాకారిణి అంజురాణి దే దీనస్థితి!

మన దేశం, అంతర్జాతీయ క్రీడా రంగములో పతకాలు సాధించలేక పోవటాన్ని, విమర్శించే మేధావులు ఒకసారి కలకత్తా (హౌరా జిల్లా) 59, గోపాల్ బెనర్జీ వీధిలోకి వెళ్ళి చూస్తే ప్రపంచ క్రీడారంగములో పతకాలు గెలిచి దేశ గౌరవమును పెంపొందించిన వారి పరిస్థితి ఏమిటి? సమాజము వారికి ఏమి చేసిన దన్నది తెలుస్తుంది.

"మేధావులు" తిన్నగా అక్కడికి వెళ్ళలేరు. వారి కారు గానీ యితర వాహనము గానీ ఆ యింటికి కొంత దూరంలో వీధి మొదట్లో ఆపాలి. అంతేగాక అక్కడికి నడిచి మాత్రమే వెళ్ళాలి. రాత్రి పూట అయితే అక్కడ గల పెద్ద మురుగు కాల్వలో పడే ప్రమాదం ఉన్నది. ఆ వీధిలో వారికి బజారే "బెడ్‌రూమ్". ఇంటికి చేరిన తర్వాత లోపలికి ప్రవేశించటం భరించరాని కష్టము. ఇంటిలో గల రెండు గదులలో అరుగురు సభ్యులు నివాసము. కూర్చొనుటకు కుర్చీ కూడా ఉండదు. ఇంటిలో గల ఒకే ఒక మంచముపై కూర్చోవాలి. ఫేను కూడా ఉండదు. వేడి భరించగల ఓపిక కావాలి. అక్కడి బీరువాలో పతకాలు, బహుమతులు కనిపిస్తాయి. ఆశ్చర్యం కలిగిస్తాయి. అంతర్జాతీయ పోటీలలో విజేతలకు లభించే బహుమతులు అవి. అక్కడ 21 ఏళ్ళ పొట్టి నల్లటి అమ్మాయి కనిపిస్తుంది. ఆమె పేరు అంజురాణి డే. మన దేశము తరఫున అనేక అంతర్జాతీయ పోటీలలో పాల్గొని పతకాలు గెలిచి అఖండ కీర్తి పొందిన మహిళా జిమ్నాస్టిక్ అగ్రగామి క్రీడాకారిణి నివాస గృహము అది. నమ్మలేని నిజం. అందరిని ఆశ్చర్యము కలిగించే విశేషము. పతకము గెలిచినప్పుడు ఆమెను అన్ని విధాల పొగిడి, సహాయము చేస్తాము అనే పెద్దలు ఆ తర్వాత కనిపించరు. వేదిక మీద మాటలకు నీటిమీద గీతలకు తేడా లేదు అని ఆమె పరిస్థితి చూస్తే ఆమెకు చేయబడిన వాగ్దానాల వలన రుజువు అవుతుంది.

అంజురాణి డేకు జిమ్నాస్టిక్ రాణిగా ఖ్యాతి పొందిన నాడియా కొమనాసి అందము, ప్రోత్సాహము, శిక్షణలు లేవు. అందుకు కారణము జిమ్నాస్టిక్స్ అంటే మనకు అంత అభిరుచి లేదు. అంజురాణిడే నేడు మన దేశములో గల అగ్రగామి జిమ్నాస్టిక్ క్రీడాకారిణి. కాని ఆమెకు లభించ వలసిన ఆదరణ అందక పోవుటయే గాక కనీసము కడుపు నిండా తిండి, నిలవ నీడ లేవు. కష్టపడి పని చేయుటకు ఆమె సిద్ధముగా యున్నది. క్రికెట్ ఆటగాళ్ళ లాగ ఆమె డబ్బు సంచులు కోరటం లేదు. తన ప్రతిభను గుర్తించి, సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని తన కుటుంబ పోషణకు చిన్న ఉద్యోగము ఆమె కోరుతున్నది. తన కోసం అన్ని సుఖాలనీ త్యాగము చేసిన తల్లి తండ్రి, యిద్దరు సోదరులు, చిన్నారి సోదరికి సహాయము చేయుటకు ఆమె ఉద్యోగము చేయుటకు సిద్ధమైనది. ఆమె ఆర్థిక పరిస్థితులు జిమ్నాస్టిక్ రంగము నుండి వైదొలగుటకు దారి కల్పించాయి.

అంజు చిన్న వయసులోనే జాతీయ జూనియర్ పోటీలలో పాల్గొని వరుసగా అయిదుసార్లు జాతీయ అగ్రగామి జూనియర్ క్రీడాకారిణిగా బహుమతులు అందుకుంది. జూనియర్ స్థాయి నుండి ఒకేసారి సీనియర్ పోటీలలో పాల్గొన్నది. ఇంటర్మీడియేట్ స్థాయి పోటీలలో పాల్గొనే అవసరము ఆమెకు రాలేదు. 1982లో జాతీయ సీనియర్ జిమ్నాస్టిక్ స్థాయిలో అఖండ విజయం పొంది, ఢిల్లీలో జరిగిన తొమ్మిదవ ఆసియా క్రీడోత్సవాలలో మన దేశ జట్టునకు సారథ్యము వహించినది. మన దేశానికి ఆరవ స్థానము దక్కినది. ప్రీ- కామన్ వెల్త్ క్రీడోత్సవాలకై బ్రిస్‌బేన్, అంతర్జాతీయ స్నేహశీల క్రీడలకై బైజింగ్ వెళ్ళినది. ఆర్థిక, కుటుంబ పరిస్థితులు అనుకూలముగా లేక "జిమ్"కు వెళ్ళుట మానుకున్నది.

ఆమె కష్ట కాలములో శిక్షకుడు (కోచ్) దిలీప్‌దాస్ అతని భార్య గోప మనోధైర్యము కలిగించారు. ఆమెలోని ప్రతిభను గుర్తింపు లేకుండా ఉండటానికి వారు సమ్మతించ లేదు. తిరిగి ఆమెను ఉత్సాహపరచి తిరిగి "జిమ్"కు తెచ్చారు. ఎంతో శ్రమించారు. అందుకు ఫలితము యీ సంవత్సరము కటక్‌లో జరిగిన జాతీయ పోటీలలో అంజురాణిడే తిరిగి జాతీయ ఛాంపియన్‌షిప్ సులభముగా కైవసం చేసుకొన్నది.

ప్రధానికి ఉద్యోగము కొరకు వ్రాసిన లేఖకు అందిన జవాబు

प्रधान मन्त्री कार्यालय

PRIME MINISTER'S OFFICE

नई दिल्ली-110011
NEW DELHI-110011

No. [illegible] Dated : 29/8/86

Dear ~~Sir~~/Madam,

I am desired to acknowledge the receipt of your communication dated 14/8/86 addressed to the Prime Minister and to say that it is being forwarded for appropriate action to the ~~Chief Secretary, Government~~ of West ~~Bengal, Calcutta.~~ Dept. of Railways, New Delhi

Yours faithfully,

[illegible] Anju Dey
[illegible] Gopal Bannerjee Lane
[illegible] 711101

[signature]
Section Officer



. వంట- భోజన గదిలో తల్లితో అంజు

జీవనభృతికై ఏదైన ఉద్యోగము యిప్పించ వలసినదిగా ప్రధాని రాజీవ్‌గాంధి, క్రీడాశాఖ మంత్రిణి మార్గరెట్ అల్వాకు విన్నపములు పంపించు కొన్నది. రైల్వే శాఖకు దరఖాస్తులు చేసినది. తూర్పు రైల్వే అధినేత దీపుఘోష్ నాల్గవ తరగతి ఉద్యోగము యిచ్చుటకు అంగీకరించాడు. కనీసము మూడవ తరగతి ఉద్యోగము యివ్వవలసినదిగా అంజు కోరినది. కలకత్తా మేయర్ కమల్‌బాసు ఉద్యోగము యిచ్చుటకు ప్రయత్నము చేస్తాను అన్నారు. అలాగే అనేక మంది వాగ్దానాలు చేసారు. కాని క్రియలో కనిపించ లేదు. క్రీడా పోటీల సమయములలో విచ్చేసే పెద్దలు చేసే అనేక సహాయ వాగ్దానాల వలే అంజు విషయంలో కూడా అయినది. నిరుద్యోగిగానే ఉన్నది.

క్రీడలలో పతకములు సాధించ లేదు అని చౌకబారు విమర్శలు చేసే మేధావులు క్రీడాకారులు నిజ జీవితములో ఎదుర్కొనే సమస్యలు ఆర్థిక పరిస్థితి, వారిని వేధించే భవిష్యత్తుని గురించి ఆలోచించాలి. అంజు లాంటి వారు అన్ని చోట్లా మనకు కనిపిస్తారు. సినిమా హాలులో గేటు కీపర్‌లుగా, పెట్రోలు బంకులలో, సోడా కొట్టులలో ఆకలి బాధ తీర్చుకొనుటకు మన రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు పని చేస్తున్నారు. క్రీడాభివృద్ధి అంటే భారీ యెత్తున పోటీలు జరుపుట, క్రీడాంగణములు నిర్మించుటయో కాదు. క్రీడాకారుడికి విశ్రాంతి, వృద్ధాప్య కాలములో ఆదుకొనుట కూడా చేయాలి. వర్తమాన క్రీడాకారులు వృద్ధ క్రీడాకారుల పరిస్థితి చూచి క్రీడా స్థలముల నుండి దూరం కావటం ఆపాలి.

– ముకరమ్

హైదరాబాద్ నోట్‌బుక్

(72 వ పేజీ తరువాయి)

అవధాని గారి స్మారక పఠనాలయం విషయంలో చిన్న సూచన. లక్ష్మీసరస్వతులు ఒక చోట వుండరన్నది పాతకాలపు సామెత. అవధాని గారిని సరస్వతి లానే లక్ష్మి కూడ వరించింది. ఆయన కుమారులు, కుమార్తెలు, అల్లుండ్లు ఉన్నతోద్యోగులు, సంపన్నులు, ఇక శిష్యులు చెప్పనక్కర లేదు, హేమాహేమీలున్నారు. వారు తలుచుకుంటే ఎట్టి గొప్ప స్మారకమైనా ప్రతిష్ఠించగలరు. బర్కత్‌పురాలో వారి యిల్లు వుంది. ఆ ఇంటి మీదే మరొక అంతస్థు పెద్దహాలు నిర్మించి దివాకర పఠనాలయమని పేరు పెడితే, కేంద్రంలో వుంటూ వివిధ సాంస్కృతిక కార్యకలాపాలకు కాణాచి అవుతుంది. స్మారక కార్యక్రమంలో మొదటి మెట్టుగా ఈ హాలు నిర్మించడం ముదావహంగా వుండగలదు.

ఇల్లిందల సరస్వతీదేవికి అభినందన అభినందన:–

సుప్రసిద్ధ రచయిత్రి శ్రీ ఇల్లిందల సరస్వతీదేవిని అభినందన సంస్థ జులై 15న త్యాగరాజ గాన సభలో దుర్గాబాయిదేశ్‌ముఖ్ అవార్డుతో అభినందించింది. ఈ అభినందన సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రా బ్యాంకి జనరల్ మేనేజర్ సభా సమ్రాట్ శ్రీ కె. వి. భాస్కరరావు, ముఖ్యఅతిథి మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, సుప్రసిద్ధ సంఘ నాయకురాలు శ్రీమతి మల్లాది సుబ్బమ్మ మున్నగు వారు శ్రీమతి సరస్వతీదేవి బహుముఖ ప్రజ్ఞను ప్రశంసించారు. స్త్రీలు తమ గూళ్ళ నుంచి వెలుపలికి వచ్చి వరకట్నాలకు విరుద్ధంగా పోరాడాలని, వరకట్నాలు ఎక్కువగా విద్యావంతులలో అంటువ్యాధిలా వ్యాపించిందని, సంఘంలోని దురాచారాల నిర్మూలన విషయంలో దుర్గాబాయి వంటి వారి జీవితం నుంచి మహిళలు ప్రేరణ పొందాలని అన్నారు. అభినందన సభానంతరం అభినందన నాట్య పాఠశాల వారు శాకుంతలం నృత్య నాటికను, అభినందన సభ్యులు మురళి అనే నాటికను సుగుణ సుశీలా బృంద బృందగాన కార్యక్రమాన్ని ప్రదర్శించారు.

ఉపశ్రుతి :–

మన పురాణాల్లో మైరావణుడు మాత్రమే ... వాడు. ఇప్పుడు మైరాముడు, మైర ... సహజీవనం చేస్తున్నారు – అన్నారు ... వాకాటి పాండురంగరావు. కొత్తగా వుందే ... అనడిగాను. మైక్ రాముడు, మైక్ ... పదాల్లో కకారం లోపించి మై... మైరావణుడు అయాయి. ముక్తసరిగా మాట్లా... మైక్‌ను త్వరగా వదలే వక్త మైరాముడు. మైక్... పట్టుకొని వేలాడే వక్త మైరావణుడు – అని వ్యాఖ్యానించారు వాకాటి.

-తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667